अम्बिका प्रसाद पाराशर
सुरेश चन्द्र पाराशर

# లాల్ కితాబ్

## రెమిడీస్ తో

- శ్రీ పుచ్చా శ్రీనివాసరావు



నిత్యజీవితములో

# ॥ లాల్‌కితాబ్ ॥

యథాతథం

## సింపుల్ రెమెడీస్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
ఎం.ఏ., జ్యోతిషం పాఠ్యాంశ సహరచయిత

"దైవజ్ఞరత్న" శ్రీ పుచ్చా శ్రీనివాసరావు, M.A., (Jyo)
విజయవాడ



ప్రకాశకులు : ☎ 246 2565

**మోహన్ పబ్లికేషన్స్**

అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమండ్రి -1.

కాపీరైట్ 2016 వెల : 100-00

**నిత్యజీవితములో**

# ॥ లాల్ కితాబ్ ॥

**యథాతథం**

# సింపుల్ రెమెడీస్

**తెలుగుసేత :**
**శ్రీ పుచ్చా శ్రీనివాసరావు, M.A.,** (Jyo)
**విజయవాడ.** Cell : 9885315253

© సర్వహక్కులు ప్రకాశకులవి :

ప్రకాశకులు :
**మోహన్ పబ్లికేషన్స్**
కోటగుమ్మం, రాజమండ్రి - **533 101.**

**Like us on follow Face book / Mohan publications**
**google play android app / Mohan publications**
**www.granthanidhi.com /** ***www.mohanpublications.com***
***e-books at :- www.kinige.com***

గమనిక
ఈ గ్రంథములో తెలియచేయబడిన వివరములు లాల్‌కితాబ్ మూల గ్రంథమునుండి తీసుకోబడినవి. ఇవి ఈనాడు ప్రయోజనము కలిగి ఉన్నాయని నమ్మి తెలియ చేయబడుతున్నవి. ఈ రెమిడీలు ఆచరించేముందు వాటిని పరిశీలించి నమ్మకముతో చేసుకోవలసివుంది. వీటిపై కలిగే సత్ఫలితాలకు లేదాదుష్ఫలితములకు ఈ గ్రంథకర్తగాని పబ్లిషర్స్‌కాని ఎట్టి భాద్యత వహింప జాలరు.

# అంకితం



వందే నిరంతర సమస్త కలాకలాపం
సంపత్కరం భవహరం గిరిజాకుమారం ।
లంబోదరం గజముఖ ప్రణవ స్వరూపం
లక్ష్మీగణేశ మేఖలాశ్రిత కల్పభూజాం ॥

ఈ రచనను అంకితమిస్తూ.......

పుచ్చా శ్రీనివాసరావు
జ్యోతిష గ్రంథ రచయిత

# వినతి

ప్రతీ వ్యక్తి తన జీవితంలో ఏదోక సమయంలో ఎంతో కొంతైనా కష్టాలు పడక మానడు. ఈ కష్టముల నివారణకు లేదా వాటి తీవ్రతను తగ్గించడానికి వివిధ నివారణల(రెమిడీస్)ను ఆశ్రయిస్తాడు.

లాల్‌కితాబ్ విశేషంగా నివారణలు తెలియచేసే గ్రంథంగా పేరుపడింది. ఇది ఉత్తర భారతదేశంలో విశేష ప్రాచుర్యంలో ఉంది. లాల్‌కితాబ్‌లో తెలియచేసిన రెమిడీలు చాలావరకు నైతిక ప్రవర్తనను పెంపొందించేవిగా ఉండడం గమనార్హం. ఉదాహరణకు 1.అబద్ధము ఆడరాదు. 2.పెద్దలపై గౌరవం చూపాలి. 3.ఇంట్లోని పెద్దవారి ఆశీస్సులు తీసుకోవాలి. 3.స్త్రీలను గౌరవించడం,అసహాయులైన వారిని ఆదరించడం, 4.మనతో జీవించే మూగజీవాలకు ఆహారం తినిపించడం 5.తామస గుణాన్ని పెంచే మద్యాదులను ముట్టుకోవద్దని చెపుతుంది. ఇవే సగం రెమిడీలు.

మన ప్రమేయం లేకుండా జరిగే తప్పులకు,తప్పని పరిస్థితులలో చేసే పనులకు, పూర్వజన్మార్జిత పాపఫలితాల నివారణకు ఇందు నివారణలు చెప్పబడ్డాయి. తెలిసి తప్పులు చేస్తూ వాటినుండి బయట పడడానికి నివారణలు ఉండవనే చెప్పాలి. ఇవి వర్తమానంలో భాదపెట్టకపోయినా కొంతకాలానికి,లేదా తరువాత జన్మలోను, లేదా వీరి వారసులపై ఎవ్వరిపైనేనా వీటి ప్రభావం చూపించవచ్చును. అందుకే ఎవ్వరు చేసిన ఖర్మ వారనుభవించవలసిందే అనే నానుడి ఏర్పడింది.

ఈనాడు రెమిడీల పేరుతో అనేక పుస్తకాలు వెలువడుతున్నాయి.వీటిలో లాల్‌కితాబ్ అనుసరించి రెమిడీలు తెలియచేయడం కంటే సులువైనవైన రత్నములు, రుద్రాక్షలు వీటిని గురించి మాత్రమే చర్చించడం జరుగుతోంది. మందుల షాపులో అనేక మందులు ఉండవచ్చును. అయితే రోగనిర్ధారణ చేయకుండా ఆ మందు దేనికి పనిచేస్తుందనే విషయం తెలుసుకోకుండా మందును వాడితే అది ఏ విధంగా పనిచేయదో అదేవిధంగా కారణం తెలుసుకోకుండా చేసే రెమిడీలు నీటి మీద రాతల్లా వ్యర్ధం అవుతాయి. లాల్‌కితాబ్‌ను అనుసరించి జాతక విచారణ చేసి దానికి తగిన రెమిడీలు చేస్తే చక్కని ఫలితాలు కలుగుతాయి.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని లాల్‌కితాబ్ ప్రకారం జాతకం పరిశీలించే విధానము, రాశీదృష్టులు,గ్రహముల ఫలితములు ఇందు తెలియచేయడం జరిగింది. మరీ సూక్ష్మమైన వివరాల జోలికి పోకుండా సాధరణ జాతక పరిశీలిన చేసేవారు సులువుగా అర్ధం చేసుకునే విధంగా ఈ రచనను కూర్చడం జరిగింది. అనేక దోషాలకు కారణమైన పితృ ఋణాలు,అవి ఏర్పడే విధానము,చేసుకోవలసిన రెమిడీలను, కుజ దోషంపై లాల్‌కితాబ్ అభిప్రాయం వంటి ఆసక్తి కరమైన విషయాలను ఇందు చర్చించడం జరిగింది.

ఈ రచనలో నాకు సహకరించి కొన్ని పట్టికలు తయారుచేసిన నా కుమార్తె చిరంజీవి మాధురికి నా ఆశీస్సులు తెలియచేస్తున్నాను. ఈ రచనను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ తన అభిప్రాయము తెలియచేసిన మిత్రులు ప్రముఖ రత్ననిపుణులు శ్రీ కంచర్ల శరత్‌బాబుకు నా అభినందనలు తెలియచేస్తున్నాను.

ఈ పుస్తకాన్ని చక్కగా ముద్రించిన మోహన్ పబ్లికేషన్స్, రాజమండ్రి అధినేత శ్రీ ఆకుల నరసింహరావుగారు, వారి కుమారుడు శ్రీ రామచంద్రరావు గారికి, నా హృదయపూర్వక అభివందనాలు తెలియ చేస్తున్నాను.

నా రచనలు చదివి నన్ను ఆదరిస్తు, తమ అభిప్రాయాలను నాకు తెలియ చేస్తున్న ప్రియ పాఠకులకు నా వందనాలు తెలియచేస్తున్నాను. లాల్‌కితాబ్ అర్ధం చేసుకోవడంలో లేదా వివరించడంలో ఏవైనా తెలిసో తెలియకోతప్పులుచేసి ఉంటే వాటిని నాకు తెలియచేసిన మలి ముద్రణలో వాటిని సవరించుకుంటానని తెలియ చేసుకుంటున్నాను.

ఇది వివిధ భాషలలో తర్జుమాచేయబడ్డ లాల్‌కితాబ్ గ్రంథాలను పరిశీలించి కూర్చి వ్రాసినది. వివిధ రెమిడీలు పాటించే ముందు అనుభవజ్ఞులైన వారి సలహాను కూడా తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మీ చేతిలో ఉన్న ఈ రచన మీ మనోభీష్టాలు నెరవేర్చాలని ఆ పరమేశ్వరుని కోరుతూ.....

పుచ్చా శ్రీనివాసరావు

వ్యయ విజయదశమి

# విషయసూచిక

1. **ముందుమాట** **4**

2. **లాల్‌కితాబ్ అంటే ఏమిటి?** **8**

3. **లాల్ కితాబ్ గ్రంథకర్త** 11

4. **లాల్‌కితాబ్ పరిచయం** **12**

5. **జాతక చక్ర నిర్మాణం** **14**
లాల్‌కితాబ్‌ను అనుసరించి విశేషము

6. **వర్ష చక్ర నిర్మాణము** **16**
సంవత్సర చక్రం సాధించే విధానము, పురాతన గ్రంథములోని
విశేషము- లాల్‌కితాబ్‌ను అనుసరించి వర్షచక్రం
తయారుచేసే విధానము, జాతకవివరములు
లేనివారికి చక్రంతయారుచేయడం

7. **ద్వాదశభావాలు పరిచయం** **23**
లగ్నము లేదా మొదటస్థానము-రెండవస్థానము
మూడవస్థానమునాల్గవ స్థానము-ఐదవస్థానము
ఆరవస్థానము- ఏడవస్థానము-ఎనిమిదవ స్థానము
తొమ్మిదవ స్థానము-పదవస్థానము-పదకొండవ స్థానము
పన్నెండవ స్థానము

8. **గ్రహములు** **32**
గ్రహలింగములు-రాశులకు గ్రహములకు సంబంధము
గ్రహముల ఉచ్చా స్థానములు-స్థిర ఆధిపత్యములు
మిత్ర,శత్రు,సములు- కృత్రిమగ్రహములు
ధార్మిక గ్రహములు-అంధగ్రహములు
సహచరగ్రహాలుపాపల భైరవుడు -
శుభగ్రహము ఒక్కడే ఉన్నపుడుఫలితము
జంట గ్రహముల సామూహిక ఫలితము-నిద్రాణమైన గ్రహములు

9. **గ్రహదృష్టి** **40**
సాధారణ దృష్టి–కుజునికి విశేషము–గురునకు విశేషము
–శనికి విశేషం లాల్ కితాబ్ దృష్టులు
సామాన్యదృష్టి–పరస్పర సహాయదృష్టి–విశ్వాసఘాతదృష్టి–
ముఖాముఖి దృష్టి–ఆకస్మికప్రమాద దృష్టి–సహచర రక్షణదృష్టి.

10. **తాజక పద్ధతిలో జాతక విచారణ**
వర్షకుండలిని పరిశీలించే విధానము

11. **వివిధరాశులవారికి రెమిడీస్** **51**
మేష – వృషభ – మిధున – కర్కాటక – సింహ – కన్య
తుల వృశ్చిక – ధనస్సు – మకర – కుంభ – మీనములు

12. **గ్రహములు వివిధ రాశులలో ఉన్నపుడు ఫలితములు** **64**
రవి–చంద్ర–కుజ–బుధ–గురు–శుక్ర–శని–రాహువు–కేతువు
వీటికి చెప్పబడిన నివారణా చర్యలు
13. జాతక పరిశీలినలో మరికొన్ని సూచనలు 139
లాల్‌కితాబ్ ప్రకారం జాతక విశ్లేషణలో పరిశీలించదగిన అంశాలు

14. **ఋణానుబంధము** **142**
పితృ ఋణాలు–గ్రహయోగములు–ఫలిత సూచనలు
నివారణలు మరియు ఇతర రెమిడీస్

15. **ఏలినాటి శని–దోష నివారణ** **150**
ఏలినాటిశని – అర్ధాష్టమశని – అష్టమశని – ఫలితాలు
ఆచరించవలసిన నివారణలు

16. **కుజదోషం** **152**
శుభఫలితాలు–కుజదోష భంగము–నివారణాచర్యలు

17. **రోగములు–స్వస్థత** **155**
రోగనిర్ధారణచేయడం–వివిధగ్రహములకు చెప్పబడినరోగాలు
కాలపురుషాంగములు – సాధారణ రెమిడీలు

18. **మరికొన్ని నివారణలు** **158**

19. **దశాంతర్దశలు–నివారణోపాయములు** 163
అంతర్దశల పట్టికలు

# లాల్ కితాబ్ అంటే ఏమిటి?

హిందీ భాషలో లాల్ అంటే ఎరుపు కితాబ్ అంటే పుస్తకం అనే అర్థం. అంటే ఎర్రనిఅట్ట కలిగి ఉండడంతో లాల్‌కితాబ్‌గా ప్రసిద్ధి చెందింది. ఇందులోని ప్రత్యేకత జాతకం,హస్తసాముద్రికం, వార్షిక జాతక చక్రం ఆధారంగా నిర్దేశితమైన దోషాల నివరణను సూచింబడడం. సాధరణ జ్యోతిష సూత్రాలకంటే భిన్నమైన రీతిలో విచారణ చేయడం ఇందులో కనిపిస్తుంది.

ఈ దోషాలకు కేవలం నివారణలను సూచిండమే కాకుండా అసలు ఆ దోషాలు ఏర్పడడానికి గల కారణాలను తెలియచేసి,ఆ దోషాలు సంపూర్ణంగా నివారించడానికి దోహదం చేస్తుంది.

సాధరణంగా మనం చేసే కర్మలు మూడు రకాలుగా ఉంటాయి.

1.**ప్రారబ్ధం** 2. **సంచితం** 3.**ఆగామి**

**ప్రారబ్దం** – పూర్వజన్మలో మనం చేసిన కర్మకు ఫలితంగా వచ్చేది.దీని తొలగించడం అంత సులువైన విషయం కాదు.

**సంచితం** – పూర్వం చేయబడి నిల్వగా ఉండేది

**ఆగామి** – రాబోయే కాలములో అనుభవించవలసినది.

దీనిని సులువుగా అర్థం చేసుకోడానికి వీలుగా ఈ ఉదాహరణను పరిశీలిం చండి.

దీనిని మహాభారతంలో భీష్ముడు ధర్మరాజుకు చెప్పినది.

యుద్ధంలో ఇద్దరు యోధులు పోరాడుతున్నారు. వారిద్దరు ఒకరిపై ఒకరు బాణాలు విడుచుకుంటున్నారు అనుకుంటే ఒకయోధుడు బాణం విడిచిన సమ యంలో రెండవ వ్యక్తి అతనిని శరణు కోరినా అప్పటికే విడిచిన బాణం గాయం చేయకమానదు. అలాగే ప్రారబ్ధకర్మగా చెప్పవచ్చును. దీనినితొలగించడం సులువైన పనికాదు.

శరణు కోరిన సమయానికి మరొక బాణాన్ని ప్రయోగించడానికి సిద్ధమైనా అది ఇంకా ప్రయోగింపలేదు కనుక దీనినుండి బయటపడవచ్చును. ఇది సంచిత కర్మ. కొంత ప్రయత్నం చేసి దీనిని తొలగించుకోవచ్చును.

శరణు కోరిన సమయానికి అమ్ముల పొదినుండి బాణం తీయబోతుంటే దానిని ఆపవచ్చును. ఇది ఆగామికర్మగా చెప్పవచ్చును. ఇప్పటి మన సత్ప్రవర్తన ద్వారా ఆగామిని మంచిగా మలుచుకునే అవకాశం ఉంది. ప్రతి క్రియలద్వారా దుష్టమైన సంచిత కర్మలను తొలగించుకోవచ్చును.

**జన్మాంతర కృతం పాపం వ్యాధిరూపేణ బాధితే! తచ్ఛాన్తి....**”

పూర్వ జన్మలలో చేసిన పాపలకు ఫలంగా వచ్చిన వ్యాధులను, ఔషధాలు, దానాలు, జపాలు,మొదలైన వాటిద్వారా శాంతింప చేసుకోవచ్చును. ఇందులో మందులు లౌకిక ప్రయత్నం,దాన జపాదులు ఆధ్యాత్మికం.

అందుచేత పూర్వకర్మను జయించాలంటే ఆధ్యాత్మిక ప్రయత్నం,లౌకిక ప్రయత్నం రెండు చేయాలి. ఇది తెలుసుకోవాలంటే జ్యోతిషం అవసరం అవుతుంది. రాబోయే సుఖఃదుఖాలను ముందుగా తెలుసుకుని దానికి అనుగుణంగా మసులుకోవచ్చును. గ్రహప్రభావం అనుభవించవలసిందే అనుకుంటే పురుష ప్రయత్నం వ్యర్థం అవుతుంది. కాని పురుష ప్రయత్నం ప్రబలమైతే పూర్వకర్మ తొలగిపోతుంది.

ప్రారబ్ధ కర్మ అంటే వారుచేసినదే కాకపోవచ్చును. అంతకుముందు తరాలలో పెద్దలు చేసిన తప్పులు ఒకటి రెండు తరాలలో ఎటువంటి పాప ఫలితాలను సూచించక పోయినా తరువాత తరాలవారిపై ఈ ప్రభావాన్ని చూపిస్తాయి.

ఉదాహరణకు ఒక వ్యక్తి తన ఇంటిలోని ఎద్దునో లేదా ఆవునో అకారణంగా హింసించారు. స్వతసిద్ధంగా ఆ వ్యక్తి ఉత్తముడైతే దీని తాలుకు పాపము వారిని ఏమి చేయకపోవచ్చు. ఆ వ్యక్తి తరువాత తరంలోవారు సన్మార్గంలో నడుస్తూ తమ జీవితాలను గడపడం మరియు వారి పూర్వ జన్మలలో పుణ్య విశేషాలచే ఆ పాపం వారిని భాదించక పోవచ్చును. ఆ తరువాత తరంలో వారికి అనుకోకుండా పై హింసతాలూకు ఫలితం ప్రభావితం చేయడంతో వీరు ఆ పాపఫలితాలను మోయవలసి వస్తుంది.


అది సంతాననష్టము కావచ్చు,ఉద్యోగములో తరచు ఇబ్బందులు ఎదుర్కోవచ్చు ఎంత కష్టపడినా సరియైన ఫలితాలు పొందలేకపోవచ్చును ఇలా వివిధ రకాలుగా ఈ ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది.

ఇది కేవలం ఏ ఒక్కరికో కాకుండా కుటుంబ సభ్యులలో అందరి మీద(అరుదుగా) కొందరి మీద ఉండే అవకాశం ఉంది. అందుకోసమో లాల్ కితాబ్‌లో చెప్పే అనేక నివారణాచర్యలు రక్త సంబంధీకులు అందరు చేయాలని నిర్దేశిస్తుంది.

దీన్ని తెలుసుకోవడం ఎలా?

వ్యక్తి జాతకాన్ని పరిశీలించి అందులో గ్రహములను స్థితి గతులను అనుసరించి లాల్ కితాబ్‌లో చెప్పబడిన పద్ధతిలో ఇటులంటి ఋణాలను లేదా బాధలను తెలుసుకుని, వాటికి చెప్పబడిన నివారణలుచేసి సత్ఫలితాలు పొంద వచ్చును.

మరిన్ని వివరాలకు చూడండి–ఋణానుబంధము (14వ అధ్యాయము)


ఈ గ్రంథములో జన్మకుండలిని
తెలియచేసే విధానం
వివరించబడుతోంది.

# లాల్ కితాబ్ గ్రంథకర్త

ఈ గ్రంథం పందొమ్మిదవ శతాబ్ద ప్రారంభంలో స్వాతంత్ర్యానికి పూర్వ అఖండ భారతదేశం (విభజనకు పూర్వం) ఇప్పటి పాకిస్థాన్‌లో లాహోర్ పట్టణవాసి **పండిత రూప్‌లాల్‌చే** ఉర్దూ భాషలో రచించిన గ్రంథము. పండిత రూప్‌లాల్ ప్రఖ్యాత జ్యోతిష పండితునిగా,ఆధ్యాత్మికవేత్తగా విశేషమైన కీర్తి కలిగినవారు. ఆనాడు పశ్చిమభారతదేశం,ఢిల్లీ,ఈ నాటి పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ ప్రాంతాలలో వ్యవహార భాషగా అధికార భాషగా ఉర్దూ ఉండడం కారణంగా ఈ గ్రంథం అదే భాషలో వ్రాయబడింది. అయితే ఇది ఈ నాడు అలభ్యం.

తరువాత కాలంలో జలంధర్ జిల్లా ఫెరూవాలా గ్రామస్థుడు **పండిట్ గిరిధారిలాల్**చే 1952లోను,ఇంచు మించు ఇదే సమయంలో కాంగ్రా జిల్లా రహాన్ గ్రామస్థుడు **పండిట్ ఆత్మారామ్** అనే వారిచే ఈ గ్రంథం ముద్రించ బడింది. ఇందులో పండిట్ గిరిధార్‌లాల్‌చే ప్రచురించబడింది 1,173 పేజీల బృహద్గ్రంథమైతే పండిత ఆత్మారామ్‌చే ప్రచురించబడిన గ్రంథంలో 380 పేజీలు మాత్రమే ఉన్నాయి. ఈ రెండు పంజాబీ మరియు పహారి మాండలికాలతో ఉన్నా ప్రధాన గ్రంథంలో చెప్పిన విషయాలన్ని ఇందు ఉండడం జరిగింది.

ఎరుపు అట్టతో ఈ గ్రంథం జ్యోతిష్యులను విశేషంగా ఆకట్టుకుందనే చెప్పవచ్చును.

# లాల్‌కితాబ్‌కు పరిచయం

**బీమారీ కా బగైర్ దవాఈ భీ ఇలాజ్ హై। మగ ర్ మౌత కా కోఈ ఇలాజ నహీ**

**దునియావి హిసాబ్ కితాబ్ హై। కోఈ దావా-ఎ-ఖుదాఈ నహీ॥**

ఔషధములు లేకుండా ఈ లాల్‌కితాబ్‌లో సూచించిన నివారణలు చేయడం ద్వారా రోగాలను కుదర్చవచ్చును. అయితే మరణము అనివార్యమైనది. మరణానికి ఎటువంటి నివారణలేదు. ఈ విషయంలో సమర్ధుడైన ఏ జ్యోతిష్యుడు భగవంతుని భాద్యుడిని చేయలేడు.

**ఇది లాల్‌కితాబ్‌లో చెప్పిన మొట్టమొదటి వాక్యము**

## లాల్‌కితాబ్‌కి పూర్వరంగం

**కుర్వన్నే వేహ కర్మాణి జిజీవిషే చ్ఛతగ్ం సమా ।**

**ఏవం త్వయి నాన్యధేతోస్తి న కర్మలిప్యతే నరే- ॥** ఈశోపనిషత్తు

మానవుడు కర్మలు చేస్తూ నిండూ నూరేళ్ళు జీవించాలని కోరుకోవాలని చెప్పబడిన ఉపనిషత్ వాక్యం.

అయితే వాస్తవంలో నిత్యజీవితంలో అనేక సమస్యలు ఏర్పడడం,దానినుండి బయటపడడానికి ఏవైనా నివారణోపాయాలకై ప్రయత్నించడం వేదకాలంనుండి వస్తున్నదే. వేదాలలో నాల్గవదైన అధర్వణవేదంలో కొంత భాగం ఈ నివారణో పాయలు విశేషంగాతెలియచేయబడ్డాయి. దాని మంత్రాలలో క్షుద్రశక్తులకు, భూతప్రేత పిశాచ్చోటనలకు, వివిధ రోగాల నివారణకు,తమ కష్టాలనుండి బయట పడడానికి సంబంధించినవి ఎక్కువ కనబడతాయి. ఇవి క్లిష్టమైన ప్రక్రియలు కావడం అందరు పాటించే వీలులేకపోవడంతో అందరికి వీటిని ఆచరించడం కష్టంగా ఉండేది. తరువాత కాలంలో పురాణాలలో తెలియచేయబడిన స్తోత్ర మంత్రాదులతో దేశ కాలమాన పరిస్థితులను అనుసరించి తగుమార్పులతో దేవతార్చనలు, యజ్ఞ యాగా దులు ఆచరించడంవంటివి చేసేవారు. తరువాతకాలంలో అనేకరకములైన ప్రక్రియలు చెప్పబడ్డాయి.

ఆ తరువాత కాలంలో భారతదేశంపై విదేశీయుల దండయాత్రలు జరగడం తరువాత పాశ్చాత్యుల రాకపోకలు ఎక్కువ అయ్యాయి. భారతదేశం పశ్చిమభాగము నుండి ముస్లిములు ఇక్కడ స్థిరపడి ఇక్కడ పరిస్థితులతో మమేకం చెందడం జరిగింది. ఈ విధంగా వివిధ మతాలతో అఖండ భారత దేశం నవీనయుగంలోకి అడుగు పెట్టింది.

భిన్న సంస్కృతుల కలయికతో కష్టసుఖాలను ఒకరితో ఒకరు కలసి పంచుకోవడం అనుసరించదగిన ప్రతిదానిని ఆచరించడం జరిగేది. అయితే ఒక మతంలో చెప్పిన సమస్యకు చెప్పబడిన నివారణ,మిగిలిన మతాలవారు ఆచరించ లేకపోవడం, ఆచరించాలని ఉన్నా సామాజికమైన కట్టుబాట్ల కారణంగా ఆచరించడానికి వీలులేక పోవడం జరిగేది.

ఆ తరువాత కాలంలో కొన్ని నివారణా చర్యలు అందరు ఆచరించడానకి వీలుగా కొందరు ప్రయత్నించి విజయం సాధించడం జరిగింది. దీనికి జాతి,మత,కుల భేదములు లేకుండా ఉండడంతో అందరికి ఆమోదయోగ్యమయ్యాయి.

ఈ కాలంలో పుట్టిందే **లాల్‌కితాబ్.** ఇందు తెలియచేయబడిన నివారణా చర్యలు జాతి మత కుల వర్ణ భేదములేకుండా పాటించ దగినవే. ఈ విధంగా ఉత్తర పశ్చిమ భారతదేశంలో ఇది విశేషమైన ఖ్యాతి గడించింది. ఈ ఖ్యాతి ఏర్పడ డానకి గల కారణాలలో ముఖ్యమైనది భాష. ఇది నాటి వాడుక భాష అయిన ఉర్దూలో రచించడం ఒకటైతే ఇందు తెలియచేయబడిన నివారణలు, అత్యంత సులభమైనవి, విశేషంగా ధనం ఖర్చుచేయనక్కరలేకుండా చేసుకోదగినవి అయి ఉండడం కారణంగా అందరికి ఆమోదయోగ్యం అయింది

ఉత్తర భారతదేశంలో ఏర్పడినన్ని మార్పులు యుద్ధాలు దక్షిణ భారతదేశంలో లేకపోవడం కారణంగా ఈ ప్రాంతాలలో చెప్పుకోదగిన మార్పులు ఏర్పడలేదు. అందువలన ఇటీవల కాలం వరకు సాంప్రదాయంగా చెప్పుకునే నివారణా చర్యలనే ఎక్కువుగా పాటిస్తున్నారు.

ఇటీవల కాలంలో సమాచార రంగంలో వచ్చిన పెను మార్పుల కారణంగా అన్ని విషయాలు స్వల్ప వ్యవధిలో ప్రపంచమంతా తెలుస్తోంది. ఈ కోణంలో వివిధ భాషలలోఉన్న జ్యోతి శ్యాస్త్రగ్రంథాలు మిగతా భాషలలో అనువదించడం జరుగుతోంది.

ఈ కోవలోకి వచ్చేది ఇపుడు మీ చేతులలో ఉన్నది **లాల్‌కితాబ్.**

లాల్‌కితాబ్ రెమిడిస్ పాటించి పూర్తి ఫలితం పొందడానికి లాల్‌కితాబ్‌లో చెప్పిన విధంగానే జాతకాలను పరిశీలిస్తే ఫలితాలు విశేషంగా ఉంటాయి. లాల్‌కితాబ్ జాతకము, హస్తరేఖలను సమన్వయ పరుస్తు ఫలితాలను వివరిస్తుంది. ఈ రచన కేవలము జాతకము ఆధారముగా పరిశీలించే విధానమును వివరిస్తుంది.

# జాతక చక్ర నిర్మాణము

**జాతకము**-ఒక వ్యక్తి భవిష్యత్తు తెలుసుకోవాలన్నా,ఆ వ్యక్తికి గల సమస్యలను విచారణ చేయాలన్నా జాతక చక్రము అత్యంత ముఖ్యమైన సాధనమనే చెప్పవచ్చును. యుద్ధంలో పోరాడే సైనికునికి ఆయుధము వలె,నావికునికి చుక్కాని వలె జ్యోతిష్యులకు జాతకచక్రము అంత ముఖ్యమైనది. జాతకచక్ర నిర్మాణమునకు కావలసిన వివరములు.

అ. జననతేది

ఆ. జనన సమయము

ఇ. పుట్టిన ప్రదేశము

ఈ.పంచాంగము లేదా ఎఫిమరీస్

పైన చెప్పిన వివరములు ఆధారముగా జాతకము అంటే రాశి,నవాంశ,భావములు, వింశోత్తరీ దశాంతర్దశలు తదితర వివరములు తయారుచేసుకోవాలి. *

జాతకచక్రమును అనుసరించి ఫలితములు విచారణ చేసి ఆయా కాలములలో జరిగే శుభాశుభములను దశాంతర్దశల ఆధారంగా విచారణచేసి, ఏమైనా దోషములు ఉంటే దానికి తగిన విధంగా నివారణలు చేయాలి.

## లాల్‌కితాబ్ అనుసరించి జాతకము పరిశీలించడంలో విశేషము

సాధారణంగా జాతకము పరిశీలించేప్పుడు లగ్నం నుండి 12భావాలను,ఆ రాశీ కారకత్వాలతో లెక్కించి జాతక విచారణ చేస్తారు.లాల్ కితాబ్ పద్ధతిని అనుసరించి జాతక విచారణ ప్రత్యేకంగా ఉంటుంది.లాల్ కితాబ్‌లో దీనిగురించి ఇలా చెప్పబడింది.

**రాశీ ఛోడ్ నక్షత్ర భూలా నాహీ కోఈ పంచాంగ్ లియా।**

**మేష రాశి ఖుద లగన కో గిరకర్ బారహ్ పక్కే ఘర్ మానాలియా ॥**

రాశులను,నక్షత్రములను పంచాంగములో అంతర్గతంగా ఉన్న విషయాలు. ఎపుడు లగ్నము మేషరాశిగా భావించి వృషభ,మిధున,కర్కాటములను రెండు,మూడు, నాలుగు అని స్థిర స్థానములుగా లెక్కించ వలసి ఉంటుంది.

లాల్‌కితాబ్ అనుసరించి జాతకం పరిశీలించేపుడు రాశులకు ప్రాధాన్యత ఉండదు. కేవలం భావాలు లేదా స్థానాలకు మాత్రమే పరిశీలించవలసి ఉంటుంది.

---

*పంచాంగము లేదా ఎఫిమరీస్ ఆధారముగా రాశి,అంశ,భావములు, దశాంతర్దశలు, ఇతర చక్రముల నిర్మాణముఫలితాలకు ఈ రచయితచే వ్రాయబడిన **40రోజులలోజ్యోతిష్యం నేర్చుకోండి** పరిశీలించగలరు.

ఉదాహరణగా తులా లగ్నములో పుట్టిన జాతకునికి లాల్‌కితాబ్‌ను అనుసరించి మేషరాశి 1వస్థానముగా భావించి జాతక చక్రాన్ని మార్చుకోవలసి ఉంటుంది. ఇది నివారణలు తెలియచేటడానికి విశేషంగా ఉపకరిస్తుంది. లాల్‌కితాబ్ అనుసరించి జాతకమును పరిశీలించే విధానము పరిశీలించండి.

ఉదాహరణ 1– జననతేది 18/12/1975,ఉదయం 03.15 మార్కాపురం. బుధవారం. జననకాల ఘడియలు. 51ఘ–39వి.ఘ–19 లిప్తలు

| | | | |
|---|---|---|---|
| గురు | కేతు | చంద్ర | కుజ |
| | రాశి కుండలి | | శని |
| | | | |
| రవి బుధ | | ల శుక్ర రాహు | |

| | | | |
|---|---|---|---|
| | 1 శుక్ర రాహు | | రవి బుధ |
| | లాల్‌కితాబ్ ప్రకారం | | |
| శని | | | |
| కుజ | చంద్ర | కేతు | గురు |

పై నున్న కుండలిలలో మొదటది జాతకచక్రము, రెండవది లాల్ కితాబ్ ప్రకారం మార్చిన చక్రం. సాధరణంగా జాతకము పరిశీలించి బలాబలములను తెలుసుకుని తరువాత దోషములు నిర్ణయించుటకు లేదా జాతకునికి ఎదురయ్యే వివిధ సమస్యలకు నివారణలను తెలుసుకోడానికి లాల్‌కితాబ్‌ను అనుసరించి విచారణ చెయ్యాలి.

లాల్‌కితాబ్‌ను అనుసరించి జాతకము విచారణ చేయడానికి ముందు వార్షిక చక్రం,భావముల విచారణ,రాశుల విచారణను అర్ధం చేసుకోవలసి ఉంటుంది. అందువలన కొన్ని వివరణలు ఇచ్చిన పిదప పై జాతకము విచారణ చేద్దాం.

ఖచ్చితమైన ఫలితాలకు జాతక చక్రంతోపాటు జాతకునికి ఏ వయస్సులో నివారణా చర్యలు తెలియచేయవలసి వస్తుందో ఆ సంవత్సరానికి వర్ష ఫల కుండలిని తయారుచేయడం అవసరము.

# వర్ష చక్ర నిర్మాణము

లాల్‌కితాబ్‌లో వార్షిక కుండలికి విశేష ప్రాధన్యత యివ్వబడింది. వార్షిక కుండలిని నిర్మాణము చేసే విధానము అనేక గ్రంథాలలో వివిరించబడింది. (ఈ గ్రంథరచయిత వ్రాసి ఈ ప్రచురణకర్తలచే ముద్రించబడిన **"తాజక నీలకంఠీ యమ్"**పరిశీలిచండి.) ఒక సంవత్సరములో జరిగే ఫలితాలను విశ్లేషించడానికి వర్షకుండలి అత్యంత ముఖ్యమైనది. దీనిని సాధించడంలో అనేక పద్ధతులు ఉన్నప్పటికి ప్రధానమైన మూడు పద్ధతులను పరిశీలిద్దాం.

**తయారుచేసే విధానము**–ఈ విశ్వంలో ప్రతిదీ గణిత సూత్రములకు అనుగుణంగా నడుస్తోందనే విషయము అందరికి తెలిసినదే. మన సౌరకుటుంబము లోని గ్రహాలలో ఒక నియమిత కాలంలో తిరిగే గ్రహం సూర్యుడు. ఈయన తన కక్ష్యలో ఒక స్థానం నుండి బయలుదేరి తిరిగి అదే స్థానానికి తిరిగి రావడానికి పట్టేకాలం సంవత్సరం. దీని ప్రమాణము ఖచ్చితంగా చెప్పాలంటే 365 రోజుల–15ఘు–30వి.ఘు–31లిప్తలు.(ఈనాటి లెక్కలలో 365రో –6గం– 13ని–36సెకన్లు). జాతకుడు పుట్టినపుడు రవి యొక్క స్పష్ట స్థితిని తెలుసుకోవాలి. ప్రతీ సంవత్సరము తిరిగి అదే స్థానానికి(స్పష్టస్థితికి రవి చేరే సమయము)వచ్చే సమయము గుర్తించి ఆ సమయములో గ్రహములు,లగ్నాదులను సాధించి ఆ సంవత్సర ఫలితాలు విచారణ చేయవచ్చును.

**ఉదాహరణ జాతకానికి 2006కు వర్షకుండలి సాధన**

**పద్ధతి.1–(తాజక నీలకంఠీయము అనుసరించి)**

అ).గతించిన సంవత్సరాలకు అందలి చతుర్ధాంశమును కలుపగా దినములను, ఆ).గత వర్ష సంఖ్యను 21చే గుణించి 40చే భాగించగా ఘడియలు ఏర్పడును. దీనికి జననకాల వారాది జననకాల ఘడియలు కలుపగా వర్తమాన వర్షకాల దినాది జననకాల ఘడియలు ఏర్పడును.

| | | |
|---|---|---|
| వర్షఫలం నిర్ణయించవలసి సంవత్సరము | .. | 2006 |
| పుట్టిన సంవత్సరము | .. | 1975 |
| | | ---- |
| గత సంవత్సరములు | | 31 |
| | | ---- |

| | | |
|---|---|---|
| | | ది ఘ వి లి |
| అ) 31 X 31/4 = 124+31/4 = | | 38.45.00.00 |
| 31 X 21 = 650/ 40 = | | 16.16.30 |
| | | ----------------- |
| | | 39.01.16.30 |
| | | ----------------- |
| దీనికి దినాది ఘడియలు చేర్చగా | | 04.51.39.19 |
| | | ----------------- |
| | | 43.52.55.49 |

43రోజులను 7చే భాగించగా 1శేషము అనగా ఆదివారం నాడు 52 ఘడియలు 55 వి.ఘ 49 లిప్తలకు (అనగా 2006వసంవత్సరము 18వతేది నాటిరాత్రి)నుండి 32వ సంవత్సరము ప్రారంభమౌతుంది. ఈ సమయానికి గ్రహములు,లగ్నమును సాధించగా ఇది 32వ సంవత్సరానికి వర్షఫల కుండలి అవుతుంది.

## పద్ధతి -2

గతించిన సంవత్సరము సంఖ్యను 1,007చేగుణించి 800చే భాగించగా రోజులు, శేషమును 60చే గుణించి 800చే భాగించగా ఘడియలు,శేషమును 60చే గుణించి 800చే భాగించగా విఘడియలు,శేషమును 60చే గుణించి 800చే భాగించగా లిప్తలు వచ్చును.దీనిని జననకాలవారాది ఘడియలకు కలుపగా ఇష్టకాలానికి వర్షప్రవేశ సమయము తెలియును.

| | |
|---|---|
| పుట్టిన సంవత్సరము | = 1975 |
| ఇష్ట సంవత్సరము | = 2006 |
| గతించిన సంవత్సరములు | = 31 |
| సం.సంఖ్యను 1,007చే గుణించగా | = 31 X 1,007 = 31,217 |
| 31,217ను 800చే భాగించగా | = 31,217/800= 39రో (శేషం 17) |
| శేషము 17ను 60 చే గుణించగా | = 17 X 60 = 1,020 |
| 1,020ను 800 చే భాగించగా | = 1,020 /800 = 1 ఘ (శేషం 220) |
| శేషము 220ను 60 చే గుణించగా | = 220 X 60 = 13,200 |
| 13,200 ను 800 చే భాగించగా | =13,200/800=16వి.ఘ (శేషం400) |
| శేషము 400ను 60 చే గుణించగా | = 400 X 60 = 24,000 |
| 24,000 800 చేభాగించగా | = 24,000/800 = 30 లిప్తలు |

| | |
|---|---|
| | 39.01.16.30 |
| | ----------------- |
| దీనికి దినాది ఘడియలు చేర్చగా | 04.51.39.19 |
| | ----------------- |
| | 43.52.55.49 |

43రోజులను 7చే భాగించగా 1శేషము అనగా ఆదివారం నాడు 52 ఘడియలు 55 వి.ఘ 49 లిప్తలకు (అనగా 2006వసంవత్సరము 18వతేది నాటి రాత్రి)నుండి 32వ సంవత్సరము ప్రారంభమౌతుంది. ఈ సమయానికి గ్రహములు,లగ్నమును సాధించగా ఇది 32వ సంవత్సరానికి వర్షఫల కుండలి అవుతుంది.

ఆ నాటి గ్రహస్థితి ఇలా ఉంది.

| | | | |
|---|---|---|---|
| | | | |
| రాహు | వర్షఫల | | |
| | కుండలి | | కేతు శని |
| రవి శుక్ర | కుజ గురు చంద్ర బుధ | ల | |

| | | | |
|---|---|---|---|
| | ల | కుజ గురు చంద్ర బుధ | రవి శుక్ర |
| శని కేతు | లాల్‌కితాబ్ | | |
| | పద్ధతిలో వర్షకుండలి | | |
| | | | రాహు |

లాల్ కితాబ్ అనుసరించి ఫలితాలను విచారణ చేయడానికి ఈ విధంగా జన్మ జాతకము, వర్ష ఫల చక్రములను పరిశీలించాలి.

గణితముతో ఎక్కువగా పరిచయం లేనివారికి ఇదంతా గందరగోళంగా ఉంటుంది. లాల్‌కితాబ్‌లో ఇటువంటి ఇబ్బందులు లేకుండా సులువుగా వార్షిక కుండలి వేసుకునే విధంగా ఒక పట్టిక ఇవ్వబడింది. అది ఎలా ఉపయోగించుకోవాలో పరిశీలిద్దాం.

ఇది అనుభవంలోకి సరిపోకపోయినా రెమిడీస్ పరంగా మంచి ఫలితాలే వస్తున్నట్లు తెలుస్తోంది.

## లాల్ కితాబ్‌లో చెప్పబడిన వర్షఫల సాధన పట్టిక

ఇందులో అడ్డముగా ఇవ్వబడిన 12 గడులు 12 భావాలు అవుతాయి.

నిలువుగా మొదటి వరుస గతించిన ఆయుర్దాయము, మిగిలిన వరుసలు ఆ సమయానికి గ్రహములు ఉన్న రాశులను తెలియచేస్తుంది. దీనిని ఈ క్రింది పట్టికలో పరిశీలించగలరు.

## లాల్ కితాబ్‌లో చెప్పబడిన వర్షఫల పట్టిక

| సంవత్సరములు / రాశులు→ | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **1** | 1 | 9 | 10 | 3 | 5 | 2 | 11 | 7 | 6 | 12 | 4 | 8 |
| **2** | 4 | 1 | 12 | 9 | 3 | 7 | 5 | 6 | 2 | 8 | 10 | 11 |
| **3** | 9 | 4 | 1 | 2 | 8 | 3 | 10 | 5 | 7 | 11 | 12 | 6 |
| **4** | 3 | 8 | 4 | 1 | 10 | 9 | 6 | 11 | 5 | 7 | 2 | 12 |
| **5** | 11 | 3 | 8 | 4 | 1 | 5 | 9 | 2 | 12 | 6 | 7 | 10 |
| **6** | 5 | 12 | 3 | 8 | 4 | 11 | 2 | 9 | 1 | 10 | 6 | 7 |
| **7** | 7 | 6 | 9 | 5 | 12 | 4 | 1 | 10 | 11 | 2 | 8 | 3 |
| **8** | 2 | 7 | 6 | 12 | 9 | 10 | 3 | 1 | 8 | 5 | 11 | 4 |
| **9** | 12 | 2 | 7 | 6 | 11 | 1 | 8 | 4 | 10 | 3 | 5 | 9 |
| **10** | 10 | 11 | 2 | 7 | 6 | 12 | 4 | 8 | 3 | 1 | 9 | 5 |
| **11** | 8 | 5 | 11 | 10 | 7 | 6 | 12 | 3 | 9 | 4 | 1 | 2 |
| **12** | 6 | 10 | 5 | 11 | 2 | 8 | 7 | 12 | 4 | 9 | 3 | 1 |
| **13** | 1 | 5 | 10 | 8 | 11 | 6 | 7 | 2 | 12 | 3 | 9 | 4 |
| **14** | 4 | 1 | 3 | 2 | 5 | 7 | 8 | 11 | 6 | 12 | 10 | 9 |
| **15** | 9 | 4 | 1 | 6 | 8 | 5 | 2 | 7 | 11 | 10 | 12 | 3 |
| **16** | 3 | 9 | 4 | 1 | 12 | 8 | 6 | 5 | 2 | 7 | 11 | 10 |
| **17** | 11 | 3 | 9 | 4 | 1 | 10 | 5 | 6 | 7 | 8 | 2 | 12 |
| **18** | 5 | 11 | 6 | 9 | 4 | 1 | 12 | 8 | 10 | 2 | 3 | 7 |
| **19** | 7 | 10 | 11 | 3 | 9 | 4 | 1 | 12 | 8 | 5 | 6 | 2 |
| **20** | 2 | 7 | 5 | 12 | 3 | 9 | 10 | 1 | 4 | 6 | 8 | 11 |
| **21** | 12 | 2 | 8 | 5 | 10 | 3 | 9 | 4 | 1 | 11 | 7 | 6 |
| **22** | 10 | 12 | 2 | 7 | 6 | 11 | 3 | 9 | 5 | 1 | 4 | 8 |
| **23** | 8 | 6 | 12 | 10 | 7 | 2 | 11 | 3 | 9 | 4 | 1 | 5 |
| **24** | 6 | 8 | 7 | 11 | 2 | 12 | 4 | 10 | 3 | 9 | 5 | 1 |
| **25** | 1 | 6 | 10 | 3 | 2 | 8 | 7 | 4 | 11 | 5 | 12 | 9 |
| **26** | 4 | 1 | 3 | 8 | 6 | 7 | 2 | 11 | 12 | 9 | 5 | 10 |
| **27** | 9 | 4 | 1 | 5 | 10 | 11 | 12 | 7 | 6 | 8 | 2 | 3 |
| **28** | 3 | 9 | 4 | 1 | 11 | 5 | 6 | 8 | 7 | 2 | 10 | 12 |
| **29** | 11 | 3 | 9 | 4 | 1 | 6 | 8 | 2 | 10 | 12 | 7 | 5 |
| **30** | 5 | 11 | 8 | 9 | 4 | 1 | 3 | 12 | 2 | 10 | 6 | 7 |
| **31** | 7 | 5 | 11 | 12 | 9 | 4 | 1 | 10 | 8 | 6 | 3 | 2 |
| **32** | 2 | 7 | 5 | 11 | 3 | 12 | 10 | 6 | 4 | 1 | 9 | 8 |
| **33** | 12 | 2 | 6 | 10 | 8 | 3 | 9 | 1 | 5 | 7 | 4 | 11 |
| **34** | 10 | 12 | 2 | 7 | 5 | 9 | 11 | 3 | 1 | 4 | 8 | 6 |
| **35** | 8 | 10 | 12 | 6 | 7 | 2 | 4 | 5 | 9 | 3 | 11 | 1 |
| **36** | 6 | 8 | 7 | 2 | 12 | 10 | 5 | 9 | 3 | 11 | 1 | 4 |
| **37** | 1 | 3 | 10 | 6 | 9 | 12 | 7 | 5 | 11 | 2 | 4 | 8 |
| **38** | 4 | 1 | 3 | 8 | 6 | 5 | 2 | 7 | 12 | 10 | 11 | 9 |
| **39** | 9 | 4 | 1 | 12 | 8 | 2 | 10 | 11 | 6 | 3 | 5 | 7 |
| **40** | 3 | 9 | 4 | 1 | 11 | 8 | 6 | 12 | 2 | 5 | 7 | 10 |
| **41** | 11 | 7 | 9 | 4 | 1 | 6 | 8 | 2 | 10 | 12 | 3 | 5 |
| **42** | 5 | 11 | 8 | 9 | 12 | 1 | 3 | 4 | 7 | 6 | 10 | 2 |
| **43** | 7 | 5 | 11 | 2 | 3 | 4 | 1 | 10 | 8 | 9 | 12 | 6 |
| **44** | 2 | 10 | 5 | 3 | 4 | 9 | 12 | 8 | 1 | 7 | 6 | 11 |
| **45** | 12 | 2 | 6 | 5 | 10 | 7 | 9 | 1 | 3 | 11 | 8 | 4 |
| **46** | 10 | 12 | 2 | 7 | 5 | 3 | 11 | 6 | 4 | 8 | 9 | 1 |
| **47** | 8 | 6 | 12 | 10 | 7 | 11 | 4 | 9 | 5 | 1 | 2 | 3 |

సంవత్సరములు

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **48** | 6 | 8 | 7 | 11 | 2 | 10 | 5 | 3 | 9 | 4 | 1 | 12 |
| **49** | 1 | 7 | 10 | 6 | 12 | 2 | 8 | 4 | 11 | 9 | 3 | 5 |
| **50** | 4 | 1 | 8 | 3 | 6 | 12 | 5 | 11 | 2 | 7 | 10 | 9 |
| **51** | 9 | 4 | 1 | 2 | 8 | 3 | 12 | 6 | 7 | 10 | 5 | 11 |
| **52** | 3 | 9 | 4 | 1 | 11 | 7 | 2 | 12 | 5 | 8 | 6 | 10 |
| **53** | 11 | 10 | 7 | 4 | 1 | 6 | 3 | 9 | 12 | 5 | 8 | 2 |
| **54** | 5 | 11 | 3 | 9 | 4 | 1 | 6 | 2 | 10 | 12 | 7 | 8 |
| **55** | 7 | 5 | 11 | 8 | 3 | 9 | 1 | 10 | 6 | 4 | 2 | 12 |
| **56** | 2 | 3 | 5 | 11 | 9 | 4 | 10 | 1 | 8 | 6 | 12 | 7 |
| **57** | 12 | 2 | 6 | 5 | 10 | 8 | 9 | 7 | 4 | 11 | 1 | 3 |
| **58** | 10 | 12 | 2 | 7 | 5 | 11 | 4 | 8 | 3 | 1 | 9 | 6 |
| **59** | 8 | 6 | 12 | 10 | 7 | 5 | 11 | 3 | 9 | 2 | 4 | 1 |
| **60** | 6 | 8 | 9 | 12 | 2 | 10 | 7 | 5 | 1 | 3 | 11 | 4 |
| **61** | 1 | 11 | 10 | 6 | 12 | 2 | 4 | 7 | 8 | 9 | 5 | 3 |
| **62** | 4 | 1 | 6 | 8 | 3 | 12 | 2 | 10 | 9 | 5 | 7 | 11 |
| **63** | 9 | 4 | 1 | 2 | 8 | 6 | 12 | 11 | 7 | 3 | 10 | 5 |
| **64** | 3 | 9 | 4 | 1 | 6 | 8 | 7 | 12 | 5 | 2 | 11 | 10 |
| **65** | 11 | 2 | 9 | 4 | 1 | 5 | 8 | 3 | 10 | 12 | 6 | 7 |
| **66** | 5 | 10 | 3 | 9 | 2 | 1 | 6 | 8 | 11 | 7 | 12 | 4 |
| **67** | 7 | 5 | 11 | 3 | 10 | 4 | 1 | 9 | 12 | 6 | 8 | 2 |
| **68** | 2 | 3 | 5 | 11 | 9 | 7 | 10 | 1 | 6 | 8 | 4 | 12 |
| **69** | 12 | 8 | 7 | 5 | 11 | 3 | 9 | 4 | 1 | 10 | 2 | 6 |
| **70** | 10 | 12 | 2 | 7 | 5 | 11 | 3 | 6 | 4 | 1 | 9 | 8 |
| **71** | 8 | 6 | 12 | 10 | 7 | 9 | 11 | 5 | 2 | 4 | 3 | 1 |
| **72** | 6 | 7 | 8 | 12 | 4 | 10 | 5 | 2 | 3 | 11 | 1 | 9 |
| **73** | 1 | 4 | 10 | 6 | 12 | 11 | 7 | 8 | 2 | 5 | 9 | 3 |
| **74** | 4 | 2 | 3 | 8 | 6 | 12 | 1 | 11 | 7 | 10 | 5 | 9 |
| **75** | 9 | 10 | 1 | 3 | 8 | 6 | 2 | 7 | 5 | 4 | 12 | 11 |
| **76** | 3 | 9 | 6 | 1 | 2 | 8 | 5 | 12 | 11 | 7 | 10 | 4 |
| **77** | 11 | 3 | 9 | 4 | 1 | 2 | 8 | 10 | 12 | 6 | 7 | 5 |
| **78** | 5 | 11 | 4 | 9 | 7 | 1 | 6 | 2 | 10 | 12 | 3 | 8 |
| **79** | 7 | 5 | 11 | 2 | 9 | 4 | 12 | 6 | 3 | 1 | 8 | 10 |
| **80** | 2 | 8 | 5 | 11 | 4 | 7 | 10 | 3 | 1 | 9 | 6 | 12 |
| **81** | 12 | 1 | 7 | 5 | 11 | 10 | 9 | 4 | 8 | 3 | 2 | 6 |
| **82** | 10 | 12 | 2 | 7 | 5 | 3 | 4 | 9 | 6 | 8 | 11 | 1 |
| **83** | 8 | 6 | 12 | 10 | 3 | 5 | 11 | 1 | 9 | 2 | 4 | 7 |
| **84** | 6 | 7 | 8 | 12 | 10 | 9 | 3 | 5 | 4 | 11 | 1 | 2 |
| **85** | 1 | 3 | 10 | 6 | 12 | 2 | 8 | 6 | 5 | 4 | 9 | 7 |
| **86** | 4 | 1 | 8 | 3 | 6 | 12 | 11 | 2 | 7 | 9 | 10 | 5 |
| **87** | 9 | 4 | 1 | 7 | 3 | 8 | 12 | 5 | 2 | 6 | 11 | 10 |
| **88** | 3 | 9 | 4 | 1 | 8 | 10 | 2 | 7 | 12 | 5 | 6 | 11 |
| **89** | 11 | 10 | 9 | 4 | 1 | 6 | 7 | 12 | 3 | 8 | 5 | 2 |
| **90** | 5 | 11 | 6 | 9 | 4 | 1 | 3 | 8 | 10 | 2 | 7 | 12 |
| **91** | 7 | 5 | 11 | 2 | 10 | 4 | 6 | 9 | 8 | 3 | 12 | 1 |
| **92** | 2 | 7 | 5 | 11 | 9 | 3 | 10 | 4 | 1 | 12 | 8 | 6 |
| **93** | 12 | 8 | 7 | 5 | 2 | 11 | 9 | 1 | 6 | 10 | 3 | 4 |
| **94** | 10 | 12 | 2 | 8 | 11 | 5 | 4 | 6 | 9 | 7 | 1 | 3 |
| **95** | 8 | 6 | 12 | 10 | 5 | 7 | 1 | 3 | 4 | 11 | 2 | 9 |
| **96** | 6 | 2 | 3 | 12 | 7 | 9 | 5 | 10 | 11 | 1 | 4 | 8 |
| **97** | 1 | 9 | 10 | 6 | 12 | 2 | 7 | 5 | 3 | 4 | 8 | 11 |
| **98** | 4 | 1 | 6 | 8 | 10 | 12 | 11 | 2 | 9 | 7 | 3 | 5 |
| **99** | 9 | 4 | 1 | 2 | 6 | 8 | 12 | 11 | 5 | 3 | 10 | 7 |
| **100** | 3 | 10 | 8 | 1 | 5 | 7 | 6 | 12 | 2 | 9 | 11 | 4 |

ఉదాహరణకు కుజుడు జాతకంలో 5వ ఇంటో ఉన్నాడు అనుకుంటే 15 సంవత్సరములు గడిచి 16వ సంవత్సరములో 12వ ఇంట్లో ఉన్నాడని తెలుస్తోంది.

ఈ విధంగా అన్ని గ్రహముల స్థితులను వ్రాసుకోవాలి. రవి ఎప్పుడు ఒకే స్థానములో ఉంటాడు. లగ్నము రవి ప్రవేశించిన సమయం బట్టి మారుతు ఉంటుంది. ఆయా వయస్సులో ఏర్పడే సంఘటనలకు అనుగుణంగా విచారణ చేసి లాల్‌కితాబ్ రెమిడీస్‌ను ఆచరించవలసి ఉంటుంది.

పూర్వకాలంలో జాతక వివరాలు ఎవ్వరో కొద్ది మందే తప్ప మిగిలిన వారు తక్కువుగా నమోదు చేసేవారు. ఇటువంటి వారికి జాతక పరిశీలన చేయడం ఎలా? దీనికి ఏమి మార్గము లేదా? ఉంటే ఆ మార్గము ఏమిటి?

**ఎటువంటి జాతక వివరములు లేనివారికి**

**రెమిడీస్ నిర్ణయం చేసే పద్ధతి**

**ఇది ఒక విధంగా జాతకం తయారుచేయడమేనా? దీనికిసమాధానము**

అవుననే చెప్పవచ్చును. పుట్టిన సమయము నుండి ఆఖరి శ్వాస విడిచే వరకు జీవితంలో అనేక సంఘటనలు జరుగుతుంటాయి. ఆయా సంఘటనలలో ముఖ్యమైన వాటికి  కారకులైన గ్రహములను నిర్ణయించి దానికి తగిన విధంగా వయస్సును నిర్ధారించి చెప్పడమే.

దీనిని నిర్ధారించే ముందు వివిధ వయస్సులలో కారకులైన గ్రహములను తెలుసు కోవాలి. దీనిని ఈ క్రింది పట్టికలో పరిశీలించవచ్చును.

| వయస్సు | కారకగ్రహము | వయస్సు | కారకగ్రహము |
|---|---|---|---|
| 1-6 | శని | 60-62 | శుక్రుడు |
| 7-12 | రాహు | 63-68 | కుజుడు |
| 13-15 | కేతు | 69-70 | బుధుడు |
| 16-21 | గురుడు | 71-76 | శని |
| 22-23 | రవి | 77-82 | రాహు |
| 24 | చంద్రుడు | 83-85 | కేతువు |
| 25-27 | శుక్రుడు | 86-91 | గురుడు |
| 28-33 | కుజుడు | 92-93 | రవి |
| 34-35 | బుధుడు | 94 | చంద్రుడు |
| 36-41 | శని | 95-97 | శుక్రుడు |
| 42-47 | రాహు | 98-103 | కుజుడు |
| 48-50 | కేతు | 104-105 | బుధుడు |
| 51-56 | గురుడు | 106-111 | శని |
| 57-58 | రవి | 112-117 | రాహు |
| 59 | చంద్రుడు | 118-120 | కేతు |

ఉదాహరణ ద్వారా పై పట్టికను సులభంగా అర్థం చేసుకోవచ్చును.

ఏ జాతక వివరము లేని వ్యక్తి (స్త్రీ లేదా పురుషులలో ఎవరైనా) జీవితంలోని ముఖ్య మైన సంఘటనను అడగండి. అది సంతోషకరమైనదైనా విచారకరమైనదైనా పరవాలేదు ఉదాహరణకు ఒక వ్యక్తి తనకు 25వ సంవత్సరములో వివాహము అయినట్టు చెప్పాడనుకుంటే సాధరణంగా వివాహము అనేది సప్తమస్థానమునకు సంబంధించినది. నైసర్గిక రాశి చక్రంలో సప్తమ స్థానము తుల అవుతుంది. దీనకి అధిపతి శుక్రుడు. ఈ శుక్రుడు పై పట్టికలో 25-27 సంవత్సరాలకు కారకుడవుతాడు. దీనిని బట్టి అతని జాతకమును ఈ క్రింద విధంగా తయారు చేసుకోవచ్చును.

| శని | రాహు | కేతు | గురు | రవి | చంద్ర | శుక్ర | కుజ | బుధ |
|---|---|---|---|---|---|---|---|---|
| 1-6 | 7-12 | 13-15 | 16-21 | 22-23 | 24 | 25-27 | 28-33 | 34-35 |
| 36-41 | 42-47 | 48-50 | 51-56 | 57-58 | 59 | 60-62 | 63-68 | 69-70 |

మరొక ఉదాహరణ పరిశీలించండి. ఒక స్త్రీ తనకు 22వ సంవత్సరములో వివాహము అయినట్టు చెపితే దాని ప్రకారము ఆమె జీవితంలో వివిధ సంవత్సరము లలో జరుగబోయే సంఘటనలకు కారకులను ఇలా వ్రాసుకోవాలి.

పైపట్టికలో శుక్రుడు 25-27 సంవత్సరాలను సూచిస్తాడని తెలుసు కున్నాము. ఈ స్త్రీ జాతకములో వివాహము 22లో జరిగింది కనుక శుక్రునికి చెప్పబడిన వయస్సును దీనికి అనుగుణంగా 3 సంవత్సరాల కాలం తగ్గిస్తే శుక్రునికి 22-25సం.రాలని నిర్ధారణ చేయవచ్చును. ఇలా మిగిలిన పట్టిక తయారు చేసు కుంటే అది ఈ క్రింద విధంగా ఉంటుంది.

వివాహవయస్సు కారకుడు శుక్రుడు22-25 వరకు. 26-31వరకు కుజుడు,32- 33 సం,లు బుధుడు,34-39సం.లు శని,40-45 సం.లు రాహువు ఈ విధంగా సవరించుకుని తదనుగుణంగా ప్రస్తుతం ఉన్న సమస్యకు కారణమైన గ్రహాన్ని గుర్తించి దానికి రెమిడీ చేసుకోవలసి ఉంటుంది.

**ఇది ఒక విధంగా తీగలాగి డొంక పట్టుకోవడం లాంటిదే.**

# ద్వాదశ భావములు

## లగ్నము లేదా మొదటి భావము

**కారక గ్రహం- రవి**

జాతకం మొత్తంమీద అత్యంత ముఖ్యమైన భావము. ఈ మొదటి భావబలం పైనే జాతకం ఆధారపడి ఉంటుందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. లాల్‌కితాబ్‌లో మాయకు జీవికి మధ్య సంఘర్షణను తెలియచేసే స్థానంగా చెప్పబడింది. ఒక వ్యక్తి యొక్క గెలుపు ఓటములు ఈ స్థాన బలంపై ఆధారపడి ఉంటాయి. ఈ స్థానం అనుసరించి ఈ క్రింది విషయాలను తెలుసుకోవచ్చును.

| | | | |
|---|---|---|---|
| దేహం | దేహస్థితి | ఆరోగ్యము | సంపదలు |
| వ్యక్తిత్వము | నడవడిక | రూపం | కీర్తి |
| సంతోషము | సంఘంలో పరపతి | వయస్సు | జ్ఞానము |

ఏ గ్రహమైన ఈ స్థానంలో (ఉచ్ఛలో) ఉంటే ఉన్నతిని కీర్తిని కలుగచేస్తే, పాపగ్రహం లేదా నీచలో ఉన్నగ్రహం ఈ స్థానంలో ఉంటే పై ఫలితాలకు వ్యతిరేక ఫలితాలను కలుగ చేస్తుంది.

**ఈ స్థాన విశేషం** – ఈ స్థానంలో ఎటువంటి గ్రహం లేకపోతే అదృష్టం లేనట్టే. వీరు అదృష్టాన్ని 4,7,10స్థానాలలో వెతుక్కోవలసి వస్తుంది. ఈ కేంద్రాలలో గ్రహాలు లేకేపోతే వీరి అదృష్టాన్ని,3,5,9,11స్థానాలలోను,ఇక్కడా గ్రహాలు లేకపోతే 2,6,8,12లలో విచారణ చేయవలసి ఉంటుంది.

ఏ గ్రహమైన లగ్నంలో ఉంటే ఆ గ్రహము అదృష్టకారకునిగా చెప్పవచ్చును.

**నైసర్గిక స్థానాధిపతి– కుజుడు**

## ద్వితీయ స్థానము లేదా ధర్మస్థానము

**కారక గ్రహం-గురుడు**

ఈ స్థానాన్ని ధర్మస్థానం లేదా దైవస్థానం లేదా కామధేనుస్థానం అంటారు. ఒక వ్యక్తికి ఉద్యోగములో ఉన్నతి,సుఖసంతోషములు,కీర్తి ఈ స్థానమును అనుసరించి తెలుసు కోవచ్చును. ఈ స్థానం అనుసరించి తెలుసుకోదగిన కారకత్వములు

| | | | |
|---|---|---|---|
| ముఖము | కుడికన్ను | నోరు | ముఖము |
| కుడి భుజము | మాట్లాడేనేర్పు | కీర్తి | దైవంపై నమ్మకము |

**ఈ స్థాన విశేషం**–ఈ స్థానంలో ఉన్న గ్రహము అదృష్టకారకుడు అవుతాడు. దశమస్థానంలో గ్రహం లేకపోతే ఈ స్థానం స్తబ్దమవుతందనే చెప్పబడింది. 2,8స్థానాలలో గ్రహములు లేకున్నపుడు ద్వితీయస్థానానికి సంబంధించి శుభఫలితాలు ఏర్పడతాయి. ప్రత్యేకించి 2వ స్థానం ఖాళీగా ఉంటే ఉత్తమమైన ఫలితాలు ఏర్పడతాయి. అలాగే 2లోఉన్నగ్రహాలు 8లో ఉన్న గ్రహాలచే చూడబడతాయి. ద్వితీయంలోని గ్రహాలు6లో ఉన్న గ్రహాలను మిత్ర దృష్టితో చూస్తాయి. 2,6,8స్థానాలలో గ్రహాలున్నపుడు అష్టమస్థానానికి సంబంధించిన పాప ఫలితాలు 6కు మారతాయి. 2,8స్థానాలు ఖాళీగా ఉంటే ఎటువంటి పాపఫలితాలు ఏర్పడవని ఇంతుకు ముందే తెలుసుకున్నాం.

ద్వితీయస్థానం చతుర్థస్థానంనుండి బలం పొందుతుంది. ధర్మస్థానాధిపతి(గురుడు) లేదా శుక్రుడు బలహీనులైనను,9వస్థానం పాడవ్వడం కారణంగా ఏర్పడే పాపఫలితాలు ఏర్పడేప్పుడు 4వస్థానం బలంగా ఉంటే రక్షణ ఏర్పడి పై ఫలితాలు బలహీనపడతాయి. ఇటువంటి సమయాలలో 4వ స్థానాన్ని కారకుడైన చంద్రుని పరిశీలించవలసి ఉంటుంది.

**నైసర్గిక స్థానాధిపతి–శుక్రుడు**

# తృతీయ స్థానము

**కారకగ్రహం- కుజుడు**

సంపదలు నష్టపోవడానికిని, ప్రపంచంనుండి నిష్క్రమణను ఈ స్థానం సూచిస్తుందని లాల్‌కితాబ్ పేర్కొంటొంది. రోగాదులను ఈ స్థానం అనుసరించి తెలుసుకో వచ్చును.ఇంతే కాకుండా ఈ క్రింది కారకత్వాలను విచారణ చేయవచ్చును

| | | | |
|---|---|---|---|
| బంధువులు | సోదరులు | సోదరీలు | సేవకులు |
| పరాక్రమము | గొంతు | కుడిచెయ్యి | ఛాతీ |
| అనారోగ్యములు | ఖర్చు | తల్లితండ్రులమారకం | |

ఈ స్థానంలో చంద్రుడు ఉంటే దురదృష్టాలను తొలగిస్తాడు. అయితే 8లో శనిఉండకూడదు. 3,6,8లలో పాపగ్రహములస్థితి మారకతుల్య దోషాలను కలిగించినప్పటకి 12లో శుభ పాపగ్రహాలలో ఎవరున్నను కొంత రక్షణ ఏర్పడుతుంది. ఉదాహరణకు కుజుడు 12లోను,కేతువు 3లో ఉంటే సంపదలను కలిగిస్తారు. అలాగే బుధుడు 12లోను,గురుడు లేదా శని 3వస్థానంలో ఉండడం కీర్తి గౌరవము ఏర్పడతాయి. ఇక్కడ గురుడు బుధునికి శత్రువైనప్పటికి ఇవే ఫలితాలు ఏర్పడతాయి.

రాహు శుక్రుల 12వస్థాన స్థితి 24లేదా 25వ సంవత్సరంలో కళత్ర మారకాన్ని సూచిస్తుంది. అయితే శని 3లో ఉంటే రాహువిచ్చే ఫలితాలను తొలగించి శుక్రునికి శని సహాయపడతాడు.

3వస్థానానికి ఏర్పడే పాపఫలితాలను 12వస్థానంలో ఉన్న గ్రహం నివారిస్తుంది.

**నైసర్గిక స్థానాధిపతి–బుధుడు,** రాహువుకు ఈ స్థానం ఉచ్చ అవుతుంది.

# చతుర్ధ స్థానము

**కారకగ్రహం- చంద్రుడు**

ఈ స్థానము బాల్యాన్ని వృద్ధాప్యాన్ని సూచిస్తుంది.కారకుడు చంద్రుడు. చంద్రుడు రాత్రి కాలములో బలవంతుడు.అదే విధంగా రాత్రి సమయంలో పుట్టిన వారికి చతుర్ధస్థానములో ఉన్నగ్రహాలు బలము కలిగి ఉంటాయి. ఇది మాతృ గర్భము వంటిదని, నాలుగు వైపులా జలము కాకుండా పాలు పొంగుతుంటుందని చెప్ప బడింది. ఈ స్థానము హృదయము, తల్లి, భూమి, మరియు అశ్వములను సూచిస్తుంది. దీనితో పాటు ఈ క్రింది కారకత్వాలను పరిశీలించవచ్చును.

| | | | |
|---|---|---|---|
| విద్య | వాహనసౌఖ్యము | భూములు | నిధులు |
| తెలివితేటలు | గృహము | సత్ప్రవర్తన | సుగంధములు |
| వస్త్రములు | కీర్తి | వారసత్వము | తొడలు |
| మంచికీర్తి | | | |

ఈ స్థానములో శుక్ర,కుజ,మరియు కేతువులు ఆ రాశికి సంబంధించిన ఫలితములు ఇస్తారు. శని ఈ స్థానములో విషసర్పమువలె ప్రవర్తిస్తే కుజునికి ఈ స్థానము అశుభ ఫలితములను కలుగచేస్తుంది. ఈ స్థానములో గురుడు ఉచ్ఛ ఫలితములను కలుగచేస్తాడు. చంద్రుడు కేంద్రములందు కాకుండా ఇతరస్థానము లందున్నపుడు 4వ స్థానములో వున్న ఏగ్రహమైన అశుభఫలితాలను ఇవ్వదు.చంద్రుడు కోణములందు కాక ఇతర స్థానములలో ఎక్కడ ఉన్నా పాపగ్రహములుగా చెప్పబడిన రాహుకేతువులు సైతం ఎటువంటి పాపఫలితాలను ఇవ్వరు. చతుర్ధ స్థానములో ఉన్న గ్రహములు తాము ఇవ్వవలసిన పాపఫలితాలను శనికి,శని ఉన్న స్థానానికి బదిలీ చేస్తారు.

నైసర్గిక స్థానాధిపతి-చంద్రుడు

# పంచమ స్థానము

**కారకగ్రహం- గురుడు**

గురుడు ఏ స్థానములో ఉన్నా శుభస్థితిలో ఉన్నపుడు ఈ స్థానానికి ప్రత్యేక రక్షణ ఏర్పడుతుంది. ఈ స్థానము సంతానము వారికి సంబంధించిన అన్ని విషయములు,తెలివి తేటలు మొదలైనవాటిని సూచిస్తుంది. దీనితో పాటు ఈ క్రింది కారకత్వాలను పరిశీలించ వచ్చును.

| | | | |
|---|---|---|---|
| సంతానము | అదృష్టము | జ్ఞానము | ఉత్కృష్టత |
| తెలివి | గ్రంథరచన | నిజాయితి | కుడివైపు అంగాలు |

10వస్థానములో గురుడు లేదా రవి లేదా ఇద్దరు ఉన్నపుడు పంచమస్థాన ఫలితాలు పాడుచేస్తారు. ఒకవేళ రవి,గురులకు మిత్రుడైన గ్రహము ఈ స్థానములో ఉన్నా ఇదే రకమైన ఫలితాలు ఏర్పడతాయి. దీనికి రెమిడిగా పంచమస్థానములో

ఉన్న గ్రహములకు సంబంధించిన వస్తువులను శంకుస్థాపన సమయంలో భూమిలో పాతడం మంచిది. ఏదైనా పాపగ్రహము 6వ స్థానములో ఉన్నపుడు స్పర్శచే 5వస్థాన ఫలితాలను పాడుచేస్తాడు. దీనికి నివారణగా 5వస్థానములో ఉన్న గ్రహానికి సంబంధించిన వస్తువులను అగ్నికి ఆహుతి చేయాలి.

రెండు లేదా అంతకంటే ఎక్కువ పాపగ్రహాలు 3,4 లేదా 9లో ఉన్నపుడు 5వస్థానము పై ఈగ్రహముల ప్రభావం ఉంటుంది. అయితే చంద్రుడు ఉచ్చలో ఉన్నపుడు శుక్ర,శనులవల్ల ఏర్పడిన పాపఫలితాలు విశేషంగా తగ్గుతాయి. రవి గురులు, రవి శుక్రులు ఈ స్థానములో ఉన్నపుడు అనారోగ్యాలు ఏర్పడతాయి. దీనిని గుర్తించడానికి వర్షఫల చక్రంలో(తాజక చక్ర నిర్మాణము గురించి ఈ గ్రంథ రచయితచే వ్రాయబడిన తాజకనీలకంఠీయం చూడండి) శుక్రుడు 1వస్థానంలో ఉన్న సంవత్సరములోను, రవి,శుక్రులు 1వస్థానములో ఉన్నపుడు ఈ ఫలితాలు అనుభవంలోకి వస్తాయి. 5లో రాహువుల,11లోశుక్రుడు, 8లో కేతువు,10లో గురుడు ఉన్నపుడు సంతానము కలిగిన సమయంలో జాతకులు తీవ్ర అనారోగ్యానికి గురౌతారు. తరువాత కాలంలో ఈ అనారోగ్యం వీరి కొడుకుకు సంక్రమిస్తుంది. దీనికి నివారణగా ఆ శిశువు బరువుతో సమానమైన పరిమాణంలో గోధుమరొట్టెలను శునకాలకు 25నుండి43రోజుల వరకు పెట్టాలి.

నైసర్గిక స్థానాధిపతి-రవి

## షష్ఠ స్థానము

**కారకగ్రహం- కేతువు**

దీని గురించి లాల్‌కితాబ్ ఇలా చెపుతోంది.

**పాతాళ్ కి దునియా,రహమ్ కా ఖజానా ఔర్ ఖుఫియా మదాద్**

పాతాళానికి అధిపతి యముడు పాతళమంటేనే రహస్య ప్రపంచం. అలాగే అంతర్గత విషయాలు, శత్రు, రోగ, ఋణాలను గురించి ఈ స్థానము తెలియ చేస్తుంది. అదే విధంగా ఈ క్రింది విషయాలను షష్ఠస్థానము అనుసరించి తెలుసు కోవచ్చును.

| | | | |
|---|---|---|---|
| మేనమామ | సమస్యలు | శత్రువులు | రహస్యాలు |
| సహాయము | పోలికలు | వివాదములు | రోగములు |
| భయము | దురదృష్టము | గాయములు | గుప్తరోగములు మొ. |

6వస్థానములో ఉన్న గ్రహములు 2లో ఉన్న గ్రహములనుండి సహాయం పొందుతాయి. ఈ స్థానములో ఉన్న కుజ శనులు ఆ రాశి ఫలితాలను కలుగచేస్తారు. అయితే ఈ స్థానములోని శని 2వస్థాన ఫలితాలను నాశనం చేస్తాడు. ఈ స్థానములో తన మిత్రగ్రహము ఉన్నా ఇదే ఫలితాలు కలిగిస్తాడు. ఈ స్థానములో రవి, చంద్రులున్న పుడు రాహు బుధులు ఏవిధమైన పాపఫలితాలను ఇవ్వరు. రాహు బుధులు షష్ఠంలో ఉన్నా పాపఫలితాలను కలిగించరు. రవి,చంద్ర,గురులు కాకుండా మిగిలిన గ్రహ

ములు ఆ రాశి ఫలితాన్ని కలిగిస్తాయి. 2,6 మరియు 8 స్థానములకు ఒకదానితో ఒకటి అంతర్గత సంబంధము కలిగి ఉంటాయి.

**నైసర్గిక స్థానాధిపతి–బుధుడు**

## సప్తమ స్థానము

**కారకగ్రహం- శుక్రుడు మరియు బుధుడు**

సప్తమస్థానము గురించి లాల్‌కితాబ్ ఇలా చెపుతుంది.

**ఆకాశ్ జమీం దో ఫత్థర్,సాతవేం రిజ్కా కీ చక్కీ హో** (భూమికి ఆకాశానికి మధ్యకుమ్మరి చక్రం వంటిది అదృష్టాన్ని కలిగించేది) ఇక్కడ ఆకాశం అంటే బుధుడు, భూమి అంటే శుక్రుడు కుమ్మరి సారెలో చక్రమువంటివారై అనేక అదృష్టములను కలిగిస్తారు. వీరిద్దరుకలిస్తే శని కూడా అనేక శుభములను కలిగిస్తాడు. ఈ క్రింది విషయము లను సప్తమస్థానము సూచిస్తుంది.

| | | | |
|---|---|---|---|
| వివాహము | కళత్రము | కాముకత | అక్రమ సంబంధములు |
| దూరప్రయాణాలు | నోరు | బొడ్డు | కాళ్ళు |
| సుగంధద్రవ్యాలు | రుచికరమైనపదార్థాలు | మూత్రవ్యాధులు | వైవాహిక సౌఖ్యము |

ఈ స్థానము లక్ష్మీస్థానముగా చెప్పబడింది.

ఈ స్థానంలో రవి,చంద్ర,రాహువులు శుక్రుని స్థితిని అనుసరించి ఫలితాలు కలుగచేస్తారు. ఈ శుక్రుని వలన ఏర్పడిన పాపఫలితాలకు ఎటువంటి రెమిడీలు లేవు. శని,శుక్ర మరియు బుధులలో ఎవరైనా ఉచ్చలో ఉన్నపుడు రవి ఎక్కడున్నా (సింహంలో తప్ప) పాప ఫలితాలను కలుగచేస్తాడు. చంద్ర శుక్రులు ఇతర గ్రహము లతో కలసినపుడు వీరిచ్చే ఫలితాలు తమ భాగస్వామిపై భార్య/భర్త చూపిస్తారు. లేదా తల్లిపై చూపిస్తారు. గురు,రవి,చంద్ర,రాహువులు ఇక్కడ రాశిని అనుసరించి ఫలితాలు కలుగ చేస్తారు.

**నైసర్గిక స్థానాధిపతి–శుక్రుడు**

## అష్టమ స్థానము

**కారకగ్రహం- కుజుడు మరియు శని**

లాల్‌కితాబ్‌ను అనుసరించి ఇది రోగములను మరణాన్ని సూచించే స్థానము. అదే విధంగా న్యాయస్థానమని చెప్పబడింది. ఇక్కడ న్యాయమంటే అటవీక న్యాయము, ప్రతికారము (కుక్క కాటుకు చెప్పుదెబ్బ వంటి న్యాయమని చెప్ప వచ్చును. అంటే మరణానంతర స్వర్గనరకాలకు వెళ్ళడాన్ని సూచిస్తుంది. ఈ స్థానము అనుస రించి తెలుసుకోదగిన ఇతర విషయములు.

| | | | |
|---|---|---|---|
| ఆయుర్దాయము | గుదము | ఋణములు | అప్పులు |
| శ్మశానము | చెడ్డపేరు | నేరబుద్ధి | |

ఈ స్థానము క్రూరబుద్ధిని, దయాహీనతను సూచిస్తుంది. ఈ స్థానములో శని లేదా కుజుడు లేదా చంద్రుడు కలసి ఉన్న మారకాన్ని కలిగిస్తారు. ఇవే గ్రహాలు విడివిడిగా ఉంటే మంచి ఫలితాలను కలిగిస్తారు. ఏ రెండు కలిసినా రోగాన్ని కలుగచేస్తారు. వీరిలో చంద్రుడు మానసిక శాంతిని పోగొడితే కుజుడు ఆరోగ్యాన్ని సంపదలను ధ్వంసం చేస్తాడు. బుధ కుజులు కలిసి ఈ స్థానములో ఉంటే శుభఫలితాలను కలుగచేస్తారు. అయితే శని 2లో ఉండరాదు. ఒకవేళ శని 2లో ఉంటే అది మారకానికి దారి తీస్తుంది.

ఈ స్థానంలో చంద్రుడు ఆ రాశి సూచక ఫలితాలను కలిగిస్తారు. బలహీనుడైన చంద్రుడు ఈ స్థానములో ఉంటే మూర్ఛ,మానసిక పీడలు,గుండెదడను కలిగిస్తాడు.

**నైసర్గిక స్థానాధిపతి-కుజుడు**

# నవమ స్థానము

**కారకగ్రహం- గురుడు**

నవమస్థానానికి లాల్‌కితాబ్ ఇలా చెపుతోంది. "**ఘర్ నౌవాం హై బజుర్గీ,జడ్ బునిదాయ్ గ్రహ నౌ కి.**"వారసత్వము వారసత్వలక్షణములు,ఆయుర్దాయము, భగవంతుని దయచేత ఏర్పడే పక్కా లేదా మట్టి ఇల్లును (స్థానము)గురించి తెలుస్తుంది. అదృష్టమును గురించి ఈ స్థానము తెలియచేస్తుంది. అంతేకాక ఈ స్థానము అనుసరించి తెలుసుకోదగిన ఇతర విషయములు.

| | | | |
|---|---|---|---|
| వారసత్వఆస్తులు | ఆధ్యాత్మికత | ఉన్నతధ్యేయము | ధార్మికత |
| పుణ్యక్షేత్రసందర్శన | కులదేవత | అదృష్టము | సుఖములు |
| పూర్వజన్మ | ఎడమవైపు గుండె | | |

ఈ స్థానము సముద్రమంత విశాలమైనదిగా చెప్పబడింది. గురుడు ఉచ్ఛలో ఉంటే అనుకున్న విధంగా కోరిన శుభఫలితాలు ఏర్పడతాయి. గురుడు పాడైతే పాపఫలితాలను కలుగచేస్తాడు. బుధుడు,శుక్రుడు మరియు పాపత్వం పొందిన కుజుడు అశుభ ఫలితాలను కలుగచేస్తాడు. శని ఉంటే 60 వ సంవత్సరమునుండి అదృష్టాన్ని కలుగచేస్తాడు. ఇక్కడున్న కేతు,రవి,చంద్ర,కుజులు(శుభుడైన) తమ ఉచ్ఛ ఫలితాన్ని కలుగచేస్తారు. ఈ స్థానములో ఉన్న గురునికి ఆస్థానము ఉచ్ఛ అయ్యి ఎటువంటి పాపగ్రహ దృష్టి లేకుంటే ప్రభువులచే గౌరవింపబడతారు.

భాగ్యస్థానానికి సంబంధించిన మరికొన్ని విశేషాలు-ఈ స్థానము అంతులేని అంటే ఒడ్డులేని సముద్రము వంటిదని చెప్పబడింది. 2వస్థానము గ్రహాలన్నిటికి అదృష్టాన్ని కలిగించే పునాది అయితే, 4వస్థానము 2వస్థానానికి పునాది వంటిది. 3 మరియు 9 స్థానములందు గ్రహములు లేకపోతే 9వస్థానమును 2వస్థానముచే మేల్కొప బడుతుంది. ఏ గ్రహమైన నిద్రాణ స్థితిలో ఉండి వార్షిక చక్రములో 9వస్థానములో ఉన్నపుడు ఆగ్రహములు ఉత్తేజముచెంది శుభఫలితాలను కలిగిస్తుంది.

1. రవి 8వస్థానములో ఉండి వార్షిక చక్రములో 9వస్థానములో ఉంటే 22వ సంవత్సరమునుండి అదృష్టము ప్రారంభమై 44 వరకు ఉంటుంది.

2. చంద్రుడు ఇదే విధంగా ఉంటే 24 సం.రం నుండి అదృష్టము ప్రారంభమై 48వరకు ఉంటుంది.

3. కుజుడు 2లోఉండి వార్షిక కుండలిలో 9లో ఉన్నపుడు 28 నుండి 56వరకు

4. గురుడు 2లో ఉండి వార్షిక కుండలిలో 9లో 16నుండి 32 సం.రం వరకు

5. శని 8లోఉండి వార్షిక కుండలిలో 9లో 36నుండి 72 సం.రం వరకు

6. బుధుడు 3లో ఉండి వార్షిక కుండలిలో 9లో 17నుండి 34 వరకు

7. శుక్రుడు 12లో ఉండి వార్షిక కుండలిలో 9లో 25 నుండి 50 వరకు

8. రాహువు 4లో ఉండి వార్షిక కుండలిలో 9లో 42నుండి 84వరకు

9. కేతువు 8లో ఉండి వార్షిక కుండలిలో 9లో 48నుండి 96 వరకు అదృష్టవంతులౌతారని చెప్పబడింది. **స్థానాధిపతి : గురుడు.**

## దశమ స్థానము

**కారకగ్రహం- శని**

లాల్‌కితాబ్‌ను అనుసరించి "**ఘర్ దసవాం హై శని కా అపనా-ఖుద్ బర్‌సాత్ లాతా హై।...**" అని చెప్పబడింది. దశమస్థానము శని యొక్క స్వస్థానము తన అదృష్టానికి బాట వేసుకునే స్థానము అని చెప్పబడింది. ఈ స్థానము అనుసరించి ఈ క్రింది విషయాలను తెలుసుకోవచ్చును.

| | | | |
|---|---|---|---|
| స్థితి | వృత్తి | ప్రభుగౌరవము | అధికారము |
| జీవనస్థితి | కార్యస్థానము | వర్తకము | వాణిజ్యము |
| ఎడమముక్క | ఎడమతొడ | జీవితంలో సాధారణ విజయములు | |

కుజునికి ఈ స్థానము ఉచ్ఛక్షేత్రమైనను ఎటువంటి గ్రహముతోను కలువక ఒంటరిగా చెడుగ్రహదృష్టి ఉండకుంటా ఉంటే మంచిది.. ఈ స్థానముపై ఏ గ్రహమైన వ్యతిరేక దృష్టితో చూసినను,పాపగ్రహములు ఈ స్థానములో ఉన్నను మొత్తం జాతక చక్రము పాడైనట్లే చెప్పవచ్చును. ఇటువంటి జాతకాన్ని "అంధ జాతకము" అని లాల్‌కితాబ్‌లో చెప్పబడింది. ఇటువంటి జాతకమును ఉచ్చలో ఉన్న శని కూడా ఏమి చేయలేడు.

దశమస్థానాన్ని మోసస్థానము అని అంటారు. జన్మకుండలిలో 2,8 స్థానాలలో ఉన్న గ్రహము వార్షిక చక్రంలో 10వస్థానంలోకి వచ్చినపుడు మోసపోవడం జరుగుతుంది. అష్టమాధిపతి పాపగ్రహమైతే ఎక్కువ మోసపోవడం జరుగుతుంది. ద్వితీయాధిపతి శుభ గ్రహమైతే విశేష శుభఫలితాలను కలుగచేస్తాడు. ఒకవేళ 2,8 స్థానాలందు గ్రహములు లేనపుడు 3,5 మరియు 11వ స్థానాలలో

ఉన్న గ్రహాలు సహాయాన్ని చేస్తాయి. ఒకవేళ ఈ స్థానాలందు గ్రహములు లేనపుడు శని స్థితిని అనుసరించి శుభాశుభఫలితాలను నిర్ణయించ వలసి ఉంటుంది.

ఈ స్థానములో ఉన్న రాహుకేతువుల ఫలితాలు నిశితంగా పరిశీలించ వలసి ఉంటుంది. ఇటువంటప్పుడు శని యోగకారకుడైతే రాహు కేతువులు ఇచ్చే ఫలితాలు శుభాన్నే కలుగచేస్తాయి. పరస్పర శత్రు గ్రహములు ఈ స్థానములో ఉంటే జాతకులు గుడ్డివారి ప్రయాణము వలె ఉంటుంది. ఈ సమయంలో చంద్రుడు శుభుడైతే సహాయాన్ని అందిస్తాడు. **స్థానాధిపతి శని**

# ఏకాదశ స్థానము

**కారకగ్రహం- గురుడు శని**

లాల్‌కితాబ్‌ను అనుసరించి **"ఘర్ గ్యారహ్ కా శని హై-మాలిక్-పర్ దర్‌బార్ గురూ కా హై"** ఈ స్థానాధిపతి శని అయినను, ఈ దర్బారు గురునికి చెందినది. ఈ స్థానాన్ని లాభస్థానము అంటారు. ఈ స్థానమును అనుసరించి తెలుసుకోదగిన విషయాలు.

| | | | |
|---|---|---|---|
| ఆదాయాము | లాభము | స్వర్ణలాభం | సౌఖ్యములు |
| కోరికలు తీరుట | అదృష్టస్థానము | ఎడమచెవి | ఎడమ చెయ్యి |
| ఎడమ బీర్జము | రత్నలాభము | భోగములు | |

ఈ స్థానము ఆదాయాన్ని లాభాన్ని మాత్రమే సూచిస్తుంది. వ్యయముపై ఈ స్థానానికి సంబంధము లేదనే చెప్పవచ్చును. 3వస్థానము మాత్రమే వ్యయాన్ని సూచిస్తుంది. ఈ స్థానములో కుజుడు ఉచ్చస్థితిలో ఉంటే భాగ్యకారకుడు అవుతాడు. ఉచ్చలో ఉన్న రాహువు, కేతు,శనులు మంచి ఫలితాలను కలుగచేస్తారు. ఈ గ్రహాలు 11లోఉండగా వర్షఫల చక్రంలో 1వస్థానములో ఉంటే అదృష్టానికి కారకులుగా చెపుతారు. ఇతర పాపగ్రహములు ఇలా ఉంటే దురదృష్టాన్ని వాహన ప్రమాదాలను కలుగచేస్తారు.

ఈ స్థానములో ఉచ్చలో ఉన్న కుజుడు తేనేటీగ వంటివాడు. అనుకోని విధంగా అదృష్టాన్ని కలిగిస్తాడు. కేతువు వర్షఫల చక్రంలో 11లో ఉన్నపుడు సంతానము(పురుష) కలిగిస్తాడు(చంద్ర,గురులు 5లో ఉండరాదు.)3వస్థానములో రవి,చంద్ర మరియు కుజులు ఉన్నపుడు 11వస్థానము మంచి ఫలితాలను కలుగ చేస్తుంది. 11వస్థానముపై 3వస్థానానికి దృష్టి ఉండడంతో పరస్పరము గ్రహాలు వీక్షించుకుంటాయి. 11వస్థానములో ఉన్న కేతువు చంద్రుడు ఇచ్చే ఫలితాలను పాడుచేస్తే, రాహువు గురుడు ఇచ్చే ఫలితాలను పాడుచేస్తాడు.

వీటినన్నిటిని క్రోడికరిస్తే వివిధ గ్రహాలు 11లో ఇచ్చే ఫలితాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

| గ్రహము | శుభ ఫలితములు | పాపఫలితములు |
|---|---|---|
| రవి | గౌరవము,ఉన్నతస్థితి,సంతాన సుఖము,ఔదార్యము | దురలవాట్లు, పాపపు పనులు |
| చంద్ర | సంతానం వల్ల సుఖ సంపదలు మాతృసౌఖ్యము, | వీరి తల్లి తన మనుమలను చూసుకోలేరు. |
| కుజ | ధైర్య సాహసములు,అనుకున్నది ధర్మమార్గమును సాధించడం | తను సంపాదించినది నాశనం చేయడం,జీవనం పాడవడం |
| గురు | ఉమ్మడి కుటుంబమైతే గౌరవము అది తండ్రి ఉన్నంతవరకు | కాముకతచే నాశనం అవ్వడం అనేక పాప ఫలితములు |
| శని | శత్రువులపై జయము,నమ్మకము శ్రద్ధ కలిగి ఉండడం,సంతానము | అనేక పాపఫలితములు సంతానంచే విడువబడడం |
| బుధ | ఉదాహబుద్ధి,అవసరానికి ఆదుకునే బుద్ధి | మూర్ఖత్వం,హ్రస్వదృష్టి ఇతరులను తనను మోసగించడం |
| శుక్ర | కుజుడు ఉచ్చలోఉంటే విశేష లాభములు | నపుంసకత్వము,ధన నష్టము మూర్ఖత్వము |
| రాహు | ఆత్మగౌరవము,ఎవరివద్దనుండి ధనం ఆశించకపోవడం,స్వయం కృషి | తల్లితండ్రులను మరియు ప్రతి విషయాన్ని పాడుచేయుట |
| కేతు | సంతాన లాభము | సంతాన నష్టము |

**స్థానాధిపతి-శని**

# పన్నెండవ స్థానము

**కారకగ్రహం- గురుడు మరియు రాహువు**

ఈ స్థానాన్ని వ్యయస్థానము అంటారు. ఈ స్థానమును అనుసరించి ఈ క్రింది విషయములను పరిశీలించవచ్చును.

| | | | |
|---|---|---|---|
| ఖర్చు | ధననష్టము | ఆఖరి క్షణాలు | వైవాహిక సౌఖ్యం |
| పడకసుఖం | చెడ్డపేరు | కలలు | కారాగారము |
| మానసిక ఒత్తిడి | కవితావేశం | ఎడమకన్ను | గుప్తాంగములు |

రాహువు ఈ స్థానములో ఉండడం మంచిదికాదు. కేతువుకు ఈ స్థానము ఉచ్చగా చెప్పవచ్చును. శని,గురులు ఈ స్థానములో స్థాన ఫలితాలను కలుగచేస్తారు. వినడము వేడికోళ్ళు మొదలైనవి ఈ స్థానానికి సంబంధించినా దీనిపై నిర్ణయము 2వస్థానానిదే. **స్థానాధిపతి-గురుడు**

ఇంతవరకు భావాలను గురించి తెలుసుకున్నాము. తరువాత అధ్యాయంలో గ్రహములగురించి లాల్ కితాబ్‌లో చెప్పబడిన కొన్ని విశేషాలు తెలుసుకుందాం.

# గ్రహములు

భారతీయ జ్యోతిష్యములో నవగ్రహములుగా చెప్పబడే **రవి,చంద్ర, కుజ, బుధ, గురు, శుక్ర, శని, రాహు, కేతువులనే** లాల్‌కితాబ్‌లోను పేర్కొన్నారు.

జ్యోతిశ్శాస్త్రములో చెప్పబడిన కారకత్వములన్ని లాల్‌కితాబ్‌లోను చెప్ప బడ్డాయి. వీటిలో కొన్ని ముఖ్యమైన కారకత్వాలను పరిశీలిద్దాం.

### గ్రహలింగములు

| | | |
|---|---|---|
| రవి,కుజ,గురులు | – | **పురుషగ్రహములు** |
| చంద్ర,శుక్రులు | – | **స్త్రీ గ్రహములు.** |
| బుధ,శనులు | – | **నపుంసక గ్రహములు.** |
| రాహు,కేతువులు | – | ఏ లింగము లేనివారు,శనికి సహాయకులు. |

### రాశులకు గ్రహములకు గల సంబంధము(రాశ్యాధిపతులు)

| | | |
|---|---|---|
| రవి | – | **సింహమునకు** |
| చంద్రుడు | – | **కర్కాటకము** |
| కుజుడు | – | **మేష,వృశ్చికములు** |
| బుధుడు | – | **మిధున,కన్యలు** |
| శుక్రుడు | – | **వృషభ,తులలు** |
| గురుడు | – | **ధనస్సు,మీనములు** |
| శని | – | **మకర,కుంభములు** |
| రాహువు | – | **మీనము (కొందరి అభిప్రాయములో)** |
| కేతువు | – | **కన్య " "** |

### గ్రహములకు ఉచ్చా స్థానములు

| | | | | | |
|---|---|---|---|---|---|
| రవి | – | మేషము | చంద్రుడు | – | వృషభము |
| గురుడు | – | కర్కాటకము | బుధుడు | – | కన్య |
| కుజుడు | – | మకరము | శుక్రుడు | – | మీనము |
| రాహువు | – | మిధునము | కేతువు | – | ధనస్సు |

ఈ స్థానములనుండి 7వస్థానము ఆయా గ్రహములకు నీచ స్థానాలు అవుతాయి.

లాల్‌కితాబ్ గ్రంథములోని ప్రత్యేకత రాశులకు ప్రత్యేకమైన స్థానము లేదు. కేవలము స్థానములకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడింది.

**గ్రహముల స్థిర ఆధిపత్య స్థానములు (లాల్‌కితాబ్ ప్రకారము పక్కాఘర్)**

| | | |
|---|---|---|
| రవి | – | లగ్నము లేదా 1వస్థానము |
| చంద్రుడు | – | 4వస్థానము |
| కుజుడు | – | 3 మరియు 8 స్థానములు |
| బుధుడు | – | 7వస్థానము |
| గురుడు | – | 2,5,9,11 స్థానములు |
| శుక్రుడు | – | 7వస్థానము |
| శని | – | 8 మరియు 10 స్థానములు |

**గ్రహములకు మిత్ర,శత్రు, సములు**

| గ్రహము | మిత్రులు | శత్రువులు | సములు |
|---|---|---|---|
| రవి | రవి,చంద్ర,కుజ | శని,శుక్ర,రాహువు | బుధ |
| చంద్ర | రవి,బుధ | రాహు,కేతు | కుజ,శని,శుక్ర,గురు |
| కుజ | రవి,చంద్ర,గురు | బుధ,కేతు | శుక్ర,శని,రాహు |
| బుధ | రవి,శుక్ర,రాహు | చంద్ర | శని,కేతు,కుజ,గురు |
| గురు | రవి,చంద్ర,కుజ | శుక్ర,బుధ | రాహు,కేతు,శని |
| శుక్ర | శని,బుధ,కేతు | రవి,చంద్ర,రాహు | కుజ,గురు |
| శని | బుధ,శుక్ర,రాహు | రవి,చంద్ర,కుజ | కేతు,గురు |
| రాహు | బుధ,కేతు,శని | రవి,శుక్ర,కుజ | గురు,చంద్ర |
| కేతు | శుక్ర,రాహు | చంద్ర,కుజ | గురు,శని,బుధ,రవి |

విశేష వివరణ–

1. బుధ,రవులు లేదా రాహు,కుజులు ఒకే స్థానములో ఉంటే బుధుడు,రాహువులు ఫలితములు ఇవ్వలేరు.

2. రవి,చంద్రులు ఏ స్థానములోనైనా రాహు,కేతువులలో ఎవరితో కలసినా బలము కోల్పోతారు.

# కృత్రిమ గ్రహములు

## Temporary Planets

ఒకొక్కసారి రెండు గ్రహముల సామూహిక శక్తి ఒక గ్రహము యొక్క శక్తితో సమానము అవుతుంది. ఈ క్రింది పట్టికలో వివరములు పరిశీలించవచ్చును.

| గ్రహముల సమూహము | | కృత్రిమ గ్రహము |
|---|---|---|
| బుధ,శుక్రుల సాముహిక శక్తి | | రవి శక్తికి సమానము అవుతుంది. |
| రవి,గురులు | " | చంద్ర " " |
| రవి,బుధుల | " | కుజుడు(ధనాత్మక(పాజిటివ్)) |
| రవి,శనుల | " | కుజుడు (ఋణాత్మక(నెగిటివ్) |
| గురు,రాహువుల | " | బుధునిశక్తికిసమానము అవుతుంది. |
| రవి,శుక్రుల | " | గురుడు " " |
| రాహు,కేతువుల | " | శుక్రుని " " |
| గురు,శుక్రుల | " | శని(కేతువువలె) " |
| కుజ,బుధుల | " | శని " " |
| కుజ,శనుల | " | ఉచ్చరాహు " " |
| రవి,శనుల | " | నీచరాహు " " |
| శుక్ర,శనుల | " | ఉచ్చకేతు " " |
| చంద్ర,శనుల | " | నీచకేతు " " |

# ధార్మిక గ్రహాలు

## Noble(Religious) Planets

సాధరణంగా శని,రాహు,కేతువులను పాపగ్రహాలు అంటారు. కొన్ని స్థానాలలో ఉన్నప్పుడు పాపగ్రహాలను ధార్మిక గ్రహాలని లాల్‌కితాబ్ చెపుతుంది.

వీరి లక్షణాలు : శుభ ఫలితాలను కలుగచేయరు.శుభఫలితాలు ఇచ్చే గ్రహాలను పాడుచేయరు.

ఒకవేళ పాప ఫలితాలు ఇవ్వవలసినా వీరి స్తబ్దులై ఉంటారు. మిగతా గ్రహాలకు ఏరకమైన సహాయము చేయరు.

వీరు

| | | |
|---|---|---|
| రాహు,కేతువులు | ... | 4వ స్థానములో ఉన్నపుడు |
| రాహు,కేతువులు | ... | చంద్రునితో ఏ స్థానములో కలసివున్నా |
| శని | ... | 11వస్థానములో ఉన్నపుడు |
| శని | ... | గురునితో కలసినపుడు |

ధార్మిక గ్రహాలు అవుతాయి.

# అంధ గ్రహాలు

## Blind Planets

దశమస్థానములో ఉన్న గ్రహములకు ఆ స్థానము

* నీచస్థానము అయినపుడు
* పాప గ్రహములైనపుడు
* రెండుకు మించి గ్రహములు ఉండి వారు ప్రబల శత్రువులైనపుడు వీరిని అంధ గ్రహములు అంటారు. వీరిచ్చే ఫలితములు ఎలా ఉంటాయో చెప్పడం కష్టం అవుతుంది.

# పాక్షిక అంధ గ్రహములు

## Partially Blind Planets

రవి 4వస్థానములోను,

శని 7వస్థానములోను ఉన్నపుడు ఆ జాతకమును పాక్షిక అంధ జాతకము ఆంటారు.

# సహచర గ్రహములు

## Friendly Planets

సాధరణంగా గ్రహాలు ఒకరి స్థానములో ఒకరు ఉంటే ఆ స్థితిని పరివర్తన అని అంటారు. ఈ సమయంలో వారికి ఆ స్థానము ఉచ్చ,నీచ లేదా ఆధిపత్యస్థానము(పక్కా ఘర్) అవవచ్చును. లాల్‌కితాబ్ అనుసరించి ఇటువంటి గ్రహములను సహచర గ్రహములు అంటారు. వీరు పరస్పరం శత్రువులైనా సరే సహచరగ్రహములుగానే చెప్పవలసి ఉంటుంది.

**రవి శనులు పరస్పరము ప్రబల శత్రువులు.**

రవి యొక్క స్థిర స్థానము 5(సింహం),

శని యొక్క స్థిర స్థానము 10(మకరము) , రవి 10లోను శని 5లోను ఉన్నపుడు వీరిద్దరిని సహచర గ్రహములు అనవచ్చును.

**ఇదే స్థితిలో మిత్ర గ్రహములు ఉన్నపుడు వారిని సహచర గ్రహములు అంటారు.**

చంద్రుడు 4కు,కుజుడు 8కి స్థిరకారకత్వాలు ఉన్నాయి.

కుజుడు 4లోను,

చంద్రుడు 8లోను ఉన్నపుడు వారికి ఆ స్థానాలు నీచస్థానాలు అవుతాయి. ఇక్కడ వీరిద్దరివి నీచలో ఉన్న సహచర గ్రహాలనే చెప్పుకోవాలి.

శని మేషములోను కుజుడు కర్కాటకములోను, గురుడు తులలోను, శుక్రుడు మీనములో ఉన్నను వారు సహచరగ్రహములు అవుతాయి.

# పాపాల భైరవులు లేదా బలిదాన గ్రహములు

## Scapegoat Planets

తన స్వస్థానము లేదా స్థిరస్థానములలో ఉన్న గ్రహములు తాము పీడపొందినపుడు ఆ పాపఫలితాలను తాము యివ్వకుండా తమతో కలిసి ఉన్న మరొక గ్రహముద్వారా కలుగ చేస్తారు. ఈ సమయంలో పాపఫలితాన్ని గ్రహించిన గ్రహాన్ని పాపలభైరవుడు లేదా బలిదాన గ్రహము అంటారు.

| **పీడపొందిన గ్రహము** | **పాపాలభైరవుడు /బలిదాన గ్రహము** | **ఫలితము ఏర్పడే విధానము** |
|---|---|---|
| రవి | కేతు | మేనమామకు కష్టం |
| చంద్ర | రవి,గురు,కుజుడు | అనేక విధములైన కష్టాలు |
| కుజ(పాపి) | కేతు | సంతానానికి కష్టం/నష్టం |
| బుధుడు | శుక్రుడు | భార్యకు కష్టం/నష్టం |
| గురుడు | కేతు | మేనమామకు కష్టం |
| శుక్రుడు | చంద్రుడు | తల్లికి అంధత్వము |
| శని | శుక్రుడు | భార్యకు కష్టం/నష్టం |
| రాహు | లేరు | వారున్నస్థానం అనుసరించి |
| కేతువులు | లేరు. | ” ” |

దీనికి కొన్ని ఉదాహరణలు

* రవి 6లోను, శని 12లోను భార్యకు కష్టం.
* శుక్ర,చంద్రులు పరస్పరము సమసప్తక స్థితి తల్లికి అంధత్వము.
* కుజుడు 10లోను,రవి6లోను కొడుకుకు కష్టాలు లేదా తీవ్రవ్యాధి లేదా మరణము.

### ఏ రాశిలోనైనా శుభ (యోగ)గ్రహము ఒక్కడే ఉన్నపుడు ఇచ్చేఫలితములు

| గ్రహము | కలుగచేసే ఫలితము |
|---|---|
| రవి | స్వయంకృషితో ధనవంతులు |
| చంద్రుడు | ఉన్నతమైన స్థితి,గౌరవము,సంతాన లాభము |
| కుజుడు | గొర్రెల మధ్య పులి వలె |
| బుధుడు | అనేక రంగాలలో ప్రజ్ఞ |
| గురు | ఎటువంటి చెడుఫలితాలు ఉండవు |
| శుక్ర | ఎటువంటి చెడుఫలితాలు ఉండవు |
| శని | రవితో కలసి ఉంటే బుధుని ఫలితములు ఉంటాయి. |

| | |
|---|---|
| రాహు | శత్రువుల నుండి జయము |
| కేతు | యజమానిని సేవించడం అనగా రాహు ఫలితముల |

## జంట గ్రహముల సామూహిక ప్రభావము

ఈ క్రింద తెలియచేసిన గ్రహములు కుండలిలో ఏ స్థానములో ఉన్నా వారిచ్చే ఫలితములు ఒక స్థానానికి సంబంధించి ఉంటాయి. వాటిని పరిశీలించండి.

| నెం | జంటగ్రహములు | ఫలితము పొందే స్థానము |
|---|---|---|
| 1 | రవి–కుజులు | 1వ స్థానము |
| 2 | గురు–శుక్రులు | 2వ ” |
| 3 | కుజ–బుధులు | 3వ ” |
| 4 | కుజ–శుక్రులు | 4వ ” |
| 5 | రవి–గురులు | 5వ ” |
| 6 | బుధ–కేతువులు | 6వ ” |
| 7 | శుక్ర–బుధులు | 7వ ” |
| 8 | చంద్ర–కుజ–శనులు | 8వ ” |
| 9 | బుధ–శనులు | 9వ ” |
| 10 | శని | 10వ ” |
| 11 | గురు–శనులు | 11వ ” |
| 12 | గురు–రాహువులు | 12వ ” |

కొన్ని గ్రహములు కొన్ని స్థానములలో ఉన్నపుడు మరొక గ్రహము మీద వీరి ప్రభావాన్ని చూపిస్తారు.

1వస్థానంలో కేతువు రవిచే మంచి ఫలితాలు కలిగిస్తాడు. 1లో రాహువు ఏ స్థానము లో ఉన్నా రవిఫలితాలను పాడుచేస్తాడు. 2లో బుధుని వల్ల గురుని ఫలితాలు పాడవుతాయి. 4లో బుధుని వల్ల చంద్రుని ఫలితాలు పాడవుతాయి. 6లో కుజుడు రవిచే మంచిఫలితాలు కేతువుచే పాపఫలితాలను కలుగచేస్తాడు. 11లో రాహువు గురుని ఫలితాలు పాడుచేస్తాడు. 12లో చంద్రుడు కేతువు ఫలితాలను పాడుచేస్తాడు.

## నిద్రాణమైన గ్రహములు

### Sleeping Planets

ఏ స్థానములోనైనా గ్రహములు లేక ఏ గ్రహములచేత చూడబడక ఉన్నపుడు దానిని నిద్రాణమైన స్థానముగా చెప్పవచ్చును.

పై స్థితిలో ఉన్న గ్రహము మరి ఏ గ్రహముచేత చూడబడకుండా ఉన్నపుడు అది నిద్రాణమైన గ్రహము అవుతుంది.

ఉదా–గురు 2లో 8 ఖాళీగా, చంద్రుడు 5లో 9 ఖాళీగా

1నుండి 6వ స్థానము వరకు కుడివైపును,7నుండి 12వస్థానము వరకు ఎడమ వైపును సూచిస్తాయి. కుడిపైవు స్థానములలో గ్రహములు లేకుండా,ఎడమవైపు గ్రహములు ఉన్నపుడు ఎడమవైపు గ్రహములను నిద్రాణమైన గ్రహములుగా చెప్ప వచ్చును. ఇదే విధంగా కుడివైపు గ్రహములుండి ఎడమవైపు ఖాళీగా ఉంటే కుడి వైపు గ్రహాలను నిద్రాణమైన గ్రహములుగా లాల్‌కితాబ్ చెపుతుంది. నిద్రాణమైన గ్రహములకు ఆవతలివైపు స్థానాలపై ఎటువంటి ఫలితాన్ని సూచించలేవు.

కొన్ని స్థానములలో గ్రహములు లేనపుడు కొన్ని స్థానములలో గ్రహములు ఉన్నా అవి నిద్రాణమైన గ్రహములుగా లాల్‌కితాబ్ చెపుతుంది.
10లో గ్రహము లేకున్నపుడు 2వస్థానంలో ఉన్న గ్రహము నిద్రాణస్థితిలో ఉంటుంది.
2లో గ్రహము లేనపుడు 10వస్థానములో ఉన్న గ్రహము నిద్రాణస్థితిలో ఉంటుంది.
2లో గ్రహము లేనపుడు 9వస్థానములో ఉన్న గ్రహము నిద్రాణస్థితిలో ఉంటుంది.

## గ్రహఫలితములలో విశేషము

Planatary Effects

కొన్ని సందర్భాలలో గ్రహములు తమ కారకత్వములను అనుసరించి ఫలితములు కలుగచేస్తే ఒకొక్కసారి తామున్న స్థానము అనుసరించి ఫలితములు కలుగచేస్తాయి. వివిధ స్థానములలో ఈ ఫలితములు కలుగచేసే గ్రహములను పరిశీలించండి.

| స్థానము | ఫలితాన్ని యిచ్చే గ్రహము | రాశిఫలితమును యిచ్చే గ్రహం |
|---|---|---|
| 1 | కుజుడు | రాహు |
| 2 | రాహు,కేతువులు | – |
| 3 | శని | శని(సంపదలు) |
| 4 | చంద్రుడు | కుజ,శుక్ర,కేతువులు |
| 5 | గురుడు,రవి | – |
| 6 | బుధ,కేతువులు | రవి,కుజ,గురు,శని |
| 7 | శుక్ర | రవి,గురు,రాహు |
| 8 | కుజ | – |
| 9 | గురుడు | శని |
| 10 | శని | బుధ,కేతు |
| 11 | గురు శనులు | – |
| 12. | రాహు | బుధ |

**జంట గ్రహములకు సంబంధించిన వస్తువులు**

గ్రహములకు అనేక వస్తువులు చెప్పబడ్డాయి. అయితే కొన్ని గ్రహములు జంటగా ఉన్నపుడు వాటికి ప్రత్యేకమైన వస్తువులు చెప్పబడ్డాయి. రెండు గ్రహములకు సంబంధించిన దోషములైనపుడు ఇపుడు చెప్పబోయే వస్తువులను రెమిడీగా ఉపయోగించవచ్చును.

| **గ్రహములు** | **వస్తువులు** |
|---|---|
| రవి,చంద్రులు | మర్రిపాలు,గుఙ్జము |
| రవి శుక్రులు | ఎర్రని రాళ్ళు,కాలినమట్టి |
| రవి బుధులు | ఎర్రని పటిక,తెల్లని అద్దము |
| చంద్ర బుధులు | తల్లి,కుమార్తె,నదీలోని ఇసుక |
| చంద్ర శనులు | నల్లని ఇంకు,నూతులు,తాబేలు,విషంపాలు, |
| కుజ బుధులు(ధ) | వివాహసమయంలో కన్య వేసుకునే ఎర్రని దుస్తులు |
| కుజ బుధులు(బు) | భూతద్దం,ద్రాక్షపూలు,కన్య యొక్క ఎర్రని వస్త్రములు |
| కుజ శనులు | కొబ్బరికాయలు,ఖర్జూరపు పళ్ళు |
| బుధ శనులు | మామిడిచెట్టు |
| గురు కేతువులు | పసుపుపచ్చని నిమ్మకాయ |
| గురు చంద్రులు | మర్రిచెట్టు |
| శుక్ర కుజులు | పొయ్యిలోని మట్టి, |
| శుక్ర బుధులు | కృత్రిమ రవి,కాటా,పిండి |
| శుక్ర శనులు | నల్లని మిరియాలు,నెయ్యి |


గ్రహముల దృష్టిలోని ముఖ్యవిషయములు తరువాత అధ్యాయములో పరిశీలిద్దాం.

# గ్రహముల దృష్టి

## Planetary Aspects

సాధరణముగా జ్యోతిశ్శాస్త్రములో చెప్పుకునే గ్రహముల దృష్టుల కంటే భిన్నమైన పద్ధతిలో లాల్ కితాబ్‌లో గ్రహదృష్టులు చెప్పబడ్డాయి. మొదట సాధరణ జ్యోతిషనియమాలను అనుసరించి తెలియచేయబడిన దృష్టులను పరిశీలించి లాల్‌కితాబ్‌నందు చెప్పబడిన విశేష దృష్టులను పరిశీలిద్దాం.


**జామిత్రం చతురశ్రం త్రికోణమాజ్ఞాం తృతీయమేతాని ।**
**స్వస్థానద్వీక్ష్యంతే గ్రహాః క్రమేణైవ బోద్ధవ్యాః ॥**
**సంపూర్ణం పాదోనం రూపార్ధం పాదమేవ కిరణాః స్యుః । ॥హోరాసారము*॥**





రవ్యాది గ్రహములు తాము‌న్న రాశినుండి సప్తమరాశిని సంపూర్ణ దృష్టితోను, చతుర్థ,అష్టమరాశులను త్రిపాద దృష్టితోను, మూడ పది రాశులనుపాదదృష్టితోను చూచెదరు.

**కుజునికి విశేషము**

తనున్న రాశినుండి సప్తమాన్ని పాదదృష్టితోను 3,10 రాశులను అందున్న గ్రహాలను అర్ధదృష్టి చేతను,5.9లందున్న గ్రహాలపై త్రిపాదదృష్టిని 4,8లందున్న గ్రహాలపై పూర్ణదృష్టితో చూచును.





*ఈ రచయితచే రచించబడిన హోరాసార పరిశీలించండి.




### గురునికి విశేషము

తనున్న రాశినుండి సప్తమాన్ని అర్ధదృష్టితోను 3,10 రాశులను అందున్న గ్రహాలను త్రిపాదదృష్టి చేతను, 5. 9లందున్న గ్రహాలపై పూర్ణదృష్టితోను 4,8లందున్న గ్రహాలపై పాదదృష్టితోను చూచును.





### శనికి విశేషము

తానున్న రాశినుండి సప్తమాన్ని త్రిపాదదృష్టితోను 3,10 రాశులను అందున్న గ్రహాలను పూర్ణదృష్టి చేతను, 5. 9లందున్న గ్రహాలపై పాదదృష్టితోను 4,8లందున్న గ్రహాలపై అర్ధదృష్టితోను చూచును.

ఇంతవరకు చెప్పుకున్నవి సాధరణ దృష్టులు. ఇపుడు లాల్‌కితాబ్ అనుసరించి చెప్పబడిన దృష్టులను పరిశీలిద్దాం.

## లాల్‌కితాబ్ అనుసరించి గ్రహముల దృష్టి


సామాన్య దృష్టి –లాల్‌కితాబ్‌ను అనుసరించి దృష్టి స్థానాలపై ఆధారపడి ఉంటాయి.




| గ్రహమున్న స్థానము | వీక్షించే స్థానము |
|---|---|
| 1 | 7 |
| 2 | 6 |
| 3 | 9 మరియు 11 |
| 4 | 10 |
| 5 | 9 |
| 6 | 12 |

దీనిని ఈ ప్రక్క పటములో చూడ వచ్చును.

## పరస్పర సహాయదృష్టి (Mutual Helping Planets)





1వస్థానములోని గ్రహములు 5 లో ఉన్న గ్రహముల సహాయం తీసుకుంటాయి. 2- 6నుండి,3- 7నుండి 4-8నుండి, 5- 9నుండి,6-10నుండి 7-11నుండి, 8-12నుండి,9-1నుండి. 10-2నుండి, 11-3నుండి12-4నందున్న గ్రహముల నుండి సహాయము తీసుకుంటుంది.

ఇక్కడ మిత్ర,శత్రుత్వములు అనే ప్రసక్తి లేకుండా సహాయన్ని తీసుకుంటాయి. దీనిని ఈ ప్రక్క పటములో పరిశీలించవచ్చును.


## విశ్వాసఘాత దృష్టి Planets of Deception

ఏ గ్రహమైన తనున్న స్థానమునుండి 10వ స్థానమునందున్న గ్రహములపై విశ్వాస ఘాత దృష్టి కలిగి ఉంటాయి. విశ్వాసఘాతము పొందిన గ్రహము బలమైనది

4లో ఉన్న గ్రహము 1లో ఉన్న గ్రహముపై, 5-2పైన,6-3పైన,7-4పైన,8-5పైన, 9-6పైన, 10-7పైన,11-8పైన,12-9పైన,1-10పైన,2-11 పైన,3-12పైన,4-1పైన విశ్వాస్ఘాతకులై ఉంటారు. దీనిని ఈ ప్రక్క పటములో పరిశీలించ వచ్చును.




## ఊర్ధ్వ దృష్టి Upward Aspects





ఈ స్థితిలో గ్రహములు పరస్పరము మిత్రులైన శత్రువులైనా ఒకరికొకరు సహాయాన్ని చేసు కుంటారు. ఇది దృష్టిలోని ఒక నియమంగా చెప్పవచ్చును. ఏస్థానములో ఉన్న గ్రహమైన తనున్న స్థానమునుండి 9వ స్థాణములో ఉన్న గ్రహములపై ఊర్ధ్వ దృష్టి కలిగి ఉంటుంది.

5-1పైన,6-2పైన,7-3పైన,8-4పైన,9-5పైన ,10-6పైన,11-7పైన,12-8పైన, 1-9పైన, 2-10పైన,3-11పైన,4-12పైన దృష్టి కలిగి ఉంటుంది.


## ముఖాముఖి దృష్టి Planets in Collision(Affliction)

దీనిని లాల్‌కితాబ్‌లో టక్కర్ కీ దృష్టి అని చెప్పబడింది. దీనిని మనము ముఖాముఖి దృష్టి అని చెప్పుకోవచ్చును. ఇది ప్రత్యక్షవైరము కలిగి కలహించు కుంటాయి. తనున్న స్థానమునుండి గ్రహము 8వ స్థానములో ఉన్న గ్రహముతో వైరము కలిగి ఉంటుంది ఇక్కడ నైసర్గిక మిత్రత్వ, శత్రుత్వములతో సంబంధము లేకుండా వైరము ఉంటుంది.




6-1పైన, 7-2పైన, 7-3, 9-4, 10-5 పైన, 11-6పైన, 12-7పైన, 1-8పైన, 2-9పైన, 3-10పైన, 4-11పైన 5-12పైన వైరము ఉంటుంది.

## ఆకస్మిక ఘాత దృష్టి Sudden Harm Aspect





గ్రహ సంబంధాలలో ఒకొక్కసారి పరస్పర మిత్రులైన, శత్రువులైనా ఒకరికొకరు ప్రతిబంధకమై పాపఫలితాలును ఇస్తారు. దీనికి కారణముకాని, ఏ గ్రహమువల్ల ఏర్పడినది ఒకొక్క సారి సందేహాస్పదంగా ఉంటుంది. దీనిని కాల్పనిక దృష్టి అనవచ్చును.

1-3, 2-4; 4-6, 5-7; 7-9, 8-10; 10-12, 11-1లు పరస్పరము వ్యతిరేక ఫలితాలు కలుగచేసుకుంటారు. అలాగే 1-7, 7-1; 4-10, 10-4లలో గ్రహాలు కలహించు కుంటాయి.

## సహచర రక్షణ దృష్టి Connected Helping Aspect

జాతకచక్రంలో ఒకొక్కసారి పక్కనే ఉన్న గ్రహాలు శత్రువులైనప్పటికి అనుకోనివిధంగా రక్షణ కలుగచేస్తారు. ఇంటికి గోడ ఏ విధంగా రక్షణ కలుగ చేస్తుందో అదే విధంగా తమ ప్రక్కన ఉన్న గ్రహములకు రక్షణ కలుగచేస్తాయి.




2-1, 3-2, 4-3పైన, 4-5, 5-6, 6-7 పైన, 8-7, 9-8, 10-9పైన, 10-11, 11-12, 12-1పైన, 1-4 మరియు 10పైన, 7-4 మరియు 10 లెలో గ్రహములపై మిత్రులుగా రక్షణను కలుగచేస్తాయి.

# దృష్టి చక్రము

ఇంతవరకు పరిశీలించిన గ్రహముల దృష్టులను ఈ క్రింది పట్టికలో పరిశీలించ వచ్చును.

| స్థానము | దృష్టి భేదం | సామాన్య దృష్టి | ఊర్ధ్వ దృష్టి | విశ్వాసఘాత దృష్టి | ముఖాముఖి దృష్టి | ఆకస్మిక ప్రమాద దృష్టి | పరస్పర సహకార దృష్టి | సహచర రక్షణ దృష్టి |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | g | 7 | 9 | 10 | 6 | 3,7,11 | 5 | 2,4 |
| | f | 7 | 5 | 4 | 8 | - | 9 | 12,10 |
| 2 | g | 8 | 10 | 11 | 9 | 4 | 6 | 3 |
| | f | 8 | 6 | 5 | 7 | - | 10 | 1 |
| 3 | g | 9 | 11 | 12 | 10 | 1 | 7 | 4 |
| | f | 9 | 7 | 6 | 8 | - | 11 | 2 |
| 4 | g | 10 | 12 | 1 | 11 | 10,6,2 | 8 | 5,7 |
| | f | 10 | 8 | 7 | 9 | - | 12 | 3,1 |
| 5 | g | 11 | 1 | 2 | 12 | 7 | 9 | 6 |
| | f | 11 | 9 | 8 | 10 | - | 1 | 4 |
| 6 | g | 12 | 2 | 3 | 1 | 4 | 10 | 7 |
| | f | 12 | 10 | 9 | 11 | - | 2 | 7 |
| 7 | g | 1 | 3 | 4 | 2 | 1,5,9 | 11 | 8,10 |
| | f | 1 | 11 | 10 | 12 | - | 3 | 6,4 |
| 8 | g | 2 | 4 | 5 | 3 | 10 | 12 | 9 |
| | f | 2 | 12 | 11 | 1 | - | 4 | 6 |
| 9 | g | 3 | 5 | 6 | 4 | 7 | 1 | 10 |
| | f | 3 | 1 | 12 | 2 | - | 5 | 8 |
| 10 | g | 4 | 6 | 7 | 6 | 4,8,12 | 2 | 11,1 |
| | f | 4 | 2 | 1 | 3 | - | 6 | 9,6 |
| 11 | g | 5 | 7 | 8 | 6 | 1 | 3 | 12 |
| | f | 5 | 3 | 2 | 4 | - | 7 | 10 |
| 12 | g | 6 | 8 | 9 | 7 | 10 | 4 | 1 |
| | f | 6 | 4 | 3 | 5 | - | 8 | 11 |

# లాల్‌కితాబ్‌ను అనుసరించి జాతకము పరిశీలించే విధానము

**ఉదాహరణ 1-** జననతేది 18/12/1975,ఉదయం 03.15 మార్కాపురం. బుధవారం. జననకాల ఘడియలు. 51ఘ-39వి.ఘ-19 లిప్తలు.

| | | | |
|---|---|---|---|
| గురు | కేతు | చంద్ర | కుజ |
| | రాశి | | శని |
| | కుండలి | | |
| రవి బుధ | | ల శుక్ర రాహు | |

| | | | |
|---|---|---|---|
| | 1 శుక్ర రాహు | | రవి బుధ |
| | లాల్‌కితాబ్ | | |
| శని | ప్రకారం | | |
| కుజ | చంద్ర | కేతు | గురు |

**సాధరణ పద్ధతిలో జాతక విచారణ-** ఈ జాతకులది తులాలగ్నము. లగ్నములో లగ్నాధిపతి రాహువుతో కలసి ఉండడము, శుక్రుడు అష్టమాధిపతియై లగ్నము నందున్న కారణంగా సన్నని దేహము మధ్యమమైన ఎత్తు కలిగి ఉండడం జరిగింది. ఈ లగ్నానికి దశమాధిపతియైన చంద్రుడు పూర్ణబలము కలిగి అష్టమంలోఉండడం కారణంగా చంచలమైన మానసిక స్థితి కలిగి ఉండడం జరిగింది. తృతీయంలో ఉన్న రవి,బుధులు జాతకునికి ధైర్యము,సోదరులకు సహకారము చేసే ప్రవృత్తి, కష్టించే నైజము కలిగి ఉండడం జరిగింది. తృతీయ షష్ఠాధిపతి పాపియైన గురుడు స్వక్షేత్రములో లగ్నాధిపతికి షష్ఠస్థానములో ఉండడంచే శత్రువులు లేకపోయినను తెలియని భీతికి లోనవ్వడం, ధనసంపాదన ఉన్నప్పటికి ఋణములు కూడా ఉండడం జరగుతుంది. సప్తమంలో పాపగ్రహమైన కేతు స్థితి, సప్తమాధిపతి భాగ్యస్థితి, భాగ్యాధి పతి దృష్టి పొందడం కారణంగా వీరు సాంప్రదాయ వ్యతిరేక వివాహము చేసుకునే అవకాశము ఉన్నదని చెప్పవచ్చును. అష్టమమందున్న చంద్రునికి ఇరువైపులా పాప గ్రహములు ఉండుటచే ఆయుర్దాయము ఉన్నను పాపగ్రహముల స్థితిచే తరచు ప్రమాదములకు లోనయ్యే అవకాశం ఉంది. భాగ్యమందున్న కుజునిపై రవి బుధుల దృష్టి వీరికి సాంప్రదాయములపై గౌరవము ఉన్నను పితృస్థానాధిపతి దృష్టి ఉండుటచే పితృవైరమునకు అవకాశము కలదు. దశమము నందు యోగకారకుడైన శని పాపియైనను నైసర్గిక శుభుడైన గురునిచే చూడబడిన కారణంగా స్వయంకృషిచే పైకివచ్చే అవకాశము. చరరాశి అయిన కారణంగా వృత్తిపరంగా సదా సంచరించే వారవ్వడం గమనించవచ్చును.

ఈ విధంగా సాంప్రదాయ జ్యోతిష్యం తెలియచేస్తే లాల్‌కితాబ్‌ను అనుసరించి పరిశీలించే విధానము ఇలా ఉంటుంది.

**1. 1లో శుక్ర,రాహువులు**

1వస్థానము లేదా లగ్నము తుల(7వరాశి), లగ్నములో లగ్నాధిపతి శుక్రుడు, లగ్నమునందే ఉండడం బలమే అయినా ఈ స్థానానికి స్థిర కారకుడు రవి అవ్వడం, శుక్రుడు సహజ పాపియైన రాహువుతో కలసి ఉండడం శుక్రుని బలాన్ని హరించింది.

శుక్రుడు,రాహువుతో కలవడం,కారకుడు రవి3లో ఉండడం కారణంగా ఇతరులకు సహాయంచేసే నైజము, ధాతృత్వము ఉన్నను,రవిస్థితి కుటుంబ జీవితంలో సంతృప్తిని ఇవ్వదు.

2. **3వ స్థానములో రవి,బుధులు.**

రవికి 3వస్థానము(ధనస్సు)మిత్రక్షేత్రము అవ్వడం,మరొక మిత్రుడైన కుజునిచే చూడబడడం, మరొక మిత్రుడు బుధునితో కలసిన కారణంగా రవిచ్చే ఫలితాలు బలంగా ఉంటాయి. రవి 3వ స్థితి స్వయంకృషితో పైకి వచ్చేవారుగా ఉంటారు. రవిలో 3లో ఉండగా చంద్రుడు 8లో పాపియై ఉండడంతో తరచు మోసపోతు ఉండడం,కష్టానికి తగిన ప్రతిఫలము లేకపోవడం జరుగుతుంది. అయినప్పటికి వృద్ధాప్యం సమయానికి మంచి స్థితి ఉంటుంది.

బుధుడు 3వస్థానములో మంచి ఫలితాలు ఇవ్వదు. పైగా అష్టమంలో చంద్రుడు ఉండడం కారణంగా శుక్రుడిచ్చే ఫలితాలను పాడుచేసే లక్షణాలు ఉంటాయి. ఒకొక్కసారి శని,రాహువులు ఇచ్చే ఫలితాలను బుధుడు పాడుచేస్తాడు.

3. **6వ స్థానములో గురుడు**

గురుడు 6లో (మీనంలో)స్వక్షేత్రములో ఉండడం వల్ల ఉచ్చగ్రహముగా చెప్పవచ్చును అయితే లగ్నాధిపతికి శత్రువైన కారణంగా గురుడిచ్చే ఫలితములు ఇబ్బంది కరంగా ఉంటాయి. గురుడు 6వస్థానములో రాశి ఫలితాలను కలుగచేసే వాడవ్వడం కారణంగా ప్రయాణాలలో ప్రమాదాలు,సదా సంచారము చేయడం జరుగుతుంది. 3లో బుధుడు కారణంగా 34వ సంవత్సరము వచ్చే వరకు పూర్తి రాణింపు ఉండదు.

4. **7లో కేతువు**

చిన్నవయస్సు నుండే సంపాదన ఉంటుంది.(22సం.నుండి),సంతానము కోరినవి తీర్చే వారిగా ఉంటారు. ఆత్మగౌరవము ఎక్కువుగా ఉండడం కారణంగా అప్పుడప్పుడు ఇబ్బందులకు గురిచేస్తుంది. తొందరగా కోపం వస్తుంది. కుటుంబ జీవితం కొంత అసంతృప్తి కలిగిస్తుంది.

స్థిరకారకుడైన శుక్రుని దృష్టి కారణంగా కోరుకున్న విధంగా వివాహము జరుగుతుంది. అయినను వివాహానికి ముందు శుక్రునికి తగిన నివారణ ఆచరించి వివాహము చేసుకోవలసి ఉంటుంది.

### 5. 8లో చంద్రుడు

ఈ స్థానము ఉచ్చాస్థానము అవ్వడం మాతృకారకునిగా 8లో ఉండడంతో మాతృ వర్గంవారితో సంబంధాలు సరిగ్గా ఉండవు. 9లోని కుజుడు,3లోని బుధుని కారణంగా వివాహేతర సంబంధములు ఉండే అవకాశము ఉంది. 3లోని బుధుడు ఆలోచనలను స్థిరంగా ఉండనీయడు.గురుని పాపస్థితి దీనకి దోహద పడుతుంది.

### 6. 9లో కుజుడు

9లో ఉన్న కుజునికి మిత్రస్థానము(స్థిర కారకుడు గురుడు)అయిన కారణంగా సోదరులకు వీరి సహకారము ఉంటుంది. సౌఖ్యవంతమైన జీవితము,రాజీపడని మనస్తత్వం ఉంటాయి.

### 7. 10లో శని

10లో ఉన్న శనికి ఇది మిత్రక్షేత్రము కావడం,10 వస్థానానికి శని స్థిర కారకుడు అయిన కారణంగా శనికి ఈ స్థానములో ఉచ్ఛక్షేత్ర ఫలితాలను కలుగచేస్తాడు. అయితే 2వ స్థానములో గ్రహములు లేని కారణంగా 10లోని శనికి నిద్రాణస్థితి ఏర్పడింది. స్వయం కృషి, తెలివితేటలు ఉన్నప్పటికి అవి పూర్తిగా ఉపయోగించవు. దశమాధిపతి అష్టమంలో ఉండడంతో కొంత పాప ఫలితాలను కలిగించినా నిద్రాణమైన శనిస్థితి సాధరణమైన ఫలితాలనే కలిగిస్తుంది.

### గమనిక

ఇంతవరకు తెలియచేసినవి లాల్‌కితాబ్‌ను అనుసరించి సాధరణ ఫలితములు. లాల్‌కితాబ్ రెమిడీస్ తెలియచేసే వారు ఈ విధంగా పరిశీలించవలసి ఉంటుంది. ఇందులోని విశేషమైన సూక్ష్మఫలితములను పరిశీలించుటకు మరింతగా భావాలను విశ్లేషణ చేయవలసి ఉంటుంది. ఈ రెమిడీస్‌పై మక్కువ గలిగిన పాఠకులు ప్రామాణికంగా హిందీ భాషలో లభ్యం అవుతున్న లాల్‌కితాబ్‌ను పరిశీలించగలరు.

ఈ ఫలితాలను, వర్తమాన సంవత్సరానికి తయారు చేసుకున్న వర్ష కుండలి ఆధారంగా వర్తమాన ఫలితములు వాటిని రెమిడీస్ తెలియచేయవలసి ఉంటుంది.

ఉదాహరణ జాతకానికి 2006వ సంవత్సరానికి వర్షకుండలి (32సం. రానికి) ఈ క్రింద విధంగా ఉంటుంది.

| | | | |
|---|---|---|---|
| | | | |
| రాహు | వర్షఫల కుండలి | | |
| | | | కేతు శని |
| రవి శుక్ర | కుజ గురు చంద్ర బుధ | ల | |

| | | | |
|---|---|---|---|
| | ల | కుజ గురు చంద్ర బుధ | రవి శుక్ర |
| శని కేతు | లాల్‌కితాబ్ పద్ధతిలో వర్షకుండలి | | |
| | | | |
| | | | రాహు |

లగ్నము 7వదైన తులారాశి అవ్వడం, జన్మలగ్నము తుల అవ్వడం గమనించ వచ్చును.

ద్వితీయంలో కుజ,గురు,చంద్ర,బుధులు ఉండడం జరిగింది. వీరిలో ఈ స్థానమునకు గురుడు కారకుడు అవ్వడం కారణంగా ఉచ్చస్థానము అయినది. చంద్రుడు 2వ స్థాములో ఉచ్చ(వృశ్చికం నీచయైనప్పటికి)స్థానము అయినది. ఇక్కడ ఉన్నకుజునికి స్వస్థానము అవ్వడం కారణంగా వీరందరు శుభఫలితాలనే కలుగ చేస్తారు.

చంద్రుడు, సప్తమాధిపతి కుజునితో ఇత్థశాలయోగములో ఉండడం (చూడండి తాజక నీలకంఠీయమ్) కారణంగా వివాహము జరిగే అవకాశములు ఉన్నాయి. అయితే జాతక చక్రము ప్రకారము వీరు వివాహము చేసుకునే ముందు తగు రెమిడీ చేసుకోవలసి ఉంటుంది. ధన సంపాదన బాగుంటుంది. అష్టమ స్థానములో గ్రహములు లేకపోవుటచేత ఈ భావము కలుగచేసే ఫలతాలు బాగుంటా యనే చెప్పవచ్చును. అయితే 10లో గ్రహములు లేకపోవడం కారణంగా ఈ స్థానము కొంత స్తబ్దత చెందుతుంది.

తృతీయంలో రవి,బుధుల స్థితిని పరిశీలిస్తే లాల్‌కితాబ్ ప్రకారము బుధుడు 3 వస్థానానికి అధిపతి కాయిన కారకుడు కుజుడు అయిన కారణంగా సోదరులతో చిన్న చిన్న సమస్యలు వచ్చే అవకాశము ఉన్నా రవితో కలిసిన కారణంగా అవి జాతకులను భాదించవు.

పంచమస్థానము సంతాన స్థానము అందు రాహువు ఉండడం గమనించ వచ్చును. సంతానము పరంగా రాహువుకు రెమిడీ చేసుకునవలసి ఉంటుంది.

11వ స్థానము దీనికి అధిపతి శని(రాశిలో శత్రు క్షేత్రము అవ్వడం గమనించవచ్చును 3వ స్థానములో రవి కారణంగా విశేషంగా ధనము ఖర్చు అయ్యే అవకాశము ఉంది. 3లోని రవి,బుధులు దృష్టి పొందిన కారణంగా శనికి సంబంధించిన వస్తువులను కొనకూడదు.

ఇక్కడ ఉన్న శని శత్రువులపై విజయాన్ని కీర్తిని కలిగిస్తే, కేతువు ఈ స్థానములో 11రెట్టు శుభఫలితాలను ఇస్తాడని లాల్‌కితాబ్‌ను అనుసరించి చెప్పబడడంతో కేతువు ఈ స్థానములో కేతువు ఇచ్చే ఫలితాలు బాగుంటాయి. వీరిపై బుధుని దృష్టి రాజయోగాన్నే కలిగిస్తుంది.

**చేసుకోవలసిన రెమిడీలు**

1. వర్తమాన దశ గురువులో కేతువు అగుటచే కేతువుకు రెమిడీ చేయవలసి ఉంటుంది.

2. వివాహము చేసుకునే ముందు శుక్రునికి సబంధించిన రెమిడీ చేసుకోవాలి.

3. శని స్థానరీత్యా ఇచ్చే ఫలితాలు అనుకూలం కాకపోవడంతో పారుతున్న జలాలలో కొబ్బరికాయను లేదా తిలలను వదలాలి.

# భాగము-2

# లాల్‌కితాబ్ నివారణలు

# లాల్‌కితాబ్ రెమిడీస్ ఎన్నిరోజులు చేయవలసి ఉంటుంది.

సాధరణంగా ఆచరించవలసిన రెమిడీస్ 43రోజులు చేయాలని లాల్‌కితాబ్ చెబుతోంది.ప్రత్యేకించి ఇన్ని రోజులు చేయాలని చెప్పిన సందర్భాలలో తప్ప మిగిలిన నివారణలు 43రోజులు చేయవలసి ఉంటుంది. ఇక్కడ అందరికి ఒక అనుమానము వస్తుంది. వివిధ పురాణాలలో చెప్పిన పూజాదికాలు, మంత్రసిద్ధులు,దేవతా దీక్షలు 40రోజులు అంటే మండలము రోజులు చేయాలని, అర్ధమండలము (20 రోజులు) రోజులు చేయాలని పెద్దలు చెపుతారు. అదే విధంగా ఆయుర్వేద వైద్య విధానంలో కొన్ని మందులు పనిచేయడానికి ఒక మండలము రోజులు వాడాలని చెపుతారు. ఇలా 43 రోజులు అని చెప్పడానికి గల కారణం ఏమిటి?

లాల్‌కితాబ్‌లో దీనికి వివరణ యిస్తూ ఈ క్రింది విధమైన వివరణ యిచ్చారు.

చేసేది గ్రహములకే కాబట్టి గ్రహములను వదిలి మిగిలిన నక్షత్రములకు రాశులకు గల సంబంధముతో దీనికి గల హేతువు తెలియచేయబడింది.

43రోజులకు వివరములు

| | | |
|---|---|---|
| 28నక్షత్రములకు | ... | 28 రోజులు |
| 12రాశులకు | ... | 12 రోజులు |
| అదనపు సమయము | ... | 3 రోజులు |
| | | ------------- |
| | | 43 రోజులు |

# వివిధ లగ్నములవారు, వివిధ రాశుల వారు ఆచరించదగిన లాల్‌కితాబ్ రెమిడీస్





## మేషరాశికి

- ఎవరి వద్దనుండి ఉచితంగా ఏదీ తీసుకోవద్దు.
- ఎపుడు ఎరుపు రంగు వస్తువును లేదా జేబురుమాలును దగ్గర ఉంచుకోండి.
- పెద్దలను గురువులను సేవించండి.
- తీపి వస్తువుల వ్యాపారమును చేయవద్దు.
- సదాచారమును, నీతి నియమాలను పాటించండి.
- ఆవులుకు రొట్టెలు అవి తినదగిన పదార్థాలను తినిపించండి.
- దంతముతో చేసిన వస్తువులను ఉపయోగించరాదు.
- ఇంటి ముందర వేపచెట్టు పాతండి.
- ఇంట్లో మృగచర్మంపై నిదురించండి.
- విధవలకు సహాయం చేసి వారి ఆశీస్సులు పొందండి.
- పిల్లలకు బెల్లంతో చేసిన తీపి పదార్థములు ఇవ్వండి.
- కుడిచేతి భుజానికి వెండి తాయెత్తును ధరించండి.
- రాత్రి నిద్రించేసమయంలో చెంబుతో నీరును మంచం క్రింద ఉంచి ఉదయం తులసి వంటి చెట్లకు ఆ నీరు పోయండి.
- సూర్యాస్తయం తరువాత పిల్లలకు పటిక బెల్లం పంచండి.
- పుత్ర ప్రాప్తి కోరేవారు నమ్‌కీన్(ఉప్పుతోకలపిన పిండవంట)పంచండి.
- ఎడమచేతికి వెండి ఉంగరము ధరించండి.
- ఒంటికన్నువారిని,వికలాంగులకు దూరంగా ఉండండి.




## వృషభరాశి

- ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో ఆవునేతితో దీపం వెలిగించండి.
- శుక్రవారం ఉపవాసం ఉండండి.
- ఉంగరములో వజ్రమును ధరించండి.
- వెండితో లేదా ప్లాటినముతో చేసిన ఉంగరాన్ని ధరించండి.
- సభ్యత గల దుస్తులను ధరించండి.
- చిన్న వెండిరేకును వేపచెట్టు మొదట్లో పాతండి.
- ప్రతిరోజు ఒక మంచిపనైనా చేయండి.
- పరస్త్రీలకు దూరంగా ఉండండి.
- అతికాముకత్వమునకు దూరంగా ఉండండి.
- శనివారంనాడు జోగికి(సన్యాసికి) ఆవాలు,అవిసె లేదా నువ్వులనూనె దానం చేయండి.
- భార్యద్వారా నీలి రంగు పూలను మట్టిలో పెట్టించండి.
- భార్యచే తరచు దానములు చేయించండి.
- సుందరమైన వస్త్రములు, సుగంధములు, పరిమళద్రవ్యాలను ఉపయోగించండి.
- కొత్త చెప్పులు మాఘ,పాల్గుణమాసములలో ఉపయోగించకండి.
- కొద్దిగా బియ్యమును,వెండిని ఎప్పుడు దగ్గర ఉంచుకొండి.
- అనవసర వివాదములలో వేలుదూర్చవద్దు.
- ఎవరినీ వంచన చేయవద్దు.
- ఇంట్లో మనీప్లాంట్‌ను పెంచండి.
- మూంగ్‌దాల్(ఉప్పువేసిన పెసరపప్పును)దానం చేయండి.
- గోదానము చేయండి.



## మిధునరాశి

- ✡ చేవలను పట్టి తిరిగి వాటిని నదిలో వదలండి.
- ✡ పశు పక్ష్యాదులను కొట్టరాదు.
- ✡ కుమారీపూజను చేయండి. తల్లి ఆశీర్వచనం పొందండి.
- ✡ వివిధ మందులను వైద్యశాలలకు దానం చేయండి.
- ✡ సూర్యోపాసన (సూర్యనమస్కారాలు చేయండి.)
- ✡ ఆకుపచ్చ రంగుని వాడవద్దు.
- ✡ ఎడమచేతికి వెండి ఉంగరమును ధరించండి.
- ✡ మట్టిపాత్రనిండుగా పాలను తీసుకుని నిర్జనస్థానములో పారపోయండి.
- ✡ తామస భోజనమును(కారము,మసాళా,కేవలం ఉల్లి మొదలైన ఘాటు పదార్ధముల) చేయకండి.
- ✡ రోజు పటికతో దంతధావనము చేసుకోండి.
- ✡ ఇంట్లోని దైవమందిరంతో అక్షతలు పాలు ఉంచండి.
- ✡ పెసలను పక్షులకు ఆహారంగా పెట్టండి.
- ✡ మేక-చిలుక-గొఱ్ఱెలను రక్షించండి.
- ✡ గురువులకు తరచు సహాయపడండి.
- ✡ ఇంట్లో మనీ ప్లాంట్ పెంచండి.
- ✡ నడుముకు తోలుపట్టీలు(బెల్టులను) పెట్టవద్దు.
- ✡ ఉత్తర దిశవైపు తిరిగి అమంగళకరంగా మాట్లాడవద్దు.
- ✡ ఆకువచ్చని పాత్రలలో గంగాజలమును వివిధ ప్రాంతాలలో ఉంచండి.



# కర్కాటకరాశి

- తల్లి చేతిమీదుగా వెండి,అటుకులు(బియ్యము) తీసుకుని దగ్గర ఉంచుకోండి.
- 24సంవత్సరముల వరకు దాసి లేదా ఆవులను ఉంచండి.
- వెండిగ్లాసు లేదా చెంబులలో పాలను తాగండి.
- వెండి మరియు అటుకులను కుమార్తెలకు ఇవ్వండి.
- దుర్గాస్తోత్రమును పఠించండి.
- కన్యాదానమును చేయండి.
- తల్లిమాటను జవదాటకండి.
- తీర్ధయాత్రలకు వెళ్ళేవారిని అడ్డుకోవద్దు.
- ఇంట్లో కుందేలును పెంచవద్దు.
- సదాచార నియమములను పాటించండి.
- పితృదేవతల పేర్లతో ఆహారపదార్ధములను పక్షులకు తినిపించండి.
- దేవతా మందిరాలకు చెప్పులను ధరించక ఉట్టి పాదాలతో వెళ్ళండి.
- నదులలో రాగినాణాలను వదలండి.
- మంచంపై రాగి నాణాన్ని ఉంచండి.(పక్కక్రింద)
- 24సం.లకు పూర్వమే ఇల్లును నిర్మించండి.(అవకాశముంటే)
- ఇంటి పునాదిలో వెండి ఇటుకని ఉంచండి.
- బెల్లము,గోధుమలు,రాగిని దానము చేయండి.
- తెల్లని వస్తువులకు సంబంధించిన వ్యాపారములు చేయవద్దు.
- ధార్మిక కార్యక్రమములలో పాల్గోనండి.
- తన రహస్యములను ఎవ్వరికి వెల్లడి చేయవద్దు.
- సార్వజనిక చలివేంద్రములను స్థాపించండి.
- 27సంవత్సరములకు ముందే వివాహము చేసుకోవద్దు.
- సూర్యనికి సంబంధించిన వస్తువులను దేవాలయములో దానం చేయండి.
- వైద్యులైతే కొంతమేర ఉచితంగా కూడా వైద్యాన్ని చేయండి.




## సింహరాశి

- ✡ బాదంకాయలు లేదా కొబ్బరికాయలను దేవాలయములలో ఇవ్వండి.
- ✡ భగవద్భక్తులకు తరచు భోజనం పెట్టండి.
- ✡ రాగినాణమును ఖాకీరంగుదారము గుర్చి ధరించండి.
- ✡ అల్లుడు,మేనల్లుడు మొ.లైనవారికి సహకరించండి.
- ✡ వెండి వస్తువును దేనినైనా దగ్గర ఉంచుకోండి.
- ✡ నాల్గుకోణములు కలిగిన వెండిముక్కను భూమిలో పాతండి.
- ✡ కొమ్ములు కలిగిన ఆవుకు తరచు ఆహారం పెట్టండి.
- ✡ రాత్రి మిగిలిన రొట్టెలను(చపాతీలు) అగ్నిలో వేయండి.
- ✡ ఇంట్లోని చివరిగదిని చీకటిగా ఉంచండి.
- ✡ వెండి–బియ్యము(అటుకులు)–పాలను దానం చేయండి.
- ✡ వెండి–బియ్యము(అటుకులు)–పాలను ఉచితముగా తీసుకోవద్దు.
- ✡ మధు మాంసాదులను ముట్టుకోవద్దు.
- ✡ నిజాయితీగా ఉండండి.సదాచారములను పాటించండి.
- ✡ ఎర్రని కోతులకు బెల్లంను(బెల్లంతో చేసిన పదార్థములను)తినిపించండి.
- ✡ రాత్రి ఎలుకలకు ఆహారము వేయండి.
- ✡ ఏదైనాపని ప్రారంభించేముందు తీపి పదార్థము తిని ఆ పని మొదలుపెట్టండి.




## కన్యారాశి

- ✡ పచ్చను ధరించండి.
- ✡ నల్లని నిక్కరును ధరించండి.
- ✡ ఇంటి కప్పుపై వర్షపు నీరును ఉంచండి.
- ✡ వెండి ఉంగరమును ధరించండి.
- ✡ ఆకుపచ్చని రుమాలును దగ్గరగా ఉంచుకోండి.
- ✡ ఇంటిలో తులసి లేదా మనీప్లాంట్‌ను తప్పక పెంచండి.
- ✡ శనికి శాంతిని చేయండి.
- ✡ మూతతో బిందిని(పాత్రను) పారుతున్న జలములో వదలండి.
- ✡ కుమారిపూజను చేయండి.(కన్యలను).దుర్గా స్తోత్రము పఠించండి.
- ✡ కూడని మాటలను మాట్లాడవద్దు. కోపము ప్రదర్శించవద్దు.
- ✡ ఆకుపచ్చని వస్తువులను ప్రవహిస్తున్న నీటిలో వదలండి.
- ✡ కుమార్తెను తల్లిలా స్నేహితురాలిలా ప్రేమించి గౌరవించండి.
- ✡ పూజాస్థానమును అపవిత్రము చేయవద్దు.
- ✡ నూతనవస్త్రములు ధరించే ముంది వాటిని ప్రవహిస్తున్న నీటిలో తడపండి.
- ✡ ఇంటిలో ఆకుపచ్చ రంగులను వాడవద్దు.
- ✡ మద్యపానము సేవించవద్దు.
- ✡ పెద్ద పెద్ద ఆకులన్న చెట్లను ఇంటిలో పెంచవద్దు.
- ✡ బూడిదరంగు లేదా గోధుమరంగు గల కుక్కలను పెంచవద్దు.
- ✡ బుధవారము ఉపవాసము ఉండండి.
- ✡ ఇచ్చినమాటను ఎల్లప్పుడు నిలపెట్టుకోండి.




# తులారాశి

- అత్త లేదా మామలనుండి వెండిని తీసుకుని దగ్గర ఉంచుకోండి.
- బార్లీ మరీయు సన్నని ఆవాలు దేవాలయములో దానము చేయండి.
- దేవునిపై పూర్తి నమ్మకము కలిగి ఉండండి.
- పెరుగు,వెన్న మరియు బంగాళాదుంపలను దానం చేయండి.
- ఇంటిలో సంగీతము,వాయిద్యములు మరియు నృత్యాదులను పరిత్యాగంచేయండి
- ఆవులకు మేత వేయండి.
- స్త్రీలను ఎల్లప్పుడు గౌరవించండి.
- ఇంట్లోని స్త్రీలు ఎప్పుడు వట్టికాళ్ళతో (చెప్పులులేకుండా) బయటకు వెళ్ళరాదు.
- వరకట్నముతో పాటు రాగినాణాలను ఇవ్వండి.
- దేవాలయమునకు వెళ్ళినపుడు సాష్టాంగ నమస్కారము చేయండి.
- తినే భోజనములో కొంత పశు పక్ష్యాదులకు వేయండి.
- గో మూత్రమును త్రాగండి.
- సదా భార్య నుదుట పాపిట సింధూరము ఉంచుకోమనండి.
- నాల్గు కాళ్ళ జంతువులను పెంచండి.
- భార్యను మళ్ళీ పాణిగ్రహణము చేయండి.
- వైదిక నియమాలను పాటించండి.
- తల్లి తండ్రులు సూచించిన కన్య/వరునినే వివాహము చేసుకోండి.
- తెల్లని ఆవుకు మేత తినిపించండి.
- దేవుని పేరుతో చేసిన ఏ దానమును స్వీకరించకండి.
- కాలవలో పువ్వులను,రాగినాణములను విడవండి.
- దానము చేయునపుడు అందులో పూలు లేదా రాగినాణము ఉంచండి.
- ఇంటి పునాదులలో వెండి,తేనేను వేయండి.
- పెనం,పట్టకారు,సాన,అప్పడాలకర్రలవంటి వంటసామాన్లు ధర్మశాలలకు(అనాధ శరణాలయలకు దానంగా ఇవ్వండి.
- ఇంటిలోని పడమరదిశలోని కిటికీని మూసి ఉంచండి.




# వృశ్చికరాశి

✡ రావి,తుమ్మచెట్లను కొట్టవద్దు.
✡ ఉచితంగా ఎటువంటి దండలను తీసుకోవద్దు.
✡ పెద్ద సోదరుని ఎపుడు అవహేళన చేయవద్దు.
✡ జింకలను రక్షించండి.(ఆపద తలపెట్టవద్దు)
✡ అనేక మట్టిపాత్రలతో సింధూరము,తేనెను కలిపి ఇంట్లో ఉంచండి.
✡ మంగళవారము ఉపవాసము ఉండండి.
✡ తేనె,సింధూరము మరియు పెనలను నదిలో విడువండి.
✡ రాత్రులందు మృగచర్మముపై శయనించండి.(సంశయాత్మకం)
✡ ఇంటిలో ఎరుపు రంగును ఉపయోగించండి.
✡ పారుతున్న నీటిలో ఎర్రని గులాబీలను వదలండి.
✡ బీదవారికి తీపిరొట్టెలను(బ్రెడ్)ను దానం చేయండి.
✡ పొయ్యిలో కాల్చిన రొట్టెలను తినవద్దు.
✡ వదినను సేవించండి.(గౌరవించండి)
✡ ఎర్రని రుమాలును ఎప్పుడు దగ్గర ఉంచుకోండి.
✡ ఇంటిలో పాలను మరగనివ్వకండి.
✡ పరగడుపున(తెల్లవారుజామున) తేనెను సేవించండి.
✡ హనుమంతుని సింధూరమును ధరించండి.
✡ పెద్దవారిని సేవించండి.
✡ శుద్ధమైన వెండికంచములో భోజనము చేయండి.
✡ బెల్లము, పంచదార,పటిక బెల్లమును చీమలకు వేయండి.
✡ దేవాలయములలో మిఠాయిని ప్రసాదముగా వితరణ చేయండి.



# ధనూరాశి

- ఆభరణములను ధరించండి.
- బీదవారిని వట్టిచేతులతో పంపవద్దు.
- సదా సత్యములను, ధర్మములను పాటించండి.
- పసుపుపచ్చని రుమాలు సదా దగ్గర ఉంచుకోండి.
- అబద్ధములు ఆడరాదు.
- ఎవ్వరిని మోసము చేయవద్దు
- గురువార వ్రతము చేయండి.
- వెండి గిన్నెలలో పసుపును వేసి ఉంచుకొండి.
- గరుడపురాణమును పఠించండి.
- పసుపురంగు వస్త్రములు ధరించిన సాధువులకు దూరంగా ఉండండి.
- దేవాలయములలో నెయ్యి,బంగాళదుంపలు,మజ్జిగ,కర్పూరములు దానం చేయండి.
- గంగానదిలో స్నానము,గంగపూజ చేయండి.
- తీర్థయాత్రలు చేయండి.తీర్థయాత్రలలో ఇతరుల సహకారము తీసుకోండి.
- ఏ పనైనా ప్రారంభించే ముందు ముక్కును శుభ్రపరుచుకోండి.
- 43 రోజులు పారుతున్న నదిలో రాగి నాణములను వదలండి.
- పసుపు బట్టలను లేదా పసుపు దుప్పట్లను వాడండి.
- చీమలకు ఆహారమును పెట్టండి.
- హరివంశ పురాణమును పఠించండి.
- పసుపురంగుగల పూలచెట్లను పెంచండి.




## మకరరాశి

- కోతులను సేవించండి.
- పాలలో పంచదార కలిపి మఱ్ఱిచెట్లు మొదట్లో పోయండి.
- పాములకు పాలు పోయండి
- ఇంట్లోని ఏ భాగము చీకటిగా ఉండనీయవద్దు.(వెలుతురు తగలాలి)
- కేతువుకు శాంతి చేయండి.
- దున్నపోతులకు మరియు కాకులకు ఆహారమును పెట్టండి.
- నలుపు,నీలము వస్త్రములను ధరించండి.
- బాదంపప్పును ఇష్టదైవానికి నివేదన చేసి ప్రసాదముగా ఇంటికి తీసుకువెళ్ళండి.
- ఇనుము లేదా తోలుతో చేసిన వస్తువులను కొనవద్దు.
- తెమగా ఉన్న మన్నును తిలకంగా ధరించండి.
- ఇతర స్త్రీలపై అకారణంగా నిందలు వేయవద్దు.
- మద్యపానమును తీసుకోవద్దు.
- తూర్పుదిక్కున గల ఇంటిలో నివాసము ఉండండి.
- నూతిలో పాలు పోయండి.
- నదిలో(కాలువలో) మద్యమును పోయండి.
- బంగారము లేదా కుంకుమపువ్వును దగ్గర ఉంచుకోండి.
- 48సంవత్సరములలోపు ఇంటిని నిర్మాణము చేయవద్దు.
- మట్టి పాత్రయందు తెనెను ఉంచి నిర్జనస్థానములో ఉంచండి.
- నలువు,నీలము మరియు ఉదారంగు వస్త్రములను ధరించండి.
- వేణువులో పంచదారను నింపి నిర్జనప్రదేశములో పాతండి.
- నలుపు కాకుండా ఇతర రంగులలో ఉన్న గేదెలను పెంచండి.



# కుంభరాశి

- బంగారమును ధరించండి.
- వెండితో చదరంగా గుర్తులేనివి ◇లాకెట్‌ను చేయించి మెడలో ధరించండి.
- పాలతో స్నానము చేయండి.
- ఆవనూనెతో రొట్టెలు చేయించి ఆవులచే తినిపించండి.
- భైరవుని ఆలయమందు మద్యమును యివ్వండి. మద్యమును మీరు ముట్టవద్దు.
- అబద్ధములు ఆడరాదు.
- ఇంటిలో వెండి ఇటుకను ఉంచండి.(నిర్మాణములో)
- మాంసమును తినవద్దు.
- శని లేదా గురు గ్రహములకు శాంతి చేయండి.
- ప్రధాన ద్వారము వద్ద ఎప్పుడు మసకవెలుతురు ఉండేలా చేయండి.
- మీ దగ్గర వెండి ముక్కను ఉంచుకోండి.
- పాములకు పాలుపోయండి.
- ఇంటి కప్పుపై ఇంధనము (నూనె మొ॥నవి) పెట్టరాదు.
- 48సంవత్సరములలోపు ఇంటి నిర్మాణము చేయవద్దు.
- దక్షిణ దిక్కుద్వారము గల ఇంటిని వాడవద్దు.(వదలివేయండి)
- ఇంటిలోని చివరిగదిలోని కిటికీని మూసి ఉంచండి.
- శనివార వ్రతమును చేయండి. శనివారం ఉపవసించండి.
- తైలము మరియు మద్యమును దానము చేయండి.
- జేబులో చిన్న చిన్న వెండి గోళిలను ఉంచుకోండి.
- గోధుమలు,బెల్లము మరియు ఇత్తడి దానము చేయండి.
- కుంకుమ లేదా పసుపును తిలకముగా ధరించండి.



# మీనరాశి

- ✡ ఎవ్వరికి దానము లేదా సహాయము చేయవద్దు.
- ✡ ఎవ్వరికి ధన విషయములో హామీలు ఉండవద్దు.
- ✡ కుంకుమ లేదా పసుపును తిలకముగా ధరించండి.
- ✡ దేవాలయములో పూజలు చేయండి.
- ✡ మర్రిచెట్టును పూజించండి.
- ✡ శిరస్సుపై శిఖను(పిలక)ను ఉంచుకోండి.
- ✡ గురునికి సంబంధించిన వస్తువులను దానము చేయండి.
- ✡ కోడిని దానం చేయండి.
- ✡ ఇంటిలో తులసి కాని లేదా దేవతా విగ్రహాలను ఉంచరాదు.
- ✡ దేవతా పటములను లేదా చిత్రములను పూజించవచ్చును.
- ✡ దేవతామందిరములలో వస్త్రములను దానం చేయండి.
- ✡ స్త్రీ(భార్య) సలహాను తీసుకుని వ్యాపారం చేయండి.
- ✡ సాధువులను సేవించడం, మందిరములను శుభ్రపరచుట వంటివి చేయండి.
- ✡ దేవాలయములలో ఇచ్చే ప్రసాదములను తీసుకోవద్దు.
- ✡ కులపెద్దలు లేదా కులపురోహితుల ఆశీర్వాదం తీసుకోండి.
- ✡ అందరితోను స్నానము చేయవద్దు.
- ✡ వృద్ధులను సేవించండి లేదా సహాయపడండి.
- ✡ దుర్గాసప్తశతిని పఠించండి.
- ✡ రహదారులపై గొయ్యిలు తవ్వవద్దు.
- ✡ బంగారాన్ని పసుపు రంగు వస్త్రములో దాచండి.

## సూచనలు

పైన తెలియచేసిన రెమిడీస్ ఆయా దోషకాలములలో చేయవలసి ఉంటుంది. ఇందులో కొన్ని సందేహాస్పదంగా కనిపిస్తాయి. ఉదా.గుడికి వెళ్ళవద్దు. దేవాలయంలో ప్రసాదము స్వీకరించ వద్దు మొ.నవి. వీటిని దోషకాలములో చేయ కుండా ఉండినచాలు. 2.జింక లేదా మృగ చర్మముపై నిద్రించడం ఇది ఈనాడు ప్రభుత్వపరంగా నేరము.గ్రంథ విషయము తెలియ చేయడానికి వీటిని వివరించడం జరిగింది. ఇటువంటివాటిని వదలివేయడమే క్షేమం. వివిధ నక్షత్రముల వారు ఆ నక్షత్రమున్న రాశులకు చెప్పబడిన రెమిడీస్ చేయాలి. పై రెమిడీస్ కనీసము 43రోజులు చేయవలసి ఉంటుంది.

## భాగము-3

# లాల్‌కితాబ్ నివారణలు

జాతకములో
వివిధ గ్రహములు దోషస్థానములలో
ఉన్నపుడు ఏర్పడే ఫలితములు
చేయవలసిన రెమిడీస్



# రవి

## కర్మసాక్షి జగచ్చక్షుః

**"సూర్య ఆత్మాజగతః"** అనే వేదవాక్యం అనుసరించి సూర్యుడు ఆత్మకారకుడు.సదా మండుతూ లోకానికి వెలుతురును ఇస్తున్న గ్రహము. మనముచేసే పనులన్నిటికి సాక్షిగా ఉన్న గ్రహము కనుకనే ఈ జగత్తుకు కన్నులాంటివాడని చెప్పబడింది. ఈ సౌరమండలములోని గ్రహములను తనకాంతిచే ప్రభావితం చేస్తాడని వేదాలలో వివరంగా చెప్పబడింది.

### రవి కారకత్వములు మరియు ప్రభావితం చేసే అంశములు

**వారము**– ఆదివారము
**సమయం**–ఉదయం 8–10గంటలమధ్య
**వర్ణము**–రాగి రంగు
**లోహములు**–రాగి,బంగారము
**రత్నము**–కెంపు
**దేవత**– విష్ణువు
**నివాసము**–వ్యక్తుల సంపూర్ణ శరీరములో
**స్థానము**–మొదటి స్థానము
**యోగించే స్థానములు**–1,5,8,9,11,12
**బలహీనస్థానములు**–6,7,10
**మిత్ర గ్రహములు**–చంద్ర,కుజ,గురులు
**శత్రు గ్రహములు**–శుక్ర,శని,రాహు,కేతు
**సమగ్రహములు**–బుధ
**కులము**–క్షత్రియుడు
**ఉచ్ఛస్థానము**–మేషము(మొదటిస్థానము)
**నీచ**– తుల (సప్తమ స్థానము)
**కృత్రిమ గ్రహములు**–బుధ,శుక్రులు
**అనారోగ్యములు**–నేత్రదోషములు,జ్వరములు శిరోవ్యాధులు
**వృత్తి**–క్షాత్రధర్మము,
**గుణము**– క్రోధము,బుద్ధి,విద్య,తేజస్సు
**ధాతువు**–మాణిక్యము,రాగి,శిలాజిత్తు
**శరీరాంగములు**–సంపూర్ణ శరీరము కుడి కన్ను
**పదార్థములు**–బెల్లము,
**పశువులు**–కోతులు.నల్లని ఆవులు
**వృక్షములు**–పాలుకారే చెట్లు,లవంగము జాజికాయ,ఎలక్కాయలు & పొడవైన చెట్లు
**పాపఫలితములు**–అధికారనష్టము,అంగహీనత,నోటిలోనురుగు
**సాధరణ రెమిడీ**–ఏదైనా శుభకార్యము ప్రారంభించే ముందు కొద్దిగా పంచదార నోటిలో వేసుకుని మంచినీరు త్రాగవలెను.

## రవి వివిధ స్థానములలో ఉన్నపుడు ఫలితములు ఆచరించవలసిన రెమిడీలు

ఏ జాతకునికైన రవి ఉచ్ఛక్షేత్రములో ఉంటే తేజస్సు,సంపూర్ణ ఆయుర్దాయము, న్యాయవర్తన,చక్కని ఆలోచనలు,ఏ విధంగాను లేమిలేకపోవడం,ఇతరులను మోసగించక పోవడం వంటి ఫలితములు ఏర్పడతాయి.

సాధరణ నివారణలు-రవి 6 లేదా 7వ స్థానమునందున్నపుడు బుధుని నుండి సహాయం అందుతుంది. దీనికి గాను అగ్నిలో కొద్దిగా పాలుపోయాలి.

రవి పాడైనపుడు ఏ గ్రహము కారణంగా పాడైనాడో ఆ గ్రహమునకు చెప్పబడిన రెమిడి చేయవలసి వస్తుంది.

రవి ఏ గ్రహాన్ని పాడుచేసినా రవికి రెమిడీ చేయవలసి ఉంటుంది..

### 1 స్థానములో రవి

రవి ఒక్కడే ఈ స్థానములో ఉన్నపుడు శుక్రుడు ఇచ్చే శుభఫలితములను పాడుచేస్తాడు. అంటే భార్యతో వివాదాలు,ఇష్టమైన వారితో విరోధాలు,స్త్రీలతో వైరము, ఆస్తులు, ధనము పాడుచేయుట మరియు దురదృష్టములు కలుగుతాయి. వర్ష చక్రములోరవి మొదటి స్థానములోకి వచ్చినపుడు పై ఫలితాలు మరింతగా భాధిస్తాయి.

రెమిడి-43రోజులు ప్రతిరోజు కొబ్బరి బొండము లేదా బాదంకాయలను దానము చేయాలి.

**పాపఫలితములు**-రవి లగ్నములో కుజుడు 5లో ఉన్నపుడు సంతాన నష్టము రవి లగ్నములో శని 8లో ఉన్నపుడు భార్యకు అనారోగ్యము, మరణ తుల్య దోషములు ఏర్పడతాయి. జాతకము మరియు వర్షచక్రములో ఉన్నపుడు ఈ ఫలితాలు మరింత ప్రబలంగా ఉంటాయి.

**రెమిడీస్**

1. **నైతిక ప్రవర్తన, నిజాయితిగా ఉండాలి.**
2. **ఇంటిలోని ఎడమవైపు చివరిగదిని చీకటిగా ఉంచాలి.**

### 2 స్థానములో రవి

రెండవస్థానములో రవి ఉండి 8వస్థానము ఖాళీగాఉన్నపుడు సాంప్రదాయములపై ఆసక్తి, అధికార లాభము,బంధువులకు సహాయము చేయుట,వాహన సుఖము, కీర్తి కలిగి ఉంటారు.

పాపఫలితములు-రవి 2లో కుజుడు 8లో దురాశ ఎక్కువగా ఉంటుంది. చంద్రుడు 8లో ఉంటే లంచాలు తీసుకోవడంద్వారా ఇబ్బందులకు గురౌతారు. కుజ చంద్రులు 1 మరియు 12లో ఉన్నపుడు అసంతృప్తి, నిరాశ,బద్ధకము వంటి ఫలితాలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1. పిత్రార్జితమైన ఇల్లు ఉంటే అందులో నీటి సౌకర్యం కోసం చేతి పంపు వేయించాలి.**

**2. ఏదీ ఉచితంగా తీసుకోవద్దు. ప్రత్యేకించి బియ్యము,వెండి పాలు వంటివి అసలు తీసుకోరాదు.**

**3,దేవాలయంలో కొబ్బరి,బాదంకాయలను దానం చేయండి.**

## 3 వస్థానములో రవి

రవి మూడవ స్థానములో స్వయంకృషితో ఉన్నత స్థితికి చేరడం,జ్యోతిష్యం, గణితము వంటి వాటిపై ఆసక్తి ఉంటాయి. చంద్రుడు ఏ స్థానములో ఉచ్ఛలో ఉన్నా వృద్ధాప్యంలో సుఖము, ఎప్పుడు తల్లి యొక్క ఆశీర్వాదము వీరికి ఉంటుంది.

**పాపఫలితములు**–రవి 3లో ఉన్నపుడు పాపియైన చంద్రుడు ఎక్కడున్నా తీవ్రంగా మోసగించబడతారు. పాపగ్రహాలు 9లో తల్లితండ్రులు బీదరికంలో ఉంటారు. 11లో పాపులు ఉన్నపుడు పక్కవారితో విరోధము ఏర్పడుతుంది.

**రెమిడీస్**

**1.నైతిక ప్రవర్తన చక్కగా ఉండాలి.**

**2.తల్లి మరియు అమ్మమ్మల ఆశీర్వచనం తీసుకోవాలి.**

## 4వ స్థానములో రవి

రవి నాలుగవ స్థానములో ఉండడంవల్ల జాతకములు సంతానం కోసము కష్టపడే నైజం ఉంటుంది. సంతానంకోసం ధనం కూడబెడతారు. పెద్దలపై గౌర వాదులు ఉంటాయి. ఇదే సమయంలో చంద్రుడు 4లో ఉంటే నూతన వస్తువులను కనుక్కోవడంద్వారా ధనం ఉంటుంది. కుజుడుఉచ్ఛలో ఉంటే మంచి బుద్ధి ఉంటుంది. గురు,చంద్రులు శుభులైతే నైతిక స్థైర్యము ఎక్కువుగా ఉంటుంది. బుధునితో కలిస్తే విదేశాలలో మంచి సంపద ఉంటుంది.

**పాపఫలితములు**–శారీరకంగా ఆర్థికంగా బాగుండదు. రవి 4లో –శని7లో రేచీకటి ఉంటుంది.–గురుడు 10లో దొంగతనం,అగ్ని ప్రమాదాలు ఉన్నను కొన్ని లాభాలు ఏర్పడ తాయి.

**రెమిడీస్**

**1. గుడ్డివారికి సహాయం చేయండి.అహారాన్ని పంచండి.**

**2. ద్రాక్షసారాయిని త్రాగవద్దు.**

**3. చేపలను వేచాడవద్దు. తినవద్దు.**

**4. రాగి నాణాన్ని ఖాకీ దారములో కట్టి మెడలో ధరించండి.**

## 5వస్థానములో రవి

రవి ఐదవస్థానములో కొడుకు పుట్టిన తరువాత అదృష్టం కలసి వస్తుంది. మంచి మనసు ఉంటుంది. చివరిరోజులలో సుఖంగా జీవితం గడుస్తుంది. ఇలా ఉన్నపుడు పాపగ్రహాలు 9,11లలో ఉంటే సానుభూతి 1లేదా 5లో ఉన్నపుడు గౌరవము, గురు. బుధులు 9లో లేదా ఉచ్చలో లేదా 4లో ఉన్నపుడు రాజయోగము, ఉన్నత స్థితి కలుగుతాయి.

**పాప ఫలితములు**-రవి 5లోను గురుడు 10లో ఉన్నపుడు ఒకటి కంటే ఎక్కువ వివాహాలు అవుతాయి. శని 3లో ఉంటే సంతాన సౌఖ్యము ఉండదు. జీవితంలో అనేక కష్టాలు విచారకర సంఘటనలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1.ఎట్టి పరిస్థితిలో అబద్ధములు ఆడవద్దు.**

**2.ఎవ్వరికి (శత్రువులకు సైతం) చెడును తలపెట్టవద్దు.**

**3.ఇచ్చిన మాట నిలపెట్టుకోండి.**

**4.సంప్రదాయాలను పాటించండి.**

**5.కుక్కలకు ఆహారాన్ని వేయండి.**

## 6వ స్థానములో రవి

మంచి తేజస్సు ఉంటుంది. జీవితంలో దేనికి లోటు ఉండదు. రవి ఇక్కడ ఉన్నపుడు కుజుడు 4లో ఉన్నా దోషంకాదు.సమస్యలు లేని జీవితం,స్త్రీ సుఖములు, స్వస్థానమునకు దూరంలో జీవించడం,సంతాసము పుట్టిన తరువాత అదృష్టము కలుగుతాయి.

**పాపఫలితములు**-రవి ఒక్కడే ఉంటే సంతాన సౌఖ్యం తక్కువుగా ఉంటుంది. రవి 6లో ఉన్నపుడు-2వస్థానము ఖాళీగా ఉంటే 5,11,23 సంవత్సరములలో అనారోగ్యము,-శని 12లో భార్యాసుఖము తక్కువ్వడం (విడిపోవడం లేదా మరణించడం),- కుజుడు1లో సంతాన నష్టము, చంద్రుడు 12లో ఒక కన్నుకు తీవ్రమైన దోషము లేదా అంధత్వము ఏర్పడడం, రాహు కేతువులు 1,7లలో ఉన్నపుడు దూర ప్రాంతాలలో నివాసము ఉంటుంది.

**రెమిడీస్**

**1. కోతులకు గోధుమలు బెల్లము తినిపించాలి.**

**2. చెద ఉన్నచోట అంటే చెట్లక్రింద ధాన్యాన్ని వేయాలి.**

**3. వెండి లేదా నదీజలాన్ని దగ్గర ఉంచుకోవాలి,**

**4. అమ్మ,అమ్మమ్మల కాళ్ళు కడగాలి.**

**5. నలుపలకలుగా ఉన్న రాగి ముక్కను భూమిలో పాతాలి.**

**6. రాత్రిళ్ళు తలగడ క్రింద వెండి బియ్యమును ఉంచి తరువాత రోజు ఉదయం వాటిని దానం చేయాలి.**

## 7వ స్థానములో రవి

ఈ స్థానమురవికి నీచ అవ్వడంతో వృధాప్రయాసలు,దైవబలం తక్కువగా ఉంటాయి.

34 ఏళ్ళు వచ్చినతరువాతనే యోగం ఏర్పడుతుంది. రవికి ఈ స్థానం ఉచ్ఛ అయినపుడు దాంపత్యసుఖము చక్కగా ఉంటుంది. ఇదే సమయంలో ఉచ్ఛ గ్రహాలు 2,3,5లలో ఉంటే దూరప్రాంతాలలో ఉద్యోగము ఉంటుంది. శని,బుధ, కేతువులు 2లో కుటుంబ జీవితము కొంచెం అసంతృప్తితో నడుస్తుంది. బుధుడు 7లో ఉచ్చలో ఉంటే ధనము,లాభము ఉన్నా నిజాయితి ఉండదు.

**పాపఫలితములు**–రవి 7లో –పాపగ్రహములు 7లో ఉంటే 25సంవత్సర ములు కుటుంబ జీవితం సుఖంగా ఉండదు.ఆత్మహత్య చేసుకోవాలనే తలంపు కలుగుతుంది. గురుడు 1లో అనారోగ్యము, అగ్ని ప్రమాదాల భయం ఉంటుంది.– కేతువు 1లోను–బుధుడు 11లో ఉన్నపుడు అధికారులతో తగవులు,1వస్థానము ఖాళీగా ఉంటే రవి నిద్రాణ స్థితిలోకి చేరడంతో కీర్తిని సంపాదిస్తారు. ఈ ఫలితము అష్టమాధిపతి వర్షకుండలిలో 8వ స్థానములో ఉన్నపుడు 13,29,41,54.64,72,78 సంవత్సరములలో కీర్తి కలుగుతుంది.

**రెమిడీస్**

**1. రాత్రిళ్ళు వంట వండిన తరువాత అగ్నిలో పాలు పోయండి.తిరిగి దానిని ఉదయం వరకు ఆ పొయ్యను వాడరాదు.**

**2. నాలుగు పలకల రాగి ముక్కను భూమిలో పాతండి.**

**3. కర్రి ఆవుకు లేదా కొమ్ములు లేని ఆవులకు ఆహారం పెట్టండి.**

**4. ఏ పనైనా ప్రారంభించే ముందు కొద్దిగా తీపి పదార్థము తిని మంచినీరు త్రాగండి.**

**5. సంతాన సౌఖ్యం కోసం ఆదివారం ఉదయం 8నుండి 10 గంటల మధ్య 7 రాగి నలుచదరవు ముక్కలను కొనుగోలుచేయండి.**

**6. పైన 1లో చెప్పిన విధంగా రొట్టె ముక్కలను అగ్నికి నివేదించండి.**

## 8వ స్థానములో రవి

రవి ఈ స్థానములో ఉండడం మృత్యుదోషములు ఏర్పడవు. రవి 8లో ఉన్నపుడు కుజుడు 8లో ఉన్నా కుజదోష ప్రభావము ఉండదు. గురు,కుజ,చంద్రులు లేదా శుభుడైన కుజుడు 1లో ఉన్నపుడు శని, కుజులు సైతం మంచి ఫలితాలనే కలుగచేస్తారు.

**పాపఫలితములు**–రవి 8లో మనిషి పతనానికి దారితీస్తాడు.రవి 8లో ఉండగా – శని 3లో ఉన్నపుడు అల్పాయుర్దాము,జేష్ఠ సోదరులతో కలహాలు

ఉంటాయి. ఇదే స్థితి గురుడు 1లోను కుజుడు 5లో ఉన్నపుడు చెప్పుకోవచ్చును. శుక్రుడు 1,5,10లలో ఎక్కడ ఉన్నను దురదృష్టము కలుగుతుంది. గురుడు పాపియై ఎక్కడున్నా ఇతరులకు సహాయం చేసే గుణము ఉన్నా తనకు మంచిదికాదు.

**రెమిడీస్**

**1.దక్షిణద్వారం ఉన్న గృహములో నివసించవద్దు.**

**2.ఇంట్లో ఒక తెల్ల ఆవును పెంచుకోండి.**

**3.అత్తవారితో కలసి నివసించవద్దు.**

**4.పెద్ద అన్నగారికి సహాయపడండి.**

## 9వ స్థానములో రవి

పూర్ణాయుర్దాయము,కుటుంబ సభ్యుల సహకారము ఉంటుంది. తండ్రి కీర్తి కలిగిన ఉద్యోగము చేస్తారు. మొత్తము మీద రవి ఈ స్థానములో శుభఫలితములనే కలుగచేస్తాడు.

పాపఫలితములు–రవి9 స్థానములో అనైతిక కార్యక్రమాలకు ప్రోత్స హిస్తాడు. రవి 8లో ఉండగా–బుధుడు 9లో ఉన్నపుడు తండ్రికి మంచిది కాదు. వర్షకుండలిలో 9లోకి రవి వచ్చినపుడు తండ్రికి మారకమయ్యే అవకాశము ఉంది. –రాహు 1,3,5లలో ఎక్కడవున్నా మతాచారాలపై,దేవునిపై ఇష్టత ఉండదు. ఇతరుల సొమ్ముతో సుఖాలు అనుభవించాలని చూస్తారు. మెత్తగా ఉంటే మొత్తాలనిపించే విధంగా ఉంటారు. –శని 3లేదా 11లో ఉన్నపుడు వర్షకుండలిలో బుధుడు 3,11లలో ఉన్నను దురదృష్టం వెంటాడుతుంది.

**రెమిడీస్**

**1.పెద్ద పెద్ద కంచు లేదా ఇత్తడి పాత్రలను ఇంట్లో ఉంచండి.**

**2.ఎవరివద్దనుండి పాలు,బియ్యము,వెండిలను దానముగా తీసుకోవద్దు.**

**3.తీవ్రమైన కోపము కాని మరి మెతకగా కాని ఉండకండి.**

## 10వ స్థానములో రవి

రవి ఈ స్థానములో ఉండడం ఉన్నతమైన స్థితికి కారణం అవుతుంది. మంచి ఆరోగ్యము,సంపదలు మరియు కీర్తి కలిగి ఉంటారు. చంద్రుడు 4లో ఉన్నపుడు ఉద్యోగపరంగా ఉన్నతమైన స్థితి కలుగుతుంది.

**పాపఫలితములు–**ఇది స్వతసిద్ధముగా తన శత్రువైన శని స్థానము కనుక పాప ఫలితాలను కలుగచేస్తాడు. తండ్రికి సంతోషము ఉండదు. ఇల్లరికం ఉన్నవారికి ఇది మంచి ఫలితాలను కలుగచేయదు. ఇక్కడ రవికి గ్రహణము ఏర్పడితే ఓదార్పు కోరుకోనే నైజం కలిగి అది చెడ్డ పేరును తీసుకువస్తుంది. రవి 10లో ఉండగా –క్షీణ చంద్రుడు 5,6లలో ఉన్నపుడు అల్పాయుర్దాయము లేదా జీవితమంతా కష్టాలు

ఉంటాయి. –శని 4లో చిన్నతనంలో తండ్రిని కోల్పోతారు. –చంద్రుడు ఉచ్చలో 2లో ఉంటే తల్లి అనారోగ్యవంతురాలైన కావచ్చు లేదా చిన్నతనంలోనే తల్లిని కోల్పోవచ్చును, –పాపియైన శని ఎక్కడున్నా తండ్రితో వైరం ఉంటుంది. శనికారణంగా ఉద్యోగంలో సమస్యలు ఏర్పడతాయి. ఒకవేళ ఇదే సమయంలో శని మహాదశ వస్తే 19 సంవత్సరాలు తండ్రికి ఆరోగ్యము బాగుండదు.

**రెమిడీస్**

**1.తెల్లని టోపిని లేదా తలపాగాను వాడండి.**

**2.నలుపు కాని నీలం టోపీలు కాని వాడకూడదు.**

**3.వారసత్వపు ఇంట్లో నీటి సౌకర్యము(చేతి పంపు)కలిగించండి.**

**4.బూడిద వర్ణము గేదెకు సేవ చేయండి.**

## 11వ స్థానములో రవి

గౌరవము కలిగి సుఖభోగములు అనుభవిస్తారు. దైవభక్తి ఎక్కువుగా ఉంటుంది. అయితే స్వార్ధబుద్ధి కూడా ఉంటుంది. సంపూర్ణ ఆయుర్ధాయము కలిగి ఉంటారు.

**పాపఫలితములు–**రవి ఒక్కడే ఈ స్థానములో ఉండడం మంచిది కాదు. శనికి సంబంధించిన విషయాలలో వ్యతిరేక ఫలితాలు ఏర్పడతాయి. మోసము, కొండాలు చెప్పే బుద్ధి ఉంటుంది. రవి 11లో ఉండగా–బుధ.చంద్ర,శనులు 3 లేదా 8 లో ఉన్నపుడు పాపి చిరాయు అనే విధంగా అబద్ధాలు చెప్పడం,మోసహము చేయడం వంటి ఫలితాలు ఏర్పడతాయి. –చంద్రుడు5లో ఉన్న సంతాన దోషములు ఉంటాయి.

**రెమిడీస్**

**1. ద్రాక్ష రసము(మద్యము)త్రాగవద్దు.**

**2. చేపలను వేటాడడం కాని తినడం కాని చేయవద్దు.**

**3. కసాయివాని నుండి మేకను కొని దానిని స్వేచ్ఛగా వదలండి.ఇది ఆయుర్ధాయ దోషాలను రోగొట్టి దీర్ఘాయుస్సు కలుగచేస్తుంది.**

**4. కేరట్టు లేదా బాదంకాయలను తలగడక్రింద ఉంచుకుని తరువాత రోజు ఉదయం దానము చేయండి.ఈ విధంగా 43రోజులు చేయండి.**

## 12వ స్థానములో రవి

మంచి నిద్ర ఉంటుంది. ఇతరులకు వీరు సమస్యగా ఉంటారు. శుక్ర బుధులు పాడవ్వకుండా ఉంటే తండ్రితో చక్కని సంబంధాలు ఉంటాయి. మంచి జ్ఞానము కలిగి ఉంటారు.


**పాపఫలితములు**-రవి ఒక్కడే ఉన్నపుడు అనుకోకుండా చెడు తలంపులు ఏర్పడతాయి. నైతిక ప్రవర్తన సరిగా ఉండదు. వృత్తిలో ఆటంకాలు ఏర్పడతాయి. దురదష్టం వెంటాడుతుంది.లంచాలు తీసుకుంటారు. రవి8లో ఉండగా-ఏదైనా పాపగ్రహము 1లో ఉంటే నిద్రలేని రాత్రులు ఎక్కువగా ఉంటాయి. చేతికి నోటికి సంబంధము లేకుండా ప్రవర్తిస్తారు. -చంద్రుడు 6లో ఉంటే భార్య ఏకాక్షి అవుతుంది లేదా జాతకులే ఒంటి కన్ను వారౌతారు.

**రెమిడీస్**

**1.యాంత్రికంగా ఒకే పని చేయవద్దు.**

**2.ఇంటిలో కొంత ఖాళీ స్థలాన్ని ఉంచండి.**

**రవి**




## రవికి సంబంధించి ఆచరించ దగిన ఇతర రెమిడీస్

1. ఆదివారం ఉపవాసం ఉండండి.
2. హరివంశ పారాయణము చేయండి.
3. గోధుమలు,బెల్లం,రాగిని దానం చేయండి.
4. నైతిక ప్రవర్తన చక్కగా ఉండాలి.
5. కెంపును రాగిలో ఉంగరముగా ధరించండి.
6. పారుతున్న నీటిలో రాగి నాణాలు వదలండి.
7. ఇంటిలో తూర్పు వైపునుండి రాకపోకలు సాగించండి.
8. రవి ఉచ్చలో ఉన్నపుడు రవికి సంబంధించిన ఏ వస్తువు దానం చేయవద్దు.
9. అధికారులకు సహాయపడండి. ప్రభుత్వానికి సహకరించండి.
10. పైన తెలియచేసిన యంత్రమును రాగిరేకుపై చెక్కించి ఎర్రని గుడ్డలో ఎర్రని దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.



# చంద్రుడు

## చంద్రమా మనసోజాతః

చంద్రుడు మనస్సుకు కారకుడు అని పురుషసూక్తములో చెప్పబడింది. సూర్యుడు ఆత్మ కారకుడైతే చంద్రుడు జీవస్వరూపునిగా జ్యోతిష,పురాణ,ధర్మశాస్త్రాలు పేర్కొన్నాయి. చంద్రుని ప్రభావము లేని అంశమే లేదు అంటే ముహూర్త,గోచార, జాతక,వివాహ,యాత్రాదులలో చంద్రుని ప్రభావము విశేషంగా ఉంటుందనడంలో సందేహంలేదు. జాతకభాగములో చంద్రుడు విశేష ఫలితాలను కలిగిస్తాడని నిరూపణగా చెప్పవచ్చును.

**చంద్రుని కారకత్వములు మరియు ప్రభావితం చేసే అంశములు**

**వారము**– సోమవారము

**సమయం**–ఉదయం 10–11గంటల మధ్య,పూర్ణిమనాడు

**వర్ణము**–తెల్లని తెలుపు

**లోహములు**–వెండి

**రత్నము**–ముత్యము

**దేవత**– శివుడు

**నివాసము**–జలాశయములు

**స్థానము**–నాల్గవ స్థానము

**యోగించే స్థానములు**–1,2,3,4,5,7,9

**బలహీనస్థానములు**–6,8,10,11,12

**మిత్ర గ్రహములు**–రవి,బుధ

**శత్రు గ్రహములు**–రాహు,కేతు

**సమగ్రహములు**–కుజ,గురు,శుక్ర,శని

**కులము**–వైశ్య

**ఉచ్చస్థానము**–వృషభము(రెండవ స్థానము)

**నీచ**– వృశ్చిక (అష్టమ స్థానము)

**కృత్రిమ గ్రహములు**–రవి,బుధులు

**అనారోగ్యములు**–కఫదోషములుఉదరవ్యాధులు

**వృత్తి**–జలసంబంధమైనవి

**గుణము**– తల్లి,మనస్సు,హృదయము,వంశ పారంపర్య ఆస్థులు

**ధాతువు**–వెండి,ప్లాటినం,ముత్యము

**శరీరాంగములు**–హృదయము,ఎడమకన్ను

**పదార్ధములు**–తెల్లని వస్తువులు.

**పశువులు**–గుర్రములు,నెమళ్ళు

**వృక్షములు**–పాలుకారే చెట్లు,

**పాపఫలితములు**–నూతులు ఎండిపోవుట పాలిచ్చే జంతువుల మరణము

**సాధరణ రెమిడీ**–పెద్దల ఆశీర్వచనములు తీసుకోవడం

## చంద్రుడు వివిధ స్థానములలో ఉన్నపుడు ఫలితములు ఆచరించవలసిన రెమిడీలు

చంద్రుడు అంటేనే తల్లి. రాశీచక్రములో 4వ స్థానమైన కర్కాటకము చంద్రుని స్వక్షేత్రము. చతుర్ధ స్థానము తల్లిని,సుఖమును,వాహన,గృహసౌఖ్యములను సూచిస్తుంది. చంద్రుడు ఇవే లక్షణాలను కలిగి ఉండడము గమనించవలసిన విషయము. గ్రహములన్ని టిలో అధిక వేగంతో సంచరించే గ్రహము చంద్రుడు.

చంద్రునకు వెనుక గురుడు తరువాత రాశిలో బుధుడు ఉండడం అంత మంచిది కాదు. అయితే బుధుడు పాడైతే శుభఫలితములు ఏర్పడతాయి. బుధుడు బలము కలిగి ఉన్నపుడు చంద్రుడు నిద్రాణ స్థితిలో ఉన్నా మంచి ఫలితాలను యిస్తాడు. చంద్రునిపై శుక్రుని దృష్టి ఉంటే స్త్రీలతో వైరము ఉన్నా ఇదే సమయంలో అదృశ్యమైన శక్తులు ఉంటాయి. ఏ గ్రహమైన 4లో ఉన్నపుడు మంచి ఫలితాలనే కలుగచేస్తాయి. చంద్రుడు ఏ స్థానములో ఉన్నా మంచి ఫలితాలు కలుగచేసినప్పటికి పెద్దల ఆశీర్వచనము తీసుకోవడం ద్వారా చెడు ఫలితాలనుండి రక్షణ పొందవచ్చును.

చంద్రుడు బుధుడున్న స్థానముకంటే ముందుస్థానములో ఉంటే చంద్రుని ఫలితాలు బుధుని ఫలితాలకంటే ఉన్నతంగా ఉంటాయి. బుధుని తరువాత రాశిలో చంద్రుడున్నపుడు బుధుడు చంద్రునిపై ఆధిపత్యం కలిగి ఉంటాడు. ఇలా ఉండడం వల్ల ఆస్తి పాస్తులలో ఇబ్బందులు ఉండకపోయినా మానసిక దౌర్బల్యం ఉంటుంది. ఆత్మహత్య చేసుకోవాలనే తలంపు ఉంటుంది. శనిపై చంద్రుని దృష్టి ఉన్నపుడు చంద్ర ఫలితాలు బాగున్నా శని ఫలితాలు యోగించవు. శని చంద్రుని చూస్తే చంద్ర ఫలితాలు యోగించవు. శని ఇచ్చే ఫలితాలు సాధరణంగా ఉంటాయి. శని,కుజులు కలసి ఉన్నపుడు చంద్రుడు యోగించడు.

### 1వ స్థానములో చంద్రుడు

చంద్రుడు ఈ స్థానములో తల్లి అశీర్వాదాన్ని,నిర్మలమైన హృదయాన్ని, సంపదను కలిగిస్తాయి. వృత్తిలో సౌఖ్యము ఉంటుంది. ఈ జాతకులు 28సం.రముల తరువాత వివాహము చేసుకోవడం మంచిది. 24సం.రంలో చేసుకున్న వివాహము తల్లితో వైరాన్ని కలుగచేస్తుంది.

పాపఫలితములు–చంద్రునికి శత్రువులైన రాహు,కేతు,శని,బుధ,శుక్రులకు సంబంధించిన వస్తువులతో వ్యాపారం చేయడం మంచిది కాదు. శుక్రుడు ఉచ్చలో ఉన్నపుడు తల్లి బ్రతికి ఉన్నంతకాలం భార్యకు సౌఖ్యము ఉండదు. చంద్రుడు 1లో ఉండగా–శని,రవులు 6లో ఉన్నపుడు దారిద్ర్యము ఇబ్బంది కలిగిస్తుంది. –గురుడు 11లో ఉన్నపుడు మంచి ఫలితాలు ఎక్కువగా ఉండవు ఇదే సమయంలో కామ వాంఛలు పెరుగుతాయి. –పాపత్వం పొందిన కుజుడు,లేదా బుధుడు 8లో ఉన్నపుడు అనేక కష్టాలు ఎదురౌతాయి. వార్షిక కుండలిలో ఇదే స్థితి కలిగినపుడు మానసిక చింతలు ఎక్కువగా భాదిస్తాయి.

**రెమిడీస్-**

**1. కుటుంబము పిల్లలతో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా నదిని దాటవలసి వస్తే అందులో రాగి నాణాలను వదలండి.**

**2. తల్లి ఆశీస్సులు తీసుకోవడం తల్లిచేతినుండి వెండి మరియు బియ్యమును స్వీకరించి దగ్గర ఉంచుకోవడం మంచిది.**

**3. మంచం కోళ్ళకు రాగిమేకులను కొట్టించండి.**

**4. 24వసంవత్సరములో ఆవును లేదా పనివానిని దగ్గర ఉంచుకోండి.**

**5. 28సం.రంలకు లోపు వివాహము చేసుకోపోవడం మంచిది.**

**6. 24సం.రంలోపు ఇంటి నిర్మాణము చేయకూడదు.**

**7. వెండి గ్లాసులో పాలు నీళ్ళులాంటి ద్రవపదార్థాలను త్రాగండి.**

**8.భూమిలో పెసలు మరియు పంచదారను పాతండి.**

## 2వ స్థానములో చంద్రుడు

చంద్రుడు ద్వితీయ స్థానములో ఉన్నపుడు స్వయంకృషితో పైకి వచ్చే వారై ఉంటారు. వీరికి బాల్యము వృద్ధాప్యములో జీవితం చక్కగా సాగుతుంది. గురుడు ఉచ్చలో ఉంటే అన్నిటా జయం కుటుంబ సౌఖ్యము చక్కగా ఉంటాయి. ఇదే సమయంలో వర్షకుండలిలో చంద్రుడు మొదటిస్థానములో ఉంటే ఆ సంవత్సరము మరింతగా శుభ ఫలితాలు ఏర్పడతాయి.

పాపఫలితములు–సంతానము కలుగకపోవచ్చును. కేతువు 12లో ఉంటే ఈ ఫలితము మిరింత ప్రబలముగా ఉంటుంది. చంద్రునికి ఈ స్థానము ఉచ్చ అయితే చంద్ర కేతువులలో ఒకరు మాత్రమే మంచి ఫలితాలను కలుగచేస్తారు. ఈ ఫలితము ఎలా ఉంటాయంటే విద్యఉంటే సంతానము ఉండదు. సంతానము ఉంటే విద్య ఉండదు. చంద్రుడు 2లో –పాపగ్రహములు,1,2,7,10,11లో ఉంటే చంద్ర, గురు, శుక్రులు మంచి ఫలితాలు ఇవ్వరు. –రవి1లో ఉంటే 25 నుండి 34 మధ్య కాలంలోను, 50నుండి 75 సంవత్సరాల మధ్యకాలంలోను చెడు ఫలితాలు ఏర్పడ తాయి. –శని10లో అదేవిధంగా గురుడు 11లో ఉన్నపుడు వృద్ధాప్యంలో కష్టాలు ఎదుర్కోవలసి వస్తుంది. –బుధుడు3,గురుడు9లో ఉంటే వ్యాపరంలో ఆటంకాలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1. శంకుస్థాపన సమయంలో వెండి ఇటుకను పాతవలసి ఉంటుంది.**

**2. తల్లిచేతి మీదుగా వెండి మరియు బియ్యాని తీసుకుని దగ్గర ఉంచుకోవాలి,**

**3. తల్లి దీవెన తీసుకోవాలి.**

**4. వ్యాపారం బాగుండడానకి కన్యకు ఆకుపచ్చని వస్త్రము దానం చేయాలి. (43రోజులు)**

## 3వ స్థానములో చంద్రుడు

జీవితానికి రక్షణ ఉంటుంది. ఇక్కడ చంద్రునితో శుక్రుడు కలిస్తే ధనప్రాప్తి ఉంటుంది. గౌరవము,అన్ని విధములుగా లాభములు ఉంటాయి. చంద్రునికి ఈ స్థానము ఉచ్ఛక్షేత్రమైనపుడు బీదవారింటపుట్టినా అదృష్టము కలసి వచ్చి జీవితంలో పైకి వస్తారు.

**పాపఫలితములు**–ఏదైనా పాపగ్రహము 8లో ఉంటే అనుకోనివిధంగా నష్టాలు చవిచూడవలసి వస్తుంది. శనిగాని రాహువు కాని అష్టమంలో ఉంటే 3వస్థానానికి సంబంధిచి ఫలితాలు వ్యతిరేకంగా ఉంటాయి. దొంగతనము లేదా అనుకోకుండా నష్టము ఏర్పడుతుంది.

**రెమిడీస్**

**1.దుర్గాపూజను చేయండి.**

**2.కన్యాదానము చేయవచ్చును.**

**3.కుమార్తె పుట్టినదినమున బీదలకు వెండి,పాలు,బియ్యములలో ఏదైనా దానంచేయాలి.**

**4.కుమారుని పుట్టినదినమున బెల్లం,రాగి వీటిలో ఏదైనా దానం చేయండి.**

**5.చలివేంద్రాలు స్థాపించండి.**

## 4వ స్థానములో చంద్రుడు

చతుర్ధస్థానములో చంద్రుడిచ్చే ఫలితములు శనియొక్క స్థానముపై ఆధారపడి ఉంటాయి. శని 8,10,11లో ఎక్కడున్నా 85నుండి 96సంవత్సరముల మధ్య ఆయువు ఉంటుంది. వాహనసౌఖ్యము ఉంటుంది. కుజుడు ఉచ్చలో ఉంటే బంధువులు ధనవంతులై ఉంటారు. వీరివల్ల కుటుంబానికి యోగం ఉంటుంది. చంద్రుడు 4లో ఉన్నపుడు చంద్రుని శత్రువులైన బుధ,శుక్రులు పాపఫలితాలను కలిగించరు. శుక్ల పక్షంలో పుట్టిన ఈ ఫలితములు మరింత ప్రబలముగా ఉంటాయి.

**పాపఫలితములు**–చంద్రుడు 4లో–రాహువు 10లో ఉంటే శిరోగాయాలు అవ్వడానికి అవకాశము ఉంది. బుధునికి సంబంధించిన విషయాలు యోగించవు. –రెండు లేక 3 పాపగ్రహములు చంద్రునితో కూడి ఉంటే ఆ గ్రహాలన్ని పాపఫలితాలనే ఇస్తాయి. –గురుడు 10లో ఉంటే జాతకుల వలన సహాయము పొందినవారు కృతజ్ఞత లేక వీరికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తారు. –గురుడు 2లో ఉంటే తీర్ధయాత్రలు చేస్తారు.

**రెమిడీస్**

**1. పాలు మరియు పాల పదార్ధముల వ్యాపారము చేయవద్దు**

**2. తల్లిని భాగస్వామిగా చేసుకుని చేసే బట్టలవ్యాపారం చేయండి.**

**3. పాలను దానం చేయండి.**

**4.పెద్దల ఆశీర్వచనము తీసుకోండి.**

## 5వ స్థానములో చంద్రుడు

దైవభక్తి,ఆధ్యాత్మిక బలం ఉంటుంది. నిజాయితిగా ఉంటారు.తప్పుడు మార్గాలలోకి వెళ్ళడానికి ఇష్టపడరు.మిగిలిన ఫలితములు సాధరణముగా ఉంటాయి.

**పాపఫలితములు**–చంద్రుడు 5లో ఉండగా 10,12స్థానములలో పాపగ్రహ మున్న 10వ స్థాన ఫలితాలు బాగున్నా 5వస్థానములోని ఫలితాలు పాడౌతాయనే చెప్పవచ్చును. ఇక 12వ స్థానములో గ్రహముపాడైన పంచమస్థాన ఫలితాలు అనుకూలంగానేఉన్నా తెలివితేటలుఉన్నా శీఘ్రకోపిగా,వాడకూడని భాష మాట్లాడడం, బంధువులతో గొడవలు, సొంత డబ్బా కొట్టుకోవడం వంటి ఫలితాలు ఏర్పడతాయి. రహస్యాలు దాచలేరు. స్వార్థం ఎక్కువుగా ఉంటుంది. చంద్రుడు 5లో –10లో ఏదైనా గ్రహము ఉంటే చంద్రుని ఫలితాలు చెడతాయి. చంద్రునికి పాపగ్రహములుగా చెప్పబడిన శుక్ర,బుధుల 2,3,11లో ఉంటే మారకతుల్య దోషాలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1.ధార్మిక కార్యక్రమములలో పాలు పంచుకోండి.**

**2.పర్వత ప్రాంతములలో ఉన్న దేవాలయములను సందర్శించండి.**

## 6వ స్థానములో చంద్రుడు

చంద్ర గ్రహణము పట్టినట్లే ఫలితాలు ఇబ్బందికరంగా ఉంటాయి. శత్రువులను ఎదుర్కునే లక్షణము ఉంటుంది. కుక్కకాటుకు చెప్పుదెబ్బలా వీరి ప్రవర్తన ఉంటుంది. స్నేహితులకు సహాయం చేసే గుణము ఉంటుంది.

**పాపఫలితములు**–చంద్రుడు కేతువుచే చూడబడడం తల్లితండ్రులకు మంచిది కాదు.ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. చంద్రుడు 6లో –బుధుడు 2 లేదా 12లో ఉంటే వర్షకుండలిలో బుధుడు 1వస్థానములోకి వచ్చిన సమయంలో ఆత్మహత్యచేసుకుంటారు. –రవి12లో భార్యకు దృష్టిలోపము లేదా ఒక కన్నుకు దోషము ఉండవచ్చును. –కుజ బుధులు 4,6,8లలో ఉంటే చిన్నతనంలోనే తల్లి దూరం అవుతుంది లేదా మాతృవైరం ఏర్పడుతుంది. –పాపియైన శుక్రుడు ఎక్కడున్నా అత్తవారి ఆర్థిక స్థితి బాగుండదు. –పాప బుధుడు ఎక్కడున్నా మాతృవర్గం వారి స్థితిగతులు బాగుండవు.

**రెమిడీస్**

**1.మీ రహస్యాలు ఎవ్వరికి వెల్లడి చేయవద్దు.**

**2.కుందెళ్ళు కుక్కలను దగ్గర ఉంచుకోండి.(పెంచండి.)**

**3.రాత్రి సమయాలలో పాలను త్రాగవద్దు.**

**4.రవి,కుజ,గురులకు సంబంధించిన వస్తువులను దానం చేయండి.**

## 7వ స్థానములో చంద్రుడు

లక్ష్మీస్థానమని పేరు. చంద్రుడు 7లో ఉండగా శని3,గురుడు 7లో ఉన్నపుడు ఎంత బీదరికంలో పుట్టినా అనతి కాలంలోనే ధనవంతులౌతారు. అన్ని విధాలుగా మంచి ఫలితాలు ఏర్పడతాయి. బుధుడు శుభుడై ఎక్కడున్నా ఆధ్యాత్మికంగా ఉన్నతి. తెలివితేటలు ఉంటాయి. చంద్రుడు 7లోను శుక్రుడు యోగ కారకుడై ఎక్కడ ఉన్నా కుటుంబ జీవితము సంతోషంగా ఉండడమే కాకుండా మంచి ఉద్యోగము కూడా ఉంటుంది.

**పాపఫలితములు–**చంద్రుడు 7లో ఉన్నపుడు–గురుడు లేదా మరో పాపగ్రహముతో కలసి బుధుడు 7లో ఉన్నపుడు బాల్యంలో కష్టాలు,వ్యాపారానికి అనుకూలం కాకపోవడం వంటి ఫలితాలు ఉంటాయి. –శుక్రుడు 1లో ఉన్నపుడు భార్యకు,తల్లికి మధ్య గొడవలు ఉంటాయి. –బుధుడు 1లో ఉంటే త్రాగుబోతు, మాదకద్రవ్యాలు తీసుకోవడం వంటి ఫలితాలు ఏర్పడతాయి. –శని 7లో ఉంటే ఆయుధముల వల్ల మారకం ఏర్పడుతుంది. చంద్రుడు బలహీనుడై 7లోనే ఉంటే శుక్రమహాదశా ఫలితములు చెడతాయి.

**రెమిడీస్**

**1.పాలు,పాలపదార్ధముల వ్యాపారము చేయరాదు.**

**2.చంద్రుని సంబంధించిన వస్తువులు ఇంటిలో ఉంచుకోవాలి.**

**4.25సం.రాలలోపు వివాహము చేసుకోకూడదు.**

## 8వ స్థానములో చంద్రుడు

చంద్రుడు ఈ స్థానములో పాపత్వం పొందినా లేదా క్షీణించి ఉన్నా ఉండడం కారణంగా మాతృసౌఖ్యము తక్కువుగా ఉన్నా బాలారిష్టాలు ఏర్పడినా, సంపాదన అనుకూలముగా ఉండడం, సంతానలేమి లేకపోవడం వంటి ఫలితాలు ఏర్పడతాయి.

**పాపఫలితములు–**8 సం.రాల వరకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి. కుజుడు పాడైన మాతృసుఖము లేకపోవడం, పిత్రార్జితము జాతకులకు ఉపయోగ పడదు. చంద్రుడు 8లో ఉండగా–పాపత్వం పొందిన బుధ,కుజ,నీచ శని ఎక్కడున్నా నీచ స్త్రీ సాంగత్యము బంధువులకు వీరికారణంగా ఇబ్బందులు, అక్రమ సంబంధాలు పాడుచేస్తాయి. –బుధుడు లేదా శని4లేదా 12లో ఉన్నపుడు దృష్టిదోషాలు, సంతానము నకు సుఖము లేకపోవడం జరుగుతుంది. –శత్రుగ్రహములు 1లో ఉంటే 34వ సం.రం వరకు యోగించదు. శారీరక లోపాలు ఉంటాయి.

**రెమిడీస్**

**1. సంతానసౌఖ్యం కోసం,పెద్దవారి పేరున పాలు దానం చేయండి.**

**2. చనిపోయిన పెద్దల పేరున హాస్పటళ్ళు లేదా శ్మశానాలలో నీటి సౌకర్యము ఏర్పాటుచేయండి.**

**3. గురు,రవి లేదా కుజునికి సంబంధించిన వస్తువులు దేవాలయాల్లో పంచండి.**

**4. పాలు,పంచదార లేదా వెండిని దానం చేయండి.**

**5. రత్నాల వ్యాపారం చేయవద్దు.**

**6. పరస్త్రీ వ్యామోహాన్ని విడిచిపెట్టండి.**

## 9వ స్థానములో చంద్రుడు

అందరికి ఆదర్శంగా నిలిచే వ్యక్తిత్వము,మంచితనము ఉంటాయి. వారసత్వంగా ఆస్తులు లేదా పూర్వికూల మంచితనము వీరికి వస్తుంది. ఈ స్థానములో చంద్రుడు గురునితో లేదా రవితో,శుక్ర,గురులోతో, రవిశుక్రులతో కలిసిన 24వ సంవత్సరము తరువాత మంచి ఫలితాలు ఏర్పడతాయి. దీర్ఘాయుర్దాయము ఉంటుంది.

**పాపఫలితములు**–పాపగ్రహాల శని,రాహు,కేతు,శుక్రులు 3 లేదా 5 లో ఉన్నా ఎక్కువచెడు ఉండదనే లాల్‌కితాబ్ చెపుతుంది. చంద్రుడు 9లో ఉండగా–కేతు,బుధులు 2 లేదా 5నందున్నపుడు అదృష్టము 34–48 సం.రాల మధ్య ఉంటుంది. బుధుని కారణంగా 34 సం.రాలలోపు యోగించదు.కేతువు కారణంగా 48 తరువాత యోగించదు. –శుక్రుడు 3లో ఉన్న 24 లేదా 25 సంవత్సరముల కాలములో తల్లికి దృష్టి దోషాలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1.తీర్థయాత్రలకు వెళుతూ ఉండాలి.**

**2.అందరితో సత్సంబధాలు పెట్టుకోవాలి.**

## 10వ స్థానములో చంద్రుడు

దీర్ఘాయుర్దాయము దైవభక్తి ఎక్కువుగా ఉంటుంది. పురుషగ్రహాలు 2లేదా 4లో ఉన్నపుడు శస్త్రవైద్యునిగా విశేషంగా కూడబెడతారు.రవి,గురు,కుజులు 4లో ఉన్నపుడు అదృష్టము అన్ని విధములుగా సౌఖ్యములు ఉంటాయి.

**పాపఫలితములు**–చంద్రుడు 10లో ఉండగా–ఏ గ్రహమైనా 5లేదా 6లో ఉన్నపుడు ఎవరివద్దనుండైనా వెండి వస్తువులు తీసుకున్నపుడు దురదృష్టం కొని తెచ్చుకున్నట్లే.–శని 1,లేదా 4లో ఉన్నపుడు శనికి సంబంధించిన వ్యాపారలు లాభ దాయకంగా ఉండడం,అన్యాయ మార్గాలలో పీడించి ధనం సంపాదించడం, అన్యస్త్రీ సంపర్కము వంటి ఫలితాలు ఏర్పడతాయి. –శని 3లో దొంగతనముల బారిన పడడము జరుగుతుంది.–రవి 7లో ఉన్నపుడు నీటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.–శుక్రుడు పాపగ్రహములు 4,7లలో ఎక్కడున్నా సంతానమునకు మంచిది కాదు. చంద్రునికి శత్రు గ్రహములు 3లో ఉంటే అన్నిటా వ్యతిరేక మైన ఫలితాలు,బుధ శనులు,చంద్రునితో 10లో ఉంటే నిస్సారమైన జీవితం,–శుక్రుడు 3లో ఉంటే ఊపిరితిత్తులవ్యాధులు,ఆస్మా భాదిస్తాయి.

**రెమిడీస్**

**1.వైద్యులైనా ఉచితంగా మందులు ఇవ్వవద్దు.**

**2.రాత్రిళ్ళు పాలు త్రాగవద్దు.**

**3.2వస్థానములోని గ్రహ సహాయము తీసుకోవడం మంచిది.ఈ స్థానము ఖాళీ అయితే గురుడున్న స్థానానికి చెప్పబడిన రెమిడీస్ చేయవలెను.**

## 11వ స్థానములో చంద్రుడు

చంద్రుడు ఈ స్థానములో ఉండడం కారణంగా ఊహలు ఎక్కువుగా ఉంటాయి. చంద్రుడు 11లో ఉండగా శని ఏ స్థానములోనైనా ఉచ్చలో ఉన్నపుడు పాలను దానం చేయడం వల్ల సంతానానికి మంచి ఫలితాలు ఏర్పడతాయి. –గురుడు 4లో ఉంటే సిరి సంపదలు ఉంటాయి. –రవి 4లో ఉంటే మంచి ఆదాయము ఉంటుంది.

**పాపఫలితములు**–చంద్రుడు 11లో ఉంటే సాధరణంగానే ఉంటుందని ముందు పరిశీలించాము. మిగిలిన గ్రహముల స్థితిగతులతో పరిశీలిస్తే –శని 3లో ఉంటే తల్లి ఆరోగ్యము బాగుండదు. –పాపగ్రహములు 3లో ఉంటే బాల్యంలో కష్టాలు ఉంటాయి. శని, బుధ,శుక్రులకు సంబంధించిన వ్యాపారాలు అనుకూలించవు. –కేతువు 3లో ఉంటే సముద్ర ప్రయాణాలలో నష్టాలు,ఇతరుల వల్ల మోసపోవడం వంటి ఫలితాలు ఏర్పడతాయి. –బుధుడు 3లో ఉంటే సోదరులకు యోగించదు.

**రెమిడీస్**

**1.జాతకుని తల్లి తన మనుమలు పుట్టిన 43రోజుల లోపు చూడరాదు.**

**2.భైరవుని దేవాలయంలో పాలను దానం చేయాలి.**

**3.బంగారపు సూదిని పాలు లేదా నీటిలో 11సార్లు ముంచి ఆ పాలు/నీటిని తీసుకోవాలి.**

## 12వ స్థానములో చంద్రుడు

పిత్రార్జితము నిలవదు. చంద్రుడు 12లో ఉండగా అది 4వస్థానము(కర్కాటకము) అయితే అనుకోని విధంగా కలసివస్తుంది. విద్యలో రాణిస్తారు.


**పాపఫలితములు**–రాత్రిళ్ళు సరిగా నిద్ర ఉండదు.తల్లితో అనుకోని విధంగా వివాదాలు వస్తాయి. చంద్రునకు సంబంధించిన విషయాలలో ఫలితాలు బలహీనంగా ఉంటాయి. చంద్రుడు 12లో ఉండగా–వార్షిక చక్రంలో చంద్రుడు 12లో ఉంటే తన ఆస్తిని తన బంధువుల ఆస్తిని పాడుచేస్తారు.(ఇది 17,28,48,55,సంవత్సరములలో). –చంద్రుడు వార్షిక కుండలిలో 1వ స్థానములో ఉంటే ధనము,భూములకు నష్టపోవలసి వస్తుంది. –బుధ శుక్రులు లేదా ఇతర పాపగ్రహములు 2,6 లేదా


12లో ఉన్నపుడు పిత్రార్జితమును నష్టపోవడం లేదా వీరికి పూర్తిగా ఉపయోగ పడకపోవడం వంటి ఫలితాలు ఏర్పడతాయి. –రవి,కుజులు 1 లేదా 2లో ఉన్నపుడు నిరాశ,బద్ధకము,నీటి భయము వంటి ఫలితములు 45/48 సంవత్సరముల వరకు ఉంటాయి. ఆ తరువాత కాలంలో కొంత అనుకూలమైన ఫలితాలు ఏర్పడతాయి. –రవి 6లో ఉంటే భార్యకు నేత్రదోషములు లేదా దంపతులు ఇద్దరికి నేత్ర దోషములు ఏర్పడతాయి. ఒకొక్కసారి చెడు కలలు భాదిస్తాయి.

**రెమిడీస్**

**1. 16 లీటర్ల వాననీటిని పట్టి ఆపాత్రలో 4 వెండి నాణాలు వేసి ఆ ఇంటిలో దాచాలి.**

**చంద్ర**



**చంద్రునికి సంబంధించి ఆచరించ దగిన ఇతర రెమిడీస్**

1. సోమవారములు ఉపవాసము ఉండండి.
2. శివారాధన చేయడం,శివాలయ దర్శనం చేయండి.
3. బీదలకు పాలు,బియ్యము,వెండి దానము చేయండి.
4. తెల్లని ముత్యమును వెండిలో పొదిగి ఉంగరముగా ధరించవలెను.
5. తల్లి,అత్తగారు,అమ్మమ్మ,పిన్ని మొదలైన వారి ఆశీస్సులు తీసుకోవాలి.
6. మంచం 4కోళ్ళకు వెండి మేకులు కొట్టించాలి.
7. శ్మశానములో బియ్యము వెండిని వదలాలి.
8. నదులలో స్నానము చేయాలి.
9. చూరుకింద ఎటువంటి నీళ్ళ టాంకు లేదా నూతులు ఉండరాదు.
10. చంద్రుడు నీచలో ఉన్నపుడు చంద్రునికి సంబంధించిన వస్తువులు దానం చేయాలి. (చంద్రుడు ఉచ్చలో ఉన్నపుడు దానములు చేయరాదు.
11. పైన తెలియచేసిన యంత్రమును వెండిరేకుపై చెక్కించి తెల్లని గుడ్డలో ఎర్రని దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.



# కుజుడు

## అంగారక మహీసుతః

లాల్‌కితాబ్ అనుసరించి కుజుని రెండు రకాలుగా తెలియచేసారు. అది ధన కుజుడు (పాజిటివ్),ఋణ కుజుడు (నెగిటివ్). ఇది శుభఫలితములు కలుగచేసినట్లే పాపఫలితములు కలిగించడంలో కుజునికి చెప్పబడిన విశేషము. లాల్‌కితాబ్‌లో ఇలా చెప్పబడింది. "**దో రంగ్ అచ్ఛి న, ఏక్ రంగ్ హో జా। సరాసర్ తు హో మోమ యా సంగ్ హో జా।** రెండు రకముల లక్షణములు మంచిదికాదు. ఉంటే మైనంలా శుభఫలితములు లేదా రాయిలా పాపఫలితములు ఉండాలి. ధన కుజుడు ఇచ్చే ఫలితములు రవి,బుధుల కలయికతో ఏర్పడే ఫలితాలలా ఉంటే రవి,శనుల సాముహిక ఫలితములా ఋణ కుజుని ఫలితాలు ఉంటాయి.

### బుధుని కారకత్వములు మరియు ప్రభావితం చేసే అంశములు

**వారము**- మంగళవారము
**సమయం**-మద్యాహ్నం 11నుండి 1 వరకు
**వర్ణము**-సింధూరపు ఎరుపు
**లోహములు**-రాగి
**రత్నము**-పగడము
**దేవత**- ధన కుజుడు-హనుమంతుడు
ఋణకుజుడు-క్షుద్రదేవతలు
**నివాసము**-అగ్ని,యుద్ధక్షేత్రము
**స్థానము**-నాల్గవ స్థానము
**యోగించే స్థానములు**-1,3,5,7,9,12
**బలహీనస్థానములు**-4,8
**మిత్ర గ్రహములు**-రవి,చంద్ర,గురు
**శత్రు గ్రహములు**-బుధ,కేతు
**సమగ్రహములు**-శుక్ర,శని
**కులము**-క్షత్రియ
**ఉచ్ఛస్థానము**-మకరము(దశమ స్థానము)
**నీచ**- కటకము (నాల్గవ స్థానము)
**కృత్రమ గ్రహములు**-రవి,బుధులు
**అనారోగ్యములు**-రక్త వికారము
**వృత్తి**-అగ్ని, క్షత్రియ సంబంధమైనవి.
**గుణము**- ధన-ధైర్యము,సాహసము
ఋణ-దారిద్ర్యము,శత్రు,మోసము
**ధాతువు**-రాగి,ఎర్రని వస్తువులు
**శరీరాంగములు**-కాలేయము,పెదవులు
**పదార్థములు**-ఎర్రని వస్తువులు.
**జంతువులు**-ధన-పులి, ఋణ-ఒంటె
**వృక్షములు**-ధన-వేపచెట్టుఋణ-మోదుగ
**పాపఫలితములు**-సంతాన నష్టము,ఒక కన్ను పోవడం,రక్తదోషాలు,పాలిపోయిన శరీరము,సంతానలేమి
**సాధరణ రెమిడీ**-తెల్లని బొట్టుపెట్టుకోవడం

## కుజుడు వివిధ స్థానములలో ఉన్నపుడు ఫలితములు ఆచరించవలసినరెమిడీలు

జ్యోతిశ్శాస్త్రములో కుజునికి అనేక విశేషాలు చెప్పబడ్డాయి. ఋణములు, వివాహ విషయములలో ఆటంకములకు కారకునిగా చెప్పబడడంతో కుజుని విచారణను విశేషమైన శ్రద్ధతో పరిశీలించవలసి ఉంటుంది.

కొన్ని గ్రహములతో కలయికలకు ప్రత్యేక ఫలితములు లాల్‌కితాబ్‌లో చెప్పబడ్డాయి. కుజుడు ఉచ్చలో ఉన్నపుడు ఇతరులకు సహాయము చేసే గుణము ఉంటుంది.నీచలో ఉంటే విశేషమైన పాపఫలితములు చెప్పబడ్డాయి. శని కుజులు పరస్పరము చూసుకోవడం మంచిది కాదు. మోసగుణము,దొంగబుద్ధి ఉంటాయి. అలాకాకుండా కుజుడు శనిని చూచిన కుజునికి సంబంధించిన వృత్తులవారికి యోగమునివ్వదు. సంతాన నష్టము ఉంటుంది.శనికి చెప్పబడిన వృత్తులలో రాణింపు ఉంటుంది. శని కుజుని చూచిన దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లే మంచి ఫలితాలు ఏర్పడతాయి. కుజుడు రాహువుని చూస్తే రాహుదశాఫలితాలు చెడుగా ఉండవు. రాహువు కుజుని చూస్తే భుజములు,రక్తము,ఉదరమునకు సంబంధించిన వ్యాధులు ఉంటాయి. కుడివైపు శరీరారంగాలకు ఇబ్బందులు ఏర్పడతాయి.

జాతకములో రవి,బుధులు కలసి ఉంటే కుజుడు పాపఫలితాలు యిస్తాడు.

రవి,బుధులు కలసి ఉంటే కుజుడిచ్చే ఫలితాలు చెడతాయి.

కుజదోషము– కుజుడు పాడైనపుడు రక్తంలోని మజ్జ పాడవుతుంది.దెబ్బకు దెబ్బ తీసే మనస్తత్వము ఉంటుంది.ఈ ఫలితాలు కేవలం ఒక వ్యక్తి మీద కాకుండా మొత్తం కుటుంబము మీద ఉంటాయి. జాతకంలో బుధుడు పాపి అయినపుడు కుజునికి పాపత్వం ఏర్పడితే మరీ చెడ్డ ఫలితాలు ఏర్పడతాయి.

### 1వ స్థానములో కుజుడు

కుజుడు ఉచ్చలో ఉన్నపుడు యుద్ధ భూమిలో న్యాయదేవత చేతిలోని కత్తివలె న్యాయవర్తన ఉంటుంది.కుజుడు నీచలో ఉంటే యుద్ధంలో రాలిన నక్షత్రం వలె ఉంటాడు. 28సం.తరువాత సంపాదన బాగుండడం,చేసిన మేలు మరిచిపోని గుణము,శత్రువులపై జయము సోదరులకు సహాయం చేసే గుణం ఉంటుంది.

**పాపఫలితములు–**దురదృష్టవంతులనే చెప్పవచ్చును.అన్నివిధములుగా నష్టములు, సోదరులపై చెడు ఫలితములు ఉంటాయి. కుజుడు 1లో–బుధుడు 3లోను 7,9,11లు ఖాళీగా ఉన్నపుడు అనారోగ్యములు ఉన్నను 39సం.తరువాత యోగిస్తుంది.రవి లేదా చంద్ర లేదా గురులలో ఎవరైనా బుధునితో కలసి 7లో ఉంటే యుద్ధము చేయడంలో నేర్పు ఉంటుంది.తల్లితండ్రులకు 28వ సం.వరకు యోగించదు. –రవి,చంద్రులు12లో ఉంటే బద్ధకము,దురదృష్టం,అవినీతి ఉంటాయి.

**రెమిడిస్**

**1. ఏది ఉచితంగా ఆశించవద్దు.అబద్ధము చెప్పవద్దు.**

**2. దంత సంబంధమైన వస్తువులను వాడవద్దు.**

## 2వ స్థానములో కుజుడు

సోదరులకు సహాయం చేసే గుణము ఉంటుంది. ఇంటిలో పెద్దవారై ఉంటారు. కుటుంబానికి సహాయం చేస్తారు. కుజుడు పాడైతే నేరముల కారణంగా ఇబ్బందులు ఉంటాయి. కుజుడు ఇక్కడ ఏ గ్రహముతోను కలవకుండా ఉంటే సోదరుల వల్ల లాభము ఉంటుంది.

**పాపఫలితములు –**కుజుడు నీచలో 2వ స్థానములో ఉన్నపుడు ఇతరులను భాదించి ఆనందించే గుణము ఉంటుంది. వీరు యుద్ధములోను లేదా గొడవలలో పాల్గొని మరణించడం వంటి ఫలితాలు ఏర్పడతాయి. మిగిలిన గ్రహముల స్థితులను అనుసరించి ఫలితములు ప్రత్యేకముగా చెప్పలేదు.

**రెమిడీస్.**

**1. ఎర్రని చేతి రుమాలును దగ్గర ఉంచుకోండి.**

**2. మధ్యాహ్న సమయంలో బెల్లం గోధుమపిండితో చేసిన వంటకాలు పిల్లలకు పంచండి.**

**3. తేనెతో నింపిన మట్టి పాత్రను భూమిలో పాతండి.**

**4. తీపి రొట్టెలను పక్షులకు వేయండి.**

## 3వ స్థానములో కుజుడు

కుజుడు బాగుంటే ఇతరులకు సహాయపడినంతగా తమకు తాము చేసుకోలేని స్థితి ఉంటుంది. మానసిక శాంతి,ఉండవు.

సోదరసుఖము ఉంటుంది. తమ శక్తి తాము తెలుసుకోలేని స్థితి ఉంటుంది. శివారాధకులై ఉంటారు. అందరితో గౌరవంగా ప్రవర్తిస్తారు. దీర్ఘాయుర్దాయులై ఉంటారు. మంచివాళ్ళకు మంచివారు,చెడ్డవాళ్ళకు చెడ్డవారిలా ఉంటారు. కుజుడు 3లో–గురు,రవి, చంద్రులు 7,9,11లో కుటుంబ జీవితం చక్కగా ఉంటుంది. శని 9లో ఉంటే ఆరోగ్యము, సంపదలు,సంతోషము ఉంటాయి.

**పాపఫలితములు –**మోసగుణము,అల్పబుద్ధి ఉంటాయి. వీరికి తినడం, త్రాగడం తిరగడం మినహా మరేవి ఇష్టం ఉండవు. దంభం ఎక్కువుగా ఉంటుంది. ఇతరుల డబ్బుతో సుఖములు అనుభవిస్తారు. అందిరికి అయిష్టులై ఉంటారు. అనారోగ్యము సరిగా ఉండదు. కుజుడు 3లో ఉన్నపుడు–గురుడు 11లో ఇంటిలో లేదా బంధువుల మరణాలతో అసంతృప్తి ఉన్నా జాతకులకు యోగిస్తుంది. –గురు,రవి, చంద్రులు 7,9,11లో ఉంటే ఇతరుల వ్యవహారాలలో తలదూర్చి ఇబ్బందులు తెచ్చుకుంటారు. దురదృష్టం వెంటాడుతుంది. – బుధ, శనులు 3,9,11లలో ఎక్కడున్నా ధనానికి కటకట ఏర్పడుతుంది. వీరు కుటుంబానికి సహాయ పడతారు. – బుధ,శనులు కలసి 3 లేదా 7 ఉన్నా ఇదే ఫలితాలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1. దంత సంబంధవస్తువును దేనినైనా దగ్గర ఉంచుకోండి.**

**2. ఎడమ చేతికి వెండి ఉంగరము ధరించండి.**

## 4వ స్థానములో కుజుడు

కుజుడు నాల్గవస్థానములో ఉన్నపుడు సాధరణంగా చెడుఫలితాలే ఏర్పడతాయి. పాపపుపనులు చేస్తారు. బొడ్డు, కంఠానికి సంబంధించిన రోగము లుండగా, సుఖ సంతోషాలు ఉండవు. సాధరణంగా కుజుడు 4లో ఉంటే కుజ దోషముగా చెప్పబడినప్పటికి నిజాయితి, కుటుంబానికి సహాయపడే నైజం ఉంటాయి. ఈక్రింది యోగాలు ఉన్నపుడు కుజదోషము ఉండదు.

1. పాపగ్రహాలైన రాహుశనులు లేదా కేతుశనులు కలసినపుడు. 2. బుధ కుజులు పరస్పరము ఎదురెదురుగా ఉన్నపుడు 3. చంద్ర శుక్రులు 3,4,8లలో కలసి ఉన్నపుడు, 4. రవి 6లోను, రవి లేదా చంద్ర లేదా గురుడు 3,4,8,9లలో ఉన్నపుడు కుజదోషము ఉండదు. వీరు కుజునికి సహాయం చేసే వారై ఉంటారు.

**పాపఫలితములు –**సుఖశాంతులు ఉండవు. అబద్ధాల కోరులుగా,కటువుగా మాట్లాడేవారుగా,హ్రస్వదృష్టి, మూర్ఖత్వం ఉంటాయి. ఇతరులకు సేవచేయ వలసి వస్తుంది. కుజుడు4లో ఉన్నపుడు –బుధ కేతువులు 8లో ఉంటే అత్త వరుస వాళ్ళు పాడుచేస్తారు. కుజుడు (వర్షకుండలి)లేదా శుక్రులు 4,8లలో ఉన్నపుడు మావయ్య వరుస వారు వీరిని పాడుచేస్తారు. –బుధ, చంద్రులు 6లో తల్లికి బాగుండదు. –పాపగ్రహములు 9లో ఉన్నపుడు కుటుంబానికి యోగించదు. –గురుడు 8లో ఉన్న బద్ధకస్తుడైన మూర్ఖునిగా ఉంటారు. – శని1లో ఉన్న చోరగుణము, మోసము, దురదృష్టం ఉంటాయి.

**రెమిడీస్**

**1.దంతములను తరచు శుభ్రము చేసుకోవాలి.**

**2.చంద్రునికి చెప్పబడిన రెమిడీస్ చేస్తుండాలి.**

**3.పాలు పంచదార కలిపి మర్రిచెట్టు మొదట్లో వేసి తడిగా ఉన్న అక్కడి మన్నును తీసుకుని నుదురు మరియు బొడ్డు దగ్గర బొట్టులా పెట్టుకున్న ఉదరరోగాలుండవు.**

**4. తేనెతో మట్టిపాత్రను నింపి దానిని శ్మశానము లేదా ఎవ్వరు తిరుగని ప్రదేశంలో పాతాలి.**

**5.రాగి,బెల్లం వస్తువులు దానం చేయండి.**

**6. దంత సంబ్ధ వస్తువులను దగ్గర ఉంచుకోండి.**

**7.కోతులు,సాధువులు మరియు తల్లిని సేవించండి.**

**8.నల్లని మరియు ఒంటి కన్నువారికి దూరంగా ఉండాలి.**

**9.పంచదార మరియు తెనెకు సంబంధించిన వ్యాపారములు చేయవద్దు.**

**10. పక్షులకు తీపి రొట్టెలను వేయండి.**

## 5వ స్థానములో కుజుడు

కుజుడు 5లో ఉంటే ధనవంతులైన పిల్లలకు తండ్రి అవుతారు. 3,5,9లలో ఉన్న గ్రహములు ఎవరైనా ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. ఈ స్థానము కుజునికి ఉచ్చఅయితే మంచి ఫలితాలు 5రెట్లు ఉంటాయి. నీచ అయినపుడు చెడు ఫలితాలు5రెట్లు ఎక్కువుగా ఉంటాయి.వయస్సు పెరుగుతున్న కొద్ది యోగం ఏర్పడుతుంది. భార్య మరియు సంతాన సుఖములు ఉంటాయి.

**పాపఫలితములు–**అగ్ని భయము ఉంటుంది. సంతానం వల్ల సుఖం ఉండదు. సంతానము పుట్టిన 8వరోజు కాని 8వ నెలకాని,8వ లేదా 18వ సంవత్స రము యోగించదు. కుజుడు 5లో ఉన్నపుడు పాపగ్రహములైన బుధ శనులు 9లో ఉంటే నిద్రలేని రాత్రుళ్ళు ఎక్కువుగా ఉంటాయి.

రెమిడీస్

1. ఇంటిలో వేపచెట్టు నాటండి.(పెంచాలి.)
2. రాత్రిళ్ళు పడుక్కునే మంచంక్రింద (తలక్రింద)నీటిపాత్రను ఉంచి ఉదయం ఆ నాటిని పూలమొక్కలకు వేయాలి.

## 6వ స్థానములో కుజుడు

కుజుడు యోగకారకుడై 6వస్థానములో ఉంటే స్థిర లక్ష్యంగా సాధుప్రవర్తన ఉంటాయి. అవయోగి అయిన పై ఫలితాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తారు. సాధరణ ఫలితాలను పరిశీలిస్తే ధైర్య సాహసాలు,కుటుంబానికి చక్కటి సహకారము ఉంటుంది. శుభుడై ఉచ్చా స్థానములో ఉంటే న్యాయవర్తన ఉంటుంది. దైవభక్తి పెద్దలపై గౌరవము ఉంటాయి. సంగీతం పై మక్కువ ఉంటుంది.

**పాపఫలితములు–**సోదరుల సంపాదన తక్కువుగా ఉంటుంది. ఒకవేళ ఎక్కువుగా సంపాదించిన ఖర్చులు దానికనుగుణంగా ఎక్కువే ఉంటాయి. ఈ స్థాన ములో కుజుడు మేనమామలకు మంచిది కాదు. తరచు వివాదములు, గొడవలకు దారితీసేమనస్తత్వం ఉంటుంది. కుజుడు 6లో ఉన్నపుడు–పాపియైన గురుడు, రవి, బుధులు ఎక్కడున్నా ఒకే సంతానం ఉంటుంది.–బుధుడు 12లో ఉంటే సోదర సోదరీలు కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసివస్తుంది. బుధుడు 4లో ఉంటే చిన్నతనంలోనే మాతృసౌఖ్యం దూరం అవుతుంది.

**రెమిడీస్**

**1. కుమారుడు పుట్టినపుడు ఉప్పను దానంగా ఇవ్వాలి.**

**2. శనికి చెప్పబడిన నివారణలు చేయాలి.**

**3. సోదర సోదరీల సౌఖ్యం కోసం 'కన్య'ను పూజించాలి.**

**4. సంతాన సౌఖ్యం కోసమైతే చంద్రుని చెప్పిన నివారణలు చేయాలి.**

## 7వ స్థానములో కుజుడు

కుజుడు 7వస్థానములో ఇచ్చే ఫలితాలు పరిశీలిస్తే జాతకులు ఉంటే ధనవంతులుగా లేకపోతే బీదవారుగా ఉంటారు. కుజుడు ఈ స్థానంలో ఉచ్చలో ఉంటే 'మత్స్య'రేఖ ఉన్నట్లే. మంచి సలహాలను ఇచ్చే వారై ఉంటారు. సరదామనుష్యులై ఉంటారు.గణితం వంటి విద్యలలో నైపుణ్యము ఉంటుంది. కుజుడు ఉచ్చలో ఉండగా 1వస్థానములో గురుడు లేదా శుక్రుడున్న జాతకులు అనుకున్నవి సాధించుకునే తెలివితేటలు,విశేషమైన భూములు సంపదగా ఉంటాయి.

**పాపఫలితములు**–కుజుడు ఈ స్థానములో నీచలో ఉంటే అన్నిటా లోటుగానే ఉంటుంది. ఈ స్థానములో బుధునితో కలిస్తే విశేషమైన కష్టాలు ఎదుర్కోవలసి వస్తుంది. కుజుడు 7లో ఉన్నపుడు–శని,బుధులు 6లో లేదా రవి,బుధులు 7లో ఉంటే ఇతరుల విషయాలలో వేలుపెట్టి ఇబ్బందులు తెచ్చుకునేవారై ఉంటారు. అయితే ఈ సహాయగుణము కుటుంబానికి యోగించినా వీరికి ఇబ్బందులలోకి నెడుతుంది.

**రెమిడీస్**

**1. పెరుగును తీసుకోవాలి.**

**2. ఉదయం పనిప్రారంభించే ముందు సోదరీలకు తీపిపదార్థములు ఇవ్వడం.**

**3. ఇంటిలో కొంత వెండిని ఉంచుకోవాలి.**

**4. పాకే లక్షణమున్న తీగలు గల మొక్కలను నాటరాదు.**

**5. కుజ దశాంతర్దశలు యోగించనపుడు తీపిపదార్థములు తినాలి.**

## 8వ స్థానములో కుజుడు

ఆపాయాల అంచుల వరకు వెళ్ళడం,నైతికంగా మంచి బుద్ధి కలిగి ఉండడం లక్షణాలుగా ఉంటాయి. కష్టించే నైజం,శత్రువులను కష్టాలను ఎదుర్కొనే గుణము ఉంటుంది. 2వస్థానము ఖాళీగా ఉంటే ఇక్కడ కుజుడు ఉచ్ఛఫలితాలను ఇస్తాడు.బుధుడు 8లో ఉండగా కుజ బుధులు శుభఫలితాలనే ఇస్తారు అయితే పిత్రార్జిత గృహంలో ఒక గదిని చీకటిగా ఉంచాలి.

పాపఫలితములు–సోదరులతో భేదాభిప్రాయాలు ఉంటాయి. ఇక్కడ చెప్పబడిన కుజదోషము కనిష్ఠ సోదరులను పాడుచేస్తుంది. కుజుడు 8లో ఉండగా–కుజ,బుధులు 2లో ఉంటే కనిష్ఠ సోదరులు ఉండరు.ఒక వేళ ఉన్నా వారు అంగవికలురుగా ఉంటారు.–బుధుడు 6లో ఉంటే చిన్నతనంలోనే తల్లిని కోల్పోయే అవకాశం ఉంది. – ఉచ్చలో ఉన్న బుధుడు 6లేక 8లో మినహా ఎక్కడవున్నా కుజుడిచ్చే ఫలితాలు మరింత దారుణంగా ఉంటాయి.

**రెమిడీస్**

**1. 4వస్థానములో కుజునికి చెప్పబడిన రెమిడీస్ చేయాలి.**

**2. విధవలైన బంధువుల ఆశీస్సులు తీసుకోవాలి.**

**3. తీపి రొట్టెలను 43రోజులు కుక్కలకు తినిపించాలి.**

**4. చపాతీలు రొట్ట్‌లు చేసే ముందు వేడి పెనంపై కొద్దిగా నీరు పోయాలి.**

## 9వ స్థానములో కుజుడు

కుజుడు 9వస్థానంలో అధికారంలో ఉన్నవారితో సంబంధాలు ఉంటాయి. కుజుడు పాపిఅయితే నాస్తికత్వం ఉంటుంది. కుజుడు 9లో ఉండగా పుట్టినవారి తల్లితండ్రులకు జాతకులు పుట్టిన 13లేదా 14 సంవత్సరములకు అనుకోని విధంగా కలసి వస్తుంది. సర్వ సౌఖ్యాలు అనుభవిస్తారు. జాతకునికి 28వ సంవత్సరము వచ్చిననాటి నుండి జాతకులకు లాభిస్తుంది. ఇక్కడ బుధునితో తప్ప మరే గ్రహముతో కలసినను యోగిస్తుంది.

**పాపఫలితములు –**నాస్తికత్వం ఎక్కువుగా ఉంటుంది. అయితే ఏదో విధంగా పేరుకలిగి ఉంటారు. అయితే తిండికి కటకట ఏర్పడుతుంది. కుజుడు 9లో ఉండగా –పాపియైన బుధులు ఎక్కడున్నా అసంతృప్తి, 28 సంవత్సరముల వరకు యోగించక పోవడం వంటి ఫలితాలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1. వదినకు (అన్నభార్యకు) సేవచేయాలి లేదా సహాయపడాలి.**

**2. ఎర్రని వస్త్రమును జేబులో ఉంచుకోవాలి.**

## 10వ స్థానములో కుజుడు

కుజుడు 10వ స్థానములో మంచి ఫలితాలనే కలుగచేస్తాడని చెప్పవచ్చును. పుట్టుకతో బీదవారైనా ఎదిగేకొద్దీ వీరికి కుటుంబానికి మంచి జరుగుతుంది. మంచి స్థితి కీర్తి ఉంటాయి. కుజుడు 10లో ఉన్నపుడు శని ఎక్కడున్నా యోగిస్తాడు. కుజుడు ఒక్కడే ఈ స్థానములో ఉండి ఎటువంటి పాపదృష్టి పొందనపుడు మంచి ఫలితాలు ఉంటాయి.

**పాపఫలితములు –**కుజుడు దశమంలో పాడైనపుడు సంతానానికి యోగించదు. కుజుడు 10లో ఉన్నపుడు –ఈ స్థానములో పాపగ్రహాలుంటే సోదరులతో సఖ్యత ఉండదు. తాంత్రిక,క్షుద్రవిద్యలను అభ్యసిస్తారు. ఇదే వీరిని పాడుచేస్తుంది. శుక్రుడు లేదా చంద్రుడు 2లో ఉంటే సంతానము ఆలస్యంగా కలుగుతుంది. రవి లేదా చంద్రుడు 4లేదా 6లలో ఉన్నపుడు ఒక కంటికి దోషం ఏర్పడుతుంది. మేన మామల పంచన జీవించవలసివస్తుంది. –శని 4లో ఉంటే వీరికి సంబంధము లేని విషయాలలో ఇరికించబడి కారగార సందర్శనం చేయవలసి ఉంటుంది. –రవి 6లో ఉంటే సంతాన నష్టం ఉండే అవకాశము ఉంది.

**రెమిడీస్**

**1. సంతానం కోసం సంతానము లేనివారికి సహాయము చేయాలి.**

**2. పాలు కాచేప్పుడు అది మంటపై పడకుండా చూడాలి.**

**3. జింకను పెంచుకోవాలి.(ఈ నాటి పరిస్థితులలో వాటికి ఆహారం వేయాలి.)**

## 11వ స్థానములో కుజుడు

కుజుడు 11లో అన్ని విధాలుగా మంచి ఫలితాలే ఉంటాయి. వీరికి 13వ సంవత్సరము వచ్చిన నాటినుండి కుటుంబానికి యోగిస్తుంది. కుజునికి ఈ స్థానము ఉచ్చ అయిన 28వ సం.రం నుండి యోగం ప్రారంభమవుతుంది. బుధుడు కాని శనిగాని ఉచ్చలో ఉండి ఏ స్థానములో ఉన్నా 24నుండి 28 సంవత్సరముల మధ్యకాలంలో విశేషంగా యోగిస్తుంది.

**పాపఫలితములు**–కుజుడు ఈ స్థానములో పాడైన తరచు ఆర్థిక ఇబ్బందు లలో పడడం,అప్పులు ఎక్కువ చేయడం వంటి ఫలితాలు ఏర్పడతాయి. కుజుడు 11లో ఉండగా –3వస్థానము ఖాళీగా ఉన్నా లేదా పాపగ్రహములు ఉన్నా పూర్వార్జి తాన్ని నాశనం చేస్తారు. ఈ స్థానములో కుజుడు నీచలో ఉంటే సంతోషము అస్సలు ఉండదు.

**రెమిడీస్**

**1. మట్టి పాత్రలో సిందూరము లేదా తేనెను వేసి ఇంటిలో ఉంచాలి.**

## 12వ స్థానములో కుజుడు

కుజుడు 12వస్థానములో ఇచ్చే ఫలితలు రాహువు ఇచ్చే పాపఫలితాలు చాలా తక్కువగా ఉంటాయి. బుధుడు 1లో పాపత్వం పొందినా భాదించదు. ఇలా ఉంటే స్వేచ్ఛ అంటే ఇష్టం,తన ఆలోచనలకు అనుగుణంగా నడుచుకోవడం, ఆత్మస్తుతి ఎక్కువగా ఉంటాయి.

**పాపఫలితములు**–ఊపిరికి సంబంధించిన దోషాలు ఉంటాయి. సంసార జీవితం సుఖంగా ఉండదు. అనుకోని ఖర్చులు ఎక్కువగానే ఉంటాయి. వ్యాపార నిర్వాహణా సామర్థ్యము ఉండదు. పనికి రాని పనులకోసం డబ్బులు ఎక్కువగా ఖర్చుచేస్తారు. కుజుడు 12లో ఉన్నపుడు–బుధుడు 3,8,9,12లలో ఉన్నపుడు కుజుని పాపఫలితాలు విశేషంగా భాదిస్తాయి. –రవి పాపియై ఎక్కడున్నా చెడు ఫలితాలు ఉంటాయి. అవి మొదటగా 3వభావానికి, తరువాత 1 వభావానికి తరువాత కాలంలో 11వ భావానికి సంబంధించిన ఫలితాలు ఏర్పడతాయి. –బుధుడు 4,8లలో ఎక్కడున్నా చిన్నతనంలోనే మారకదోషాలు ఉంటాయి.


**రెమిడీస్**

**1. ఉదయం పనులు ప్రారంభించే ముందు తేనె త్రాగండి.**

**2. తేనే లేదా పంచదారవేసిన పాలును ఇతరులకు ఇవ్వండి.**

3. తీపి రొట్టెలను కుక్కలకు వేయండి.
4. ఉదయం సూర్యునికి తీపినీరు అర్ఘ్యంగా వదలండి.
5. శని,కుజులు 12లో ఉంటే బాదుషా అనే తీపి పదార్ధమును 43రోజులు కొందరికి దానం చేయండి.

**కుజ**




**కుజునికి సంబంధించి**
**ఆచరించ దగిన ఇతర రెమిడీస్**

1. మంగళవారము ఉపవాసము ఉండండి.
2. హనుమంతునకు సింధూరము అర్పించడము.
3. పారుతున్న నీటిలో కందులు లేదా తేనె లేదా సింధూరమును వదలాలి.
4. సోదరులకు సహాయము మరియు సేవ చేయాలి.
5. స్వచ్ఛమైన వెండి వస్తువులను వాడవలెను.
6. జింక చర్మముపై నిద్రించాలి. (ఈనాడు ఇటువంటివి వన్యప్రాణి చట్టం క్రింద నేరమని తెలియవలెను.)
7. పైన తెలియచేసిన యంత్రమును రాగిరేకుపై చెక్కించి ఎర్రని గుడ్డలో ఎర్రని దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.



# బుధుడు

## పాండిత్యం సువచః బుధాత్

లాల్‌కితాబ్‌లో బుధుని గురించి ఇలా చెప్పబడింది. '**బుధ అకేలా ఆస్మాన్‌కా చక్ర్, ఇంసాఫ్ పసంద్ నిర్మల్ హోతా హై** ॥బుధుడు ఒక్కడే ఆకాశానికి చక్రమువంటివాడు, సముడు,నపుంసకునిగా చెప్పబడ్డాడు. జ్యోతిశ్శాస్త్రము అనుసరించి బుధుడు యువరాజుగా చెప్పబడ్డాడు.చంద్రుని తరువాత వేగంగా ప్రయాణం చేసే గ్రహముగా చెప్పబడ్డాడు. బుధుడు గణితము,జ్యోతిష్యము, విజ్ఞానము, అనుకరణ మొదలైన అశాలను ప్రభావితం చేసే గ్రహము. సూర్యునికి అత్యంత సమీపంలో సదా సూర్యునితో సంచరించే గ్రహంగా ఉన్న బుధుడు ఆకస్మికంగా ఫలితాలను కలుగచేస్తాడు.లాల్‌కితాబ్ అనుసరించి పితృఋణాలును ప్రభావితం చేసే గ్రహం

### బుధుని కారకత్వములు మరియు ప్రభావితం చేసే అంశములు

**వారము**– బుధవారము
**సమయం**–సాయంకాలం 4నుండి 6వరకు
**వర్ణము**–ఆకుపచ్చ
**లోహములు**–రాగి
**రత్నము**–మరకతము,పచ్చ
**దేవత**– దుర్గాదేవి
**నివాసము**–ఇష్టికాగృహ
**స్థానము**–నాల్గవ స్థానము
**యోగించే స్థానములు**–1,2,4,5,6,7
**బలహీనస్థానములు**–3,8,9,12
**మిత్ర గ్రహములు**–రవి,శుక్ర
**శత్రు గ్రహములు**–చంద్ర
**సమగ్రహములు**–కుజ,గురు,శని,కేతు
**కులము**–శూద్ర
**ఉచ్చస్థానము**–కన్య(ఆరవ స్థానము)
**నీచ**– మీనము (పన్నెండవ స్థానము)
**కృత్రమ గ్రహములు**–గురు,రాహు
**అనారోగ్యములు**–దంత,నరముల వ్యాధులు
**వృత్తి**–లేఖక,వ్యాపార,దళారి
**గుణము**– మాట,స్నేహము,బుద్ధి
**ధాతువు**–వజ్రము,పచ్చ,బంగారము
**శరీరాంగములు**–ముక్కు,దంతములు
**పదార్ధములు**–పెసలు,పచ్చనివి ఎవైనా
**జంతువులు**–ఏనుగు,మేక
**వృక్షములు**–అరటి,చిన్నవి ఏవైనా
**పాపఫలితములు**–దంతరోగములు,స్పర్శ లేకపోవడం,జీవశక్తి లేకపోవడం
**సాధరణ రెమిడీ**–ముక్కు,పళ్ళు శుభ్రంగా ఉంచడం,పటికతో పళ్ళు తోమడం

## బుధుడు వివిధ స్థానములలో ఉన్నపుడుఫలితములు ఆచరించవలసిన రెమిడీలు

లాల్‌కితాబ్‌ను అనుసరించి బుధునికి కొన్ని ప్రత్యేకతలు చెప్పబడ్డాయి. ఇవి సాధారణ జ్యోతిశ్శాస్త్రసూత్రాల కంటే భిన్నంగా ఉండడం గమనించవచ్చును. బుధుని లక్షణాలను గబ్బిలంతో పోల్చి చెప్పడం జరిగింది. అనుకున్న ఫలితం ఆకస్మికంగా మారిపోవడం జరుగుతుంది. బుధుడు శుభులతో కలసినపుడు శుభునిగాను పాపగ్రహములతో కలసినపుడు పాపిగాను ఫలితాలు ఇస్తాడు. బుధుడు ఉచ్చలో ఉన్నపుడు వ్యాపారనైపుణ్యాన్ని రచనా సామర్థ్యాన్ని తెలివితేటలను ఇస్తాడు. బుధుడు 4వస్థానములో రాజయోగాన్ని ఇస్తాడు.

బుధుడు ఒక్కడే ఉన్నపుడు నపుంసకుడని చెప్పడంతో తను ఇచ్చే శుభ ఫలితాలు ఉండవు,పాప ఫలితాలు ఉండవు. వివిధ స్థానములలో ఉన్నపుడు బుధుడు ఒక్కడే ఉన్నపుడు ఇచ్చే ఫలితాలు వేరువేరుగా ఉంటాయి. ఇవి ఎలా ఉంటాయి అనే విషయం పరిశీలిస్తే ఒక గ్రహానికి సంబంధించిన ఫలితాలను ఇచ్చి మరొక గ్రహమునకు సంబంధించిన ఫలితాలను పాడుచేస్తాడు. ఉదాహరణకు బుధుడు 1వ స్థానములో ఉన్నపుడు రవి ఫలితాలను ఇస్తే ఈ కుజుడు ఇచ్చే ఫలితాలను పాడుచేస్తాడు. మిగిలన వివరాలను ఈ క్రింది పట్టికలో పరిశీలించ వచ్చును.

| బుధుడు ఒక్కడే ఉన్న రాశి | బుధుడు ఇచ్చే ఫలితాలు సూచించే గ్రహము | బుధుడు పాడుచేసే గ్రహము |
|---|---|---|
| 1 | రవి | కుజు |
| 2 | గురు | శుక్రుడు |
| 3 | కుజ | శుక్రుడు |
| 4 | చంద్ర | చంద్ర |
| 5 | గురు | రవి |
| 6 | కేతు | కేతు,బుధ |
| 7 | శుక్ర | శుక్ర |
| 8 | కుజ,శని | కుజ |
| 9 | గురు | గురు |
| 10 | శని | శని |
| 11 | గురు | శని |
| 12 | రాహు | రాహు,గురు |

అదే విధంగా బుధుడు వివిధ స్థానాలలో ఉన్నపుడు ఒకొక్క సారి ఇతర గ్రహాలకు సహాయ పడతాడు. అవి

| బుధుడున్న స్థానము | సహాయం పొందే గ్రహము |
|---|---|
| 1 నుండి 2 | శని |
| 3 నుండి 8 | రవి |
| 9 నుండి 12 | శని |

## 1వ స్థానములో బుధుడు

బుధుడు 1వస్థానములో కుజుని ఫలితాలు పాడుచేస్తాడని చెప్పబడిన రవి ఇచ్చే ఫలితాన్ని బలోపేతం చేస్తాడు. రవి,బుధులు 1లో ఉన్నపుడు మంచి ఫలితాలను ఇస్తారు. మంచి ఉద్యోగము ఉంటుంది. భార్య సౌఖ్యము, ధనవంతుల కుటుంబము నుండి వచ్చే అవకాశము ఉంది. ఇదే సమయంలో శని 7లో ఉంటే ధైర్యసాహసాలు ఉంటాయి.

**పాపఫలితములు–**స్త్రీల జాతకములలో బుధుడు మంచి ఫలితాలు ఇచ్చినా మధ్య వయస్సులో కొన్ని అపవాదులు ఎదుర్కోవలసి వస్తుంది. కుజుడు 12లో బుధుడు 1లోఎటువంటి పాపఫలితాలను కలిగించరు. రవి,బుధులు 1లో ఉన్నపుడు గొంతుపెద్దదిగా ఉంటుంది. బుధుడు 1లో ఉన్నపుడు బుధుడిచ్చే ఫలితాలు బాగో పోయినా వీరికి పట్టిన యోగాలు మిత్రులకు, కుటుంబసభ్యులకు యోగిస్తాయి. చంద్రుడు 7లో ఉన్నపుడు పోకిరి వాళ్ళకు నాయకునిగా ఉంటారు. మత్తుపదార్ధము లకు బానిసలు అవుతారు.

రెమిడీస్

**1. గ్రుడ్డును తినడం/త్రాగడం చేయరాదు.**

**2. మాంసాహారము తినరాదు.**

**3. చేపలను వేటాడరాదు.**

## 2వ స్థానములో బుధుడు

బుధుడు 2వస్థానములో తెలివితేటలు,అదృష్టము,స్వార్ధబుద్ధి,అత్మస్తుతి చేసుకునే లక్షణాలు కలిగి ఉంటారు. రచనలు చేసే నేర్పు,మంచి మాటకారితనము ఉంటాయి. ఇదే సమయంలో తండ్రికి యోగించదు. తల్లి మరియు జాతకులకు దీర్ఘాయుస్సు కలిగి ఉంటారు. ఇదే సమయములో 6లేదా 8 స్థానములు గ్రహ వర్జితములైన సమస్యలనేవి లేకుండా జీవిస్తారు.

**పాపఫలితములు–**ద్వితీయములో బుధుడు దంతరోగములకు,నాలుకకు సంబంధించిన రోగాలకు కారకుడు అవుతాడు. బుధుడు 2లో ఉన్నపుడు వార్షిక కుండలిలో రవి8లో ఉన్నపుడు నూతన వస్తువులకు కనుగొనేవారు, తమ తెలివి తేటలపై నమ్మకము కలిగినవారుగా ఉన్నా ధనపరంగా బలహీనమైన స్థితి ఉంటుంది. – శని 6లో ఉన్న నమ్మదగిన వారుగా ఉండరు. –గురుడు 8లో ఉన్నపుడు తండ్రిపై కాక తాతపై చెడుఫలితాలను కలిగిస్తాడు. – శని లేదా చంద్రుడు 12లో ఉంటే 17నుండి 36 సంవత్సరముల మధ్య కాలములో తండ్రి ఆస్తిని పాడుచేస్తారు.

రెమిడీస్

**1. పటికతో పళ్ళుతోముకోవడం మంచిది.**

**2. ఇంటిలో చిలుక,గొఱ్ఱె వంటి వాటిని పెంచకూడదు.**

3. చంద్రునికి,గురునికి సంబంధించిన వస్తువులను దేవాలయములో పంచవలెను.

## 3వ స్థానములో బుధుడు

బుధుడు 3వ స్థానములో సాధారణ ఫలితములనే కలిగిస్తాడు. జాతకులకు బాగానే యోగిస్తుంది కాని వీరి వల్ల ఇతరులకు యోగించదు. బుధుడు 3లో ఉండగా కుజుడు 1లో ఉన్నపుడు బుధుడు యోగిస్తాడు. రవి 11లో ఉన్నపుడు సంతానానికి మేనమామలకు మంచిది. ఆస్మా రోగమునకు మందు ఇచ్చే సామర్థ్యము కలిగి ఉంటారు. 9,11స్థానములలో గ్రహములు ఏమి లేనపుడు బుధుడు యోగ ఫలితాలనే కలిగిస్తాడు.

**పాపఫలితములు**–నీచలో ఉన్నపుడు ఇచ్చే ఫలితాలను కలిగిస్తాడు. బుధుడు 3లో ఉన్నపుడు శుక్రుడు 3లో ఉంటే చంద్రుని ఫలితములు చెడతాయి. అయితే జాతకులు మంచి రచయితలు అవుతారు. –పాపగ్రహములు(చంద్రుడు) 6లేదా 8 లలో ఉంటే శుక్రుడు ఇచ్చే ఫలితాలు పాడుచేస్తారు. శని,రాహు ఫలితములు సైతం పాడయ్యే అవకాశము ఉంది. – పాప గ్రహములు 6,7లలో ఉంటే మేనమామలకు యోగించదు. – చంద్ర, గురులు 5,9లలో ఉన్నపుడు ఈ స్థానములకు సంబంధించి పాపఫలితాలు ఏర్పడతాయి. –పాపత్వం పొందిన కుజుడు 5,11లలో ఉంటే ఈ స్థానములకు సంబంధించిన ఫలితాలు పాడవుతాయి. –చంద్రుడు 11లో ఉంటే సోదరులకు ధనరాబడి బాగుండవు. – శని 7లో ఉన్నపుడు తండ్రికి సంబంధించిన విషయాలలో యోగించదు.

**రెమిడీస్**

**1. దుర్గాపూజను చేయాలి.**

**2. కుమారీ పూజనుచేసి,వారి ఆశీర్వచనములను తీసుకోవాలి.**

**3. రాత్రి పెసలను నానబెట్టి ఉదయం పావురములకు ఆహారంగా వేయాలి.**

**4. ఉబ్బసము మందులను దానం చేయండి.**

**5. పటిక దంతాలను శుభ్రం చేసుకోవాలి.**

**6. ఆకుపచ్చ వస్తువులు వాడరాదు.**

**7. పాలతో కడిగిన రాళ్ళను ఇంటిలో పాతిపెట్టండి.**

**8. పసుపురంగు గవ్వలను కాల్చి వాడి బూడిదను నదిలోను లేదా అడవిలోను లేదా మనుష్యులు సంచరించని ప్రాంతములలో పారపోయాలి.**

## 4వ స్థానములో బుధుడు

బుధుడు 4వస్థానములో మంచి సంపాదనను ఇస్తాడు. ఈ స్థానము ఉచ్చ అయిపుడు వేదాంతవిషయములలో నేర్పు ఉంటుంది. ఎప్పుడు ఖాళీగా ఉండరు.

భార్యాసుఖము చక్కగా ఉంటుంది. బుధుడు 4లో ఉన్నపుడు–చంద్రుడు 2లో ఉచ్చలో ఉన్నపుడు వృత్తిలో యోగిస్తుంది. కుటుంబసౌఖ్యము ఉంటుంది. –గురుడు ఉచ్చలో ఉన్నపుడు మంచి సంపాదన,అనేక మార్గాలలో రాబడి ఉంటాయి.

**పాపఫలితములు**–వీరు పుట్టినప్పుడు అందరికి సంతోషంగా ఉన్నా తల్లికి మాతృవియోగము కలిగి చింతిస్తుంది. తల్లి ఆరోగ్యముపై కొంత చెడు ప్రభావము ఏర్పడుతుంది. బుధుడు 4లో ఉండగా –చంద్రుడు 6లో పాపత్వం పొందితే ఆత్మహత్యాయత్నం చేస్తారు. –రాహు కేతువులు దుస్థానములలో ఉన్నపుడు ప్రయాణాలలో ఇబ్బందులు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1. ఇంటిలో మేకలు,గొఱ్ఱెలు,చిలుకలను పెంచవద్దు.**

**2. రవికి సంబంధించిన రెమిడీస్ చేయవలెను.**

**3. గురునికి సంబంధించిన రెమిడీస్ చేయవలెను.**

**4. ఇంటిలో ఆకుపచ్చ వస్తువులను వాడవద్దు.**

## 5వ స్థానములో బుధుడు

బుధుడు 5వస్థానములో ఉన్నపుడు చక్కటి విద్వత్తు ఉంటుంది. భవిష్యత్తును ఊహించే నేర్పు ఉంటుంది. వీరికి రవి,గురు,చంద్రులు శుభఫలితాలు కలుగచేస్తారు. ఈ స్థానములో బుధుడు రవికి తన సహాయం అందిస్తాడు. 5లో ఉన్న బుధుడు ఏ గ్రహముచేత చూడబడక పోయిన మంచి మానవతావాదులై ఉంటారు. సంతోషకర మైన జీవితాన్నిఅనుభవిస్తారు. – చంద్ర,గురులు 3లేదా 9లలో ఉన్నపుడు 24వ సంవత్స రము తరువాత యోగిస్తుంది.

**పాపఫలితములు**–బుధుడు 5లో ఉన్నపుడు చంద్రుడు 1,2,4,6,12లలో ఉన్న బుధుడు 4,6,7,8,9స్థానాలకు సంబంధించిన ఫలితాలను పాడుచేస్తాడు. చంద్ర,గురులున్న స్థానములకంటే ముందున్నపుడు ఉద్రేకము,అసభ్య పదములు వాడడం వంటి ఫలితాలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1. ఎడమ చేతకి వెండి ఉంగరమును ధరించండి.**

**2. సంతానము పేరున ధనాన్ని దాచాలి.**

## 6వ స్థానములో బుధుడు

బుధునికి ఈ స్థానము ఉచ్చా స్థానముగా చెప్పబడింది. ఈ స్థానములో జాతకునికి బుధుని కారణముగా రక్షణ ఏర్పడుతుంది. మంచి మాటకారితనం ఉంటుంది. ఇదే సమయంలో శుక్రుడు ఉచ్చలో ఉంటే విదేశాలు వెళ్ళే అవకాశము ఉంటుంది. బుధుడు ఒక్కడే 6లో ఉంటే చంద్రుడు మంచి ఫలితాలు ఏర్పడతాయి.

పేపరు, ముద్రణల వల్ల ధన లాభం ఉంటుంది. –గురుడు ఉచ్చలో ఉండి ఎక్కడున్నా రాజయోగము ఏర్పడుతుంది.

**పాపఫలితములు–** వర్ష కుండలిలో పాపియైన శుక్రుడు ఎక్కఉన్నా అన్ని విధములుగా నష్ట ఫలితాలే ఏర్పడతాయి.–కుజుడు 4,8లలో ఉన్నపుడు చిన్న తనంలోనే సంతాన నష్టము ఉంటుంది. –శుక్రుడు 4లో ఉంటే సంతానము ఆలస్య ముగా కలుగుతుంది.– చంద్ర గురులు 2లో ఉంటే కంటి దృష్టి మందగిస్తుంది.

**రెమిడీస్**

**1. మట్టికుండలో పాలునింపి మూతవేసి నిర్జన ప్రదేశంలో పాతండి.**

**2. భార్య ఎడమచేతికి వెండి ఉంగరము ధరింపచేయాలి.**

**3. కూతురు లేదా చెల్లెళ్ళకు ఉత్తరదిశవైపు పెళ్ళి సంబంధాలు చూడరాదు.**

## 7వ స్థానములో బుధుడు

పురుషజాతకములో ఇతరులకు సహాయము చేసే గుణము ఉంటే, స్త్రీలలో ఎప్పుడు పాపఫలితములను కలుగచేయడు. వృద్ధాప్యంలో యోగిస్తుంది. వివాదములో విజయాన్ని సాధిస్తారు. రచనలు చేయడంలో నైపుణ్యము ఉంటుంది.

**పాపఫలితములు –**సోదరీలు,వదినలు,అత్తలు,కుమార్తెలకు మంచి ఫలిత ములు కలుగుతాయి. కుటుంబములో సంతోషము ఉండదు. – కేతువు 1లేదా 8లో ఉంటే వ్యాపరంలో నష్టాలు వస్తాయి. 1వస్థానమునుండి ఎటువంటి గ్రహ దృష్టిలేనపుడు బాల్యంలో సంతోష కరంగా సాగదు.–గురుడు 9లో ఉంటే వివాహ పరమైన ఇబ్బందులు ఎదురౌతాయి.

**రెమిడీస్**

**1. కూతురుని తల్లివలె గౌరవంగా చూసుకోవాలి.**

**2. చేతికి వజ్రము లేదా పచ్చను ధరించాలి.**

## 8వ స్థానములో బుధుడు

అనారోగ్యము,ఇబ్బందులు,నరాల బలహీనతలు మొత్తం మీద 8లో బుధుడు పెద్దగా యోగించడనే చెప్పవచ్చును. ఇక్కడ బుధుడు మరో పాపగ్రహముతో కలస్తే బుధుడు తన పాప ఫలితాలను చూపించక కొంత యోగిస్తాడు. 4లో ఉచ్చ గ్రహము ఉన్నపుడు 34సం॥వరకు యోగించదు తరువాత కాలంలో మంచి ఫలితాలు ఏర్పడతాయి. అదేవిధంగా కుజుడు 12లో ఉంటే బుధుడు 8లో పాపఫలితాలు ఇవ్వడు. బుధ,కుజులు 8లో ఉంటే రెండు గ్రహాలు మంచి ఫలితాన్నే యిస్తాయి. అయితే పిత్రార్జిత గృహంలో ఒక గదిని చీకటిగా ఉంచాలి.

**పాపఫలితములు –**దంతరోగాలు ఉంటాయి. నరాల బలహీనత ఉంటుంది. బుధుడు ఒక్కడే 8లో ఉంటే పాపఫలితాలు ఏర్పడతాయి. –వార్షిక కుండలిలో

2వస్థానము ఖాళీగా ఉన్న సమయంలో ఆ సం.రం నుండి 34వరకు చెడుఫలితాలను చూడవలసివస్తుంది. ఇక మిగిలిన పాపగ్రహములుసైతం పాపఫలితాలనే ఇస్తాయి. (శని,1కేతు3,కుజ4,రవి7,చంద్ర8, రాహు9,గురు10స్థానములలో) –గురుడు 2లో ఉన్నపుడు జాతకులకు 16 నుండి 21 సం మధ్యకాలంలో తండ్రికి దారణమైన ఫలితాలు ఏర్పడతాయి. 12వస్థానముఖాళీగా ఉంటే భుజములు, తొడలకు సంబంధించిన రోగాలు వస్తాయి.

**రెమిడీస్**

**1. ఆమ్మాయిల ముక్కుకు వెండి ముక్కెర వేయించాలి.**

**2. కూతురు ఎర్రని వస్త్రములు ధరించరాదు.**

**3. ఇంటి కప్పపై పాలు లేదా వాననీరును ఉంచండి.**

**4. నల్లని లోదుస్తులను ధరించండి.**

**5. ఇంటిలో దేవతాస్థానములను మార్చవద్దు.**

**6. వార్షిక కుండలిలో బుధుడు 8లో ఉన్న సంవత్సరములో పుట్టిన రోజుకు కొన్ని రోజుల ముందు మట్టిపాత్రలో తేనే లేదా పంచదార నింపి నిర్జన ప్రదేశంలో పాతిపెట్టండి.**

## 9వ స్థానములో బుధుడు

చేతిలో పైసాలేకపోయినా అందరికి సహాయం చేసే లక్షణము ఉంటుంది. 11వ స్థానము ఖాళీగా ఉంటే సిగ్గులేని ప్రవర్తన ఉంటుంది. చంద్ర,కేతు,గురువులు 1.3.6,7,9,11 స్థానములో ఉన్నపుడు బుధుడు పాపఫలితములను ఇవ్వడు. ధన రాబడి చక్కగా ఉంటుంది.

**పాపఫలితములు**–బుధుడు పాపత్వం పొంది 9లో ఉన్నపుడు పాపఫలితాలు ఎక్కువగానే ఉంటాయి.కుజ,రవులు బుధునితో కలసి 9లో ఉంటే దురదృష్టవంతులనే చెప్పవచ్చును. బుధుడు 9లో ఉండగా–చంద్ర కేతువులు 11లో ఉన్నపుడు మోస గుణము, మాటను నిలపెట్టుకోలేని గుణము ఉంటాయి.–చంద్ర,గురులు ఇద్దరు 3,6,7లలో ఎక్కడ ఉన్నను వివహాము సంతానము విషయములో చిక్కులు తరచు ఇబ్బంది ఎదురౌతాయి. వార్షిక కుండలిలో బుధుడు 11లో ఉన్నపుడు చాలా చెడ్డ ఫలితాలు ఏర్పడతాయి. ఇది ప్రత్యేకించి 17నుండి 34సం.వయస్సు మధ్యలో ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి సమయంలో సాధువులు,పురోహితుల వద్దనుండి ఎటువంటి తాయెత్తులు తీసుకోరాదు.

**రెమిడీస్**

**1. వెండి వస్తువులు ధరించండి.వెండి, కుంకుమలను దగ్గర ఉంచుకోండి.**

**2. నూతన వస్త్రములు ధరించే ముందు దానిని నదీ జలములో తడపడం లేదా నదీజలాన్ని చిలికించాలి.**

**3. ఆకుపచ్చ రంగును వాడవద్దు.**

**4. ఉద్యోగాభివృద్ధికి పుట్టగొడుగులను దానం చేయండి.**

**5. ఎర్రని ఇనుప బంతిని(చిన్నది)దగ్గర ఉంచుకోండి.**

## 10వ స్థానములో బుధుడు

ఈ స్థానములో బుధుడు ఆ రాశికి సంబంధించిన ఫలితాలనే ఇస్తాడు. సౌఖ్యవంతమైన జీవితం ఉంటుంది. పొగడ్తలకు పొంగిపోతారు. నాస్తికులుగా ఉంటారు. బుధుడు 10లో ఉండగా–చంద్రుడు 1,3,4,5లలో ఎక్కడున్నా వ్యాపార నిర్వాహణా సామర్థ్యము ఉంటుంది. అయితే ఇంటిలోని ఆడవారికి ఆరోగ్యము బాగుండదు. 2వ స్థానము ఖాళీగా ఉంటే వివిధ దేశములలో సంచరించంవల్ల ధనలాభం ఉంటుంది. ఏ గ్రహమైన 2లో ఉచ్చలో ఉంటే బుధుడు ఇచ్చే మంచి ఫలితాలు రెట్టింపు అవుతాయి.

**పాపఫలితములు**–మాదక ద్రవ్యాలకు బానిసలౌతారు. మాట సరిగ్గా ఉండదు. శని పాపస్థానములో ఉంటే కంటి దృష్టి దెబ్బతింటుంది. –పాపగ్రహములు 8లో ఉంటే బుధుడు తన పాపఫలితాలను ఎక్కువ చేస్తాడు.

**రెమిడీస్**

**1. ఇంటిలో మనీ ప్లాంట్ కాని తులసికాని ఉండరాదు.**

**2. మద్యమాంసాదులను ముట్టరాదు.**

**3. శనికి సంబంధించిన రెమిడీస్ చైయాలి.**

## 11వ స్థానములో బుధుడు

ధనలాభము,34వ సంవత్సరము తరువాత యోగము ఉంటాయి. ఇక్కడ బుధుడిచ్చే ఫలితములు శుభమైన పాపమైనా అది గురుని స్థితిని అనుసరించి ఉంటాయి.పాపఫలితములు–గబ్బిలంతో బుధుని ఫలితాలు పోల్చవచ్చును. 34వ సంవత్సరము వరకు చెడుఫలితాలు ఉంటాయి.

**రెమిడీస్**

**1. ఇంటిలో ఖాళీగా ఉన్న పాత్రలపై మూతలు వేయరాదు.**

**2. ఇంటిలో పెద్ద ఆకులున్న ఏ చెట్టును పెంచరాదు.**

**3. మెడలో రాగితో కూర్చిన దండను వేసుకోవాలి.**

## 12వ స్థానములో బుధుడు

బుధుడు 12లో ఉన్నపుడు శని లేదా రవులు 12లో ఉన్నపుడు బుధుడిచ్చే పాప ఫలితాలను నియంత్రిస్తారు.బుధుడు 12లో ఉన్నపుడు–గురుడు 2,12,3లో ఎక్కడున్నా సంపాదన సమృద్ధిగా ఉంటుంది. –శని,చంద్రులు7లో ఉంటే బుధుని ఫలితాలు అను కూలముగా ఉంటాయి.


**పాపఫలితములు**–బుధుడు 12లో పాపత్వం పొందినపుడు 6వ స్థానానికి సంబంధించిన ఫలితాలు పూర్తిగా పాడవుతాయి.బుధుడు 12లో–కుజుడు6లో తల్లి,మేనమామ లకు బాగుండదు.చిన్నతనంలోనే మాతృ వియోగం అవుతుంది.లేకపోతే తల్లికి అననుకూల ఫలితాలు ఏర్పడతాయి. గురుడు 6లో

ఉంటే తండ్రికి యోగించదు. –కుజుడు6లో సోదర సోదరీలకు యోగించదు. –రాహువు 8,12లలో ఉంటే కారగారవాసము,మానసిక దోషాల కారణంగా ఆసుపత్రిలో ఎక్కువకాలం ఉండడం –చంద్రుడు 6లో ఉంటే తల్లి ఆరోగ్యము బాగుండదు. –పాపత్వం పొందిన కుజుడు4లో ఉంటే చిన్నతనంలో మాతృవియోగము కలుగవచ్చును. –రవి 6లో ఉంటే సంపాదన,ఉద్యోగాదులలో దోషాలు ఉంటాయి. –రాహువు 12లో ఉంటే మారక తుల్యదోషాలు ఉంటాయి.

**రెమిడీస్**

1. పూర్తిగా మూసిఉన్న మట్టిపాత్రను పారుతున్న నీటిలో వదలండి.
2. గోధుమ రంగు మినహా మిగిలిన రంగు కుక్కలలో ఒకదానిని పెంచండి.
3. దుర్గా పూజను చేయండి.
4. ఉద్రేకాన్ని అదుపులో ఉంచుకోండి.
5. పసుపు తాడు లేదా బంగారపు చైను మెడలో వేసుకోండి.
6. స్త్రీలు ముక్కుపుడకను తప్పకుండా ధరించండి.
7. కుంకుమ బొట్టును నుదుట ధరించండి.
8. చేతికి ఇనుప ఉంగరము ఎటువంటి అతుకులేనిదానిని ధరించండి.
9. ఆకుపచ్చ రంగు వస్తువులను వాడవద్దు.
10. కేతువుకు సంబంధించిన రెమిడీలను చేయండి.

**బుధ**




**బుధునికి సంబంధించి**
**ఆచరించ దగిన ఇతర రెమిడీస్**

1. బుధవారము ఉపవాసము ఉండడం.
2. ఆకుపచ్చని వస్తువులను దానం చేయండి.
3. చిల్లుఉన్న రాగి నాణమును పారుతున్న నీటిలో వదలండి.
4. గొర్రెలు లేదా మేకలు,లేదా చిలుకలను పెంచండి.
5. నడుముకు బెల్టు వాడవలెను.
6. నపుంసకులకు ఆకుపచ్చ గాజులు వస్త్రములను ఇవ్వండి.
7. బుధుడు నీచలో ఉంటే బుధునికి సంబంధించిన వస్తువులను దానం చేయాలి.
8. పచ్చను ఉంగరములో ధరించండి.
9. పైన తెలియచేసిన యంత్రమును రాగిరేకుపై చెక్కించి ఆకుపచ్చని గుడ్డలో ఆకుపచ్చని దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.
10. విష్ణుసహస్రనామపారాయణచేయడం మంచిది.



# గురుడు

## దేవమంత్రి : సదాలోక ప్రియః గురుః

లాల్‌కితాబ్‌ను అనుసరించి రవితో సమానమైన గ్రహము, ఒకొక్క సారి రవికంటే బలమైన గ్రహముగా గురునికి ప్రత్యేక స్థానము ఇవ్వబడింది. దేవమంత్రిగా శుభగ్రహాలలో అత్యంత శుభ గ్రహము గురుడు ప్రత్యేక స్థానము పొందాడు. సౌరమండలంలో రవి తరువాత పెద్ద గ్రహముగా గురునికి ఉన్న స్థానము ప్రత్యేకమైనదని చెప్పవలసి ఉంటుంది.

**బుధుని కారకత్వములు మరియు ప్రభావితం చేసే అంశములు**

**వారము**– గురువారము
**సమయం**–ఉదయం 6నుండి 8వరకు
**వర్ణము**–పసుపు
**లోహములు**–బంగారం
**రత్నము**–కనకపుష్యరాగము
**దేవత**– బ్రహ్మ
**నివాసము**–దైవమందిరములు (ఎవరివైనా)
**స్థానము**–తొమ్మిదవ స్థానము
**యోగించే స్థానములు**–2,3,8,9,12
**బలహీనస్థానములు**–6,7,10
**మిత్ర గ్రహములు**–రవి,చంద్ర,కుజ
**శత్రు గ్రహములు**– బుధ,శుక్ర
**సమగ్రహములు**–శని,రాహు,కేతు
**కులము**–బ్రాహ్మణ
**ఉచ్ఛస్థానము**–కర్కాటక(నాల్గవ స్థానము)
**నీచ**– మకరము (పదవ స్థానము)
**కృత్రిమ గ్రహములు**–రవి,బుధ
**అనారోగ్యములు**–శ్వాససంబంధ వ్యాధులు
**వృత్తి**–పండితుడు,దైవసంబంధ వృత్తులు
**గుణము**– జ్ఞానము,పితృ,గురు,శ్వాస
**ధాతువు**–బంగారము
**శరీరాంగములు**–మెడ,గొంతు
**పదార్థములు**–సెనగలు,పసుపు,కస్తూరి
**జంతువులు**–సింహము,
**వృక్షములు**–రావిచెట్టు
**పాపఫలితములు**–బట్టతల,కీర్తి పోవుట,విద్యలో ఆటంకము
**సాధరణ రెమిడీ**–పసుపు రంగు తిలకధారణ, ఏ పనియైనా ప్రారంభించేముందు ముక్కు శుభ్రం చేసుకునుట,పసుపు మాల మెడలో ధరించుట

## 1వ స్థానములో గురుడు

గురుడు సాధరాణంగా శుభఫలితానే కలుగచేస్తాడు. 1వస్థానములో గురుడు ఉచ్చస్థానములో ఉంటే ఉన్నతవిద్య,తెలివితేటలు,గౌరవము, కీర్తి ఉంటాయి. గురునికి ఈ స్థానము సాధారణ స్థానము అయినపుడు మంచి ఫలితాలే ఏర్పడతాయి. జాతకులకు ఈ ఫలితములు 16వ సంవత్సరమునుండి ప్రారంభం అవుతాయి.

**పాపఫలితములు–** గురుడు లగ్నమునందు ఉన్నప్పటికి మిగిలిన గ్రహముల వివిధ స్థానములలో ఉన్న స్థితిని అనుసరించి ఒకొక్కసారి వ్యతిరేక ఫలితాలు ఏర్పడతాయి. గురుడు 1వస్థానములో ఉండగా–పాపియైన బుధుడు 2,5,9,12 స్థానములలో ఉన్నపుడు విద్య ఉండదు.మంచి సాధువులు అవుతారని లాల్‌కితాబ్ చెపుతుంది.ధనాదులు లేని వారుగా ఉంటారు. శని9లో ఉన్నపుడు ఆరోగ్యము సహకరించదు. పాపత్వం పొందిన శని ఎక్కడున్నా తృప్తి అనేది ఉండదు.సంతాన విషయంలో అనేక చిక్కులు ఉంటాయి. –పాపియైన రవి, బుధులు 11లో ఉన్నపుడు వివాదాలలో ఇరుక్కోవడం, సంపదలు నాశనమగుట,ఇతరుల విషయములలో కలుగ చేసుకోవడం వంటి ఫలితాలు ఏర్పడతాయి. –రాహువు 8,11లలో ఉన్నపుడు తండ్రి ఆస్త్మాలేదా గుండె జబ్బులు లేదా మెదడు స్తంభించడం వంటి అనారోగ్యములచే మరణించడం జరుగుతుంది.

**రెమిడీస్**

**1. ఋణప్రీతికి చెప్పబడిన వాటిని చేయడం.**

**2. ఎవరి దగ్గరనుండి ఏది ఉచితంగా లేదా దానంగా ఆశించవద్దు.**

## 2వ స్థానములో గురుడు

గురునికి ఈ స్థానమునందున్నడు జాతకులకు జ్ఞానము,సూక్ష్మబుద్ధి ఉంటాయి. వీరిపై ఆధిపత్యము సాధించడం అనుకున్నంత సులభము కాదు. ఈ స్థానములో ఇతర పాప గ్రహములున్నను గురుని ఫలితములు పాడవ్వవు. ఉన్నతమైన ఆలోచనలు ఉన్నత కార్యక్రమములు చేసే నేర్పు ఉంటాయి.

**పాపఫలితములు–** గురుడు 2లో ఉండగా పాపగ్రహములు 8లో ఉన్నపుడు స్వయం కృతాపరాధం కారణంగా తమ జీవితాన్ని పాడుచేసుకుంటారు. ఉదాహరణకు కుజుడు చంద్రుడు గురునికి మిత్రులైనను అష్టమంలో ఉండడం కారణంగా కుటుంబసౌఖ్యం తక్కువ ఉంటుంది. –శని వర్షకుండలిలో 2వస్థానానికి వచ్చినపుడు అనారోగ్యము,ధనపరమైన ఇబ్బందులు ఉంటాయి. –8వ స్థానము ఖాళీగా ఉన్నపుడు రాహు,కేతువులకు సంబంధించి గురుని ఫలితములు బాగుండవు. –శని,పాపత్వం పొందిన శుక్రుడు 10లో ఉన్నపుడు భార్య ఆరోగ్యము బాగుండదు. జాతకునికి అసంతృప్తి కరంగా ఫలితాలు ఉంటాయి. –శని,బుధులు 8గాని 10లో కాని ఉంటే ఖర్చు ఎక్కువుగా ఉంటాయి. ధననష్టము కూడా ఉంటుంది. తల్లి తండ్రులకు సుఖము

ఉండదు. కారాగారవాసం చేయవలసి వస్తుంది. –బుధుడు 9లో ఉన్నపుడు ఈర్ష్య ఎక్కువుగా ఉంటుంది.

**రెమిడీస్**

**1. ఇంటిముందు ఏవైనా గోతులు ఉంటే వాటిని పూడ్చండి.**

**2. కుంకుమ బొట్టును పెట్టుకోండి.**

**3. శుక్రుడు 10లో ఉన్నపుడు చంద్రునికి రెమిడీ చేయాలి.**

**4. శని 10లో ఉన్నపుడు గురునికి రెమిడీ**

**5. 8లో ఉన్న గ్రహాలకు వాటికి రెమిడీ చేయాలి.**

## 3వ స్థానములో గురుడు

గురుడు 3వ స్థానములో ఉన్నపుడు న్యాయవర్తన,సోదరసౌఖ్యము, బంధువులతో చక్కని సంబంధాలు ఉంటాయి. ఆరోగ్యము బాగుంటుంది. గురుడుతో పాటు శని3లో ఉంటే విశేష ధనవంతులౌతారు. శని 9లో ఉంటే దీర్ఘాయుర్దాయము,బుధుడు 7లో ఉంటే ధైర్యసాహసములు ఉంటాయి.

**పాపఫలితములు**–3లో గురునికి దగ్గరరా బుధ,శుక్ర,రాహు,శనులు ఉంటే అతి ఎక్కువుగాఅంటే అతి మంచితనము లేదా అతికోపము ఇలాంటివి ఉండ వచ్చును. అన్ని విషయాలలో ఈ విపరీతం కనిపిస్తుంది. –చంద్రుడు 12లో ఉన్నపుడు పొగడ్తలకు లొంగే గుణం ఉంటుంది. ముఖస్తుతి కారణంగా ఇబ్బందులు ఎదురౌతాయి. పాపత్వం పొందిన కుజుడు ఎక్కడున్నా దేశదిమ్మరి,ప్రగల్భాలు పలికేవాడు, అనారోగ్యములతో బాధించబడతారు. –శని పాపత్వం పొందిన బుధుడు 4లో ఉంటే ఇతరులను మోసం చేయడం ద్వారా ధనవంతు లౌతారు. మిత్రులనే మోసం చేస్తారు. యుద్ధములలో నేర్పు ఉన్నా ఒక విధంగా దురదృష్ట వంతులనే చెప్పవచ్చును.

**రెమిడీస్**

**1. దుర్గా పూజ చేయండి.**

**2. కన్యలను పూజించండి.**

**3. పండగలప్పడు ఇతర శుభకార్యక్రమముల సమయంలో చిన్న పిల్లలకు తీపి పదార్థములు పంచండి.**

## 4వ స్థానములో గురుడు

గురునికి నాల్గవ స్థానము ఉచ్చా స్థానము అవుతుంది. అన్ని విధాలుగా అదృష్టవంతులనే చెప్పవచ్చును. గురుడు 4లో ఉన్నపుడు చంద్ర శనులు 1లో ఉంటే విశేష మైన వాహనసౌఖ్యం ఉంటుంది. –చంద్రుడు 2లో ఉంటే అదృష్టమనేది శని,రాహువులపై ఆధార పడి ఉంటుంది. ఏది ఏమైనా మంచి కీర్తి కలిగి ఉంటారు. అయితే వీరి సంపాదనలో 1/4 వంతు రోగాలకు ఖర్చు చేస్తారు.

**పాపఫలితములు**–గురుడు 4లో ఉండగా బుధుడు పాపియై 10లో ఉంటే స్వయం కృతాపరాధంతో కుటుంబ జీవితాన్ని నాశనం చేసుకుంటారు. వార్షిక కుండలిలో బుధుడు బుధుడు 4లోకి వచ్చినపుడు ఈ ఫలితాలు మరింత చెడ్డగా ఉంటాయి. శని పాపియై ఎక్కడున్నా శీలం ఉండదు. మందు,మగువ,మాంసమునకు బానిసలు అవుతారు. చెడ్డ పేరు ఉంటుంది. –శుక్రుడు బుధుడు,రాహు మరియు శనులు 10లో ఉన్నపుడు సంపదలు నాశనం అవుతాయి. పాపియైన రాహువు ఎక్కడున్నా చంద్రుని కారకత్వాలకు సంబంధించి పాప ఫలితములు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1. లోదుస్తులపై ఎరుపు రంగు గుర్తు వేయాలి.**

**2. అనాచ్ఛాదిత శరీరాన్ని బయటవారికి చూపకండి.**

**3. అందరితోను బహిరంగ ప్రదేశాలలో స్నానం చేయవద్దు.**

**4. దేవాలయాలకు వెళ్ళండి.**

**5. ఇంటి పురోహితుని ఆశీస్సులు తీసుకోండి.**

**6. రావిచెట్టును పాతడం లేదా రావిచెట్టుకు నీరు పోయండి.**

## 5వ స్థానములో గురుడు

గురుడు 5లో ఉన్నజాతకులకు కొడుకు పుట్టిన తరువాత కలసి వస్తుంది. దైవభక్తి ఉంటుంది. తండ్రి,కొడుకులు గురువారంనాడే పుడితే ఇద్దరు సింహాల్లా ఉన్నతమైన స్థితిని కలిగి ఉంటారు. 2,9,11,12స్థానములలో గురుని మిత్రులైన గ్రహములు ఉంటే వారు గురునికి సహాయం చేస్తారు. కోపం ఉన్నప్పటికి మంచి మనస్సు కలిగి ఉంటారు. రచనా వ్యాసాంగాలు చేస్తుంటారు. గురుడు 1లో ఉండగా శని 9లోఉంటే స్వయంకృషితో మంచి సంపదలు కలిగి ఉంటారు. పిత్రార్జితం వీరికి రాదు.

**పాపఫలితములు**–గురుడు 5లో ఉండగా –కేతువు 1లో ఉన్నపుడు మృత శిశుజననం అవుతుంది. తరువాత సంతానము ఉండదు(కొడుకు ఉండదు). రాహువు 9లో ఉన్నపుడు గురుని ఫలితాలు బలహీనపడతాయి.

**రెమిడీస్**

**1. ఏదీ ఉచితంగా లేదా దానంగా కోరవద్దు దేవాలయాలలో ప్రసాదం ముట్టవద్దు**

**2. తలకు పాగాను లేదా టోపిని ధరించండి.**

**3. సాధువులకు సేవ చేయడం దేవాలయాలను శుభ్రం చేయండి.**

## 6వ స్థానములో గురుడు

గురుడు ఈ స్థానములో తనున్న రాశి ఫలితాలకు అనుగుణంగా ఫలితాలను యిస్తాడు. మంచి మనస్సు ఉంటుంది. విలాసవంతమైన జీవితాన్ని గడుపుతారు.

గురుడు 6లో ఉండగా బుధుడు ఉచ్చలో ఏ స్థానములో ఉన్నా విలాసవంతమైన జీవితం, స్వార్థబుద్ధి ఉంటాయి.

**పాపఫలితములు**–గురుడు 6లో ఉండగా పాపియైన బుధుడు ఎక్కడున్నా జీవితం విచారమయంగా ఉంటుంది. 34సంవరకు కష్టాలు ఉంటాయి. –కుజుడు 12లో ఉంటే తండ్రికి యోగించదు.

**రెమిడీస్**

**1. గురునికి సంబంధించిన వస్తువులను దేవాలయాలకు ఇవ్వండి.**

**2. కోళ్ళు ఆహారము వేయడం లేదా కుక్కపిల్లలను పెంచండి.**

**3. దేవాలయ ప్రధాన పూజారికి వస్త్రములు దానం చేయండి.**

## 7వ స్థానములో గురుడు

గురుడు ఈ స్థానములో తనున్న రాశిఫలితాలకు అనుగుణంగా ఫలితాలను ఇస్తాడు. లాల్‌కితాబ్‌ను అనుసరించి వీరు పూర్వ జన్మలో సాధువులై ఉంటారు. వీరికి భార్యా సహకారం, తోడ్పాటు విశేషంగా ఉంటాయి. 30దాటిన తరువాత సంతానము ఉంటుంది. కొడుకుకు చక్కటి సంతానము ఉంటుంది. వీరికి జ్యోతిశ్శాస్త్ర ములో ప్రవేశము ఉంటుంది.

**పాపఫలితములు**–గురుడు 7లో ఉన్నపుడు–పాపియైన కుజునితో 7లో కలసిన ఎంత ఉన్నా సంపాదించక తప్పని స్థితి,పిల్లలను అదుపులో ఉంచుకోలేక పోవడం, వృద్ధాప్యంలో కలసిరాకపోవడం వంటి ఫలితాలు ఉంటాయి. –పాపత్వం పొందిన బుధుడు లేదా శని 9లో ఉంటే నత్తి ఉంటుంది. చాలా విషయాలలో యోగఫలితాలు ఉండవు. బుధ,శనులు 2,6,12లలో ఎక్కడవున్నా కొడుకు కోసం నానాపాట్లు పడతారు. అయితే కొడుకు అన్నిటిని నాశనం చేసేవాడుగా ఉంటాడు. పుత్రులను పెంచుకున్నప్పటికి ఇదే రకమైన ఫలితాలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1. ఇంటిలో తులసి మొక్క గాని,దేవతల విగ్రహాలు కాని ఉండరాదు.**
**దేవుని పటములు ఉంచుకోవచ్చును.**

**2. ఇంటిలోని బంగారమును పసుపురంగు వస్త్రములో ఉంచాలి.**

**3. పసుపు దుస్తులు ధరించిన సాధువులకు దూరంగా ఉండాలి.**

## 8వ స్థానములో గురుడు

పూర్వికుల ఆశీస్సులు వీరిపై ఉంటాయి. వీరు ధనవంతులైనా బీదవారైనా తిండికి గుడ్డకు లోటులేనివారై ఉంటారు. ఆపత్కాలాలలో అనుకోని సహాయం అందుతుంది. ఆరోగ్యము చక్కగా ఉంటుంది.

పాపఫలితములు–గురుడు 8లో పాపత్వం పొందినపుడు –శని,కుజులు 4లేదా 7లో ఉన్నపుడు ఆర్థికంగా శారీరకంగా ఏ మాత్రము సరిగ్గా ఉండదు. –పాపియైన కుజుడు 8లో ఉంటే తరచు ఋణాలలో ఉంటారు. ఎంత సంపాదించినా ఇదే ఫలితాలు ఏర్పడతాయి. –2వస్థానములో గ్రహములు లేనపుడు ఆర్థికమైన ఆరోగ్యపరమైన చిక్కులు ఉంటాయి. –రాహువు 8లో ఉంటే సంతృప్తి అనేది ఉండదు.

**రెమిడీస్**

**1. బంగారు ఆభరణం ఏదైనా ఒకదానిని ధరించండి.**

**2. దేవాలయాలలో నెయ్యి,పెరుగు,బంగాళాదుంలు, కర్పూరము మొ.వి ఇవ్వండి.**

**3. బిచ్చం అడిగిన వారిని ఎంతో కొంత ఇచ్చి పంపండి.వట్టి చేతులతో పంపవద్దు.**

## 9 వ స్థానములో గురుడు

గురుడు ఈ స్థానములో మంచి ఫలితాలనే ఇస్తాడు. వయస్సు పెరుగుతున్న కొద్ది భక్తి వైపు వీరిదృష్టి మళ్ళుతుంది. శీలం చక్కగా ఉంటుంది. ఆచార వ్యవహారలపై మక్కువ ఉంటుంది. మిగిలిన గ్రహములు యోగించినపుడు ఇపుడు చెప్పుకున్న ఫలితాలు మరింతగా రాణిస్తాయి.

**పాపఫలితములు**–9లో వున్న గురునికి ఈ స్థానము పాపస్థానమైన బీదరికం, కాలాంతరంలో మతం మార్చుకోవడం వంటి లక్షణాలు ఉంటాయి.–బుధుడు,శుక్రుడు లేదా మరి ఏ ఇతర పాపగ్రహమైన 5లో ఉన్నపుడు సంతానము రాణించరు. నైతిక ప్రవర్తన ఉండదు. నాస్తికులుగా ఉంటారు. –3 లేదా 5వ స్థానము గ్రహవర్జితమైనపుడు కష్టం మీద జీవితం సాగిస్తారు. –పాపత్వం పొందిన బుధుడు ఎక్కడున్నా దురదృష్టవంతులనే చెప్పవచ్చును.

**రెమిడీస్**

**1. గంగలో స్నానం చేయడం లేదా గంగాజలమును త్రాగవలెను.**

**2. తీర్థయాత్రలు చేయడం లేదా తీర్థయాత్రలు చేసేవారికి సహాయపడాలి.**

**3. దైవ భక్తిని కలిగి ఉండండి.**

## 10 వ స్థానములో గురుడు

గురుడు ఈ స్థానములో జ్ఞానమును సూచిస్తాడు. మంచి ఫలితములకై అధికంగా కష్ట పడవలసి వస్తుంది. సంపాదన సాధరణంగా ఉంటుంది. మిగిలిన గ్రహములతో కలయికలు సాధరణ ఫలితాలనే కలుగచేస్తాయి.

**పాపఫలితములు**–నైసర్గికంగా ఈ స్థానము గురునికి నీచ స్థానము అవ్వడంతో ఎంత జ్ఞానము తెలివితేటలు ఉన్నప్పటికి సంపదలు ఉండవు. తండ్రి బ్రతికినంత కాలము జాతకులపై శ్రద్ధ చూపించినను,తదనంతరము ఆస్తి వీరికి దక్కని స్థితి ఏర్పడుతుంది. గురుడు 10లో ఉన్నపుడు–బుధుడు 4,9,10లలో ఉంటే

తండ్రి అసహజంగా మరణిస్తారు. –2,4,5,6 స్థానములు ఖాళీగా ఉన్న అసంతృప్తి, దురదృష్టము ఎపుడు వెంటాడుతుంటుంది. ప్రతి విషయానికి కష్టించ వలసి వస్తుంది. –రవి5లో ఉంటే భార్యా మరణము లేదా భార్య విడిచి పోవడం వంటి ఫలితాలు ఉంటాయి.

**రెమిడీస్**

**1. నుదుటిపై పసుపు రంగు తిలకం ధరించండి.**

**2. తరచు ముక్కును చీది శుభ్రం చేసుకోండి.**

**3. రాగి నాణమును పారుతున్న నీటిలో 43రోజులు విడవండి.**

**4. ఎవ్వరికి సహాయము చేయవద్దు.**

**5. పసుపు రంగు దుస్తులు ధరించవద్దు.**

## 11వ స్థానములో గురుడు

భక్తి భావము ఎక్కువగా ఉంటుంది. ఇతరులకు సహాయం చేసే గుణము ఉంటుంది. ఉమ్మడి కుటుంబములో ఉన్నంతవరకు అదృష్టవంతులుగా ఉంటారు. తండ్రి మరణానంతరము ఎంత ఆస్తి ఉన్నప్పటికి వీరి భాగము వీరికి రాదు. మిగిలిన ఫలితములు సాధరణంగా ఉంటాయి.

**పాపఫలితములు**–అక్కాచెళ్ళెళ్ళతో వివాదాలు ఉంటాయి. తండ్రి మరణా నంతరం వెన్నుముక లేనివారుగా తయారు అవుతారు.(ఇతరులు చెప్పినట్లు వింటారు). నైతిక ప్రవర్తన బాగుండదు. గురుజు 11లో ఉన్నపుడు–బుధ.చంద్రులు 2లేదా 6లో ఉన్నపుడు వృద్ధాప్యంలో కష్టాలు పడతారు. దృష్టిదోషము ఉంటుంది. –కుజుడు3లో ఉంటే కుటుంబసభ్యులలో ఒకరి మరణము వీరిని కుంగ దీస్తుంది. –బుధుడు 3లో ఉన్న ఎంత రాబడి ఉన్నా అప్పులు ఎక్కువగా ఉంటాయి. –శుక్రుడు ఉచ్చలో ఉన్న విచారం ఎక్కువగా ఉంటుంది.

**రెమిడీస్**

**1. ఎప్పడు పసుపు రంగు రుమాలును దగ్గర ఉంచుకోవాలి.**

**2. తండ్రి ఉపయోగించి మంచము దుస్తులను ఉపయోగించండి.**

**3. రావిచెట్లుకు నీరు పోయండి.**

## 12 వ స్థానములో గురుడు

శత్రువులకు సైతం సహాయం చేసే గుణము ఉంటుంది. మేధావిగా పేరు ఉంటుంది. డబ్బును జాగ్రర్తగా ఖర్చుచేస్తారు. నీతి నిజాయితిగా జీవించడానికి ఇష్టపడతారు. – గురుడు 12లో ఉన్నపుడు రాహువు 6లో ఉన్న ఈలోకంలోను పరలోకంలోను యోగిస్తుంది.

**పాపఫలితములు**–గురుడు 12లో ఉండగా పాపగ్రహములు 2,5,9,12లలో ఉన్నపుడు 45సం వరకు యోగించదు. – పాపియైన బుధుడు ఎక్కడున్నా కొడుకుకు 34 సంవత్సరముల వరకు యోగించదు.– రాహు 9,12లలో ఉంటే దైవభక్తి ఉండదు. వ్యర్థమైన విషయాలపై ధనాన్ని ఖర్చు చేస్తారు.


**రెమిడీస్**

**1. అబద్ధపు సాక్ష్యం చెప్పరాదు.**

**2. ఎవ్వరిని మోసం చేయవద్దు.**

**3. సాధువులను,రావి చెట్టును, కులదేవతలను ఆరాధించండి.**

**గురు**




**గురునికి సంబంధించి**
**ఆచరించ దగిన ఇతర రెమిడీస్**

1. గురువారం ఉపవాసం ఉండండి.
2. విష్ణువును ఆరాధించండి.
3. రావిచెట్టుకు నీరు పోయండి.
4. కనకపుష్యరాగమును ధరించవలెను.
5. పసుపుకొమ్మును పసుపుదారములో కట్టి కుడిభుజానికి కట్టుకోవలెను.
6. వెండి భరిణలో వేసివున్న పసుపు,కుంకుమలో దేనినైనా తిలకంగా ధరించడం
7. గరుడ పురాణమును చదవండి.
8. పసుపు పూల మొక్కలను పాతండి.
9. గురుడు నీచలో ఉంటే గురునికి సంబంధించిన వస్తువులను దానం చేయడం మంచిది.
10. పైన తెలియచేసిన యంత్రమును రాగిరేకుపై చెక్కించి పసుపురంగు గుడ్డలో పసుపురంగు దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.



# శుక్రుడు

## దైత్యమంత్రి : శుక్రః

శుభగ్రహములలో గురుని తరువాత విశేషఫలితములను కలుగచేసే గ్రహము శుక్రుడు. దానవుల మంత్రిగా సుఖభోగాలను,కళాకారులను,అందాన్ని ఆనందాన్ని ,కామమును ప్రభావితం చేసే గ్రహముగా, అందానికి మారుపేరుగా శుక్రుడు ప్రసిద్ధి చెందిన గ్రహము.

### శుక్రుని కారకత్వములు మరియు ప్రభావితం చేసే అంశములు

**వారము**– శుక్రవారము
**సమయం**–మద్యాహ్నం 1నుండి 3వరకు
**వర్ణము**–తెలుపు
**లోహములు**–బంగారము,ప్లాటినం
**రత్నము**–వజ్రము,
**దేవత**– లక్ష్మి
**నివాసము**–నాట్య,శృంగార,శయ్యాగృహాలు
**స్థానము**–ఏడవ స్థానము
**యోగించే స్థానములు**–2,3,4,7,12
**బలహీనస్థానములు**–1,6,9
**మిత్ర గ్రహములు**–బుధ,శని,కేతు
**శత్రు గ్రహములు**–రవి,చంద్ర,రాహు
**సమగ్రహములు**–లేరు
**కులము**–బ్రాహ్మణ
**ఉచ్ఛస్థానము**–మీనము(పన్నెండవస్థానము)
**నీచ**–కన్య (ఆరవ స్థానము)
**కృత్రమ గ్రహములు**–రాహు,కేతు
**అనారోగ్యములు**–జననాంగ సంబంధ
**వృత్తి**–కళలు,వ్యాపారము,స్త్రీ సంబంధమైనవి
**గుణము**– ఉత్సాహము
**ధాతువు**–వజ్రము,తెల్లని ముత్యము
**శరీరాంగములు**–బుగ్గలు
**పదార్థములు**–పెరుగు,కర్పూరము,వెన్న,ఇసుక
**జంతువులు**–తెల్లని ఆవులు,ఆంబోతులు
**వృక్షములు**–పత్తి చెట్టు
**పాపఫలితములు**–వీర్యము తగ్గుట,పడక సుఖము,,చర్మవ్యాధులు
**సాధరణ రెమిడీ**–తనకు తాను మరియు పరిసరాలను శుభ్రముగా ఉంచుకోవడం

## 1వ స్థానములో శుక్రుడు

లగ్నములో శుక్రుడు శారీరక సౌందర్యాన్ని యిస్తాడు. జాతి,మత,కులభేదాలు లేకుండా ప్రేమిస్తారు. సుఖవంతమైన జీవితాన్ని కోరుకుంటారు. శుక్రుడు 1లో ఉచ్చలోఉంటే ప్రేమకోసం అన్ని త్యాగంచేస్తారు. – శుక్రుడు 1లో శని ఉచ్చలో ఉండగా ఆ స్థానములు 10,11 స్థానములు అయినపుడు జీవితంలో స్థిరపడకముందే వివాహము చేసుకుంటారు. ఇంటిలో స్త్రీల ఆధిపత్యం ఎక్కువుగా ఉంటుంది. –కుజుడు 6,7,12లలో ఉన్నపుడు సంపూర్ణ ఆయుర్దాయము కలిగి ఉంటారు. – బుధుడు ఉచ్చలోఉండగా 3,6లలో ఉన్నపుడు కోర్టు వ్యవహారములలో నేర్పుకలిగి ఉంటారు.

**పాపఫలితములు**–శుక్రుడు 1లో ఉండగా 7,10లలో గ్రహములున్నవారు కొంత ఆలస్యంగా వివాహము చేసుకుంటే మంచిది.(లాల్‌కితాబ్ 25 అని చెపుతోంది.) ముందుగానే చేసుకున్న వివాహము విడాకులకు దారి తీస్తుంది. –రాహువు7లో ఉంటే భార్య ఆరోగ్యము చెడుతుంది. మానసిక స్థితి బాగుండదు. –పాపియైన బుధుడు ఎక్కడున్నా సంతానము మంచి వారు అనుపించుకోరు. –రాహు,చంద్ర,రవులు 1గాని 7లో గాని ఉన్నపుడు భార్య లేదా ప్రియురాలు ఆస్మా లేదా ఊపిరితితుల్ల రోగాలబారీన పడతారు. –బుధ,శని,రవులు కలసి ఎక్కడైనా ఉంటే జీవితం దుర్భరంగా ఉంటుంది.

**రెమిడీస్**

**1.తినే ఆహారములో కొంత భాగము కుక్కలకు,కాకులకు పక్షులకు వేయవలెను.**

**2.దగ్గర బంధువులనుండి ఛాతి వెండిని తీసుకోవలెను.**

**3.గోమూత్రమును ఉపయోగించవలెను.**

**4.బార్లీ లేదా ఆవాలను దానం చేయాలి.**

**5.భార్య తప్పకుండా శిరస్తుపై బంగారమును (నాగరము మె.నవి)ధరించవలెను.**

**6.వివాహ సమయంలో కూతురుకు వెండి ఇటుకను ఇవ్వవలెను. దీనిని అమ్మరాదు.**

## 2 వ స్థానములో శుక్రుడు

వీరు సంతోషకరమైన వైవాహిక జీవితం గడుపుతారు. సంతానము ఎక్కువుగాఉంటారు. మరణించేవరకు సంపాదిస్తారు. 2వస్థానము(వృషభము) స్వస్థానము అవ్వడంతో యవ్వనంలో విలాసవంతమైన జీవితం,మంచి నడత, శత్రువులపై విజయం సాధిస్తారు. శుక్రుడు 2లో ఉండగా–శని 2లేదా 9లో ఉంటే ఉచ్చాస్థానము అవ్వడంతో శని ఫలితాలు రెట్టింపు అవుతాయి. సంపాదన చాలా కాలం ఉంటుంది. – గురుడు 6,12లలో ఉన్నపుడు సోదర సోదరీల సహకారము ఉంటుంది. – 8 ఖాళీగా ఉంటే లక్ష్మీయోగము పట్టినట్లే చెప్పవచ్చును. సంసార జీవితం సుఖంగా ఉంటుంది.

**పాపఫలితములు**–పాపగ్రహములు 9,12లలో ఉన్నపుడు భార్య క్రూరురాలు అవుతుంది. భర్తను హింసిస్తుంది. ధనానికి లోటుండదు. –రాహుకేతువులు 2,5,9,12 లలో ఉంటే వేశ్యలతో తిరగడం,నైతిక ప్రవర్తన సరిగా ఉండకపోవడం జరుగుతుంది. –గురుడు 8,9,11లలో ఎక్కడున్నా సంతానము మరియు కుటుంబ విషయాలలో సౌఖ్యం ఉండదు. వీరికి రక్తహీనత,మూత్రవ్యాధులకు, పుంస్త్వము లేకపోవడం వంటి అనారోగ్యములు ఉంటాయి ఇలాంటివారు కుజునికి నివారణలు చేసుకోవాలి.

**రెమిడీస్**

**1. పశువుల సంబంధించిన వ్యాపారము చేయడం మంచిది.**

**2. బంగాళదుంపలు,పెరుగు,వెన్నను దానముగా ఇవ్వాలి.**

## 3 వ స్థానములో శుక్రుడు

చక్కని కళత్రం ఉంటుంది. భార్యభర్తలు చాలా అన్యోన్యంగా ఉంటారు. ప్రేమ ఆరాధన ఉంటుంది. శుక్రుడు 1లో ఉన్నపుడు –కేతువు ఉచ్చలో ఎక్కడున్నా స్త్రీల గౌరవాన్ని పొందుతారు. – శని9లో ఉంటే తల్లి తండ్రుల వల్ల సంతోషము ఉంటుంది. – బుధుడు ఉచ్చలో ఏ స్థానములో ఉన్నా విదేశాలలో నివాసం ఉంటారు.

**పాపఫలితములు**–శుక్రుడు 3లో ఉండగా –గురుడు 9లో ఉంటే వైవాహిక జీవితంలో సూఖం ఉండదు. అనారోగ్యములు ఇబ్బంది పెడతాయి. –బుధుడు 11లో ఉంటే శుక్రుడు 34వరకు యోగించడు. నిద్రలేని రాత్రిళ్ళు ఎక్కువగా ఉంటాయి. –ఏ గ్రహమైనా 9,11లలో ఉన్నపుడు అవి శుక్రునికి శత్రు గ్రహములైనపుడు శుక్రుడిచ్చే ఫలితాలు పాడవుతాయి. –కుజ,శుక్రులు 3లో కలసి ఉంటే ఎంత డబ్బున్నా ప్రతిరోజు తిండికోసం వెతుక్కోవలసి వస్తుంది.

**రెమిడీస్ :**

**1. కుజునికి సంబంధించిన వస్తువులు వాడవలెను.**

**2. ఇంటిలో సంగీతము నాట్యములు వంటివి ఉండకూడదు.**

## 4 వ స్థానములో శుక్రుడు

ప్రయాణాలు లాభిస్తాయి. పెళ్ళయిన 4సం.రాలు సుఖంగా గడిచినను తరువాత తల్లి,భార్యల మధ్య పొరపొచ్చాలు వస్తాయి. మేనమామలకు మరియు పిల్లలకు బాగుండదు. శుక్రుడు 4లో ఒక్కడే ఉండగా 2,7స్థానములు ఖాళీగా ఉంటే ఇంటిలో ఇద్దరు స్త్రీలు ఉంటారు.

**పాపఫలితములు**–4వస్థానములో శుక్రుడు చంద్రునితో కలసి ఉంటే రెండు గ్రహాలకు మంచిదికాదు. ఆర్థిక పరిస్థితులు సరిగ్గా ఉండవు. –శుక్ర శనులు 4లో ఉంటే మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతారు. బుధ,కేతువులు సైతం మంచి ఫలితాలు నివ్వరు. – గురుడు 1లో ఉంటే తల్లికి భార్యకు మధ్య గొడవలు అవుతాయి.

**రెమిడీస్**

**1.తన భార్యనే తిరిగి వివాహము చేసుకోవాలి.**

**2.నైతిక ప్రవర్తన కలిగి ఉండాలి.**

## 5 వ స్థానములో శుక్రుడు

సంతాన సౌఖ్యం చక్కగా ఉంటుంది. భార్య ఉన్నంతవరకు ఎటువంటి లోపములు ఉండవు. మంచి తనంగా అందరికి తలలో నాలుకలా ఉంటారు. శుక్రుడు 5లో ఉండగా –బుధుడు ఉచ్చలో ఎక్కడున్నా దైవభక్తి, ఆస్తులు ఉంటాయి. ఇదే సమయంలో వదరుబోతులై ఉంటారు. –5లో మిత్ర గ్రహాలు ఏవి ఉన్నా తిండికి గుడ్డకులోటు ఉండదు. దేశము, సమాజముపై ప్రేమ కలిగి ఉంటారు.

**పాపఫలితములు**–శుక్రుడు 5లో పాడైన నడత బాగుండదు. పిల్లలపై వీరి ప్రభావము ఉండదు. శుక్రుడు 5లో ఉండగా–రవి. చంద్ర,రాహువులు 1 లేదా 7లో ఉంటే 12వస్థాన ఫలితాలు పాడవుతాయి. కాముకత ఎక్కువుగా ఉంటుంది. –పాపత్వం పొందిన చంద్రుడు ఎక్కడున్నా శుక్రుని ఫలితాలు చెడతాయి. ఎటువంటి గ్రహముల దృష్టి లేదా కలయికలు లేకుండా శుక్రుడు ఒక్కడే 5లో ఉంటే దొంగబుద్ధి, పైకి మంచివారులా కనపడినా లోన మాత్రము వేశ్యాలోలురు,దుర్మార్గులుగా ఉంటారు. ఇంటిలో వారికి చెప్పకుండా వివాహము చేసుకుంటారు. సంతానమునకు వీరిపై జాలిని చూపరు.

**రెమిడీస్**

**1. నైతిక ప్రవర్తన బాగుండాలి.**

**2. ఆవులను పోషించడం సేవించడం మంచిది.**

**3. తల్లితండ్రుల అభిప్రాయమునకు వ్యతిరేకముగా వివాహము చేసుకోరాదు.**

**4 అప్పుడప్పుడు జననాంగములను పాలతో శుభ్రము చేసుకోండి.**

## 6 వ స్థానములో శుక్రుడు

శుక్రుడు 6లో ఉన్నపుడు గోముఖ వ్యాఘ్రంలా ప్రవర్తిస్తారు. అందరిపై ఆజమాయిషి చేయాలనుకునే నైజం, బంధువులను మిత్రులను కించపరడం,స్త్రీలను పొగడ్తలతో ముంచెత్తడం,వారిని అన్ని విధాల ప్రలోభపెట్టడం, కుటుంబ విషయాలను పట్టించుకో పోవడం వంటి ఫలితాలు ఉంటాయి. శుక్రుడు 6లో ఉండగా –చంద్రుడు ఏ స్థానములోనైనా ఉచ్చలో ఉంటే శుక్రుడు పాపఫలితాలను ఇవ్వడు. శుక్రుడు 6వ స్థానములో నీచలో ఉన్నపుడు కేవలం ఒక్క సంతానము(కొడుకు)మాత్రమే ఉండే అవకాశము ఉంది.

**పాపఫలితములు**–కుజ,గురులు కాకుండా మరే గ్రహమైనా 6లేదా 7లో ఉన్నపుడు శుక్రుడు పాపఫలితాలను ఇస్తాడు. – పాపత్వం పొందిన బుధుడు 5లో

ఉంటే 3,4,7,9లలో ఉన్న గ్రహములు పాపఫలితాలను ఇస్తాయి. కేవలము 1లో ఉన్న గ్రహము లేదా వర్ష కుండలిలో బుధుడు 1లోకి వచ్చిన సంవత్సరంలో పోగొట్టు కున్నది ఏదైనా తిరిగి పొందుతారు. –రాహువు 2లో ఉన్నపుడు కళత్రము మరణించే అవకాశం ఉంది.(రెండవ వివాహము చేసుకోవచ్చును). –పాపత్వం పొందిన బుధుడు 9లో పెద్దవారికి,3లో సోదరులకు,4లో తల్లికి,6లో మేనమామకు,7లో భార్యకు,10లో తండ్రికి 11లో రాబడికి ఇబ్బందులు కలుగుతాయి. శత్రు గ్రహములు (రవి.చంద్ర, గురు)7లో ఉన్న అన్ని విషయాలలో ఇబ్బందులు ఎదురౌతాయి. –కేతువు 6లో ఉన్నశుభ్రము లేకుండా ఉండడం,నపుంసకులు అవ్వడం, స్త్రీలైతే వంధ్యత్వము ఉండడం జరుగుతుంది. కొందరికి ఆస్తులున్నను జాతకులకు ఎదురయ్యే ఇబ్బందులకు స్త్రీలు కారణము అవుతారు.

**రెమిడీస్**

**1. భార్య చెప్పలు లేకుండా తిరుగరాదు.**

**2. జననాంగములను శుభ్రముగా ఉంచుకోవలెను.**

**3. భార్య శిరస్సుపై బంగరాన్ని ధరించాలి.భార్యను గౌరవించాలి.**

## 7 వ స్థానములో శుక్రుడు

శుక్రుడు 7 స్వస్థానము అవ్వడం కారణంగా ఈ స్థాణము ఉచ్ఛక్షేత్రముగా చెప్ప వచ్చును. అయితే శుక్రుడు ఒక్కడే సప్తమంలో ఉండాలి. జీవితం సుఖంగా సాగుతుంది. వర్షఫల కుండలిలో శుక్రుడు లగ్నములోకి వచ్చిన సమయంలో పై సూఖాదులు మరింతగా వృద్ధి పొందుతాయి. భార్య అన్ని విధాల అనుకూలవతిగా ఉంటుంది.

**పాపఫలితములు –** స్త్రీలకోసం ఆస్తులను పాడుచేసుకోవడం జరుగుతుంది. శుక్రుడు 7లో ఉండగా–పాపత్వం పొందిన గురుడు ఎక్కడున్నా వ్యాపారమునకు మరియు సంతానానికి మంచిదికాదు. –చంద్రుడు 1లో ఉంటే తండ్రికి, వివాహానికి మంచిదికాదు. – రవి, బుధులు 8లో ఉంటే కళత్రానికి మంచిది కాదు(తప్పకుండా నల్లని వస్త్రములనే ధరించాలి). –1వ స్థానము ఖాళీగా ఉన్న శుక్రుడు పాపఫలితా లను కలుగచేయడు. –శని,చంద్రులు 6లో ఉంటే వీరి స్త్రీలు జననాంగ, గుండె సంబంధవ్యాధులకు గురి అవుతారు.

**రెమిడీస్**

**1.తెల్లని ఆవులకు ఆహారమును వేయరాదు. సేవను చేయరాదు.**

**2.వివాహములో కట్నంగా కంచు పాత్రలను తీసుకోవలెను.**

## 8 వ స్థానములో శుక్రుడు

శుక్రుడు 8లో ఉన్న భార్య కోపము కలది అవుతుంది.ఏ గ్రహమైన 2 స్థానములో ఉన్నపుడు శుక్రుడు 2వ స్థానమునకు చెప్పబడిన శుభ ఫలితాలను కలుగచేస్తాడు.

**పాపఫలితములు–**శుక్రుడు 8వ స్థానములో పూర్తి పాపఫలితములను కలిగించడు. రాశిలో 8లోను, వర్ష ఫల కుండలిలో 12వస్థానములోకి వచ్చినపుడు ఈ పాపఫలితములు దారుణంగా ఉంటాయి. వీరు 25 సంవత్సరములకు ముందుగా వివాహము చేసుకోకూడదు. శుక్రుడు 8లో ఉన్నపుడు –2వస్థానము ఖాళీగా ఉన్న భార్య ఆరోగ్యము సరిగ్గా ఉండదు. అదే విధంగా పురుష సంతానము విషయములోను యోగించదు. –రవి,చంద్ర,రాహువులు అనగా శత్రు గ్రహములు 8లో ఉన్న జాతకులు సుఖవ్యాధులకు గురికావచ్చును. నడవడిక సరిగా ఉండదు.

**రెమిడీస్**


**1. భార్య ఆరోగ్య ప్రాప్తికై బార్లీ ధాన్యమును 43రోజులు దానం ఆచరించడం.**

**1. జాతకులు ఉచితంగా కాని దానంగా కాని, ఏది ఉచితంగా తీసుకోకూడదు.**

**2. దేవాలయములలో సాష్టాంగ నమస్కారమునే చేయవలెను.**

**3. రాగి నాణము లేదా ఏదైనా పువ్వును మురికి కాల్వలలో వేయవలెను.**

**గురు**




**శుక్రునికి సంబంధించి**
**ఆచరించ దగిన ఇతర రెమిడీస్**

1. శుక్రవారము ఉపవాసము ఉండండి.
2. నెయ్యి,పెరుగు, కర్పూరము మొదలైనవి దేవాలయములో ఇవ్వండి.
3. వజ్రమును లేదా ముత్యమును ధరించవలెను.
4. సుగంధ ద్రవ్యములను ఉపయోగించండి.
5. అలంకరణ వస్తువులను ఉపయోగించండి.
6. శుభ్రమైన చలువచేసిన వస్త్రములను ధరించండి.
7. కాలిన లేదా చిరిగిన వస్త్రములను ధరించవద్దు.
8. లక్ష్మీ పూజను చేయండి.

10. పైన తెలియచేసిన యంత్రమును రాగిరేకుపై చెక్కించి తెల్లని గుడ్డలో తెల్లని దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.



# శని

## సూర్య పుత్రో ప్రసన్నాత్మః

సాధారణముగా శని అని పేరు చెప్పగానే అందరు భయపడతారు. వాస్తవంగా శనికి సంబంధించిన కారకత్వములు పరిశీలిస్తే శనియొక్క విశిష్ఠత విశదమౌతుంది. అయితే గ్రహములలో మంద గ్రహముగా నైసర్గికముగా బలమైన పాపిగా శని చెప్పబడ్డాడు. శని పాప గ్రహముగా చెప్పబడినప్పటికి శుభఫలితములు కలుగచేయడంలో ఒకొక్కసారి గురుని కంటే అత్యధిక శుభఫలితములు కలుగచేస్తాడు.

**రాహువు కారకత్వములు మరియు ప్రభావితం చేసే అంశములు**

**వారము**– శనివారము

**సమయం**–చీకటి రాత్రి

**వర్ణము**–నలుపు లేదా నీలము

**లోహములు**–ఇనము

**రత్నము**–నీలము

**దేవత**– భైరవుడు

**నివాసము**–శ్మశానములు,బాహ్యభూములు

**స్థానము**–దశమ స్థానము

**యోగించే స్థానములు**–1,3,7,12

**బలహీనస్థానములు**–2,4,5,6

**మిత్ర గ్రహములు**–బుధ,శుక్ర,రాహు

**శత్రు గ్రహములు**–రవి,చంద్ర,కుజ

**సమగ్రహములు**–గురు

**కులము**–శూద్ర

**ఉచ్ఛస్థానము**–తుల(ఏడవ స్థానము)

**నీచ**–మేష (మొదటి స్థానము)

**కృత్రమ గ్రహములు**–శుక్రబుధ,కుజబుధ

**అనారోగ్యములు**–కడుపు నొప్పులు

**వృత్తి**–సేవకుడు,యంత్ర నిపుణుడు

**గుణము**– నిరాశ,మౌనము

**ధాతువు**–నీలం,ఇనుము,

**శరీరాంగములు**–దృష్టి

**పదార్ధములు**–నువ్వులు,తోలు,బొగ్గు,

**జంతువులు**–దున్నపోతులు,పాము

**వృక్షములు**– పత్తి

**పాపఫలితములు**–మరణము,రోగము,మోసం క్షుద్ర శక్తులు,

**సాధరణ రెమిడీ**–మిస్వాక్,వేప పుల్లలతో పళ్ళు తోముకునుట

## శని వివిధ స్థానములలో ఫలితములు

లాల్‌కితాబ్‌ను అనుసరించి దృష్టికి కారకుడు శని. శనికి రెండు వ్యతిరేక లక్షణాలు చెప్పబడ్డాయి. ఒకవైపు పూర్తిగా యోగులు,ఆధ్యాత్మిక వేత్తలు,వేదాంతులను సూచిస్తే మరోకోణములో దుర్మార్గులను,దేశదిమ్మరులును సూచిస్తాడు. లాల్‌కితాబ్ శనిని పాముగా చెపుతుంది. ఈ పాముకు తల రాహువు అయితే కేతువు తోక అవుతాడు. కేతువు తరువాత శని ఉంటే శనిచ్చే ఫలితాలు అనుకూలముగా ఉంటాయి. ఇది జాతకునికి మంచి యోగం అవుతుంది. దీనికి వ్యతిరేకంగా ఉంటే ఫలితాలు దారుణంగా ఉంటాయి. శని,2,5,9,12లలో ఎటువంటి పాపఫలితములు ఇవ్వడు. శుక్రుడు శనిని చూస్తే బంధువులకు వీరివల్ల ఇబ్బందులు ఎదురౌతాయి. శని1లో ఉన్నపుడు కుజుడు రవి ఇచ్చే ఫలితాలను పాడుచేస్తాడు. 3లో కుజుడు ఫలితములను, 4లో చంద్రుని ఫలితములను,5లో రవి ఫలితములను, 8లో కుజుని ఫలితములను పాడుచేస్తాడు.

శని వివిధ స్థానములలో ఇచ్చే ఫలితములు వివరముగా పరిశీలించే ముందు స్థూలముగా తెలుసుకుంటే కొంత పరిశీలనలో మరికొంత సహాయకారిగా ఉంటుంది. 1లో మూడు రెట్టు పాపఫలితాలు పెరుగుతాయి. 2. తాత్వికత,ఉన్నతమైన ధ్యేయాలు, గురుని లక్షణమైన ఆచార్యత్వము ఉంటాయి. 3.రెండు రెట్టు పాపఫలితాలు ఏర్పడతాయి. 4. నీటిపామువలె ఫలితాలు ఉంటాయి. 5. తన సంతానాన్ని తాను తినేవిధమైన ఫలితములు ఉంటాయి.6. శని ఇక్కడ వక్రగతిలో ఉంటే 2వస్థాన ఫలితాలు పాడ్వోతాయి. 7.ఉచ్ఛ స్థానము కనుక చక్కటి ఫలితాలు ఏర్పడతాయి. 8.స్వస్థానము(మరణము) 9.రాశి ఫలితాలు కలుగుతాయి. 10. మంచైనా చెడైనా స్వయంకృతంగా ఫలితాలు ఉంటాయి. 11. తన అదృష్టముతో సంతానము యొక్క అదృష్టము వ్రాయబడుతుంది.12.గురుని స్థానము కనుక మంచి ఫలితాలు ఉంటాయి.

### 1 వ స్థానములో శని

శని 1వ స్థానములో నీచలో ఉంటే ఫలితాలు చెడ్డగా ఉంటాయి. సాధరణమైన స్థితిలో ఉంటే ఒకే కన్ను కనుక మధ్యమ ఫలితాలు కలుగతాయి. లగ్నములో శని ఉండి బుధుడు 7లో ఉంటే బుధుడు కేతువు ఇచ్చే ఫలితాలను ఇస్తాడు. చంద్రుడు ఉచ్ఛలో ఉంటే విశేషమైన సంపదలు సంపాదిస్తారు.

**పాపఫలితములు**–ఒంటి మీద కేశములు ఎక్కువుగా ఉంటాయి. శని1లో ఉండగా – రాహు కేతువులు లేదా మరేదైనా పాపగ్రహము 7లో ఉంటే విద్య,ఆస్తులు నాశనం అవుతాయి. భార్య ఆరోగ్యము చెడుతుంది. తల్లి,భార్య ఇద్దరికి సుఖము ఉండదు.– పాపియైన బుధుడు ఎక్కడున్నా చిరాయువు ఉన్నా మిగిలిన విషయాలలో కలిసిరాదు. మిగిలిన గ్రహములిచ్చే ఫలితములు బాగుంఇవు. –శని శత్రువులు 4లో ఉన్న తండ్రికి,ఆస్తులకు మంచిదికాదు. నమ్మకమైన మనుష్యులు అనిపించు

కోరు.– రవి 7లో ఉంటే వృత్తిలో రాణింపు ఉండదు. – రవి 10 లేదా 11లలో ఉంటే వైహోహిక జీవితం సుఖంగా సాగదు. దురదృష్టవంతులని చెప్పవచ్చును.– పాపత్వం పొందిన కుజుడు ఎక్కడున్నా మోసబుద్ధి,తంపులు పెట్టేవారు, సంతాన విషయంలో అసంతృప్తి, దురదృష్టం వెంటాడుతుంటాయి.

**రెమిడీస్**

**1. కొతులకు ఆహారము ఇవ్వండి.**

**2. రావిచెట్లుమొదట్లో పంచదార కలిపిన నీరును పోసి, అక్కడ మట్టిని తిలకంగా ధరించండి.**

**3. అబద్ధములు చెప్పవద్దు. ఇతరులవైపు దృష్టబుద్ధితో చూడవద్దు.**

**4. సాధువులకు స్టీలు పళ్ళాలను బాదం పప్పును దానం చేయండి.**

## 2వ స్థానములో శని

శని 2లో మంచి ఫలితాలను కలుగచేస్తాడు. ఆరోగ్యము బాగుంటుంది. పైకి మందమతిగా కనిపించిన విశేషమైన తెలివితేటలు ఉంటాయి.న్యాయంపై మక్కువ, జాలి ఉంటాయి. సమర్ధుడైన నాయకునిగా పేరు ఉంటుంది.శని 2లో ఉండగా–చంద్రుడు ఉచ్చలో ఉండి ఏ స్థానములో ఉన్నా తల్లి ఆశీర్వచనం ఎప్పుడు ఉంటుంది.–గురుడు 4లో ఉన్న తెలివి తేటలు, పెద్దల ఆశీర్వచనములు ఉంటాయి. భవిష్యత్తును చదవగలిగి ఉంటారు. గౌరవనీయులుగా పేరు కలిగి ఉంటారు. –గురుడు 10లో ఉంటే దేవాలయంలో పూజార్లుగా, ఆధ్యాత్మిక గురువులుగా ఉంటారు.

**పాపఫలితములు**–శని రెండులో ఉన్నపుడు రాహువు 8,12లలో ఎక్కడున్నా వివాహము కుదిరిన రోజునుండి అత్తవారినుండి సమస్యలు ఉంటాయి. –గురుడు 12లో ఉంటే కీర్తి కలిగి ఉన్నా ఆత్మస్తుతి ఎక్కువుగా ఉంటుంది..బలహీన మనస్కులై ఉంటారు. రాహువు 8లో ఉంటే ఊహలలో జీవిస్తారు. రాహువు9లో ఉంటే ఒంటరి తనాన్ని ఇష్ట పడతారు.సందడిని ఇష్టపడరు. –బుధుడు 9లో ఉంటే ఊహలలో,చెడు తలంపులలో జీవిస్తారు. బుధుడు 12లో ఉన్నపుడు కూతురు పుడితే జాతకులకు 34సంవత్సరములు వచ్చేవరకు ఆమెను అత్తవారింట ఉంచి తరువాత తెచ్చుకోవాలి, ఇది అందరికి అదృష్టమును కలిగిస్తుంది.

**రెమిడీస్**

**1. పాలు లేదా పెరుగును నుదిటిపై తిలకముగా ధరించాలి.**

**2. బూడిదరంగు దున్నపోతును పెంచండి.**

**3. ఉట్టికాళ్ళతో దేవాలయమునకు వెళ్ళడం,శివ లింగమును ఆరాధించడం, పాముకు పాలుపోయడం వంటివి చేయాలి.**

## 3 వ స్థానములో శని

శని 3లో యిచ్చే పాపఫలితములు రెండు రెట్లు ఉంటాయి. శని 3లో ఉండగా కేతువు 3లేదా 10లో ఉంటే ఇళ్ళు కట్టడం ద్వారా ధనసంపాదన ఉంటుంది. శనికి సంబంధించిన వస్తువులను అమ్మడం ద్వారా ధన సంపాదన కలిగి ఉంటారు.

**పాపఫలితములు**–శని ఈ స్థానములో నీచలో ఉంటే బంధువుల వల్ల ఆపదలు ఉంటాయి. శని 3లో ఉండగా–పాపియైన కుజుడు ఓక్కడున్నా ఇతరుల సహాయముఉన్నా, ఇతరులకు సహాయం చేయడంలో అనేక ఇబ్బందులు ఉంటాయి. వీరే సమస్యగా ఉంటారు. –చంద్రుడు 10లో ఉన్న నీటిప్రమాదములలో మరణము, దొంగతనములు చేయడం వంటి ఫలితాలు ఉంటాయి. –శని పాపగ్రహములతో కలసి 3లో ఉంటే అనేకమైన ఇబ్బందులు ఎదురౌతాయి.

**రెమిడీస్**

**1. మద్య మాంసాదులు ముట్టరాదు.**

**2. ఇంటిలోని చివరిగది చీకటిగా ఉంచాలి.(ఇది సంపదలు కాపాడడానికి మంచిది.**

**3. ఇంటిలో తూర్పు,దక్షిణమువైపు గేటులు ఉండరాదు.**

**4. కేతువుకు నివారణలు చేయాలి.**

## 4 వ స్థానములో శని

శని 4లో మంచి ఫలితాలు సాధరణంగా ఇవ్వడు. అయినా తల్లితండ్రులు, భార్య, దైవముపై ప్రేమ ఉంటాయి. శనికి సంబంధించిన వస్తువులు వీరికి యోగిస్తాయి. తల్లితండ్రులు లేదా మేనమామ వైద్యులైతే వీరు అదే వృత్తిలో రాణిస్తారు. మత్తు పదార్థములకు బానిసకారాదు. ఇది నేత్ర హానిని చేస్తుంది. శని 4లో ఉండగా–చంద్రుడు 2 లేదా 3లో ఉంటే సుఖసౌఖ్యాలు ఉంటాయి. కుటుంబసౌఖ్యం ఉంటుంది. –గురుడు 3లో ఉంటే ఇతరులను మోసగించి ధనవంతులు అవుతారు.

**పాపఫలితములు**–36సంవత్సరములలోపు ఇంటి నిర్మాణము చేసిన పునాదుల సమయంలో కుటుంబ సభ్యులలో ఒకరికి పాము భయము ఉంటుంది. శని 4లో ఉండగా –చంద్రుడు 4,10లలో ఉన్నపుడు పూర్తిగా ఒత్తిడులు నిరాశ నిస్పృహాలుగా జీవితం సాగుతుంది. సంపదలు నాశనంచేస్తారు. విధవలతో ఇష్టమైన ఇతర స్త్రీలతో సంచరిస్తారు.

**రెమిడీస్**

**1. సర్పాలను రక్షించండి. వాటికి ఆహారము వేయండి.**

**2. నూతిలో పాలు పోయండి.**

**3. గేదెలు,దున్నపోతులకు,కాకులకు సహాయం చేయండి.**

**4. 1కేజి ద్రాక్షారసనము(వైన్) పారుతున్న నీటిలో వదలండి.**

**5. ఆకుపచ్చ రంగు వాడడం,నల్లని దుస్తులు ధరించడం నిషిద్ధం.**

**6. అనారోగ్య సమయాలలో శనికి సంబంధించిన వస్తువులు బాదంకాయలు, ఆవనూనె మొదలైనవి దానం చేయండి.**

## 5 వ స్థానములో శని

శని 5లో ఆత్మస్తుతి చేసుకోనిస్తాడు. బోళామనుష్యులై ఉంటారు. సౌఖ్యవంత మైన జీవితం గడుపుతారు. తెలివితేటలు కలిగి ఉంటారు. శని5లో ఉన్నపుడు 11వ స్థానము ఖాళీగా ఉంటే దైవ భక్తి ఉంటుంది. గురుడు 9లో ఉంటే 5,17,29, 41,53,65,77,89, సంవత్సరాలు యోగిస్తాయి. రాహువు ఎక్కడున్నా బలమైన స్థితిలో ఉంటే అనేర భవంతులు నిర్మిస్తారు.

**పాపఫలితములు**-శని 5లో కుజ బుధులు కలసి ఎక్కడున్నా శని పాపఫలితాలను కలిగిస్తాడు. బంధువుల వల్ల ఇబ్బందులు ఉంటాయి. -10వస్థానము ఖాళీగా ఉంటే అనేక వివాహాలు ఉంటాయి. లేటుగా పుత్ర సంతానము కలుగుతుంది. వీరు నిర్మించిన ఇల్లు పిల్లలకు యోగించదు. -రవి లేదా చంద్ర లేదా కుజులు వర్ష కుండలిలో 7లో ఉన్న సమయంలో ఆరోగ్యము పాడవుతుంది.

**రెమిడీస్**

**1. బిడ్డ పుట్టినపుడు తీపికి బదులు ఉప్పటి వస్తువులు పంచండి.**

**2. బుధునికి సంబంధించిన వస్తువులు దాచండి.**

**3. 48సంలోపు ఇంటిని నిర్మించవద్దు.**

**4. బాదంపప్పును దేవాలయములో సమర్పించి అందలి సగమును ఇంటికి తెచ్చి వాటిని తెల్లని వస్త్రములో దాచాలి. ఈ విధముగా 43రోజులు చేసి తరువాత వాటిని దేవా లయానికే ఇవ్వడం లేదా బీదలకు పంచాలి. ఇది శని వర్ష కుండలిలో 5వ స్థానములోకి వచ్చిన సమయంలో చేయాలి.**

## 6 వ స్థానములో శని

శని 6లో వక్ర స్థితిలో ఉంటే 2వస్థానానికి సంబంధించిన ఫలితములు నాశనం అవుతాయి. శని6లో ఉండగా 2లో ఎంత మిత్ర గ్రహమున్నా వాని ఫలితాలు పాడవుతాయి. వీరు 28సం.రములలోపు వివాహం చేసుకోవాలి. తరువాత చేసుకునే వివాహము సౌఖ్యం ఇవ్వదు. శని 6లో ఉండగా-రవి 12లో ఉంటే భార్య సుఖములు అనుభవిస్తుంది. - కేతువు దశమంలో ఉంటే సంతాన లాభము,ప్రయాణముల వల్ల లాభము, మంచి క్రీడాకారులు అవుతారు. విశేషంగా సంపాదిస్తారు.

**పాపఫలితములు**- శని 6లో ఉండగా కుజుడు2లో ఉంటే సోదరులకు కంటి దృష్టి విషయంలో జాగ్రత్త అవసరము. -శుక్ర,చంద్రులు 2లో ఉంటే తల్లి,భార్య ఇద్దరకు యోగించదు.

**రెమిడీస్**

**1. తోలు మరియు ఇనుపవస్తువులు కొత్తవి కొనవద్దు. పాతవి కొనండి.**

**2. ఆవనూనెను మట్టిపాత్రలో పోసి దానిని నదీ నీటిలోని మట్టిక్రింద రాత్రి వేళ ఎవ్వరు చూడకుండా పాతాలి. చంద్ర కాంతి పడరాదు.**

**3. కొబ్బరి లేదా 6 బాదం కాయలలోని పప్పులను నదిలో వదలుట లేదా దానం చేయడం మంచిది.ఇది శనికి సంబంధించిన వస్తువులు పోయినపుడు చేయాలి.**

**4. నల్లని కుక్కను పెంచడం లేదా ఆహారం ఇవ్వడం వల్ల సంతాన పరమైనదోషాలు పోతాయి.**

**5. శివునికి పాలతో అభిషేకం చేయడం మంచిది.**

## 7 వ స్థానములో శని

శని 7వ స్థానము ఉచ్చస్థానము. పుట్టినపుడు బీదరికము ఉండవచ్చు కాని 36వ సంవత్సరము వచ్చే సమయానికి ధనసంపాదన బాగానే ఉంటుంది. 22సం.వయస్సులోపు వివాహము చేసుకోకూడదని లాల్‌కితాబ్‌లో చెప్పబడింది. శని7లో ఉండగా -కుజుడు ఉచ్చలో ఉన్న ఆస్తులు పెద్దగా లేకపోయినప్పటికి ప్రతినెలసంపాదన లక్షల్లో ఉంటుంది. కుజు,శుక్రులు శనితో కలసివుంటే సంతా నానికి యోగం ఉంటుంది. వారు మంచి సంపాదన పరులై ఉంటారు.

**పాపఫలితములు**-శని 7లో పాడైనపుడు కుజ్చంద్ర,శుక్రులు ఎక్కడున్నా జీవిత మంతా కష్టాలు సమస్యలతో నిండి ఉంటుంది. -పాపియైన గురుడు ఎక్కడున్నా ఈర్ష్య,లోభత్వం ఉన్నా పైకి గొప్పవారిలా ప్రవరిస్తుంటారు. -చంద్రుడు పాపియై ఎక్కడున్నా శిరస్సు,మెదడుకు సంబంధించిన రోగాలు ఉంటాయి. -బుధుడు 1లో ఉన్నపుడు అసహజంగా మరణిస్తారు. -రవి 4లో ఉన్నపుడు నంపుసకులై ఉంటారు. రేచికటితో పీడించబడతారు. -కుజుడు పాపియై ఎక్కడున్నా ఆయుధాలవల్ల ప్రమాదములు 27సం.తరువాత ఎక్కువగా ఉంటాయి.

**రెమిడీస్**

**1. మట్టిపాత్రలో తెనెను పోసి ఎవ్వరు చూడని ప్రదేశములో దాచండి.**

**2. వెదురు వేణువులో పంచదారను నింపి ఎవ్వరుచూడని సంచరించని ప్రదేశంలో పాతండి.**

## 8 వ స్థానములో శని

శనికి 8వ స్థానము స్వక్షేత్రమని చెప్పవచ్చును. మరణాన్ని సూచించే గ్రహము అవ్వడంతో ఈ స్థానములో శని మంచి చేయవచ్చు చెడు చేయవచ్చును. శని ఈ స్థానములో యోగమును ఇస్తే ఆయుర్దాయమును జాగ్రర్తగా పరిశీలించవలసి ఉంటుంది. శని ఆయుర్దాయము ఇచ్చినపుడు మంచి యోగములు ఉండవు.

**పాపఫలితములు–**శని ఈ స్థానములో తన శత్రు గ్రహములైన రవి.కుజ, చంద్రులతో కలసిన నీచలో ఉన్నపుడు ఇచ్చే ఫలితాలను ఇస్తాడు. కంటి దృష్టి బాగుండదు. 12వ స్థానము ఖాళీగా ఉన్న బంజువులకు, వీరికి బాగుండదు. వృద్ధా ప్యంలో కంటి దృష్టి పోవచ్చును.

**రెమిడీస్**

**1. ఎప్పుడు ఒక వెండి ముక్కను దగ్గర ఉంచుకోవాలి.**

**2. పాములను రక్షించండి. వాటికి పాలు పోయండి.**

**3. మద్య మాంసములు ముట్టవద్దు.**

## 9 వ స్థానములో శని

శని ఈ స్థానములో ఉన్నపుడు చక్కని ఇళ్ళను ఇస్తాడు. విద్య,ఆయుర్దా యము, మంచితనము ఉంటాయి. పెద్దల ఆశీర్వచనములు ఉంటాయి. తల్లితండ్రులు మరణించిన తరువాత గురునితి చెప్పబడిన రెమిడీస్ ఏవైనా చేయవలసి ఉంటుంది. శని 9లో ఉన్నపుడు 2వస్థానము ఖాళీగా ఉన్న మోసబుద్ధి ఉన్నప్పటికి ధనవంతులై ఉంటారు. చంద్రుడు 4లో ఉన్నపుడు తల్లితండ్రులకు యోగిస్తుంది. శని శత్రువులు 3లో ఉన్నపుడు ఇంటిలో చీకటిగా ఉన్న గదికి గాలి వెలుతురు వచ్చే మార్గమును చూడాలి.

**పాపఫలితములు–** శని 9లో పాపియై ఉందగా –కుజుడు 4లో ఉన్న శని ఫలితాలు పాడవుతాయి. ఆరోగ్యము చెడుతుంది. ప్లేగు వంటి వ్యాధులు వస్తాయి. –గురుడు 10లో ఉన్న మోసానికి మోసమే విరుగుడు అనే ఉద్దేశంలో ఉంటారు. ప్రతీకారేచ్ఛ ఎక్కువుగా ఉంటుంది. శనికి సంబంధించిన వృత్తులు యోగించవు.

**రెమిడీస్**

**1. ఇంటిలో ఒక గదిని చీకటిగా ఉంచాలి.**

**2. ఇంటిలో గాని ఇంటి మేడమీద కాని నూనెలను ఏవైనా దాచవద్దు.**

**3. గురునికి చెప్పబడిన రెమిడీలు ఆచరించండి.**

## 10వ స్థానములో శని

శనికి పదవస్థానము స్వక్షేత్రముగా చెప్పబడింది. విశేషమైన సంపదలు, వాహనములు గృహములు కలిగి ఉంటారు. ఒకొక్క సారి అతి మంచితనము వీరిని పాడుచేస్తుంది. ఏదైనా ఈ స్థానములో శని సాధరణంగా మంచి ఫలితాలను కలిగిస్తాడు. శని 1లో ఉండగా – చంద్ర, గురులు 1,4లో ఉంటే విలాసవంతమైన జీవితం ఉంటుంది. –2వస్థానము ఖాళీగా ఉంటే శని నిద్రాణమైన స్థితిలో ఉన్నా మంచి ఫలితాలనే కలిగిస్తాడు.

**పాపఫలితములు–**శని 10లోపాడైనప్పుడు పామువలె ప్రవర్తిస్తాడు. ఇటువంటి జాతకములను అంధ జాతకములు అంటారు. మిగిలిన గ్రహములు

బాగున్నా జాతకము యోగించదనే చెప్పవచ్చును. ఎన్ని తెలిలితేటలు ఉన్నప్పటికి అవి అక్కరకురాని పరిస్థితి ఏర్పడుతుంది. శని 10లో పాడైనపుడు – రవి,చంద్ర, కుజులు 4లో ఉన్న మంచి ఫలితాలు ఏర్పడవు.

**రెమిడీస్**

**1. గురునికి చెప్పబడిన నివారణలు చేయాలి.**

**2. 48సంవత్సరముల లోపు గృహనిర్మాణము చేయరాదు.**

**3. మద్య మాంసాదులను ముట్టరాదు.**

## 11వ స్థానములో శని

శని 11వ స్థానము ఉచ్చాస్థానముగా చెప్పవచ్చును. ఈ స్థానములో శని ఇచ్చే ఫలితాలు రాహు కేతువుల స్థితిపై ఆధారపడి ఉంటుంది. శని ఉచ్చలో ఉన్న మంచి ఆస్తులు గడిస్తారు. శని 11లో ఉండగా–పాపగ్రహములైన (శనికి)రవి, చంద్ర.కుజులు 10లో ఉన్న ఆరోగ్యము,ఆస్తులు చక్కగా సంపాదిస్తారు. –వీరు 1లేదా 6లో ఉంటే విశేషంగా సంపాదిస్తారు. –శుక్రుడు 7లో ఉంటే మానవాదులై ఉంటారు.

**పాపఫలితములు–**శని 11లో పాడైనపుడు –బుధుడు 3లో ఉన్నాను,గురుడు 9లో ఉన్నను,రవి 9లో ఉన్నను పాపఫలితములు ఏర్పడతాయి. –పాపత్వం పొందిన బుధుడు ఎక్కడున్నా శని పాపఫలితములు ఇస్తాడు.

**రెమిడీస్**

**1. ఏదైనా పని ప్రారంభించేముందు మట్టికుండలో నీరు పట్టి ఉంచాలి.**

**2. సూర్యోదయసమయంలో ఆవనూనె లేదా స్పిరిట్ లేదా ద్రాక్షసారయిని భూమిపై పోయాలి. ఆరోగ్యము,కుటుంససౌఖ్యము కోరే వారికి ఇది మంచిది.**

**3. ఇంటిలో వెండి ఇటుకను ఉంచుకోవాలి.**

**4. మద్య మాంసములను ముట్టరాదు.**

## 12వ స్థానములో శని

శని 12లో ఉన్నపుడు యోగిస్తే సంపదలు ఉన్నా శిరస్సుపై కేశములు ఉండవు. కపటబుద్ధి ఉంటుంది. శని 12లో ఉన్నపుడు–రాహు,కేతువులు 3,6,9,12 లలో ఎక్కడున్నా సంపదలు,సౌఖ్యవంతమైన జీవితము ఉంటుంది. – రాహు12లో ఉంటే సంపదలు అదృష్టము ఉంటాయి. –రవి,చంద్ర,కుజులు 2లో ఉన్న సౌఖ్యవంత మైన జీవితం గడుపుతారు.

**పాపఫలితములు–**శని 12లో ఉండగా –చంద్ర,రాహువులు 12లోనే ఉంటే చంద్రుడు నిద్రాణమై ఉండడంతో తల్లికి, భార్యకు మరియు ఇంటిలోని ఇతర స్త్రీలకు మంచిది కాదు. –రవి12లో భార్యకు యోగించదు. –బుధుడు 12లో ఉంటే బుధుని ఫలితాలు పాడవుతాయి – గురు రాహువులు 12లో ఉంటే ఇంటిలోని


పురుషులకు మంచిది కాదు. రవి12లో ఉంటే కోపం ఎక్కువగా ఉంటుంది. భార్యావిధేయులై ఉంటారు. వృత్తిలో పెద్దగా రాణించదు.

**రెమిడీస్**

**1. 10వస్థానములో 3వ ఫలితములు ఆచరించాలి.**

**2. భార్యాకు ఆరోగ్యము బాగుండడానికి ఎర్రని పువ్వు భూమిలో పాతాలి.**

**3. సుశీలురై ఉండాలి.**







**శనికి సంబంధించి**
**ఆచరించ దగిన ఇతర రెమిడీస్**

1. శనివారము ఉపవాసము ఉండండి.
2. భైరవుని పూజచేయడం,భైరవాలయంలో మధువును ఇవ్వవలెను.
3. పాములకు పాలు పోయవలెను.
4. నూనెను, ద్రాక్షసారాయిని పంచవలెను.
5. గోధుమ రొట్టెను ఆవనూనెతో చేసి కుక్కలు,కాకులకు వేయవలెను.
6. పైన తెలియచేసిన యంత్రమును ఇనుపరేకుపై చెక్కించి నీలం గుడ్డలో నల్లని దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.
7. దేవాలయాలలో నువ్వులనూనె ఇవ్వండి.



# రాహువు

## ।అర్థకాయం మహావీరం। చంద్రాదిత్య వివర్ధనం

ఛాయా గ్రహముగా చెప్పబడిన రాహువును శని యొక్క ప్రతినిధిగా లాల్‌కితాబ్ చెపుతోంది. రాహువు శని యొక్క శిరస్సుగా చెప్పబడింది. మొత్తము మీద రాహువును పాపగ్రహముగా చెప్పవచ్చును. నీలిరంగు, మహాసముద్రములను రాహువు సూచిస్తాడు. రాహు ఫలితములు ఎక్కువుగా సంతానము మీద చూపిస్తాయని అనుభవజ్ఞుల అభిప్రాయం. భారతీయ జ్యోతిశ్శాస్త్రం రాహువును మ్లేచ్ఛగ్రహంగా పరిగణిస్తుంది.

**రాహువు కారకత్వములు మరియు ప్రభావితం చేసే అంశములు**

**వారము**– ఆదివారము
**సమయం**–మద్యాహ్న సమయము
గురువారము సాయంత్రం
**వర్ణము**–నీలము
**లోహములు**–ఇనము
**రత్నము**–నీలము
**దేవత**– సరస్వతి
**నివాసము**–నిర్మానుష్యప్రదేశాలు,అడవి.
పాతాళము
**స్థానము**–12వస్థానము
**యోగించే స్థానములు**–3,4,6
**బలహీనస్థానములు**–1,2,5,7,12
**మిత్ర గ్రహములు**–బుధ,శని,కేతు
**శత్రు గ్రహములు**–రవి,కుజ,శుక్ర
**సమగ్రహములు**–చంద్ర,గురు
**కులము**–మ్లేచ్ఛ

**ఉచ్ఛస్థానము**–మిధున(3) కన్య(6స్థానము)
**నీచ**–వృశ్చిక,ధను,కుంభ (8,9,11)
**కృత్రమ గ్రహములు**–కుజ,శని ఉచ్ఛ
రవి శని నీచ
**అనారోగ్యములు**–కడుపు నొప్పులు
**వృత్తి**–మోసము,కుటిల వర్తనము
**గుణము**– మార్గదర్శకం,కల్పనాశక్తి
**ధాతువు**–గోమేధికం,నాగవాసము
**శరీరాంగములు**–శిరోభాగము
**పదార్థములు**–మినుములు,
**జంతువులు**–ఏనుగు,కుక్క,ఎలుక
**వృక్షములు**– కొబ్బరి,గడ్డి
**పాపఫలితములు**–మరణము,రోగము,మోసం
క్షుద్ర శక్తులు,
**సాధరణ రెమిడీ**–ఉమ్మడి కుటుంబంలో
జీవించడం,అతి సర్వత్రా వర్జయేత్

## రాహువు సంబంధించి కొన్ని విశేషములు

లాల్‌కితాబ్‌ను అనుసరించి రాహువు ఉచ్చలో ఉంటే విశేషమైన కీర్తి, శత్రువులపై జయము కలిగి ఉంటారు. రాహువు కుజునితో కలసినా కుజునిచే చూడబడినా కేతు ఫలితాలను ఇస్తాడు. రాహువుకు వెనుక కుజుడు ఉంటే రాహువు శూన్యఫలితాలు ఇస్తాడు. శని ఉన్న స్థానము తరువాత రాహువు ఉంటే శనిపై ఆధిక్యత కలిగి ఉంటాడు. దీనికి వ్యతి రేకంగా ఉంటే రాహువుపై శని ఆధిపత్యము ఉంటుంది.

జాతకములో రవి,శుక్రులు కలసి ఉంటే రాహువిచ్చే ఫలితాలు మరింత చెడుగా ఉంటాయి. అదే విధంగా రవి,శనులు కలసి ఉన్నా ఇదే రకమైన ఫలితాలు ఉంటాయి. రాహువు వివిధ స్థానములలో ఫలితములు ఇలా ఉంటాయి. 1వస్థానములో రవికి గ్రహణము పట్టినట్టే రవిఫలితాలు బలహీనపడతాయి. 2లో గురునికి లోబడి ఉంటాడు. 3. ఉచ్చాస్థానము కీర్తిని అధికారాన్ని కలిగిస్తాడు. 4లో గౌరవము,దైవభక్తి ఉంటాయి. 5. రవికి సహాయపడతాడు. 6. ఉచ్చాస్థాన ఫలితాలు. 7 శుక్రునిఫలితాలు పాడుచేస్తాడు. 8. మరణానికి పాపఫలితాలకు కారకుడు అవుతాడు. 9. గురుని ఫలితాలు పాడుచేస్తాడు. 10. సందేహాత్మక ప్రవర్తన ఉంటుంది. 11. గురుని ఫలితాలు చెడతాయి. 12. అనుకోని ఖర్చులు,నీచ ఫలితాలు ఏర్పడతాయి.

### 1 వ స్థానములో రాహువు

రాహువు 1వ స్థానములో ఉన్నత స్థితిని కలిగిస్తాడు. కుజుడు12లో ఉన్నపుడు రాహువు లగ్నములో ఇచ్చే ఫలితాలు శూన్యమవుతాయి. జాతకములో శుక్రుడు లేదా బుధుడు ఉచ్చలో ఉన్నపుడు రాహువు ఇచ్చే పాపఫలితాలు విశేషంగా తగ్గుతాయి. రాహువు 1లో ఉన్నపుడు శుక్రుడు 7లో ఉంటే ధనవంతులవుతారు. కాని భార్య ఆరోగ్యము సరిగ్గా ఉండదు.

**పాపఫలితములు** –జీవితంలో అనేక మార్పులు ఉంటాయి. అభివృద్ధి తగ్గుతుంది. రాహువు 1వ స్థానములో ఉండగా రవి ఇచ్చే ఫలితాలు ఈ క్రింద విధంగా ఉంటాయి. రవి 1లో స్వయంకృతాపరాధం,ఖర్చులు ఎక్కువగా ఉండడం, ఊహల్లో ఉంటారు. 2లో దైవనింద, నాస్తికత ఉంటాయి. 3లో బంధువులకు ఇబ్బందులు. 4. మేనమామలకు తన సంపాదనకు అడ్డంకులు. 5. రవికి సహాయము ఉంటుంది. 6. బంధువులను సంతానమును కించపరిచే లక్షణము. 7. వివాదములు మరియు కుటుంజీవితంలో చిక్కులు. 8. అధికమైన ఖర్చు 9. మతము పై నమ్మకం లేకపోవడం. 10. నమ్మదగని మనిషి. 11. సోత్కర్ష పాడుచేస్తుంది. 12. నిద్రలేని రాత్రులు ఉంటాయి.

**రెమిడీస్**

**1. గోధుమలు,రాహి,బెల్లములను దానం చేయడం మంచిది.**

**2. 4కోణాలు కలిగిన వెండి ముక్కను మెడలో ధరించడం మంచిది.**

**3. పాలతో స్నానము చేయడం మంచిది.**

## 2 వ స్థానములో రాహువు

రాహువు 2వ స్థానములో అదృష్టము ఉయ్యాలలా ఊగుతుంది. గురుని స్థితిపై వీరిధనస్థితి ఆధారపడి ఉంటుంది.గురుని స్థితి బాగుంటే దానగుణము ఎక్కువగా ఉంటుంది. వీరిక్రింద అనేకమందికి ఉపాధి లభిస్తుంది.

**పాపఫలితములు –**రాహువు 2లో పైన చెప్పుకున్నట్టు ఫలితాలు ఉయ్యాలవలె ఊగుతూ ఉంటాయి. తరచు పోలీసు కేసుల్లో ఇరుక్కోవడం, ప్రజాధనము పాడు చేస్తారు. ఇంతరులను పూర్తిగా ఉపయోగించుకుంటారు. శని పాడైతే దురదృష్టవంతులని చెప్పవచ్చును.

**రెమిడీస్**

**1. వెండి గుళికలు దగ్గర ఉంచుకోవాలి.**

**2. పసుపు లేదా కుంకుమ తిలకం పెట్టుకోవాలి.**

**3. బంగారు నగలు ధరించాలి.**

**4. ఇంటిలోని వాయువ్యభాగంలో నీరు లేదా వెండిని ఉంచాలి.**

## 3 వ స్థానములో రాహువు

రాహువు 3వ స్థానములో ఉచ్చస్థానములో ఉన్నట్లు చెప్పవచ్చును. మంచి ధన సంపాదన ఉంటుంది. కష్టాల నుండి రక్షణ ఉంటుంది. రాహువు 3లో ఉండగా– కుజుడు 3లోనే ఉంటే ఉన్నత స్థితి ఉంటుంది. కుజునికి దగ్గరగా ఉంటే శత్రువులు ఏమి చేయలేని స్థితి, కుటుంబానికి సౌఖ్యం ఉంటుంది. –రవి,బుధులు 3లో ఉంటే ప్రభుగౌరవము ఉంటుంది. అన్ని రకాల సౌఖ్యములు ఉంటాయి.

**పాపఫలితములు –**బంధువులు వీరిని మోసం చేసి వీరి సంపదలను హరిస్తారు. ఏ గ్రహమైన 12లో ఉన్నపుడు లేదా కుజుడు కాక మరేగ్రహమైనా రాహువుతో కలసి ఉంటే బుధ,కేతువులు ఇచ్చే ఫలితాలు 34 సం.వరకు బాగుండవు.

**రెమిడీస్**

**1. దంతసంబంధ వస్తువులు దగ్గర ఉంచుకోవద్దు,**

**2. చంద్రునికి సంబంధించిన రెమిడీస్ చేసుకోవాలి.**

## 4 వ స్థానములో రాహువు

రాహువు 4వ స్థానములో ఉంటే ధనవంతులుగా ఉంటారు. ఆరోగ్య విషయంలో సమస్యలు ఉంటాయి. చంద్రుని లక్షణాలు ఎక్కువుగా ఉంటాయి. రాహువు4లో ఉండగా చంద్రుడు 1లో ఉన్న విశేష ధనవంతులు అవుతారు.–

చంద్రుడు 1,బుధుడు 11లో బంధువులకు సహకారము ఉంటుంది. -శుక్రుడు ఉచ్చలో ఉన్న దగ్గర వివాహము తరువాత బంధువుల సహాయ సహకారాలు ఉంటాయి. - రవి,కుజులు 2లో ఉంటే రవి,కుజలు సహాయం లభిస్తుంది.

**పాపఫలితములు-** చంద్రుని ఫలితాలు 48వ సం.వచ్చేవరకు యోగించవు. గౌరవము దైవభక్తి కలిగి ఉంటారు. రాహువు 4లో ఉంటే -చంద్రుడు పాడైన సంపదలకు మంచిది కాదు. -చంద్ర లేదా రవి,కుజ,గురులు 10లో,చంద్రుడు 4లో ఉన్న చంద్ర దశలో గ్రహాలన్ని చెడు ఫలితాలను ఇస్తాయి. తరువాత సాధరణ ఫలితాలు ఏర్పడతాయి.

**రెమిడీస్**

**1. గంగా నదిలో స్నానము చేయండి.**

**2. ఇంటిలోని మురికి నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలి.**

**3. మెట్లక్రింద వంటగది ఉండరాదు.**

## 5 వ స్థానములో రాహువు

రాహువు 5వ స్థానములో తెలివితేటలు గౌరవము, సరదాగా మట్లాడే గుణము ఉంటాయి. ఇక్కడ రాహువు రవి ఫలితాలను ఇవ్వడం కారణంగా వృత్తిలో రాణిస్తుంది. గురుడు,శుక్రుడు 7లో ఉన్నపుడు సంతానానికి,సంపదలకు,వృత్తిపరంగా శుభఫలితాలు ఏర్పడతాయి. -చంద్రుడు 5లో రవి 1,5,11లలో ఉన్నపుడు దైవారాధన,ఆధ్యాత్మిక ఆలోచనలు ఉంటాయి. రాహువు ,రవి చంద్రులకు సహాయం అందుతుంది.

**పాపఫలితములు-**ఆరోగ్య సమస్యలు ఉంటాయి. సంతానము(కొడుకు) ఉండదు. -శని 5లో ఉంటే సంతానానికి,9లో ఉంటే సంతానము కలిగే సమయంలో ఇబ్బందులు ఎదురౌతాయి. గురుడు రాహువుతో కలసినా,రాహువును పాపదృష్టితో చూసినా 12వ సం. వచ్చే వరకు సంతానానికి యోగం ఉండదు.

**రెమిడీస్**

**1. రాహు ఫలితాలు శుభంగా ఉండడానికి వెండి ఏనుగు దగ్గర ఉంచుకోవాలి.**

**2. భార్యను రెండుసార్లు వివాహము చేసుకోవాలి.**

**3. రెండవ వివాహము చేసుకోరాదు.**

## 6 వ స్థానములో రాహువు

రాహువు 6వ స్థానములో కుటుంబము కోసము మరియు స్వయంసుఖాలకు ఎక్కువ ప్రాధన్యత ఇస్తారు. రాహువు ఒక్కడే 6లో ఉంటే జాతకులు శత్రువులపై జయము కలిగి ఉంటారు. జాతకులు తెలివితేటలు ఉంటాయి. ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇస్తారు.

**పాపఫలితములు**–రాహువు ఈ స్ధానములో ఇచ్చే పాపఫలితములు తక్కువ గానే ఉంటాయి. రాహువు 6లో ఉండగా –కుజుడు 12లో ఉంటే జ్యేష్ఠ సోదరులతో వివాదాలు ఉంటాయి. సంతానానికి యోగము ఉండదు. వీరి అదృష్టము ఇంద్ర ధనస్సులా ఉంటుంది.

**రెమిడీస్**

**1. నల్లని రాయి,చిన్నని సీసపు బంతులను దగ్గరగా ఉంచుకోవాలి.**

**2. నల్లని కుక్కను పెంచుకోవాలి.**

**3. ఇంటికి నల్లని అద్దాలను బిగించుకోవాలి.**

## 7 వ స్ధానములో రాహువు

రాహువు 7వ స్ధానములో తనున్న రాశి ఫలితాలను ఇస్తాడు. సాధారణంగా శుక్రుడు ఇచ్చేఫలితాలను పాడుచేస్తాడు. వైవాహిక జీవితంలో సుఖం ఉండదు. రాహువు 7లోను – బుధుడు ,శుక్రులు 2,11లో ఉన్నపుడు విశేష ధనవంతులు అవుతారు.

**పాపఫలితములు**–స్త్రీ జాతకములో 21సం.రంలోపు వివాహం చేసుకోరాదు. ఇలా చేసుకుంటే ఆమె వివాహం విచ్ఛిన్నం అవ్వడం లేదా చనిపోవడం వంటి ఫలితాలు ఉంటాయి. రాహువు 7లో ఉండగా–బుధ,శని,కేతువులు 11లో ఉన్నం ఈ గ్రహములకు సంబంధించిన ఫలితాలు పాడవుతాయి. –శుక్రుడు 1లో ఉండిన భార్య శారీరకంగా మానసికంగా బలహీను రాలౌతుంది.

**రెమిడీస్**

**1. ఇంట్లో కుక్కలను పెంచరాదు.**

**2. ఇంటిలో వెండి ఇటుకను ఉంచుకోవాలి.**

**3. కొబ్బరి కాయలను పారుతున్న నీటిలో వదలాలి.**

**3. కళ్యాణదాన సమయంలో వెండి ముక్కను కూతురుకు ఇవ్వాలి. దీనిని ఆమె ఎటువంటి పరిస్థితులలో ఇతరులకు ఇవ్వరాదు.**

**4. రాహువు వర్షకుండలిలో 7లోకి వచ్చిన సంవత్సరము వెండి గ్లాసు/గిన్నెలో నీరును ఉంచాలి. అవసరమైనపుడు మార్చవచ్చును కాని ఖాళీగా ఉంచరాదు.**

## 8 వ స్ధానములో రాహువు

రాహువు 8వ స్ధానములో జీవితంలో ఒడిదుడుకులు ఎక్కువుగా ఉంటాయి. రాహువు 8లో ఉండగా కుజుడు12లో ఉన్న రాహువిచ్చే ఫలితాలు భాదించవు. –శని లేదా కుజుడు 8లో ఉచ్చలో ఉండగా 28 సంవత్సరములు దాటిన తరువాత సంపాదన బాగుంటుంది.

**పాపఫలితములు**–అగౌరవముగా చూడడం, దుర్గణములు సంపదలను పాడుచేస్తాడు జీవితంలో ఒడిదుడుకులు ఉంటాయి. రాహువు 8లో–శని 2లేదా 3లో ఉంటే అనారోగ్యములు తరచు ఇబ్బందులకు గురిచేస్తాయి. –పాపత్వం పోదిన కుజుడు 12లో తప్ప ఎక్కడున్నా అదృష్టం కలసిరాదు.

**రెమిడీస్**

**1. ప్రతి సంవత్సరము 8 సీసపు బంతులు చిన్నవి పారుతున్న నదిలో 42వ సంవత్సరము వచ్చే వరకు వదలుతు ఉండాలి.**

**2. వెండి ముక్కను దగ్గర ఉంచుకోవాలి.**

**3. రాహువు వర్షకుండలిలో 8లో ఉన్న సమయంలో ప్రతిరోజు 8 బాదం పప్పలను దేవాలయంలో నివిదించి 4 ముక్కలు వెనుకకను తెచ్చి వాటిని మరునాటి ఉదయం దానం చేయాలి. ఈ విధంగా ఒక సంవత్సరము పాటు ఇవ్వాలి. దీనిని జాతకులు వాడరాదు.**

## 9 వ స్థానములో రాహువు

రాహువు 9వ స్థానములో సాధరణ చెడు ఫలితాలనే యిస్తాడు. గొంతు వ్యాధులు ఉంటాయి. నమ్మదగినవారు కాదని లాల్‌కితాబ్ చెపుతోంది. రాహువు 9లో ఉండగా –గురుడు 9,11లలో ఎక్కడ ఉన్నా పిచ్చిని తగ్గించే వైద్యుడు అవుతారు.

**పాపఫలితములు**–రాహువు ఈ స్థానములో 9రెట్లు పాపఫలితములు ఇస్తాడు. రాహువు 9లో ఉ్డగా శని 5లో ఉన్న సంతానము(పురుష)ఉండదు.

**రెమిడీస్**

**1. ఉమ్మడి కుటుంబంలో ఉండండి.**

**2. బంగారమును ధరించండి.**

**3. దేవాలయములో తలవంచి నమస్కరించండి.**

**4, కుక్కలకు ఆహారము వేయండి.**

## 10 వ స్థానములో రాహువు

రాహువు 10వ స్థానములో ఉన్నపుడు తండ్రికి అనుకూల ఫలితాలు కలుగుతాయి. అందరిచే గౌరవింపబడతారు. రాహువు ఫలితాలు మంచివైనా చెడ్డవైనా అది శని స్థితిపై ప్రభావం చూపుతుంది. రాహువు 10లో ఉన్నపుడు –శని ఉచ్చలో ఉన్న ధనవంతులు అవుతారు. వ్యాపార కౌశలము ఉంటుంది.

**పాపఫలితములు**–తండ్రికి బాగున్నా తల్లికి పాపఫలితాలు ఏర్పడతాయి. జాతకములో శని బాగోపోతే రాహువు ఇచ్చే ఫలితాలు బాగుండవు. శని పాడైన కంటి చూపు బాగుండదు. కుజుడు పాపత్వం పొందితే జీవితమంతా ఇబ్బందులు ఉంటాయి. రవి,శుక్ర,కుజులు కలసి 1లో ఉన్నపుడు రాహువు మదమెక్కిన ఏనుగు

మావటిని పాడుచేసినట్లు జాతకులకు పాప ఫలితాలు ఏర్పడతాయి. చంద్రుడు 4లో ఉన్న నిరాశ నిస్పృహలు ఎక్కువుగా ఉంటాయి.

**రెమిడీస్**

**1. తలపై టోపిని ధరించాలి.**

**2. కుజునికి సంబంధించిన రెమిడీస్ చేయాలి.**

**3. బంగారపు నగలను ధరించాలి.**

**4. వెండిని లేదా నీటిని ఇంటిలోని ఆగ్నేయభాగములో ఉంచాలి.**

## 11 వ స్థానములో రాహువు

రాహువు 11వ స్థానములో తండ్రికి యోగించదు. రాహువు 11లో ఉన్నపుడు శని 3,5 లలో ఎక్కడున్నా తండ్రిపై చెడు ప్రభావం ఉండదు. –శని,కేతువులు 1,3లలో ఉన్నా ఆత్మగౌరవము, స్వయంకృషితో తన భవిష్యత్తును నిర్మించుకోవడం,స్వయంకృషితో పైకి రావడం, నిజాయితిగా ఉండడం వంటి ఫలితాలు ఉంటాయి.

**పాపఫలితములు –**రాహువు 11లో ఒకొక్క సారి అనుకోని ఖర్చులు, అగ్ని ప్రమాదాలు, అనారోగ్యములు, ఇతరులతో వివాదములు ఉంటాయి. రాహువు 11లో ఉండగా కుజుడు 3లో ఉన్నపుడు సోదరులకు లాభించదు. –కేతువు 5లో ఉన్న సంతానానికి మంచిది కాదు. కంటి,చెవి.వెన్ను, మూత్రకోశ వ్యాధులు, కీళ్ళ వ్యాధులు ఉంటాయి.

**రెమిడీస్**

**1. శిరస్సుపై వెండిని ధరించండి.**

**2. వెండి గ్లాసులో పాలు త్రాగాలి.**

**3. ఇంటిలో ఆయుధములు ఉండరాదు.**

**4. నాలుగు  కిలోలు సీసము కొబ్బరికాయను పారుతున్న నీటిలో వదలాలి.**

## 12 వ స్థానములో రాహువు


రాహువు 12వ స్థానములో సాధరణంగా మంచి ఫలితాలు యివ్వడు. రాహువు 12లో ఇచ్చే ఫలితాలు మంచివైనా చెడ్డవైనా అది జాతకములో బుధుని ఫలితములపై ఆధార పడి ఉంటాయి. పనికి రాని విషయాలపై ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తారు. రాహువు 12లో ఉండగా –కుజునితో కలసిన మంచి ఉద్యోగము, సౌఖ్యవంతమైన జీవితం ఉంటాయి. శని ఉచ్చస్థానములో ఉన్న మంచి ఫలితాలు ఏర్పడతాయి. శని 10,11లలో ఉన్న గురుడు మంఛి ఫలితాలు ఇస్తాడు.బుధుని బలముపై రాహు ఫలితాలు ఆధారపడి ఉంటాయి. ఎప్పుడు ధనానికి ఇబ్బందులు ఉండవు.

**పాపఫలితములు–** నేరాలలో పాల్గొవడం ఈ కారణంగా కారాగారవాసం చేయడం వంటి ఫలితాలు ఉంటాయి. రాహువు 12లో శుక్ర రవులతో కలసిన రాహువు రవి,శుక్రుల ఫలితాలను పాడుచేస్తాడు.

రెమిడీస్

1. పంచదార సోంపులను తలగడ క్రింద ఉంచుకోవడం.
2. వంటగదిలోనే భోజనము చేయాలి.
3. వెండి ఏనుగును ఇంటిలో ఉంచుకోవాలి.

**రాహు**




**రాహువుకు సంబంధించి**
**ఆచరించ దగిన ఇతర రెమిడీస్**

1. సరస్వతి పూజ చేయండి.
2. విద్యుత్ వస్తువులు,స్టీలుపాత్రలు,నీలిరంగు వస్త్రములను ఉచితంగా తీసుకోవద్దు.
3. కన్యాదానము చేయండి.
4. గోమేధికమును ధరించండి.
5. పుగాకును వాడవద్దు.
6. మానసిక స్థితి బాగోనప్పుడు వెండి వస్తువులు ఉపయోగించవలెను.
7. ఎర్రని పెసలు పనివారికి ఇవ్వడం మంచిది.
8. ఆరోగ్యం బాగోనప్పుడు బార్లి గింజలు,గోధుములను సమాన పరిమాణంలోకి తీసుకుని ప్రవహిస్తున్న నీటిలో వదలాలి.
9. బార్లిగింజలను తలగడ క్రింద పెట్టుకుని పడుక్కోవాలి.తరువాత రోజు వాటిని బీదవారికి పంచాలి.
10. వ్యాపారము, ప్రభుత్వ వ్యవహారాలలో అనుకూలతకై జాతకుని బరువుతో సమానమైన బొగ్గును నీటిలో వదలాలి.
11. పైన తెలియచేసిన యంత్రమును రాగిరేకుపై చెక్కించి తెనెరంగు గుడ్డలో అదే రంగు దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.



# కేతువు

## ।చిత్రవర్ణాయ మహాశీర్షాయ।

ఛాయా గ్రహముగా చెప్పబడిన వాస్తవ ప్రపంచములోని విషయములకంటే పరలోక విషయాలను ప్రభావితం చేసే గ్రహముగా చెప్పబడింది. రాహువు తల అయితే కేతువు తోక భాగంగా చెప్పబడింది.కేతువు కుజుని ఫలితాలను కలుగచేస్తాడని జ్యోతిశ్శాస్త్ర గ్రంథాలలో చెప్పబడింది.మోక్షాన్ని సూచించే గ్రహముగా కేతువు విశేష ప్రభావాన్ని కలిగి ఉన్నాడు.

**రాహువు కారకత్వములు మరియు ప్రభావితం చేసే అంశములు**

**వారము**–ఆదివారం

**సమయం**–ఉదయం

**వర్ణము**–నలుపు,తెలుపు

**లోహములు**–అస్థి(ఎముకలు)

**రత్నము**–వైఢూర్యము

**దేవత**– గణపతి

**నివాసము**–స్వర్గము

**స్థానము**–షష్ఠస్థానము

**యోగించే స్థానములు**–3,6,9,10,12

**బలహీనస్థానములు**–7,8,11

**మిత్ర గ్రహములు**–శుక్ర,రాహు

**శత్రు గ్రహములు**–చంద్ర,మంగళ

**సమగ్రహములు**–రవి,గురు,బుధ,శని

**కులము**–మ్లేచ్ఛ

**ఉచ్ఛస్థానము**–5,9,11స్థానములు

**నీచ**–6,8,స్థానములు

**కృత్రమ గ్రహములు**–శుక్ర శని (ఉచ్ఛ)
చంద్ర శని ( నీచ)

**అనారోగ్యములు**–మూత్ర సంబంధమైనవి

**వృత్తి**–కూలి,పనివాళ్ళు

**గుణము**– వినడం

**ధాతువు**–వైఢూర్య,నల్లని తెల్లని రాళ్ళు

**శరీరాంగములు**–తలవినా మిగిలినభాగము

**పదార్ధములు**–తిలలు,నల్లని,మిశ్రమరంగులు

**జంతువులు**–కుక్క,గాడిద,పంది

**వృక్షములు**– అరటి,చింత,వేప

**పాపఫలితములు**–మూత్రవ్యాధులు,గోళ్ళు కొరుక్కోవడం,కీళ్ళనొప్పులు

**సాధరణ రెమిడీ**–చెవులు శుభ్రము చేయడం
తెల్లని దారము కాళ్ళకు కట్టుకోవడం
కుక్కలకు ఆహారము వేయడం

## కేతువు సంబంధించి కొన్ని విశేషములు

కేతువు శనితో కలసిన శుభఫలితములు ఏర్పడతాయి. వీరితో మరొక పాపగ్రహము చేరిన ఈ మూడు గ్రహములు చెడు ఫలితములును కలుగచేస్తాయి. కేతువుతో గురుడు కలసిన ఏర్పడే ఫలితములు శుభమైనవనే చెప్పవచ్చును. శుక్రునితో కలసిన శుక్రునికి కేతువు సహాయం చేస్తాడు. జాతకములో గురు,రవులు పాడైన కేతువు ఇచ్చే ఫలితములు సైతం యోగించవు.

## 1 వ స్థానములో కేతువు

కేతువు 1వ స్థానములో ఉన్నపుడు సంతానవిషయమై సమస్యలు ఉంటాయి. సప్తమ స్థానములో ఉన్న గ్రహమును అనుసరించి ఫలితములు ఉంటాయి. కేతువు 1లో– కుజుడు 12లో ఉన్నపుడు కేతువు పాపఫలితములను ఇవ్వడు. –రవి 6లేదా 7 ఉన్నపుడు రవి ఫలితాలు ఎప్పుడు పాడవ్వవు.

**పాపఫలితములు**–కేతువు 1లో ఉండగా–కుజుడు పాడై 12లో ఉన్నపుడు పాప ఫలితాలు కలుగకపోయినా అనవసర భయాలు ఉంటాయి.–2లేదా 7స్థానములు ఖాళీగా ఉన్న వ్యాపారానికి, కుటుంబ జీవితానికి చెందిన ఫలితాలు బాగుండవు.–రవి7లో ఉండెనేని మనవడు పుట్టిన సమయానికి ఆరోగ్యము సరిగ్గా ఉండదు.

**రెమిడీస్**

**1. నల్లని తెల్లని మచ్చల కుక్కలను పెంచండి.**

**2. ఏదైనా వీధిలో లేదా ఎక్కడైనా చివరి ఇంటిలో లేదా గదిలో నివసించవద్దు.**

**3. జేబులో ఎర్రని రంగు రుమాలును ఉంచుకోండి.**

## 2 వ స్థానములో కేతువు

కేతువు 2వ స్థానములో విశేషమైన ప్రయాణాలు కలుగచేస్తాడు. 8వ స్థానములో పాపగ్రహము ఉన్నచో ఈ ప్రయాణాలు లాభించవు. శుక్రుడు ఉచ్ఛలో ఉండగా చంద్రుడు ఇచ్చే ఫలితాలు మసకబారుతాయి. అయితే విశేషమైన కీర్తి, బిరుదులు ఉంటాయి. వర్షకుండలి లో 8వ స్థానము ఖాళీగా ఉండి, కేతువు ఎక్కడైనా ఒక్కడే ఉంటే ప్రమోషన్లలపై బదలీలుఉంటాయి. రవి 12లో ఉంటే స్వయం కృషితో పైకి వచ్చే వారై ఉంటారు.

**పాపఫలితములు**–చంద్ర,కేతు,కుజులు 8లో ఉండి కేతువు 2లో ఉన్న అనారోగ్యము, మరణ తుల్యదోషములు ఉంటాయి.

**రెమిడీస్**

**1. అక్రమ సంబంధాలు పెట్టుకోవద్దు.(వృద్ధాప్యంలో కొడుకు సహాయం ఉండదు)**

**2. తొమ్మిది సంవత్సరములు లోపు ఆడపిల్లలకు సేవచేయండి.(సహాయ పడండి)**

## 3 వ స్థానములో కేతువు

కేతువు 3వ స్థానములో సహాయం చేసిన వారిని మరిచిపోలేని వారై ఉంటారు. శత్రువులకు సైతం సహాయం చేసే గుణము ఉంటుంది. ఎపుడు సోదరుల గురించి చింతిస్తూ ఉంటారు. కేతువు 3లో –కుజుడు 12లో ఉండెనేని 24సం.రాల వయస్సు వచ్చిన తరువాత కొడుకు పుట్టిన తరువాత యోగించడం ప్రారంభమవుతుంది.

**పాపఫలితములు**–కేతువు 3లో పాడైనపుడు అనవసర విషయాలపై సందేహిస్తు ఉంటారు. సోదరులతో సౌఖ్యం ఉండదు. కేతువు 3లో ఉండగా–చంద్ర, కుజులు 3,4లలో ఉన్నా బీదరికంతో పీడించబడతారు.

**రెమిడీస్**

**1. బంగారమును ధరించండి.**

**2. ప్రయాణములలో ఇబ్బందులు ఉండకుండా రవి,చంద్రులకు సంబంధించిన వస్తువులను పారుతున్నా నీటిలో వదలండి.**

**3. పారుతున్న నీటిలో నువ్వులను వదలండి.**

**4. కుంకుమ బొట్టు పెట్టకోవండి.**

## 4 వ స్థానములో కేతువు

కేతువు 4వ స్థానములో తండ్రికి మంచి ఫలితాలు వస్తాయి. సంతానము(పుత్రుడు) ఆలస్యముగా పుడతాడు. గౌరవనీయులు,మంచివారు అనే పేరు తెచ్చుకుంటారు.కేతువు 4లో ఉండగా చంద్ర,కుజులు 3లేదా 4లో ఉండిన అధికంగా స్త్రీ సంతానము ఉంటుంది.

**పాపఫలితములు**–కొంతకాలము వీరి గురించి ఎవ్వరికి తెలియని స్థితి ఉంటుంది. కేతువు 4లో ఉన్నపుడు కుజ,చంద్రులు 3,4లో పాడై ఉన్నపుడు తల్లికి కుమారునికి బాగుండదు. క్రూరమైన ఆలోచనలు ఉంటాయి. సంపదలను పాడుచేస్తారు.

**రెమిడీస్**

**1. దేవాలయములో గురునికి సంబంధించిన వస్తువులు దానం చేయండి.**

**2. కుల పురోహితుడిని గౌరవించి పూజించండి.**

## 5 వ స్థానములో కేతువు

కేతువు 5వ స్థానములో గౌరవమును,ఉన్నత స్థితిని సంతాన సుఖమును ఇస్తాడు. కేతువు 5లో ఉండగా–గురు,రవి,చంద్రులు 4,6,12లలో ఉన్నపుడు ఆర్థిక

స్థితి బాగుంటుంది. –శని 9లో శుక్రుడు4లో ఉన్నపుడు శని ఇచ్చే పాప ఫలితములు సంతానముపై లేదా సంసార జీవితంపై చూపిస్తాయి.

**పాపఫలితములు**–కేతువు 5లో ఉన్నపుడు చూడడానికి అందంగా ఉన్నా బుద్ధి మాత్రము వికృతంగా ఉంటుంది. అక్రమసంబంధాలు ఉంటాయి. వీరికి 40పైబడిన తరువాతనే పుత్ర సంతానము కలుగుతుంది. కేతువు 5లో ఉండగా–బుధ,శుక్ర,రాహు,శనులు 2,5,9,12లలో ఉన్న కుటుంబజీవితము సుఖంగా ఉండదు. ఎవో సమస్యలు చుట్టుముడుతు ఉంటాయి. –చంద్రుడు 3లేదా 4లో ఉన్న కేతు ఫలితములు యోగించవు. క్రూరమైన ఆలోచనలు ఉంటాయి. –శని 5లేదా 9లో ఉన్న రెండు మూడుసార్లు గర్భవిచ్ఛితి జరిగిన తరువాతనే పుత్రసంతానము నిలుస్తుంది.

**రెమిడీస్**

**1. గురునికి సంబంధించిన నివారణలు చేయండి.**

**2. శనికి సంబంధించిన వస్తువులను దాచవద్దు.**

## 6 వ స్థానములో కేతువు

కేతువు 6వ స్థానములో ఇచ్చే ఫలితములు శుభమైనా లేదా అశుభమైన అది గురుని స్థితిపై ఆధారపడి ఉంటుంది. కేతువు 6లో ఉండగా–బుధుడు 6లో ఉన్న బుధ కేతువులు ఇద్దరు ఉచ్చా ఫలితములను ఇస్తారు. –గురుడు ఉచ్చలో ఉన్న సంతానము తెలివైన వారై ఉంటారు. –శుక్రుడు ఉచ్చలో ఉన్న జాతకునికి శుక్రుని సహాయము ఉంటుంది.

పాపఫలితములు–కేతువు 6లో శత్రుస్థానములో ఉన్నా శుక్రుని మిత్రునిగా చెప్పబడినా ఇక్కడ బుధునికి మిత్రుడై శుక్రుని శత్రువుగా పరిగణిస్తాడు. ఇలా ఉండడం కారణంగా నమ్మడానికి వీలులేని మనస్తత్వం,పనికి రాని విషయాలు మాట్లాడడం చేస్తుంటారు. 2లో ఉన్న గ్రహదృష్టి మంచిది కాకపోతే కేతువు ఇచ్చే ఫలితాలు బాగుండవు. చంద్రుడు 2లో ఉన్న తల్లికి,బంధువులకు యోగించదు. వృద్ధాప్యంలో జాతకులకు మంచి ఫలితాలు కలుగువు. –శుక్రుడు 6లో ఉన్న కేతు శుక్రులకు సంబంధించి చెడు ఫలితాలు ఏర్పడుతాయి. –బుధుడు 12లో ఉన్న కేతువిచ్చే ఫలితాలు నాశనమవుతాయి.

**రెమిడీస్**

**1. ఎడమ చేతికి బంగారు ఉంగరము ధరించండి.**

**2. గురునికి సంబంధించిన నివారణలు చేయండి.**

## 7 వ స్థానములో కేతువు

కేతువు 7వ స్థానములో ఉన్నపుడు యవ్వనం నుండే వీరి సంపాదన ప్రారంభ మవుతుంది. సంతానానికి యోగ కరంగా ఉంటుంది. కష్టపడి దాచినదంతా

సంతానానికి ధారపోస్తారు. కేతువుపై బుధ,శుక్రు,గురుల దృష్టి ఉన్నపుడు మంచి ఫలితాలు ఉంటాయి. శత్రు గ్రహాలైన కుజ చంద్రుల దృష్టి ఉంటే ఇచ్చిన మాట నిలపెట్టుకోలేనివారై ఉంటారు. లేదా సంపాదించినది పాడుచేస్తారు.

పాపఫలితములు–కేతువుపై శత్రు గ్రహముల దృష్టి వీరిని ఆత్మస్తుతి చేసుకునే వారిగా తయారుచేస్తుంది.ఆత్మగౌరవము కోసము సంపాదించినది పాడుచేసుకునే గుణము ఉంటుంది. అయితే రెండవ సంతానము కలిగిన తరువాత ఈ పరిస్థితిలో మార్పువస్తుంది. కేతువు వర్షకుండలిలో 1వ స్థానములోనికి వచ్చినపుడు కోపము, అనవసరంగా మాట్లాడి గొడవలు తెచ్చుకోవడం వంటివే కాక సంసార జీవితము సుఖంగా సాగదు కేతువు 7లో ఉండగా –పాపియైన బుధుడు 7లో ఉంటే ఇచ్చిన మాట నిలపెట్టుకోలేని వారై ఉంటారు.

**రెమిడీస్**

**1. నాలుగు బొగ్గు ముక్కలను పారుతున్న నీటిలో 4రోజులు వదలండి.**

**2. 4 నిమ్మకాయలు 4రోజులు పారుతున్న నీటిలో వదలండి.**

## 8 వ స్థానములో కేతువు

కేతువు 8వ స్థానములో ఉన్నపుడు కుజుడు 12వస్థానములో ఉంటే కేతువు పాప ఫలితాలుఇవ్వడు. అంటే కేతువు ఇచ్చే ఫలితాలు ఏమైనా అది 12వ స్థానము లోని గ్రహములపై ఆధారపడి ఉంటాయి. కేతువు 8లో ఉన్నపుడు–కుజ గురులు 1,2లలోను లేదా చంద్రుడు 2లోను ఉన్నపుడు కేతువు శుభఫలితాలను కలిగిస్తాడు.

**పాపఫలితములు–**కేతువు 8లో ఉంటే బుధ శుక్రులు పాపస్థానులలోనే ఉంటారు. ఇలా ఉంటే నడవడిక బాగుండదు. ఇది భార్య ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. కేతువు 8లోఉండగా 2వస్థానము ఖాళీగా ఉంటే(రాహువును గణించకుండా) అది సంతానానికి మంచిది కాదు. కేతువుకు సంబంధించి మూత్రకోశవ్యాధులు, కురుపులు కీళ్ళ నొప్పులు,కాళ్ళు నొప్పులు,వెన్ను నొప్పివంటి వ్యాధులు ఉంటాయి. –గురు,కుజులు 6,12లలో ఉన్నపుడు కేతు ఫలితాలు యోగించవు –కుజ,శనులు 7లో ఉన్న ఆస్తులకు,సంపదలకు,పురుష సంతానానికి మంచిదికాదు. –కుజుడు12లోను, శని1 లోను ఉన్న జాతకులు పుట్టక ముందే సోదర నష్టమగును.

**రెమిడీస్**

**1. ముక్కును శుభ్రము చేసుకోవలెను.**

**2. తెలుపు నలుపు దుప్పటిని చింపి అందు కేతువున్న స్థానమునందున్న గ్రహము నకు సంబంధించిన వస్తువులను వేసి జనసంచారము లేనిచోట పాతివేయాలి.**

**3. తెలుపు,నలుపు గళ్ళు గలిగిన దుప్పట్లను దానమును చేయాలి.**

## 9వ స్థానములో కేతువు

కేతువు 7వ స్థానములో కష్టించి పనిచేసే నైజము ఉంటుంది. కేతువు 9లో ఉండగా ఉచ్ఛ చంద్రుడు శుభస్థానములో ఉన్న తల్లికి బంధువులకు వీరివల్ల ఉపయోగం పొందుతారు. ఉచ్ఛలో ఉన్న గురుడు లేదా రాహువు 2లో ఉంటే మంచిస్థితి కలిగి ఉంటారు.

**పాపఫలితములు**–కేతువు 9లో పాడైన తల్లికి మంచిది కాదు. కేతువు 9లో ఉండగా చంద్ర,కుజులు 3లో ఉన్న సంతాన నష్టం అవుతుంది. –శని పాడైన దొంగబుద్ధి, కష్టమైన జీవితు ఉంటాయి.

**రెమిడీస్**

**1. ఒంటిపై ఎంతో కొంత బంగారము ఉంచుకోవాలి.**

**2. ఇంటిలో బంగారము దాచాలి.**

## 10వ స్థానములో కేతువు

కేతువు 10వ స్థానములో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటుంది. శని ఉచ్ఛలో ఉన్నా లేదా శుభస్థానములో ఉన్నా కేతువు 10లో శుభఫలితాలనే కలిగిస్తాడు. మంచి ఆస్తిపరులుగా ఉంటారు. –శని 6లో ఉంటే క్రీడలలో మంచి కీర్తి సంపాదిస్తారు.

**పాపఫలితములు**–48సంవత్సరముల వరకు సంతానానికి మంచిది కాదు. అక్రమ సంబంధాలు ఉంటాయి. ఈ కారణంగా సంతానము పాడవుతారు.–శని 4లోఉన్న సంతానానికి మంచిది కాదు.

**రెమిడీస్**

**1. నెత్తిన ఏదైనా టోపిలాంటిది ధరించండి.**

**2. కుజునికి సంబంధించిన రెమిడీలు చేయండి.**

**3. 48వ సంవత్సరము వచ్చిన తరువాత కుక్కను పెంచండి.**

**4. వెండి గిన్నెలో తేనెను వేసి దాచండి.**

**5. నైతిక ప్రవర్తనతో జీవించాలి.**

## 11 వ స్థానములో కేతువు

కేతువు 11 వ స్థానములో ఉండగా విశేషమైన భూములు ఉంటాయి. బుధుడు 3లో ఉండకుండా ఉంటే విశేషంగా సంపాదిస్తారు. –శని 3లో ఉంటే తల్లితండ్రులకంటే ఉన్నత స్థితికి వస్తారు. –బుధుడు 3కంటే ఇతర స్థానములలో ఉంటే రాజయోగము,మంచి ఉద్యోగము అధికారము ఉంటాయి. పాపఫలితములు కేతువు 11లోను బుధుడు3లో ఉంటే చంద్రుడిచ్చే ఫలితములు బాగుండవు.శని పాపియైన ఆస్తులు సంపదల విషయములో మంచి ఫలితములు ఉండవు.

**రెమిడీస్**

**1. నల్లని కుక్కను పెంచండి.**

## 12 వ స్థానములో కేతువు

కేతువు 12వ స్థానములో ఉండగా దైవభక్తి ఆధ్యాత్మిక చింతన ఎక్కువుగా ఉంటాయి. కేతువు ఈ స్థానములో చెడు ఫలితములను ఇవ్వడు.


పాపఫలితములు–కేతువు 12లో ఉండగా రాహువు 6లో ఒక్కడు ఉన్నప్పటి కంటే ఇతర గ్రహములతో కలసినపుడు సంతానము ఆలస్యంగా కలుగుతుంది. రాహువు 6లో బుధునితో కలసిన కేతువు మంచి ఫలితాలనే కలుగచేస్తాడు. రాహువు శత్రుగ్రహములైన రవి,కుజ,శుక్రుడు కాని మిత్ర గ్రహములైన చంద్ర, కుజ,శుక్రులు 2లో ఉన్న కేతువు ఇచ్చే ఫలితాలు ఏమి ఉండవు.

**రెమిడీస్**

**1. పాలల్లో బొటనవేలు ముంచి దానిని చీకండి.ఇది సంతానానికి మంచిది.**

**2. తెల్ల నల్లని మచ్చలు కలిగిన కుక్కను పెంచండి.**

**కేతు**







**కేతువుకు సంబంధించి**
**ఆచరించ దగిన ఇతర రెమిడీస్**

1. చవితినాడు ఉపవాసము ఉండండి.
2. గణేశారాధన చేయండి.
3. నువ్వులు, నిమ్మకాయలు,అరటి పళ్ళు మొ.నవి దానం చేయండి.
4. పుల్లని పదార్ధములను 21సం॥ వయస్సు గలిగిన ఆడపిల్లలకు ఇవ్వండి.
5. తెల్లని నల్లని నువ్వులు పారుతున్న నీటిలో వదలండి.
6. మంచి నడవడిక కలిగి ఉండండి.
7. పైన తెలియచేసిన యంత్రమును రాగిరేకుపై చెక్కించి నలుపు తెలుపు రంగులుకలసిన గుడ్డలో నలుపు తెలుపు దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.

## ముఖ్య సూచన

ఇంతవరకు తెలియచేసిన అంశములు మరియు లలోకితాబ్
ను అనుసరించి జాతకము పరిశీలించే విధానము
అర్ధం కానివారు దీని గురుంచి
విచారించనక్కరవేదు.
సాధరణ పద్ధతులలో జాతకము
పరిశీలించే విధానము తెలుసుంటే దాని ప్రకారం
దోష గ్రహములను లేదా దోషయుక్తమైన అంతర్దశా
గ్రహములకు చెప్పబడిన రెమిడీస్
చేసుకో వచ్చును.
ఇక్కడ నమ్మకము ప్రధానమైనదని తెలియచేస్తున్నాను.

–రచయిత

# జాతక పరిశీలనలో మరికొన్ని సూచనలు

రెమిడీలు తెలియచేసే ముందు జాతకము పరిశీలించి ఏ భావము జాతకునికి సహకరిస్తుంది. ఏ భావము వ్యతిరేక ఫలితాలను కలుగచేస్తుంది నిర్ణయించ వలసి ఉంటుంది. లాల్‌కితాబ్‌లో చెప్పబడిన ఈ విషయాలు జాతకాలలో పరిశీలించండి.

✔ 3వస్థానములో ఏదైనా గ్రహమున్న ఆ గ్రహప్రభావము తమ్ముడు లేదా చెల్లెలు పుట్టిన తరువాత దాని ప్రభావము ప్రారంభమవుతుంది.

✔ 5వ స్థానములో రాహు,కేతువులు లేదా శని, 8వస్థానములో వీరికి శత్రువైన గ్రహము విచారకరమైన సంఘటనలు జరిగే అవకాశము ఉంది. వీటినుండి రక్షణను 11లో ఉన్న గ్రహము కలిగిస్తుంది. దీనికి బలము పెంచవలసి ఉంటుంది.

✔ 9లో శుభగ్రహమున్నప్పటికి 2వ స్థానము ఖాళీగా ఉంటే జాతకులకు ఎటువంటి లాభము ఉండదు. 9వ స్థానము సముద్రమని. 2వస్థానము పర్వతమని చెప్పవచ్చు.

✔ రెండు అంతకంటే ఎక్కువ గ్రహములు ఒకే స్థానమునందుండగా వారు పాప గ్రహములైనపుడు వారు ఎవరికి వారు తమ ఫలితాలను ప్రత్యేకముగా కలుగచేస్తారే కాని ఇద్దరు కలసి సామూహికంగా ఫలితాలను కలుగచేయరు.

✔ రెండు అంతకంటే ఎక్కువ గ్రహములు మిత్రులై ఒకే స్థానము నందున్నపుడు వారు అధిమిత్రులై ఇచ్చే శుభఫలితాలు ద్విగుణీకృతం చేస్తారు.

✔ 10వ స్థానము కర్మస్థానము. పూర్వజన్మార్జిత పాపపుణ్యములు, అనుభవించ వలసినవి ఇందు తెలుసుకునే అవకాశము ఇక్కడున్న గ్రహము బట్టి ఉంటుంది. 4వ స్థానము ఖాళీగా ఉన్నా లేదా అందు రాహు,కేతు,శనులలో ఎవరున్నా కూడా శుభఫలితాలు ఏర్పడవు. 10 మరియు 2 స్థానములు ఖాళీగా ఉన్నపుడు 4వస్థానములో ఉన్న గ్రహము తన అవధిని అనుసరించి శుభఫలితములు కలుగచేస్తుంది.

✔ 3 మరియు 9 స్థానములందు పాపగ్రహములున్నపుడు 5వస్థానము అశుభ ఫలితములనే కలుగచేస్తుంది.

✔ 9వ స్థానములో రవి లేదా చంద్రుడున్నపుడు 5వ స్థానము శుభఫలితములనే కలుగచేస్తుంది.

✔ 5వ స్థానములో రాహువు లేదా కేతువు 8నందు వీరికి శత్రువైన గ్రహమున్నపుడు 11వ స్థానము పాపఫలితాలనే చూపిస్తుంది. అంటే 5,8లందున్న గ్రహములుద్వారా లాభాదుల ఫలితాలను తెలుసుకోవచ్చును.

✔ 2వ స్థానము ఖాళీగా ఉంటే అది జాతకుని వృత్తిపై ప్రభావాన్ని సూచిస్తుంది. ఈ సమయంలో 5 మరియు 10వస్థానమునందున్న గ్రహములు క్రూర ప్రభావాన్ని సూచిస్తాయి. ఇది ప్రత్యక్షంగా కనిపించే స్థితని చెప్పవచ్చును.

✔ 9లో చంద్రుడుండగా 5లో రాహు కేతువులలో ఎవరున్నప్పటికి అది సంతానముపై చెడు ప్రభావాన్ని సూచించదు.

✔ 10వ స్థానము గ్రహవర్జితమై ఉన్నపుడు 2నందున్న గ్రహము ఎంత మిత్రుడైనా శుభఫలితములు కలుగచేయలేడు.

✔ 8నందున్న పాపగ్రహము జాతకునిపై పాపఫలితాన్ని సూచిస్తుంది. 2వ స్థానములో శుభగ్రహమున్న అనుకోని విధంగా సహాయము అందుతుంది.

✔ 2 మరియు 10వస్థానములు ఖాళీగా ఉన్నపుడు 4వస్థానములో ఎంత బలమైన యోగ కారక గ్రహమున్నను అది ఆశను కలిగిస్తుందే కాని ఏమి ఫలితాలనివ్వదు.

✔ 9లోని గురుడు, 5లోని రవి, 3లేదా 6లో బుధుడు, 10లో శని ఉన్నపుడు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా తండ్రిపై, పిత్రార్జితంపై ప్రభావాన్ని సూచిస్తాయి. అయితే వీటిలో ఏ రెండు గ్రహాలు కలసినాపై ఫలితములు ఏర్పడవు. ఇది వీరికి సంబంధించిన వస్తువులపైన వృత్తులపైన ప్రభావం చూపిస్తుంది.

✔ గురు రవులు, గురుబుధులు లేదా గురు శనులు ఏ స్థానములో కలసి ఉన్నా పిత్రార్జితముపై ఎటువంటి ప్రభావము ఉండదు. ఈ స్థితి వీరి వృత్తిపై కొంత ప్రభావాన్ని చూపించినా సాధరణ స్థితికి లోటుండదు.

✔ జాతక చక్రములో 7వస్థానము బుధుని క్షేత్రముగా చెప్పబడింది. బుధుడు 7లో ఉండగా రవి, కుజ, గురు, శనులు కేంద్రములందు లేదా, 2 లేదా, 11నందు స్థితులైన ఆ వ్యక్తి వృత్తిపై ఎటువంటి చెడుప్రభావము కలిగించదు.

✔ స్త్రీ గ్రహములైన శుక్ర, చంద్రులు సాధారణముగా మంచి ఫలితములనే ఇస్తారు. వీరు పాపగ్రహములైన రవి, కుజ, గురులతో కలసినపుడు పాపఫలితములను కలిగించవచ్చును. శనితో కలసి ఒకేస్థానమునందుండగా వీరిపై ఇతర గ్రహముల దృష్టి యొక్క నియమానుసారము దృష్ట గ్రహము పీడిత గ్రహము అవుతుంది.

✔ 1,7,8,11 స్థానములను కలిపి పరిశీలించ వలసి ఉంటుంది. వీటలోఒక దానికి ఒకటకి పరస్పరము సంబంధము ఉంటుంది. ఇది లాల్‌కితాబ్‌లోని

ముఖ్యమైన అంశము. లగ్నమునందున్న గ్రహము ఫలితాలను శాసిస్తే, 7నందున్న గ్రహము మంత్రివలె మారుతుంది. 8లో ఉన్న గ్రహము నేత్రముగా 11లో ఉన్న గ్రహములు నడిపించేదిగా మారతారు.

✔ జాతకములో 1,7స్థానములలో గ్రహములు ఎక్కువుగా ఉన్నపుడు రాజుపై మంత్రి ప్రభావము ఉండదు. 11లో ఉన్న గ్రహము ప్రభువుయొక్క శత్రువైతే రాజ శాసనం పూర్తిగా అమలుకాదు. ఇటువంటప్పుడు 7లో ఉన్న గ్రహము మంత్రిగా,8లో ఉన్న గ్రహము నేత్రముగా మారి మంత్రికి మార్గదర్శకం చేసి నడిపిస్తుంది.

✔ 1 మరియు 8వ స్థానమునందున్న గ్రహములు మిత్రులైతే 7నందున్న గ్రహము ఎటువంటి పాపఫలితాలను కలిగించదు.

✔ 1 మరియు 11వ స్థానమునందున్న గ్రహములు మిత్రులైన 7నందున్న గ్రహము

పై ఎటువంటి నియంత్రణ ఉండదు. ఆ గ్రహము శత్రు గ్రహమైనా శుభఫలితాలనే ఇస్తుంది.

✔ 2,6,8,10 మరియు 12 భావములను ఒక వరుసలో పరీక్షించవలసి వస్తుంది.

✔ 8నందున్న గ్రహము 2వస్థానమునందున్న గ్రహమును వీక్షించి ఆ గ్రహమిచ్చే ఫలితాన్ని వృద్ధి లేదా క్షీణింపచేస్తుంది. ఈ గ్రహములు మిత్రులైతే శుభ ఫలితమును,శత్రువు లైతే పాపఫలితములు సూచిస్తాయి.

✔ 2లో ఉన్న గ్రహము 6లో ఉన్న గ్రహాన్ని చూస్తుంది. అదే విధముగా 6లో ఉన్నగ్రహము 2పై ప్రభావాన్ని చూపిస్తుంది.

✔ 6,8 స్థానములలో ఉన్న గ్రహములు తమ చెడు ప్రభావాన్ని 2వస్థానముపై చూపిస్తాయి. 2లో గ్రహములు లేకపోతే ఈ ప్రభావము ఉండదు. 2 మరియు12లలో శుభగ్రహాలు ఉన్నా ఈ పాపఫలితాలు ఉండవు.

✔ ఇంతకుముందు చెప్పుకున్నట్టు 3,5,9,10,11 స్థానములను కలిపి పరిశీలించవలసి ఉంటుంది.

✔ 2,4,10 స్థానములను కలిపి పరిశీలించవలసి ఉంటుంది.

10వ స్థానము ఖాళీగా ఉండగా 2వస్థానములో ఎంత శుభగ్రహమున్నా అది ఇచ్చే ఫలితము బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది.

# ఋణానుబంధం

ఈ రచనా ప్రారంభంలో లాల్‌కితాబ్ అంటే ఏమిటి అని ప్రస్తావిస్తూ వివిధ దోషాలకు పూర్వజన్మలలో మనము,మన పూర్వీకులు చేసిన పాపాలు వివిధ దోషాల ఏ రూపంలో ఎవరిని ఇబ్బందులకు గురిచేస్తుందో తెలుసుకున్నాము. ఈ అధ్యాయములో ఈ రకమైన ఋణాలకు కారణమైన గ్రహయోగాలను పరిశీలించే విధానము పరిశీలిద్దాం.

**ఘర్ నవేం హో గ్రహ బైఠా, బుధ బైఠా జడ సాథీ హో ।**

**పితృఋణ సే ప్రభావిత్ అసర సబ గ్రహ నిష్ఫల హో ॥**

వివిధ ఋణాలను పరిశీలించేప్పుడు జన్మకుండలిలో గ్రహములను అనుసరించి విచారణ చేయవలసి వస్తుంది. ఇందు వర్షఫల కుండలికి ప్రాధాన్యత లేదు.

- ❖ ఏ జాతకమునందైనా 2,5,9,12స్థానములలో గ్రహములున్నపుడు,
- ❖ 9వ స్థానములో గురునితో శుక్రుడు కలసివున్నను,
- ❖ 4వస్థానములో శని,కేతువులు,చంద్రుడు దశమంలో ఉన్నను,
- ❖ 8వ స్థానములో బుధ,గురులు ఉన్నను,
- ❖ 2 లేదా 7నందు బుధుడు, 9లో శుక్రుడు ఉన్నను,
- ❖ 3లో బుధుడు, 9లో రాహువు ఉన్నను,
- ❖ 4లో బుధుడు 9లో చంద్రుడు ఉన్నను
- ❖ 6లో బుధుడు 9లో కేతువు ఉన్నను,
- ❖ 10 లేక 11లో బుధుడు ఉండగా 9లో శని ఉన్నను,
- ❖ 12లో బుధుడుండగా 9లో గురుడు ఉన్నను,
- ❖ 12లో బుధుడుండగా 9లో రాహువున్నను,
- ❖ 6లో రాహువు 9లో కేతువున్నను

ఇవన్నీ పితృఋణాలను సూచించే యోగములుగా చెప్పబడ్డాయి. వీటికి సంబంధించి చెప్పబడిన ఫలితాలు అనుభవంలోకి వచ్చినపుడు తగిన నివారణ చర్యలు తీసుకోవలసి వస్తుంది. పితృ ఋణములను సూచించడంలో బుధుని

కారకునిగా పరిశీలించవలసి ఉంటుంది. మిగిలిన గ్రహములతో ఏర్పడే పితృ ఋణములను సూచించే యోగములను పరిశీలించండి.

- ❖ గురుడు 2,3,5,6,9,12 స్థానములలో ఎక్కడున్నను
- ❖ 2లో ఉన్న శని పాపత్వం పొందివ పితృఋణ కారకుడు అవుతాడు.
- ❖ 3లేదా 6లో ఉన్న బుధ లేదా శుక్రులు పాపత్వం పొందినను,
- ❖ 5లో ఉన్న శుక్రుడు పాపత్వం పొందినను,
- ❖ 3లేదా 6లో ఉన్న శని పాపత్వం పొందినను,
- ❖ 12లో ఉన్న రాహోవు పాపత్వం పొందినను
- ❖ రవి 1,11కాక మిగిలిన స్థానములలో ఉండగా శుక్ర/రాహు/కేతువులు 5లోను,
- ❖ చంద్రుడు 4కాక మిగిలిన స్థానములలో ఉండగా శుక్ర, బుధ, శనులు 4లోను.
- ❖ శుక్రుడు 1,8కాక మిగిలిన స్థానములలో ఉండగా రవి,చంద్ర,రాహువులు 2లేదా 7లోను,
- ❖ కుజుడు 7కాక మిగిలిన స్థానములలో ఉండగా బుధ,కేతువులు 1లేదా 8లోను,
- ❖ బుధుడు 2లేదా12లలో ఉండగా చంద్రుడు 3,6లందు ఉన్నపుడు,
- ❖ శని 3,4 కాక ఇతరస్థానములందుండగా,చంద్ర,కుజులు 10,11లందున్నపుడు
- ❖ రాహువు 6నందు కాక మిగిలిన స్థానములందుండగా శుక్ర,రవి,కుజులు 12నందున్నను
- ❖ కేతు 2నందు కాక మిగిలిన స్థానములందుండగా చంద్ర,కుజులు 6నందున్నను

పై సూత్రములు పితృ ఋణములను సూచించే కొన్ని గ్రహయోగములు. కేవలము పైన పేర్కొన్నవి కాకుండా అనుభవముతో పరిశీలించదగినవి కొన్ని ఉంటాయి. ఏది ఏమైనా 2,5,9 మరియు 12 స్థానములను ప్రధానముగా పరిశీలించి పితృ ఋణములను విచారణ చేయవలసి ఉంటుంది.

## పితృ ఋణములు ఏర్పడే విధానము

**1.శుక్ర,బుధ,రాహువులు 2,5,9,12లలో ఉన్నపుడు**

కుటుంబ వ్యవహారములు చూసే పురోహితుని మార్చినను(కుటుంబ పెద్ద లేదా కుటుంబానికి కావలసిన ముఖ్యవ్యక్తి) లేదా రావిచెట్టు కొట్టినను,

**2.శుక్ర లేదా రాహు లేదా కేతువులు 5నందు**

మతవ్యవహారములకు వ్యతిరేకముగా ఉండడం, దైవ దూషణ చేసినను

సూచన–ఇంటిక్రింద అగ్ని కుండమున్నను,ఇంటి కప్పును అనేకసార్లు విప్పడం

**3. కేతువు 4నందు**

తల్లి కష్టములలో లేదా ఇబ్బందులలో ఉన్నపుడు తల్లికి సహాయపడక కష్టపెట్టిన

సూచన–ఇంటిలో ఉన్న నూతిని పూడ్చడం,నదిలో మురికిని వదలడం

**4.రవి,రాహు మరియు చంద్రులు 2లేదా 7నందు,**

ఇంట్లో స్త్రీని కొట్టినను లేదా కట్నంకోసం గర్భిణిని చంపినను

సూచన–అందరు జాతకులకు వ్యతిరేకంగా ఉండడం

**5.బుధ కేతువులు 1లేదా 8లో ఉన్నను**

బంధువులపై విషప్రయోగము, ఎవరింటికైనా నిప్పుపెట్టినను,

సూచన–బంధువులందరు ద్వేషించడం సంతోషంగా లేకపోవడం

**6.చంద్రుడు 3లేదా 6నందున్నపుడు**

సోదరి లేదా కూతురును హింసించినపుడు

సూచన–పిల్లలను అమ్మడం లేదా మార్పిడి చేయడం

**7.రవి,చంద్ర,కుజులు 10లేదా 1లో ఉన్నపుడు**

తల్లితండ్రులు,ఇంటిలోని వారితో నిరంకుశంగా ప్రవర్తించడం

సూచన–సంతాన హీనును ఇల్లును కొనినను లేదా దక్షిణంవైపు గుమ్మము ఉన్నను,

**8.రవి,చంద్ర,లేదా కుజులు 12లో ఉన్నను**

పిల్లలు పుట్టకుండా నిరోధించినను,గర్భస్రావములు చేసినను,

సూచన–ఇంటి చుట్టు మురికిగా,సింహద్వారము వద్దనుండి ప్రవహించడం

**9.చంద్ర,కుజులు 6లో ఉన్నపుడు**

నైసర్గికంగా ఏ దోషాలు లేకున్నా ఏర్పడే దోషములు

సూచన–కుక్కలు,కోతులను హింసించడం

గమనిక

లాల్ కితాబ్‌లో చెప్పబడి పైన తెలియచేయబడిన గ్రహయోగములను వదలి, దోషము ఏర్పడే విధానము అవి వర్తమానములో ఏ విధంగా ఉండేది తెలియచేసే సూచనలు ఈ నాడు ఏ విధంగాను అనుభవంలోకి రానివే. ఇవి ఈ గ్రంథము వ్రాసే నాటికి చెప్పబడినవి. ఇంటి చుట్టు మురికి ఉండడం,దక్షిణము వైపు గుమ్మము ఉండడం, అగ్ని కుండము ఉండడం, నూతులను పూడ్చడం ఇవి ఈ నాడు కానరావు.పూర్వ కాలంలో పెద్దపెద్ద లోగిళ్ళు ముందు వెనుక వీధులను కలుపుతు ఉండేవి. ఇవి ఆనాటి దేశ కాలమాన పరిస్థితులకు ఆధారంగా చెప్పబడినవి. వీటిని ఈనాటి పరిస్థితులకు ఆధారంగా పరిశీలించి పరిశోధించి వలసి ఉంటుంది.

లాల్‌కితాబ్ ఎలా నిర్వచించింది తెలియచేయడమే ఈ రచన ఉద్దేశం.

వివిధ రకములుగా ఋణములు ఏర్పడే విధానము

| గ్రహము | ఉచ్ఛా శత్రు స్థానము | ఫలిత గ్రహములు | అవధి (వయస్సునుండి) | ఋణ ఏర్పడే విధానము |
|---|---|---|---|---|
| రవి | 5 | రాహు | 22సం. | స్వయంకృతాపరాధము |
| చంద్రుడు | 4 | బుధ, శుక్ర శని,రాహు,కేతు శుక్రుడు | 24 | తల్లిని నిర్లక్ష్యంగాచూడడం |
| కుజుడు | 1,8 | బుధ కేతు | 28 | బంధువులపై,సోదరులవల్ల |
| బుధుడు | 3,6 | చంద్ర | 34 | కూతుళ్ళు,సోదరీలపట్ల అమానుషప్రవర్తన,కాఠిన్యత |
| గురుడు | 2,5,9,12 | రాహు బుధ,శుక్ర | 16 | పితృమూలక ఋణాలు |
| శుక్రుడు | 2,7 | రాహు శని,చంద్ర | 25 | భార్యను హింసించడం |
| శని | 10,11 | రవి, కుజ,చంద్ర | 36 | జంతుహింస, సహచరుచనుమోసగించడం |
| రాహు | 3,6 | రవి శుక్ర,కుజ | 42 | మోసం,అన్యాయం దురుద్దేశ ప్రవర్తన |
| కేతు | 9,12 | చంద్ర,కుజ | 48 | కామప్రవృత్తి,సాధుహింస కుక్కలను హింసించడం |

జాతకము పరిశీలించి ఏ గ్రహ కారణంగా ఋణానుబంధము ఏర్పడిందో పైన తెలియచేసిన సూత్రములను అనుసరించి తెలుసుకుని దానికి నివారణా చర్యలు ఆచరించడం ఒకపద్ధతైతే..

వివిధ దోషములకు కారణమైన గ్రహములకు తెలుసుకుని వాటికి నివారణలు చేయడం మరొక పద్ధతి. దీనిని ఇపుడు పరిశీలించండి.

### వివిధ ఋణాలకు కారకుడు రవి అయినపుడు

రవి ఋణాలను సూచించే గ్రహమైతే యుక్తవయస్సులోనే రవి తాలుకు చెడు ఫలితాలు ఏర్పడతాయి. చిన్నవయస్సులోనే ఉన్నతోద్యోగము,ఆర్థికంగా మంచి స్థితి ఏర్పడినను అకస్మాత్తుగా ప్రమాదాలకు గురై, సమస్యలలో కూరుకుని సంపాదించినదంతా నాశనమవ్వడం, ఆరోగ్యము దెబ్బతిని తీవ్రమైన వ్యాధుల బారీన పడి ఆర్థికంగా కుంగిపోవడం వంటి ఫలితాలు కలుగుతాయి.

### కారకుడు చంద్రుడు అయినపుడు

చంద్రుడు ఋణాలను సూచించే గ్రహమైతే ఆర్థికంగా ఉన్నత కుటుంబములో జన్మించినా మధ్య వయస్సులో అనుకోని విధంగా సంపదలు కరిగిపోవడం జరుగుతుంది. విద్యకూడా నామమాత్రంగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఇతరులు వీరికి ఎన్ని రకాలుగా సహాయం చేసినా అందుకోలేనివారుగా ఉంటారు.

### కారకుడు కుజుడు అయినపుడు

కుజుడు ఋణాలను సూచించే గ్రహమైతే యుక్త వయస్సులో మంచి పేరు,కీర్తి ఉంటుంది. తన అభివృద్ధికి అడ్డం వచ్చిన వారిని నిర్ధాక్షిణ్యంగా నిర్దయగా అడ్డుతొలగించు కోవడం వంటివి చేస్తారు. కొంత కాలము తరువాత అకస్మాత్తుగా అసంతృప్తి, అన్ని విషయాలలో వ్యతిరేకతలు ఎదుర్కోవడం జరుగుతుంది. ఒకదాని వెంట ఒకటి కష్టాలు ఎదురౌడం జరుగుతుంది.

### వివిధ ఋణాలకు కారకుడు బుధుడు అయినపుడు

బుధుడు ఈ ఋణాలను సూచించే గ్రహమైతే ఇది సంతానము కలిగిన తరువాత ఫలితాలు అనుభవంలోకి వస్తాయి. సంతానము కలిగిన తరువాత ఏర్పడే సంఘటనలు వీరి అదృష్టమును పూర్తిగా తిరగబడేలా చేస్తాయి. కొద్ది కాలంలోనే వీరు అత్యంత దైనమైన స్థితిరి చేరుకుంటారు. దీనికి కారణము ఇది అని చెప్పడానికి వీలు ఉండేది కాదు.

### వివిధ ఋణాలకు కారకుడు గురుడు అయినపుడు

గురుడు ఈ ఋణాలను సూచించే గ్రహమైతే జీవితం సంతోషంగా ఉంటుంది. మనిషి చూడడానికి చక్కగా ఉంటారు. కేవలం కొద్ది కాలంలోనే వీరి జుత్తు ముగ్గు బుట్టల తెల్లగా మారుతుంది. అక్కడనుండి అన్ని విషయాలలో తేడా

వస్తుంది. బంగారము ముట్టుకుంటే మట్టిలా మారుతుంది. ఏ రకంగా వీరికి కీర్తి చాలా వచ్చిందే అదే కారణంగా వీరు అత్యంత చెడ్డ పేరు తెచ్చుకుంటారు.వీరిపై అనేక పుకారులు, వివాదాలు ఏర్పడతాయి.

### కారకుడు శుక్రుడు అయినపుడు

శుక్రుడు ఈ ఋణాలను సూచించే గ్రహమైతే కుటుంబ సభ్యులలో ఎవరిదైనా వివాహం కుదిరిన తరువాత ఈ ఋణాలు తమ ప్రభావాన్ని చూపడం ప్రారంభిస్తాయి. వివాహము కుదిరిన వెంటనే ఏదో సంఘటన రూపంలో లేదా వ్యక్తి రూపంలో వచ్చి అకస్మాత్తుగా పరిస్థితులను తారుమారుచేస్తాయి. ఎవరో ఒకరి మరణము జరిగి పెళ్ళి రద్దువుతుంది.

### కారకుడు శని అయినపుడు

శని ఋణాలను సూచించే గ్రహమైనపుడు ఎవరో సంపాదించినది వీరు అనుభవిస్తూ సుఖంగానే ఉంటారు. అనుకోని విధంగా వివిధ సమస్యలు కమ్ముకుని కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తాయి. ఇంటిలో అగ్ని ప్రమాదము లేదా వాహన ప్రమాదము జరిగి అన్ని తలక్రిందులు అవుతాయి. వీరి సమస్యలకు ఎవరు కారణం అవుతారనేది అంతుపట్టదు. అది పనివారు కావచ్చు, మిత్రులు,బంధువులు,తమ క్రింద పనిచేసే ఉద్యోగులు ఎవరైనా కావచ్చును.

### కారకుడు రాహువు అయినపుడు

రాహువు ఋణాలను సూచించే గ్రహమైతే అన్ని అకస్మాత్తుగా జరుగుతాయి. అది దొంగతనము, లంచము తీసుకోవడం,జూదం వంటిది ఏదైనా రాత్రికి రాత్రి పరిస్థితులలో మార్పు వస్తుంది. అకస్తాత్తుగా వచ్చే మార్పులతో ఓడలు బళ్ళు అవుతాయి.

### కారకుడు కేతువు అయినపుడు

కేతువు ఋణాలను సూచించే గ్రహమైతే అది సంతానము విషయంలో కనిపిస్తుంది. ఆ ఇంట్లో పురుష సంతానము పుట్టకపోవడం లేదా పుట్టినా చిన్నతనంలోనే వారి మరణం, కొద్ది వ్యవధిలోనే సంతానము మరణించడం వంటి హేతువులకు కేతువు కారణము అవుతాడు.

ఇంతవరకు పైన తెలియచేసినవి వివిధ గ్రహముల కారణంగా ఏర్పడే ఋణములు, ఈ అధ్యాయ ప్రారంభంలో తెలియచేసిన గ్రహయోగములను పరిశీలిస్తే ఒక విషయం అవగతమవుతుంది. బుధుడు ఇటువంటి ఋణాలకు ప్రధానమైన కారకుడని తెలుస్తోంది. బుధుడు 9లో ఉండగా మిగిలిన గ్రహములు ప్రత్యేకమైన స్థానములలో ఈ ఋణాలకు గల హేతువులను సూచిస్తాయి.

# వివిధ గ్రహాలకు చెప్పబడిన రెమిడీస్

**రవి** కుటుంబములోని రక్త సంబంధీకులందరు ఏదైనా యజ్ఞమును చేయవలసిఉంటుది. దీనికి అయ్యే ఖర్చు అందరు సమాసంగా భరించాలి.

**చంద్ర** కుటుంబములోని రక్త సంబంధీకులు అందరివద్దనుండి సమాన పరిమాణములో వెండిని తీసుకుని దానిని పారుతున్న నీటిలో వదలాలి.

**కుజ** కుటుంబములో రక్త సంబంధీకులందరి నుండి సమానంగా డబ్బులను వసూలుచేసి ఆ సొమ్మును కమ్మరికి ఇచ్చి గుఱ్ఱములకు ఉచితంగా నాడాలువేయమనడం లేదా వైద్యునికి ఇచ్చి కొందరికి ఉచితంగా వైద్యం చేసి మందులు పంపిణి చేయమనడం, అనాథ శరణాలయములకు ఇచ్చి ప్రత్యేకమైన దినమునాడు ఉచితంగా ఆహారము పంపిణి చేయమనవలెను

**బుధ** కుటుంబములోని రక్త సంబంధీకులు అందరి వద్ధ నుండి గవ్వలను తీసుకునివాటిని ఒకచోట కాల్చాలి. ఈ బూడిదను నదీజలముతో కలపాలి. ఇది కుటుంబ సభ్యులలో ఒకరు మాత్రమే చేయాలి. ఈ గవ్వలు పసుపురంగువై ఉండాలి.

**గురు** కుటుంబములోని వారు రక్త సంబంధీకులు అందరి వద్దనుండి సమానమైన డబ్బులను తీసుకుని ఆ మొత్తాన్ని ఏదైనా దేవాలయానికి ఇవ్వాలి.

**శుక్ర** 100 ఆవులకు పచ్చ గడ్డిని ఇవ్వడానికి అయ్యే మొత్తాన్ని కుటుంబములో రక్త సంబంధీకులందరివద్దనుండి సమానంగా తీసుకోవాలి.

**శని** 100 ప్రాంతములనుండి చేపలను తెప్పించి వాటికి ఒకరోజు ఆహారం తినిపించాలి. దీనికి అయ్యే ధనాన్ని కుటుంబ సభ్యులు,రక్త సంబంధీకులు అందరు సమానంగా పంచుకోవాలి.

**రాహు** కుటుంబములోని సభ్యులు రక్త సంబంధీకులు ప్రతీవారినిండి ఒకొక్క కొబ్బరి కాయను తీసుకుని ఆ కాయలను పారుతున్న నీటిలో వదలాలి.

**కేతు** 100 కుక్కలకు ఒకరోజు రొట్టెలను లేదా అవి తినే మరే పదార్ధమునైనా వాటికి తినిపించాలి. దీనికి అయ్యే ఖర్చును కుటుంబసభ్యులు అందరు సమానంగా పంచుకోవాలి.

గమనిక–

రక్త సంబంధీకులు అనగా వివాహమైన సోదరీలు,కూతుళ్ళు వారి పిల్లలు కూడా వస్తారు. అన్నదమ్ములు వారి సంతానము వీరందరు కుటుంబ సభ్యులే అవుతారు. చేసే కార్యక్రమానికి అయ్యే మొత్తాన్ని కుటుంబ సభ్యులు, రక్త సంబంధీకులు అందరు సమానంగా పంచుకోవాలి. వీరిలో ఏ ఒక్కరు మాకు నమ్మకము లేదని అన్నా వారికి పరిస్థితి వివరించి ఒప్పించ వలసి ఉంటుంది. అయినా మాకు నమ్మకము లేదు అనే సందర్భంలో వారు ఇవ్వవలసిన మొత్తాన్ని మరి ఎవ్వరైనా ఇవ్వదలుచుకున్నా, లేదా ఇచ్చే స్తోమతు లేనిచోట వారికి ఎవ్వరైన సహాయం చేయదలుచుకున్నా అది ఋణమును తీర్చుకోవడం కనుక **ఇవ్వవలసిన మొత్తానికి పదిరెట్లు ఇవ్వవలసి ఉంటుంది**. ఈ విధంగా చేస్తేనే ఋణ విముక్తులు అవ్వడం జరుగుతుంది. దీనికి ఎటువంటి మినహాయింపు లేదు.

ఉదాహరణకు ఒక నివారణ చర్యచేయడానికి రూ. 1,500 అయ్యి దానిని రక్తసంబంధీకులు అందరు కలసి 50 మంది అయ్యారు అనుకుంటే ఈ ఖర్చును పంచుకోవలసి వస్తే ఒకొక్కరికి రూ. 30 అవుతుంది. ఏ ఒక్కరైనా ఇవ్వని పక్షంలో ఆ సొమ్మును ఇవ్వదలుచుకున్నవారు రూ. 30కు పదిరెట్లు రూ. 300 ఇవ్వవలసి ఉంటుంది. పై మొత్తానికి దీనిని చేర్చి ఆ కార్యక్రమములో ఖర్చు చేయాలి.






# ఏలినాటిశని దోష విచారణ

సాధారణంగా శని అంటే భయపడనివారుండరు. జన్మ నక్షత్రము ఉన్న రాశి నుండి కొన్ని స్థానములలో ఉన్నపుడు ఈ శని ప్రభావము ఎక్కువుగా ఉంటుంది. అందునా జన్మరాశకి 12,1,2రాశులలో ఉన్నపుడు శని కలుగచేసే ప్రభావము విశేషంగా ఉంటుంది. దీనినే ఏలినాటి శని అని సాతే సాత్ అని అంటారు. శని ఒకొక్క రాశిలో సంచరించడానికి పట్టే కాలము 2సంవత్సరముల 6నెలలు పడుతుంది. ఈ విధంగా 3 రాశులలోను కలిపి ఏడున్నర సంవత్సరముల కాలం పడుతుంది. ఇది ఏలినాటి శని.

ఇదికాక శని 4వ స్థానములోనికి వచ్చినపుడు రెండున్నర సంవత్సరముల కాలమును అర్ధాష్టమ శని దోషము అంటారు. అలాగే 8వ స్థానమునకు వచ్చినపుడు దానిని అష్టము శని దోషము అంటారు.

ఈ సమయంలో ఏర్పడే ఫలితములు విపరీతముగా ఉండడం, విచార కరమైన సంఘటనలకు కారణము అవ్వడంతో ఈ ఏలినాటి శని,అర్ధాష్టమ శని, అష్టమ శని వచ్చిందంటే అందరు భయపడతారు.

ఏలినాటి శని దశా సమయంలో దురలవాట్లకు లోనవ్వడం వృత్తి ఉద్యోగాలలో ఇబ్బందులు, స్వస్థానమునకు దూరంగా ఉండడం, కుటుంబ సౌఖ్యము లేకపోవడం, వాహన ప్రమాదమలు,దొంగతనము, ఆర్థిక యిబ్బందులు, మిత్రులే శత్రువులుగా మారడం, మాన హాని వంటి ఫలితాలు ఏర్పడతాయి.

అర్ధాష్టమ శని కాలంలో సుఖము లేకపోవడం, మాతృ వర్గం వారితో వైరాలు, వాహన ప్రమాదలములు, ఆస్తులు అమ్ముకోవలసి రావడం వంటి ఫలితాలు, మానసిక శాంతి లేకపోవడం వంటి ఫలితాలు ఏర్పడతాయి.

అష్టమశని కాలంలో మరణ తుల్య దోషములు, ఉద్యోగములో మార్పులు, అనవసర విషయములలో తలదూర్చడం, రోగభయము వంటి ఫలితాలు ఏర్పడతాయి.

అయితే ఇవి అందరిని భాదలకు గురిచెయ్యకపోవడం లేదా లేదా ప్రారంభం లోను కొందరికి మధ్య కాలంలోను, కొందరికి చివరికాలంలోను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ దోష నివారణను లాల్‌కితాబ్‌లో ఇలా చెప్పబడింది.

**అర్ధాష్టమ మరియు అష్టమ శనిదోష నివారణకు**

1. అర్ధాష్టమ శనిదోష నివారణకు నాలుగు సీసాల మద్యమును పారుతున్న నీటిలో పారపోయవలెను.

2. అష్టమ శనిదోష నివారణకు 8కిలోల మినుములను పారుతున్న నీటిలో వేయాలి.

**ఏలినాటి శని దోష నివారణోపాయములు**

1. 12వ స్థానములో శని ఉన్నపుడు మద్యమాంసాదులను ముట్టరాదు.

2. లగ్నమునందు శని ఉన్నపుడు 50గ్రాముల సుర్మాను(కళ్ళకు పెట్టుకునే నల్లని ఖనిజవిశేషము)ను భూమిలో పాతిపెట్టడం మరియు కోతులకు బెల్లం తినిపించడం చేయవలెను.

**ఇతర నివారణా చర్యలు**

1. మద్యమును, నువ్వుల నూనెను దానం చేయడం మంచిది.

2. వంటింటిలో ఉపయోగించే ఇనుప వస్తువులైన పట్టకారు, పాత్రలు, కుంపటి వంటివాటిని దానము చేయాలి.

3. పాముకు పాలు పోయడం.

4. బాదంకాయలను పంచవలెను.

5. నల్లని గుఱ్ఱంకు వాడిన పాత నాడాను లేదా పడవలు లేదా నౌకల మేకును లేదా సీలలను ఉంగరముగా ధరించండి.

6. శనివారం ఏక భుక్తము ఉండడం

7. ప్రతిరోజు నువ్వులనూనెలో నల్లని గుడ్డ వత్తిగా చేసి దీపం వెలిగించాలి.

8. రావి చెట్టును పూజించి, 11సార్లు ప్రదక్షిణము చేయడం,చెట్టు మొదట్లో పాలు పోసి, పాలుపోసిన ప్రాంతములో మట్టిని బొట్టుపెట్టుకోవలెను.

9. ఏలినాటి శని ప్రభావము ఎక్కువగా ఉంటే ఇంటిలోని పొయ్యిలో నిప్పును పాలతో ఆర్పి ఆ తరువాత రోజు ఆ బూడిదను నదీజలాలలో కలపండి.

10. శనికి చెప్పబడిన యంత్రాన్ని తాయత్తుగా ధరించాలి.





# కుజదోషం

జ్యోతిష్య శాస్త్రం అనుసరించి శని,కుజ,రాహు మరియు క్షీణ చంద్రుడు పాప గ్రహాలుగా పరిగణించబడ్డాయి. ఈ గ్రహములు 1,4,7,8,12 స్థానములందు న్నను లేదా ఈ స్థానములను చూసినను అది దోషముగా చెప్పబడింది. కేవలం కుజుడే కాకుండా పైన తెలిపిన పాపగ్రహములు చూసినా అది కుజదోషముతో సమానమని అనుభవజ్ఞులు చెపుతుంటారు. అయితే లాల్‌కితాబ్ అనుసరించి పరాశరుడు,మణిత్థ,వైద్యనాధుడు, జైమిని వరాహమిహిరులు ఎక్కడా దీని గురించి ఎక్కడా ప్రస్తావించినట్టు కనబడదు.

**లగ్నే వ్యయే చ పాతాళే జామిత్రే చాష్టమే కుజే ।**
**కన్యా భర్తృవినాశాయ భర్తృ కన్యా వినాశకః**

కుజుడు 1,4,7,8,12స్థానములందున్నపుడు అది కుజదోషమని చెపుతూ,స్త్రీ జాతకములో ఉంటే ఆమె భర్తకు,పురుష జాతకములో భార్య నాశనము చెందుతారని చెప్పబడింది. అయితే ఈ కుజదోషానికి అనేక అపవాదులు వివిధ గ్రంథములలో చెప్పబడ్డాయి.

కుజుడు వివిధ స్థానములలో ఉన్నపుడు ఏర్పడే ఫలితాలు జ్యోతిశ్శాస్త్ర గ్రంథము లలో చూడవచ్చును. కుజుని స్వభావమును అనుసరించి పాపఫలితాలు కలుగచేసినా ఒకొక్క కొన్ని గ్రహముల కలయికతో శుభఫలితాలను కలుగచేస్తాడని నిరూపణఅయింది. ఉదాహరణ కు కుజుడు శుక్రునితో కలసినపుడు చిత్రకారులు, ఫొటో గ్రఫి,మరియు సినీ కళాకారులను సూచిస్తుంది. చంద్రునితో కలసినపుడు ధనసంపాదన చక్కగా ఉంటుంది. బుధునితో కుజుడు కలసినపుడు నూతన వస్తువు లను ఆవిష్కరించేవారు, వైజ్ఞానిక దృష్టి కలిగిన వారుగా ఉంటారు.
శని కుజునితో కలసినపుడు సృష్టికి ప్రతిసృష్టిచేసే నేర్పు కలిగి ఉంటారు.అంటే అసలుకు నకలు చేసే నేర్పు ఉంటుంది.

**లాల్‌కితాబ్‌ను అనుసరించి పై దోషస్థానములో ఉన్నా శుభఫలితాలను సూచిస్తాడని చెప్పబడింది. వీటిని పరిశీలించండి.**

- మిధునలగ్నమువారికి కుజుడు 8,12లలో ఉన్నపుడు శుభఫలితాన్ని యిస్తాడు.
- కర్కాటక రాశి వారికి కుజుడు యోగకారకుడుగా విశేష ఫలితాలను ఇస్తాడు.
- సింహ రాశివారికి విశేయ యోగ కారకునిగా చెప్పబడ్డాడు. 1,4 స్థానములలో భౌతిక సుఖములను ఇస్తాడు. అయితే 8,12లలో కొంత కష్టాలను కలిగిస్తాడు.
- కన్యారాశివారికి 8,12లలో కుజుడు శుభఫలితాలను ఇస్తాడు. ఇది విజయాన్ని దీర్ఘాయుర్ధాయాన్ని ఇస్తాడు. అయితే 4,7స్థానములలో కష్టాలను కలుగచేస్తాడు.
- తులారాశివారికి 1,7స్థానములలో ఉత్తమ ఫలితాలను సుఖాలను ఇస్తాడు. 12వస్థానములో కుజుడు సుఖాలను నాశనము చేస్తాడు.
- వృశ్చిక రాశివారికి కుజుడు 1,7స్థానములలో శుభఫలితాలను ఇస్తాడు. మిగిలిన స్థానములలోను అనిష్ఠఫలితాలను కలిగించడు.
- కుంభ రాశివారికి కుజుడు 12వ స్థానములో శుభాశుభఫలితాల మిశ్రమంగా ఉంటుంది.
- మీనరాశివారికి 4,7 స్థానములందు శుభఫలితములనే ఇస్తాడు. 8,12స్థానము లందు కుజుడిచ్చే ఫలితములు కష్టదాయకంగా ఉంటాయి.

**ఈ స్థానములలో ఉన్నపుడు కుజదోషము ఉండదు.**

- కర్కాటక సింహలగ్నములవారు మిధున,కన్యా లగ్నముల వారిని వివాహం చేసుకుంటే కుజదోషాలు ఏమిచేయవని చెప్పబడింది.
- కన్యా రాశిచక్రంలో కుజుడు ఏ స్థానములో ఉన్నాడో వరజాతకములో అదే స్థానములో బలమైన పాపగ్రహము ఉన్న పుడు కుజదోషము భాదించదు.
- వధూవరగుణ పొంతనలలో 30 గుణములకంటే అధికముగా వచ్చినపుడు కుజదోషము భాదించదు.
- రెండవ స్థానములో చంద్ర,శుక్రులు లేదా కుజగురులు ఉన్నను లేదా కుజునిపై గురుడు పూర్ణదృష్టితో చూసినను, కేంద్రములో రాహువున్నను కుజదోషము ఉండదని చెప్పబడింది.
- వధూవర జాతకములలో రాశ్యాధిపతులు అంశాధిపతులు మిత్రులైన కుజ దోషము ఉండదని చెప్పబడింది.

**కుజదోష నివారణలు**

- హనుమాన్ చాలిసా పఠించడం.
- ఆంజనేయస్వామి దేవాలయంలో బూంది మరియు లడ్డులను నివేదించండి.

- హనుమంతుని విగ్రహానికి సింధూరమును పూయడం మంచిది.
- దుర్గాపూజను చేయండి.
- సుందరకాండ పారాయాణ చేయండి.
- వెండి ఉంగరమును మధ్యవేలుకు ధరించడం.
- ఎర్రని రుమాలును దగ్గర ఉంచుకోవడం.
- వెండి వస్తువులకు ఎర్రని రంగు వేయించి భార్యకు ఇవ్వడం
- తీపి రొట్టెలను కుక్కలను తినిపించడం.
- కోతులకు అరటిపళ్లు ఇవ్వడం.
- లాల్‌కితాబ్ లేదా హరివంశ పురాణమును దానం చేయండి.
- కెంపును బంగారములో ఉంగరముగా చేసి ఉంగరపువేలుకు ధరించాలి.
- ఇంతకుముందు పుటలలో కుజునకు చూపిన యంత్రమును రాగిరేకుపై చెక్కించి ఎరన్రి గుడ్డలో ఎర్తని దారంతో కట్టి మెడలో లేదా భుజానికి కట్టుకోవలెను.



# రోగము-స్వస్థత

**"పూర్వ జన్మ కృతం పాపం వ్యాధి రూపేణ భాదయేత్"**

పూర్వజన్మలో చేసిన పాపములకు ఫలితముగా వ్యాధులు, అనారోగ్యములు భాదిస్తాయని చెప్పబడింది. శరీరము అనారోగ్యములకు గురికావడమనేది స్వాభావిక స్థితి.

కొన్ని రోగాలు వచ్చినా తాత్కాలికంగా వచ్చినా అవి ఎక్కువ ఇబ్బంది పెట్టక కొద్ది కాలంలోనే తగ్గిపోతాయి.కొన్ని కొంత కాలం భాదిస్తాయి. అయితే పూర్వజన్మ పాప కృత్యాలచే ఏర్పడే రోగాలు దీర్ఘరోగాలుగా విశేష కాలం మానవుని భాదిస్తాయి. వీటికి తగు నివారణలు చేసుకుంటేనేగాని అవి నిదానించవు. జ్యోతిశ్శాస్త్ర గ్రంథములలో వీటిని గురించి విశేషంగా చెప్పబడినా లాల్‌కితాబ్‌ను అనుసరించి ఏ విధంగా తెలియచేయబడిందో పరిశీలిద్దాం.

రోగములను పరిశీలించేప్పుడు జాతక చక్రమును,వర్షకుండలిని కలిపి పరిశీలించ వలసి ఉంటుంది.

**రోగ నిర్ధారణ చేసే విధానము**

1.మూడవస్థానమునందున్న గ్రహమును అనుసరించి అనారోగ్యమును చెప్పవచ్చు. 3వస్థానములో గ్రహములేనపుడు 8వ స్థానములోని గ్రహము అనారోగ్యములకు కారకుడు అవుతాడు. 8వస్థానము ఖాళీ అయితే 5వ స్థానములోని గ్రహము కారకుడు అవుతాడు. ఒకవేళ 5వ స్థానము ఖాళీ అయితే 11వస్థానమునందున్న గ్రహమును బట్టి రోగములను నిర్ణయించవచ్చును. వీటన్నిటిలోను 3వస్థానములోని గ్రహమును ప్రధానంగా పరిశీలించవలసి ఉంటుంది. 3,5,8,11స్థానములు ఖాళీ అయినపుడు వర్షకుండలిలోని 4వ స్థానమును పరిశీలించ వలసి ఉంటుంది.

2. 8వస్థానము రోగస్థానము.దీనిని బట్టి రోగాలను పరిశీలించేపుడు 2,4 స్థానముల బలమును పరిశీలించవలసి ఉంటుంది.

3.రోగ ప్రభావము ఏ మేరకు ఉండేది, తీవ్రమైనదా,నివారణ అయ్యేదేనా వంటి విషయములను 10వ స్థానమును బట్టి పరిశీలించవలసి ఉంటుంది.

4.రోగ నివారకు అయ్యే ఖర్చును 5వ స్థానమును బట్టి, 3వస్థానము బట్టి జీవించే లేదా మరణించే అవకాశములను పరిశీలించవచ్చును.

5.2 స్థానములో మరియు 8వ స్థానములో పరస్పరము చూసుకునే పాపగ్రహము లున్నపుడు రోగము ప్రారంభమవుతుందని చెప్పవచ్చును. రోగ తీవ్రతను 10వ స్థానము నందున్న గ్రహమును బట్టి నిర్ణయించ వలసి ఉంటుంది.

ఒక వేళ 10వ స్థానము ఖాళీగా ఉంటే 2వస్థానములోని గ్రహములు ఎటువంటి హాని చేయవు.

6. రవి,చంద్రులు శుక్ర,బుధులతోను లేదా శత్రు గ్రహములైన శని,రాహు,కేతువు లతో కలసి ఉన్నపుడు జాతకులు అనారోగ్యములకు గురౌతారు. ఈ గ్రహములు వర్షకుండలిలో 1,6,7,8 మరియు 10వస్థానములందున్నపుడు ఇవి బయటపడతాయి.

7. 3లోను లేదా మరే ఇతర స్థానములో ఉన్న పాపగ్రహములైనా వర్షకుండలిలో 3వ స్థానములేదా 9వస్థానములోకి వచ్చినపుడు ఏర్పడే రోగాలకు అంతర్లీనంగా రాహు,కేతువులు కారకులు అవుతారు.

కొన్ని రకాల రోగాలు ఏ రూపంలో ఉంటాయనేది పరిశీలించండి.

జాతక చక్రంలో 1లో ఉన్న గ్రహము వర్షకుండలిలో 3వ స్థానములోకి వచ్చినపుడు ఆకస్మిక ప్రమాదాలు, ఎముకలు విరుగుట,అంగహీనులగుట జరుగుతుంది. అయితే 11లో ఉన్న గ్రహములు కొంతమేర రక్షణ కలిగిస్తాయి.

జాతకచక్రంలో 6వ స్థానములో ఉన్న గ్రహము, వర్షకుండలిలో 3లోకి వచ్చినపుడు గొడవలు,దెబ్బలాటల కారణంగా రోగాలు ఏర్పడినా 7లో ఉన్న గ్రహముల కారణగా కొంత రక్షణ కలిగిస్తాయి.

జాతక చక్రంలో 8వ స్థానములో గ్రహము వర్షకుండలిలో 3లోకి వచ్చినపుడు వాహన ప్రమాదాలు, అంగహీనతలు ఏర్పడినా 2లోని గ్రహాలు రక్షణనిస్తాయి.

జాతక చక్రంలో 10వ స్థానములో గ్రహము వర్షకుండలిలో 5వ స్థానంలోకి వచ్చినపుడు తీవ్రమైన సమస్యల కారణంగా రోగాలు ఏర్పడతాయి. 4లోని గ్రహాల బలము అనుసరించి కొంత రక్షణ ఉంటుంది.

జ్యోతిశ్శాస్త్రములో వివిధ గ్రహాలు వివిధ రోగాలకు కారణము అవుతాయి. వీటిని గమనిస్తే రోగము వచ్చే విధానము తెలుసుకోవచ్చును.

**1.రవి** గుండెదడ, పక్షవాతము, పిచ్చి, మూర్ఛ బుధుడు 6లేదా 12లో ఉన్నపుడు రక్తపోటు.

**2.చంద్ర**హృద్రోగము,కంటికి రోగములు,గుండె సరిగా కొట్టుకోపోవడం,అలసట

**3.కుజ** కడుపు నొప్పులు,కలరా,కాలేయ వ్యాధులు మూత్రకోశ వ్యాధులు,అల్సర్లు

**4.బుధుడు** ఆటలమ్మ, శిరో మెదడువాపు వ్యాధి,నరాల బలహీనత,నాలుక గొంతువ్యాధులు

**5.గురుడు**ఉపిరితిత్తుల వ్యాధులు,ఉబ్బసము,క్షయ,

**6.శుక్రుడు** చర్మవ్యాధులు,గజ్జి తామర,ముక్కుకు రంధ్రము పడుట, ఆడువారు ముక్కు కుట్టించుకోవడం మంచిది.

**7.శని** నేత్ర వ్యాధులు,దృష్టిదోషములు,దగ్గు అన్ని రకములైనవి.

**8.రాహు**

జ్వరములు,మానసిక వ్యాధులు, ప్లేగు,ప్రమాదములు.

**9.కేతు**

కీళ్ళ నొప్పులు,సయాటికా,హెర్నియా,గాయిటర్,సుఖరోగములు,చెవుల నొప్పులు,వెన్నుముకకు సంబంధించినవి.

**గ్రహముల కలయికలతో ఏర్పడే రోగములు**

| | |
|---|---|
| **గురు,రాహువులు** | |
| **గురు,బుధులు** | ఆస్మా,ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు |
| **రాహు,కేతు,** | |
| **కేతు,చంద్రులు** | మూలశంఖ,న్యూమోనియా,మూర్ఛలు |
| **చంద్ర,బుధ,కుజ** | |
| **రాహు,శని,శుక్ర** | గ్రంధులకు సంబంధించిన వ్యాధులు,రక్తదోషాలు, నపుంసకత్వం |

**వివిధ గ్రహములకు చెప్పబడిన శరీరాంగములు**

| | |
|---|---|
| రవి | జీవశక్తి,ఎముకలు |
| చంద్ర | హృదయం |
| కుజ | రక్తము |
| బుధ | నరముల వ్యవస్థ,జీవశక్తి |
| గురు | ప్రాణము |
| శుక్ర | వీర్యము,ముఖము |
| శని | మాంసత్వక్కురోమ |
| రాహు | వస అస్థి |
| కేతు | ఎముకలు |

**సాధరణ రెమిడీలు**

1. రాత్రి పడుకునేముందు రెండు రాగినాణములను తలక్రింద ఉంచి మరుసటి రోజు ఉదయం వాటి శ్మశానము లేదా జనసంచారము లేని ప్రదేశములో విసిరివేయాలి.ఈ విధంగా చేయడం వల్ల దైవ సహాయం లభిస్తుంది.

2. శని దోష నివారణకు కొబ్బరికాయలను పారుతున్న నీటిలో వదలాలి. మిగిలిన గ్రహముల దోష నివారణకు ఆయా గ్రహములకు చెప్పబడిన రెమిడీస్ చేసుకోవచ్చును.

# మరికొన్ని నివారణలు

ఇపుడు తెలియచేయబోయే నివారణలు అత్యంత సులభముగా, ఎవరికి వారు తమ రోజువారి కార్యక్రమాలు నిర్వహించుకుంటు చేసుకోదగినవి, ఎక్కువుగా ధనము ఖర్చు చేయనక్కరలేనివి అయిన కొన్ని నివారణలు తెలియచేయబడుతున్నాయి.

**ఇవి చూడడానికి ఫలితాన్ని ఇస్తాయా అని అనిపించినా అనుభవములో విశేష ఫలితాలను ఇస్తున్నట్టు నిరూపణ అయ్యింది.**

- భోజనానికి కూర్చునే ముందు వండిన పదార్ధములన్నిటిని కొద్ది ప్రమాణములో తీసుకుని  అగ్నికి అర్పించవలెను.
- తరచు అన్నిటా చెడు ఫలితాలు కలుగుతు ఉంటే బుధునికి చెప్పబడిన నివారణలను చేయండి.
- ఏలినాటి శని ప్రభావము ఎక్కువుగా ఉంటే ఇంటిలోని పొయ్యిలోని నిప్పును పాలతో ఆర్పి ఆ తరువాత రోజు ఆ బూడిదను నదీజలాలలో కలపండి.
- ఆర్థిక సమస్యలు ఎక్కువుగా ఉంటే ఏ పనైనా ప్రారంభించే ముందు ఎదైనా తీపి పదార్ధము తిని మంచినీరు త్రాగండి.శుక్రునికి చెప్పబడిన వస్తువులు దగ్గర ఉంచుకోవడం,నల్లని దుస్తులు ధరించడం మంచిది.
- రవి,బుధులు 9వ స్థానములో ఉన్నను లేదా బుధుడు 3లేదా 5లో ఉన్నా రవి అశుభ ఫలితాలను ఇస్తాడు. ఇలా ఉన్నపుడు ఇంటిలో పెద్ద పెద్ద పాత్రలను ఉంచడం లేదా వాడడం మంచిది.
- రవి 2లో ఉండగా 8 ఖాళీగా ఉన్నపుడు ఇంటిలో స్త్రీలకు ఇబ్బందులు ఏర్పడతాయి. వీటి నివారణకు కొబ్బరినూనె లేదా బాదంపప్పును గుళ్ళలో ఇవ్వాలి.
- రవిపై శనిదృష్టి ఉన్నపుడు(గోచారం అనుసరించి) ఏర్పడే అశుభ ఫలితాల నివారణకు ఇంటిలోని దక్షిణం వైపు కిటికిలో కుడివైపు తిరిగి చెంబుతో నీరును బయటకు పోయాలి.ఈ విధంగా 43రోజులు చేసిన తరువాత శనికి చెప్పబడిన వస్తువులను దానం చేయండి.

- సూర్యుని కారణంగా ఇతర గ్రహాలు(మిత్రగ్రహాలు) పీడింపబడితే ఆయా గ్రహాలకు చెప్పబడిన నివారణలు చేయండి.
- రవి4నందు,రవి మిత్రులు 10నందు,రవి శత్రువులు 5నందుండగా ఏర్పడే అశుభఫలితాల నివారణకు కుజునికి రెమిడీను చేయండి.
- రవి 6నందుండగా 3వస్థానము ఖాళీగా ఉన్నపుడు వ్యాపార ఉద్యోగాలలో ఇబ్బందులు ఏర్పడతాయి. నివారణకు కుక్కలకు ఆహారం పెట్టండి.
- రవి 6నందు కుజుడు 10నందున్నపుడు సంతానానికి ఇబ్బందులు ఏర్పడతాయి. ఇటువంటి సమయంలో చంద్రునికి సంబంధించిన వస్తువులను రాత్రి పడుకునే సమయంలో దగ్గర ఉంచుకుని మరుసటిరోజు దానం చేయాలి.
- జాతకములో చంద్రుడు 12లో ఉండగా గోచారంలో లగ్నములోనికి వచ్చిన సమయంలో ఏర్పడే కష్టాలకు నివారణగా గురునికి సంబంధించిన వస్తువులు ఉపయోగించడం లేదా దానం చేయాలి. తరచు దేవాలయ దర్శనం చేయండి.
- శుక్రుడు 5లో ఉన్నపుడు చంద్రుడు కలుగచేసే అశుభ ఫలితాల నివారణకు చంద్రునికి చెప్పబడిన నివారణా చర్యలు చేయండి.
- శుక్రుడు 7నందుండగా 8వస్థానము ఖాళీగా ఉన్నపుడు (గోచరంలో) ఏర్పడే అశుభ ఫలితాల నివారణకు జాతకుని భార్య నల్లని రంగు దుస్తులను ధరించాలి.
- శనికి సంబంధించి సమస్త దోషములు తొలగడానికి ఆవనూనెతో నింపిన కుండను నదీ గర్భములో పాతవలెను.దీనిపై నుండి నీరు పారవలెను.
- శని సప్తమస్థానములో కలిగించే అనిష్ట దోషములనుండి నివారణకు వేణువులో పంచదారను నింపి జనసంచారములేని ప్రదేశములో పాతవలెను.
- శని దశమస్థానములో కలిగించే పాపఫలితములనుండి నివారణకు గురునికి సంబంధించిన నివారణలు చేయవలెను.
- మానసిక శాంతి లేనపుడు రాహువుకు నివారణాచర్యలు చేయాలి. ఉదయం పూట ఎర్రని కందిపప్పునందు తగు దక్షిణ ఉంచి రక్షక భటులకు ఇవ్వవలెను.
- రాత్రి పడుకునే సమయంలో ఒక పాత్రలో బార్లీ గింజలను వేసి మరుసటి ఉదయం దానిని బీదలకు దానం చేయడం లేదా జంతువులకు తినిపించాలి.
- రోగగ్రస్తుడైన మనిషి బరువుకు సమానమైన బార్లీ లేదా యవలను పారుతున్న నీటిలో వేయాలి.
- 2 లేదా 12 స్థానమునందు యోగకారక గ్రహమున్నపుడు 6వస్థానాధిపతి అయిన గ్రహమునకు నివారణలు చేయండి.మేనమామకు, కూతుళ్ళకు సహాయ సహకారములు అందించండి.
- జాతకచక్రమునందలి 12భావమునందున్న గ్రహము గోచార వశాత్తు 8లేదా 12వ స్థానములోనికి వచ్చినపుడు ఆ సమయంలో గ్రహ సంబంధ వస్తువులు కొనుగోలు చేయడంగాని ఇంటిలో ఉంచడం కాని చేయరాదు.

- దశమస్థానము ఖాళీగా ఉన్నపుడు 4వస్థానము నందలి గ్రహము మంచి ఫలము ఇవ్వదు. దీని నివారణకు పదిమంది అంధులకు భోజనము పెట్టి దక్షిణ ఇవ్వవలసి ఉంటుంది. తల్లితండ్రులకు సేవచేయండి.
- చంద్రుడు అశుభఫలితములు కలుగచేస్తే బంగారమునకు బదులు రాగిని ఎర్రని రాగిని ఉపయోగించడం మరియు ముత్యమును దగ్గర ఉంచుకోవలెను.
- కుజుడు అశుభఫలితములను కలుగచేస్తే కాంతివంతమైన ఎర్రని ఆకులను దగ్గర ఉంచుకోవలెను.
- శుక్రుని వల్ల ఏర్పడే అశుభఫలితముల నివారణకు తెల్లని ముత్యమును దగ్గర ఉంచుకోవలెను.
- శని వల్ల ఏర్పడే అశుభఫలితముల నివారణకు వజ్రమును ధరించండి.
- రాహువు వల్ల ఏర్పడే అశుభపలితముల నివారణకు స్టీలును ధరించండి.
- కేతువు వల్ల ఏర్పడే అశుభఫలితముల నివారణకు రెండు రంగులు గల ఆకులను దగ్గర ఉంచుకోవలెను.
- నేత్రరోగముల నివారణకు ప్రవహిస్తున్న నీటిలో కొబ్బరికాయలను విడవండి.
- గురుడు లగ్నమునందు శని 11వస్థానమునందున్నపుడు గోవును సేవించండి.
- గురుడు 2లోను బుధ శుక్రుడు 10లోను ఉన్నపుడు చంద్రునికి రెమిడి చేయాలి.
- బుధ,శనులు 10లో ఉండగా గురునికి రెమిడి చేయాలి.
- 3నందు చంద్రుడు అశుభఫలితములు ఏర్పడితే చంద్రుని వస్తువులు దానం చేయాలి. ధనాదుల రక్షణకై బుధునికి రెమిడి చేయాలి.
- శని 6లో ఉన్నపుడు ఇచ్చే ఫలితాలు అనుమానాస్పదంగా ఉంటాయి. ఇటువంటి సమయంలో గురుడు సహాయం అందడం కష్టమే. ఈ దోష నివారణకు బాదం కాయలు లేదా కొబ్బరికాయలను ప్రవహిస్తున్న నీటిలో వదలాలి.
- రవి,గురులు ఒక రాశిలోను శుక్రుడు తరువాత రాశిలోను ఉన్నప్పుడు రవి గురులకు సంబంధించిన వృత్తులు రాణిస్తాయి.
- గురు,చంద్రులు 4లో ఉన్నపుడు ఈ రెండు గ్రహములకు సంబంధించిన వృత్తులు లేదా వ్యాపారములు రాణిస్తాయి.
- గురు చంద్రులు 7లో ఉండడం మంచిది కాదు. కమీషన్ వ్యాపారము వీరికి అనుకూలముగా ఉంటుంది. కేతువుకు సంబంధించిన వస్తువులు వాడాలి.
- గురు,శుక్రులు 3వ స్థానములో ఉండడం మంచిది కాదు. మట్టి బొమ్మలమ్మడం లేదా రోడ్లు వేయడం వంటి వృత్తులు రాణిస్తాయి.

- గురు,శుక్రులు 8లో ఉన్నపుడు ఆర్థిక విషయాలలో తప్ప మిగిలిన విషయాలలో అనుకూలమైన ఫలితాలే కలుగుతాయి. మట్టికి సంబంధించిన వృత్తులు రోడ్డు నిర్మాణములు రాణిస్తాయి.
- గురు,శనులు 5లో ఉన్న జాతకులు మద్యమును ముట్టరాదు.
- గురు,బుధులు కలసి ఉంటే గురుడు మంచి ఫలితములు ఇవ్వడు.
- గురు,శనులు 2లో ఇచ్చే అశుభ ఫలితములు శనికి నివారణ చేయాలి.
- 6,10స్థానములకు సంబంధించిన వ్యతిరేక ఫలితాల నివారణకు 5వ స్థానము నందున్న గ్రహమునకు శత్రు గ్రహాలకు నివారణచేయాలి.ఈ దశలో ఆ గ్రహ సంబంధ వస్తువులను ఇంటిలో ఉంచాలి.
- గురుడు 10లోను,శుక్రుడు 11లోను,కేతువు 8లోను శని 5లోను ఉండగా ఏర్పడే పాపఫలితాల నివారణకు కుక్కలకు గోధుమ రొట్టెలను వేయాలి. ఈ రొట్టెల బరువు కుమారుని బరువుకు సమానంగా ఉండాలి.
- కంటి దోషాలున్నపుడు ఈ దోషముల నివారణకు అలాగే శని దోషాల నివారణలో కొబ్బరికాయలను పారుతున్న నీటిలో వదలాలి.
- గురుడు లగ్నములో శని 11లో ఉన్నపుడు గోసేవ మంచి రెమిడి అవుతుంది.
- గురుడు 2లో,బుధుడు 10లో ఉన్నపుడు ఏర్పడే పాపఫలితముల నివారణకు శనికి సంబంధించిన రెమిడీలు చేయాలి.
- గురుడు 1లోనుండగా 7లో గ్రహములు లేనపుడు శుక్రునికి రెమిడీ చేయాలి.
- గురుడు2లో బుధుడు 10లో ఉండగా ఏర్పడే ఫలితాలకు రెమిడి శనికిచేయాలి.
- గురుడు ఐలో బుధ,శుక్రులు 10లో చంద్రునికి రెమిడీ చేయాలి.
- గురుడు 3లో ఉన్నపుడు దుర్గాపాఠము పఠించాలి.
- గురుడు 4లో 10 ఖాళీగా ఉంటే మంచి ఫలితాలు కోరేవారు ఎప్పుడు అర్ధ నగ్నంగా లేదా నగ్నాంగా ఎవ్వరికి కనపడకూడదు.
- గురుడు 6లో కేతువు పాపస్థానములో ఉన్నపుడు కేతువుకు రెమిడీ చేయ కూడదు.
- గురుడు 8లో పాపఫలితాలు కలిగిస్తున్నపుడు శుక్రునికి సంబంధించిన వస్తువులు దానం చేయడం లేదా దేవాలయంలో ఇవ్వవలెను.
- గురుడు10లో కుజుడు 4లో ఉన్నపుడు జాతకులు బంధువులకు (కుజుడుని సూచించే) సహాయం చేయడం లేదా సోదరులతో సఖ్యంగా ఉండడం లేదా శ్రీ గణేశాయ నమః పఠించాలి.
- రవి 2లో ఇంటిలోని స్త్రీలపై చెడు ప్రభావాన్ని సూచిస్తాడు దీనికి నివారణ శనికి చేయాలి. కొబ్బరికాయలు లేదా బాదంకాయలను దానం చేయాలి.

- రవి 2లో ఉండగా 8వ స్థానము ఖాళీ అయితే రవికి సంబంధించిన వస్తువులు దానం చేయడం వల్ల 2వస్థాన ఫలితాలు బాగుంటాయి.
- రవి4లోను రవికి మిత్ర గ్రహాలు 10లోశత్రు గ్రహాలు5లో ఉన్నపుడు చంద్రుడు 5లో ఉన్నా ఫలితాలు వ్యతిరేకంగా ఉంటాయి. ఇటువంటప్పుడు కుజునికి రెమిడీ చేసిన అనుకూలమైన ఫలితాలు ఉంటాయి.
- శుక్రుడు 4లో ద్వికళత్రయోగమును కలిగిస్తాడు. ఈ దోష నివారణకు భార్యను తిరిగి సాంప్రదాయం ప్రకారం వివహాం చేసుకోవలసి ఉంటుంది.
- శుక్రుడు 4లో వివాహేతర సంబంధాలు కలిగిస్తే ఈ దోష నివారణకు చంద్రునికి సంబంధించిన రెమిడీలు చేయడం మంచిది.
- శుక్రుడు6 లో ఉన్నప్పుడు చంద్రుని ఫలితాలు బాగోపోతే చంద్రునికి రెమిడీలు చేసుకోవాలి. తల్లిని,గోవుని సేవించాలి.
- శుక్రుడు6లో ఉన్నపుడు సోదరి లేదా సోదర వరుస అయ్యే వ్యక్తిని (మేనరికాలు వగైరా) వివాహం చేసుకోకూడదు.
- శుక్రుడు 7లో రాహువు 8లో ఉన్నపుడు ఏర్పడే పాపఫలితాల నివారణకు ఇంటిలోని స్త్రీలు నీలి లేదా నలుపు రంగు దుస్తులు ధరించరాదు.
- ఆర్థిక పరిస్థితి కుదుట పడడానికి వేపచెట్టుకు రంధ్రం చేసి అందు వెండి ముక్కను ఉంచి తిరిగి ఆ రంధ్రాన్ని మూసివేయాలి.
- కుజుడు 7లో పాపఫలితాలను కలిగిస్తున్నపుడు శనికి రెమిడీ చేసుకోవాలి. లేదా ఇంటిలో ఉదయం మట్టిగోడ కట్టి సాయంత్రానికి దానిని కూల్చివేయాలి.
- కుజుడు 12లో ఉన్నపుడు ఏర్పడే పాపఫలితాల నివారణకు జ్యేష్ఠ సోదరులకు వెండి వస్తువులు బహూకరించాలి. అందరికి తీపి పదార్థాములు ఇవ్వడం కూడా మంచి రెమిడీగా చెప్పబడింది.
- బుధుని పాపఫలితాల నివారణకు చేతికి జాయింటు లేని స్టీలు రింగు చేతికి వేసుకోవాలి.
- బుధ కేతువులకు కలిగించే పాపఫలితాలను రెమిడిగా పటికతో పళ్లుతోమాలి.
- శని 7లో పాపఫలితాల నియంత్రణకు వేణువులో పంచదారను నింపి భూమిలో సంచారము లేని ప్రాంతములు పాతవలెను,
- రాహువు పాపఫలితాలను కలిగించి అనారోగ్యములు ఏర్పడినపుడు రోగ పీడితుడైన వ్యక్తి బరువుకు సరిపోయే బార్లీ గింజలను నదిలో విడవాలి.

# దశాంతర్దశలు నివారణోపాయములు

